సమావేశము - VI
వాల్యూము - VI
నెం. 3

వెల : రూ. 28-00
5 జనవరి, 2017
గురువారము,
(శక సం. 1938,
పుష్యం - 15)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | సభాకార్యక్రమము | ... | 1 |
| 2. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు | ... | 6 |
| 3. | సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు | ... | 15 |
| 4. | సభాకార్యక్రమము : వాయిదా తీర్మానాల అనుమతి గురించి | ... | 15 |
| 5. | లఘుచర్చ (కొనసాగింపు) : "ఫీజు రీయింబర్స్‌మెంటు పథకం మరియు విద్యార్థులకు ఉపకారవేతనాల" గురించి | ... | 15 |
| 6. | లఘు చర్చ : "సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్" గురించి | ... | 30 |

# తెలంగాణ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూధనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా.వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి వి. ఎస్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

# తెలంగాణ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

## ( ఆరవ సమావేశము – పదిహేనవ రోజు)

## గురువారం, జనవరి 5, 2017

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR. SPEAKER: Now, Question Hour.

### సభా కార్యక్రమము

శ్రీ టి. జీవన్ రెడ్డి (జగిత్యాల)(మైక్ లేకుండా): సార్ నిన్న సభ అర్థాంతరంగా వాయిదా వేశారు.

మిస్టర్ స్పీకర్ : శాసనసభ సాంప్రదాయం గురించి గౌరవ సభ్యులకు తెలుసు. క్వశ్చన్ అవర్ తరువాత మిగతా విషయాలు టేకప్ చేద్దామని మనం నిర్ణయం తీసుకుందాము.

శ్రీ టి. జీవన్‌రెడ్డి (మైక్ లేకుండా) : ఈ సభలో ఒకే పార్టీ ఉందా?

మిస్టర్ స్పీకర్ : మీరు ఏమి మాట్లాడదలచుకున్నారో చాలా స్పష్టంగా మాట్లాడారు. ముఖ్యమంత్రి గారు, వారి పరిధిలో, వారు చేయగలిగిన విషయాల గురించి చాలా స్పష్టంగా చెప్పారు.

(అంతరాయం)

జానారెడ్డి గారు మీరు చెప్పదలచుకుంది ఏమైనా ఉంటే చెప్పండి.

శ్రీ కె. జానారెడ్డి (నాగార్జునసాగర్): అధ్యక్షా, ఈ సభను సజావుగా నడిపించడానికి మనం ప్రయత్నం చేస్తున్నాము. మధ్యలో ఆటంకాలు, అవాంతరాలు వచ్చినప్పుడు, మేము మీకు వివరిస్తున్నాము, విన్నవిస్తున్నాము. నిన్న గౌరవ ముఖ్యమంత్రి గారు ఫీజ్ రీయింబర్స్‌మెంట్ విషయమై సుమారు గంట సేపు మాట్లాడితే పిన్‌డ్రాప్ సైలెన్స్‌తో సభ్యులందరూ విన్నారు. క్లారిఫికేషన్ ద్వారా మేము మాట్లాడడానికి ప్రయత్నం చేశాము. మీరు ఛైర్‌లో లేకపోయినా బయట మీ ఛాంబర్ ఉండి చూసుండవచ్చు. అన్ని గంటలు ఓపికగా ప్రభుత్వం ఇచ్చే సమాధానాన్ని విని ముఖ్యమంత్రి గారిని ఆనర్ చేశాము. సభ్యులు క్లారిఫికేషన్ ద్వారా తన సందేహాలను నివృత్తి చేసుకోవాలని అనుకున్నారు. డిస్కషన్ అంతా అయిపోయిన తరువాత సభ్యుడు ఏమైనా అడుగుతాడో లేదో చూడలేదు. ఫర్ధర్ డిస్కషన్ ఏమి లేదు, మీకు ఏదైనా ప్రొటెస్ట్ ఉంటే you put on protest and close the matter అని మీరు సలహా ఇచ్చి ఉంటే, దానిని పాటించే వాళ్లం. దానికి అవకాశం ఇవ్వలేదు, దీనికి అవకాశం ఇవ్వలేదంటే ఏమనుకోవాలి? ఇది సభకు హుందాతనమా, ప్రభుత్వానికి హుందాతనమా? స్పీకర్ గారిని గైడ్ చేయవలసిన అవసరం లేదు. కాని, స్పీకర్ గారు ఏదైనా తొందరపాటులో ఉంటే ప్రభుత్వమైనా గైడ్ చెయ్యాలి. అబర్ప్ట్‌గా వ్యవహారం జరిగిందో లేదో ఒకసారి ఆలోచించాలి. నేను విమర్శ చెయ్యాలని అనుకోవడం లేదు. నిన్న జరిగిన ఉదంతం సవ్యంగా లేదని మేము భావించాము. అనేకసార్లు సభ్యులను సస్పెండ్ చేసి సభను ముందుకు జరిపించిన సందర్భాలున్నాయి. బిజినెస్‌లో మనం ఏమి టేకప్ చేద్దామని నిర్ణయించుకున్నా, అవసరం వచ్చినప్పుడు, సందర్భం వచ్చినప్పుడు, పరిస్థితి వేరుగా మారినప్పుడు, వాటిని మార్చిన సందర్భాలున్నాయి. నిన్న గౌరవ ముఖ్యమంత్రి గారు ఉదయ్ విషయంలో అర్జెన్సీగా స్టేట్‌మెంట్‌ని ఇచ్చారు. ఇంకా క్వశ్చన్ అవర్ ఇరవై నిమిషాలు ఉండగానే మీరు క్వశ్చన్ అవర్‌ను క్లోజ్‌చేసి స్టేట్‌మెంట్‌ను చదివించారు. ఇప్పుడు క్వశ్చన్ అవర్‌ను వాయిదా వేసి ఆ సబ్జెక్ట్‌ను ముందుకు తీసుకెళ్లి, దానిని పూర్తి చేయించి తగిన సమాధానం చెప్పిస్తే ఈ సభకు గౌరవంగా ఉంటుంది. విద్యార్థులు పడుతున్న ఆందోళనపై ప్రభుత్వం సమాధానం చెప్పింది, ప్రతిపక్షసభ్యులు కూడా మా గురించి అడిగారు అని అందరికీ తెలుస్తుందని నేను సభకు నివేదిస్తున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు(ముఖ్యమంత్రి) : అధ్యక్షా, నిన్న క్వశ్చన్ అవర్ జరిగిన తరువాత, సంబంధిత శాఖా మంత్రి ఉన్నప్పటికీ నేను ఆన్సర్ ఇచ్చాను. జానారెడ్డి గారు ఇప్పుడు ఒక మాట అన్నారు. ఉదయ్‌కి సంబంధించిన స్టేట్‌మెంట్ అంత అత్యవసరంలేదు అన్నారు. నిన్న అధికారులు అక్కడికి వెళ్లారు, అగ్రిమెంట్ చేసుకుంటున్నారు.

పన్నెండు వేల కోట్ల రూపాయల రుణాన్ని ఆ సంస్థ నుండి ప్రభుత్వం తీసుకుంటోంది. సభ మీద గౌరవం ఉంది కాబట్టి అక్కడ సంతకాలు పూర్తి కాక ముందే, అంతా ఎగ్జిక్యూట్ కాకముందే చెప్పాలని సభా మర్యాద కోసం చెప్పాము తప్ప సభా గౌరవం పాటించకపోవడం కాదు. సభా గౌరవం కాపాడే పద్ధతి చేశాము. నిన్న తమరు ప్రొసీడింగ్స్ చూడండి. టైం చూడండి. ప్రతిపక్షపార్టీల సభ్యులకు అసలు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని చెప్పడం కరెక్ట్ కాదు. వారు సమయం చాలా ఎక్కువ తీసుకున్నారు. ఇటు పక్క సభ్యులు మాట్లాడతామని ఆసక్తి చూపించినప్పటికీ, ఇప్పటికే సమయం రెండున్నర అవుతుంది, ప్రభుత్వం సమాధానం చెప్పాలి అంటే కోఆపరేట్ చేశారు. అది కూడా తమరు గమనించాలి. ఆ విషయాన్ని సభ గమనించింది, బయట ప్రజలు కూడా గమనించారు. నేను డే వన్ నుండీ చెబుతున్నాను. మేము భేషజాలకు, లేనిపోని ప్రెస్టీజ్‌లకు పోదలచుకోలేదు. బయట కొంత కంపారిజన్ ఉంది. ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ విడిపోయిన తరువాత ఇదే ప్రెమిసెస్‌లో వారి శాసనసభ సమావేశాల కంటే తెలంగాణ శాసనసభ సమావేశాలు బాగా జరుగుతున్నాయని బయట వినపడింది. మాకు ఫాల్స్‌ప్రెస్టేజ్‌లు, భేషజాలు లేవు. నిన్న ampleగా ఆన్సర్ చేశాను. అప్పటికే సమయం రెండు గంటలయ్యింది. డెప్యూటి స్పీకర్ గారు ఛైర్‌లో ఉన్నారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి గారు చెప్పింది విన్నాము అన్నారు, మేము కూడా వాళ్లు చెప్పింది నా ఛేంబర్‌లో కూర్చొని విన్నాను. వంద శాతం రాసుకున్నాము. మేముకూడా ఇంటరప్ట్ చేయదలచుకోలేదు.

**10.10 ఉ.** ప్రతిపక్ష సభ్యులు చెప్పిన అంశాలన్నింటిని పూర్తిగా విన్నాను. మొత్తం ఫీజు రీయింబర్స్‌మెంట్ చరిత్ర తీసుకొని సిస్టం ఏ విధంగా జరుగుతున్నదనే దాని గురించి నేను వివరంగా చెప్పాను. దయచేసి మన విద్యార్థులకు ఒక కన్‌ఫ్యూజన్ క్రియేట్ చేయకుండా ఈ సభ ద్వారా వారికి మనోధైర్యాన్ని కల్పించే ప్రయత్నం చేద్దామని నేను సభ్యులకు అప్పీల్ కూడా చేశాను. ఉప సభాపతి గారు చర్చ ముగిసిందని భావించారో ఏమో నాకైతే తెలియదు గానీ సభ వాయిదా వేశారు. మొన్న సభాపతి గారి ఛేంబర్‌లో సమావేశం జరిగినప్పుడు నేను ప్రతిపాదించిందేమిటంటే - బ్యూటీ ఆఫ్ డెమాక్రసీ ప్రతిపక్షానికి గానీ ఏ పక్షానికైనా సరే డిస్సెంట్ చేసే అధికారం ప్రజాస్వామ్యంలో మినిమం రైట్. తప్పనిసరిగా వంద శాతం ఆ రైట్ ఉండి తీరాల్సిందే. ఎవరి అభిప్రాయం వారు చెబుతారు. అల్టిమేట్‌గా ప్రజలు తీర్పు చెబుతారు. కాబట్టి సభలో నిన్న జరిగిన దానికి నేను కూడా బాధ పడుతున్నాను. నిన్న నేను సభలోనే ఉన్నాను కాబట్టి క్లారిఫికేషన్‌ల గురించి పార్టీకొకరికో, ఇద్దరికో అవకాశం ఇచ్చి ఉంటే సమస్య వచ్చేది కాదు. ప్రతిపక్షసభ్యులకు క్లారిఫికేషన్‌లు అడగడానికి అవకాశమివ్వనందుకు వారు చిన్నబుచ్చుకున్నారు. బహుశ ఉప సభాపతిగారు చర్చ ముగిసిందని భావించి ఉండవచ్చు. కాబట్టి ఎవ్వరినీ ఏమీ అనుకోకుండా మన సభా గౌరవం తగ్గించుకోకుండా, మన రాష్ట్రం యొక్క గౌరవం తగ్గించుకోకుండా, మనది కొత్త రాష్ట్రమైనందున మంచి సంప్రదాయాన్ని నెలకొల్పుదాం. మేం కూడా ఫాల్స్ ప్రెస్టేజీలకు పోదల్చుకోలేదు.

నేను సెకండ్ బిఏసి సమావేశానికి వచ్చినప్పుడు కూడా పట్టుబట్టి చెప్పిన విషయమేమిటంటే ఒక మంచి సంప్రదాయం లోక్‌సభలో ఉంది. దానిని మనం కూడా పాటిద్దాం, క్వశ్చన్ అవర్ అనేది గౌరవ సభ్యుల హక్కు. ఎట్టి పరిస్థితులలో దానిని హరించవద్దు. దాని తరువాత ఏ అంశాన్నైనా చర్చకు చేపడదామని నిర్ణయించుకుని అందరం అంగీకరించుకున్నాం. వాయిదా తీర్మానాలను కూడా క్వశ్చన్ అవర్ తరువాత తీసుకుంటున్నారు. నిన్న జరిగిన ఫీజు రీయింబర్స్‌మెంట్ చర్చ అబ్రప్ట్‌గా ఆగిపోయిందనే భావనను ప్రతిపక్ష సభ్యులు చెబుతున్నందున వారికి అటువంటి భావన ఉన్నట్లైతే I am here. మీరు అడిగిన సందేహాలన్నింటికి నేను సమాధానం చెప్పడానికి నాకెలాంటి అభ్యంతరం లేదు. కానీ సభ్యులకు నా మనవి ఏమిటంటే అంశం ప్రజలదైనప్పుడు, సీరియస్ అనుకుంటున్నప్పుడు, ప్రజల సమస్యలనే ప్రతిపక్షాలు చర్చిద్దామని భావించినప్పుడు, we are also ready. కానీ సభ్యులకు నా మనవేమిటంటే ఈ కొత్త రాష్ట్రంలో మంచి సంప్రదాయాన్ని నెలకొల్పాం. కాబట్టి ప్రతిపక్షనాయకులు ప్రతిపాదించిన దానిని నేను అంగీకరిస్తున్నాను. మేం ఫాల్స్ ప్రెస్టేజీలకు పోము. నిన్నటి సబ్జెక్టును రీ — ఓపెన్ చేయండి కానీ క్వశ్చన్ అవర్ పూర్తయిన వెంటనే టేకప్ చేయండి, Government is ready to answer.

SRI AKBARUDDIN OWAISI (Chandrayana-gutta): Speaker Sir, one minute. My only submission or request is this. I am not talking about that subject.

మిస్టర్ స్పీకర్: అక్బరుద్దీన్ గారూ ముఖ్యమంత్రి గారు చెప్పిన ప్రకారం ఇవ్వాల్టి క్వశ్చన్ అవర్ పూర్తయిన తరువాత నిన్నటి సబ్జెక్ట్‌ను రీ ఓపెన్ చేసి క్లారిఫికేషన్‌లకు అవకాశమివ్వమని చెప్పారు.

SRI AKBARUDDIN OWAISI: I am only trying to bring to your kind notice another important issue. That is why, I am seeking mike.

మిస్టర్ స్పీకర్: నిన్నటి ప్రతిష్టంభనకు కారణమైన అంశం గురించి స్పష్టత వచ్చింది. క్వశ్చన్ అవర్ తరువాత నిన్నటి సబ్జెక్టుకు సంబంధించి మీరు అడిగిన క్లారిఫికేషన్‌ల విషయంలో సమాధానం చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది.

SRI AKBARUDDIN OWAIS: Mr. Speaker, Sir, there is a practice which has been going for so many years. The practice is that opportunity is given for all political parties. I appreciate the reply given by the Hon'ble Chief Minister Saab that we will have a discussion after the Question-Hour. My request to the Chair is that there is a practice which has been adopted over the years, say at least for the last twenty years that whenever the Leader of the Opposition is given an opportunity other political parties are also given opportunity and after hearing the views of all the political parties then the Leader of the House gives reply to that specific question or issue which has been raised by the opposition parties. But, here what I say is the Leader of the Opposition is being given mike and the Leader of the House gives reply. This is a common issue of all the political parties. We should also get opportunity. After availing opportunity by all the parties then the Leader of the House can give reply to all of us. This is what I want to submit. We also hold importance in this House. We may be smaller party. But, we are also a political party. We are also an important political party. What I want to submit to you is that these practices are not right. I request the Hon'ble Chair next time every political party be given opportunity. If such an opportunity given then all the political parties get an equal opportunity. This is what I want to bring to your kind notice.

శ్రీ జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట): అధ్యక్షా, ఒక నిమిషం అవకాశమివ్వండి.

మిస్టర్ స్పీకర్: కిషన్‌రెడ్డి గారూ గౌరవ సభ్యులకు, గౌరవ పార్టీ నాయకులకు మైకు ఇవ్వడానికి సెకండ్ ఒపీనియన్ లేదు కానీ ప్రతిష్టంభనకు సంబంధించిన అంశం విషయంలో స్పష్టత వచ్చిందనే భావన తప్ప మీరు మాట్లాడొద్దనే ఉద్దేశం మాత్రం కాదు.

جناب اکبرالدین اویسی (Janab Akbaruddin Owaisi): اسپیکر صاحب! آپ کو سب پارٹیوں کو موقع دینا چاہئے۔ اگر آپ نے تلنگانہ میں نئے رولس بنا رہے ہیں تو آپ rules book دیجئے کہ صرف opposition کا party لیڈر اور ruling party کا لیڈر، باقی کوئی نہیں بیٹھا۔ آپ ایسا بول دیجئے ہم چلے جائے۔ کیا باقی سب لوگ بیٹھ کر صرف میز تھپتھپاتے رہنا؟

جناب اسپیکر (Mr.Speaker): نہیں نہیں ایسا نہیں ہے۔ جو کچھ کہنا ہے سب مل کر کریں گے۔

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, గతంలో నేను ఒక్కడిని ఉన్నప్పుడు కూడా ప్రతి అంశంలో మాట్లాడే అవకాశం ఇచ్చారు. నేను ప్రభుత్వాన్ని కోరేది ఒకటే. అనేక అంశాల మీద సానుకూలమైన చర్చ జరగాలని ప్రభుత్వం కోరుకుంటున్న విధంగా మేమందరం కూడా కోరుకుంటున్నాము. ప్రజలు కూడా అదే ఆశిస్తున్నారు. ఉదాహరణకు సింగరేణికి సంబంధించిన లఘు చర్చ ఇవ్వాళ ఉన్నందున అనేక మంది సింగరేణి కార్మికులు వారి సమస్యలను ఈ సభలో లేవనెత్తుతారని ఎదురుచూస్తున్నారు. కాబట్టి సభ్యులు అడగదల్చుకున్న క్లారిఫికేషన్‌ల విషయంలో కూడా సమయం ఇవ్వండి. మొన్న బిఏసి సమావేశంలో కూడా మేమందరం ఇదే అంశాన్ని లేవనెత్తగా ముఖ్యమంత్రిగారు చెప్పిందేమిటంటే it is the beauty of democracy అని అన్నారు. ఏ అంశం మీదనైనా ప్రతిపక్షాలు ప్రొటెస్ట్ చేసే అధికారమున్నందున క్లారిఫికేషన్‌లకు సంబంధించి వారికి అవకాశమివ్వాలని స్వయంగా తమరికి చెప్పారు. నేను గౌరవ ఛైర్‌ని కోరేదేమిటంటే ప్రతిపక్షాలకు ఇటువంటి సమయంలోనే అండగా నిలబడి వారి హక్కులను కాపాడాలి. మావి చిన్న పార్టీలు కాబట్టి సభాపతిగా మీరు మా హక్కులను కాపాడాలి. భవిష్యత్తులో కూడా చిన్న పార్టీలవైపు చూడాలి. ట్రెజరీ బెంచీల సభ్యులు మాట్లాడినా, మాట్లాడకపోయినా ప్రభుత్వం తరపున మంత్రులు మాట్లాడుతున్నారు. పలు అంశాలలో మంత్రులు జోక్యం చేసుకుంటున్నారు, జోక్యం చేసుకోవాల్సిన అవసరం కూడా వారికున్నది. అదే స్థాయిలో ప్రతిపక్షాలుగా, ఒక జాతీయ పార్టీగా మేం కూడా మా వాయిస్ ఈ సభలో వినిపించాలి. కాబట్టి క్వశ్చన్ అవర్ తరువాత ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా నిన్నటి అంశాన్ని చర్చించి, ఆ తరువాత సింగరేణి లఘు చర్చను టేకప్ చేయాలి. ఎందుకంటే సభాపతి గారు సింగరేణి ప్రాంతం నుంచే ప్రాతినిధ్యం వహిస్తున్నందున మీరు కూడా సింగరేణి లఘు చర్చకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలి. కాబట్టి రెండు అంశాలపైన ఇవ్వాళ ఎంత సమయమైనా పరవాలేదు గానీ రెండు అంశాల మీద చర్చ జరగాలని మా పార్టీ తరపున కోరుతున్నాను.

శ్రీ ఏ. రేవంత్ రెడ్డి (కొడంగల్): అధ్యక్షా, నేను ZPTC, MLCగా పనిచేసి రెండుసార్లు ఈ శాసనసభకు వచ్చాను. ఎప్పుడైనా సభలో ఇష్యూలొచ్చినప్పుడు ఫ్లోర్ లీడర్లే కాకుండా ఇతర సభ్యులు ఏమైనా అంశాలను లేవనెత్తాలన్నా, క్లారిఫికేషన్‌లు తీసుకోవాలన్నా ఆ పార్టీ తరపున ఎవరైనా మాట్లాడే అవకాశముంటుంది. ఒక్కొక్కసారి పార్టీలో సీనియర్ శాసనసభ్యులై ఉండి సదరు అంశం మీద అవగాహన ఉన్నట్లైతే ఆ సభ్యులకు అవకాశమివ్వమని ఆ పార్టీ శాసనసభ సచివాలయ సెక్రటరీ గారి ద్వారా గానీ లేదంటే తమరికి

నేరుగా ఫలానా వారు మాట్లాడతారని సూచించడం జరుగుతుంది. కానీ సభలో దురదృష్టవశాత్తూ కేవలం ఫ్లోర్ లీడర్లవరకే అవకాశమిస్తామన్నట్లుగా వ్యవహరిస్తూ మిగతా సభ్యులకు అవకాశాలు రావడం లేదు.

రెండవది ఏదైనా ఒక అంశం మీద సభలో చర్చ జరిగినప్పుడు మొత్తం ఎంత సమయం చర్చ జరుగుతున్నది, ఆ సమయంలో ప్రభుత్వం ఎంత సమయం మాట్లాడుతున్నది, ప్రతిపక్షాలు ఎంత సమయం మాట్లాడుతున్నారనే సమయాన్ని సెక్రటరీ గారు మాకు తెలియజేసిన ప్రకారం మా పార్టీకి కేటాయించిన సమయంలో మేం ఎంత మందిమి మాట్లాడాలనేది మేం నిర్ణయించుకొని మా సభ్యుల పేర్లు తమరికి ఇస్తాము. ఇటువంటి ప్రొసీజర్లు గతంలో ఉండేవి. కానీ ఇప్పుడు కేవలం పార్టీకి ఒక్కొక్కరికి మాత్రమే మాట్లాడే అవకాశమిస్తున్నందున ఇతర సభ్యులకు మాట్లాడే అవకాశం రావడం లేదు. కాబట్టి దయచేసి సభలో ఏ చర్చ చేపట్టినా కూడా ఎంత సమయం చర్చ జరుగుతుంది, ఆ సమయంలో మా ప్రతిపక్ష పార్టీలకిచ్చే సమయమెంత? మాకు కేటాయించిన సమయంలో ఇద్దరం, ముగ్గురం సభ్యులం మాట్లాడతామంటే ఆ పేర్లను సభాపతిగారు పరిగణనలోనికి తీసుకుంటే బాగుంటుంది. ఎందుకంటే మా పార్టీకి కేటాయించిన సమయాన్నే మేం పంచుకుంటాము.

అంతే కాకుండా గతంలో విప్‌లు గానీ చీఫ్ విప్‌లు గానీ శాసనసభా వ్యవహారాల మంత్రిగారు ప్రతిపక్ష పార్టీలతో కో ఆర్డినేట్ చేసుకునేవారు. కానీ గత రెండున్నర సంవత్సరాలుగా ఈ సభలో ఏ ఒక్క రోజైనా విప్‌లు గానీ చీఫ్ విప్‌లు గానీ శాసనసభా వ్యవహారాల మంత్రిగారు గానీ ప్రతిపక్ష పార్టీలైన మమ్మల్ని సంప్రదించడం జరగలేదు. Floor co-ordination is very important.

**10.20 ఉ.** సభ్యుల సంఖ్య సంగతి నాకు తెలుసు. ప్రస్తుతం ఆ చర్చకు పోవాలనుకోవడం లేదు. చీఫ్ విప్‌లు, విప్‌లు ప్రతిపక్షాలను పక్కదేశం సైనికులను చూసినట్లుగా కాకుండా, ఫ్లోర్‌ను కోఆర్డినేట్ చేయాలి, వారు ఫ్లోర్‌ను కోఆర్డినేట్ చేయలేనప్పుడు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి గారు కోఆర్డినేట్ చేయాలి. ఈ సభలో ఈ రోజు వరకు విప్ గానీ, చీఫ్ విప్ గానీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి కానీ ప్రతిపక్ష పార్టీలైన మమ్మల్ని సంప్రదించడం కానీ, ఏ అంశం చర్చకు తీసుకోవాలని అడగటం కానీ జరగలేదు. దయచేసి మీరు వారికి ఆదేశాలివ్వండి. Floor co-ordination is very important.

( ఈ దశలో మైక్ కట్ చేయడం జరిగింది)

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): అధ్యక్షా, నిన్న జరిగినటువంటి ఫీజు రియింబర్స్‌మెంట్ లఘు చర్చ విషయంలో క్లారిఫికేషన్స్‌ను తీసుకోవాల్సి ఉన్నది. ప్రతిపక్షాలకు ప్రొటెస్ట్ చేయాలనుకుంటే ప్రొటెస్ట్ చేయవచ్చు. గౌరవ ప్రతిపక్షాలు సభలో తమ వాయిస్‌ని వినిపించవచ్చని బిఏసిలో ముఖ్యమంత్రి గారు స్వయంగా చెప్పడం జరిగినప్పటికీ నిన్న ఆ విధంగా జరగలేదు. ఈ రోజు క్వశ్చన్ అవర్ తరువాత ఫీజు రియింబర్స్‌మెంట్‌పై క్లారిఫికేషన్స్‌ను చేపట్టడానికి ప్రభుత్వం ముందుకు రావడం జరిగింది. ప్రజల సమస్యలన్నింటిని నివృత్తి చేసే పద్ధతిలో సభ జరగాలని కోరుకుంటున్నాను.

శ్రీ కె. చంద్ర శేఖర్ రావు: అధ్యక్షా, మిత్రులు అక్బర్ గారు సభ్యులందరినీ మాట్లాడించాలని చెప్పారు. ఇక్కడ టైమ్ కోసమే తప్ప మరే ఉద్దేశం లేదు. ఇప్పటికే కూడా 20 నిమిషాల సమయం గడిచిపోయింది. The Government is ready to clarify things మరల ఉపన్యాసాలు కాదు. గౌరవసభ్యులు కిషన్ రెడ్డి గారు చర్చ ఉంటుదని అన్నారు, కానీ చర్చ కాదు కేవలం క్లారిఫికేషన్స్ ఉంటాయి. సభ్యులడిగే సందేహాలను నివృత్తి చేయడం జరుగుతుంది. తమరు పది,పదిహేను నిమిషాల సమయం కేటాయిస్తే దాని ప్రకారం నడుచుకుందాము. సింగరేణి అంశం గురించి చర్చించేటప్పుడు నేనే ఉంటాను. ఆ సంస్థ విలువ చాలా మందికి తెలువ వలిసిన అవసరం ఉంది. ఆ సంస్థ ఉత్తర తెలంగాణలో ఉన్నది. ఈ విషయం మిగతా అందరికి పూర్తిగా తెలవదు. కావున, ఆ విషయమ్మై డీటెయిల్డ్‌గా మాట్లాడండి. మంచి సలహాలు ఇవ్వండి. ఆ విధంగా ముందుకు పోదాము. మీరు, దయచేసి ఎజెండాను కొనసాగించండి.

جناب اکبرالدین اویسی (Janab Akbaruddin Owaisi): صاحب! سب کو موقع دینے میں وقت کی کوئی خرابی نہیں ہے۔ وقت دینا اس میں، یہ ایک اہم مسئلہ ہے۔ وقت کیسے ضائع ہوتا صاحب اس میں؟ Leader of the House بول رہے ہیں کہ وقت بچانے کے لئے ایسا کر رہے ہیں۔ تو کیا وقت کے واسطے all the political parties should keep quiet? The political parties should not air their views?

جناب کے۔ چندر شیکھر راؤ (Janab K.Chandrashekar Rao): اکبر صاحب! Nobody told you to keep quiet. Why do you say that unnecessarily? You cannot be so disgraceful.

جناب اکبرالدین اویسی (Janab Akbaruddin Owaisi): صاحب! سب پارٹیوں کو بولنے کا موقع دینا چاہئے۔ ہم یہاں وقت خراب کرنے کے لئے نہیں آ رہے ہیں۔

جناب کے۔چندر شیکھر راؤ (Janab K.Chandrashekar Rao): ٹھیک ہے بھائی! اس میں ہم سب سے اہم Question Hour لے لیں گے بول کر سوچے۔اس لئے میں بول رہا تھا۔میں آپ کی طرف point کر کے نہیں بولا۔

جناب اکبرالدین اویسی (Janab Akbaruddin Owaisi): صاحب! آپ بولنے کے بعد میں تو اس پر بولا بھی نہیں۔ میں کل کے مسئلہ پر تو بولا بھی نہیں۔صرف یہ بولا کہ سب پارٹیوں کو موقع اور chance دینا چاہئے۔اس میں وقت کیسے خراب ہوتا صاحب؟ یہ اہم مسئلہ ہے،اس پر دو گھنٹے بھی جاتے ہیں تو جانے دیجئے کیونکہ یہ طلباء کے مستقبل کا سوال ہے۔کالجس بند ہو رہے ہیں،اس کا سوال ہے۔

جناب کے۔چندر شیکھر راؤ (Janab K.Chandrashekar Rao): اکبر صاحب! بولنے کے انداز پر بھی depend کرتا۔بولنے کا نام لے کر پھر تقریریں شروع کر دے تو وہ ٹھیک بات نہیں ہے۔میں نے آپ اکیلے کو کچھ نہیں بولا۔ Mr.Akbaruddin Owaisi, I never said anything to you alone. کیوں آپ unnecessarily اپنے اوپر لے رہے ہیں؟

جناب اسپیکر (Mr.Speaker): Debate کے لئے نہیں، clarification کے لئے وقت دیں گے بول کر سی ایم صاحب نے بتا دیا ہے۔

جناب اکبرالدین اویسی (Janab Akbaruddin Owaisi): صاحب! ہم یہاں وقت خراب کرنے کے لئے نہیں آئے ہیں۔آپ take up کیجئے اس کو۔یہ کیسی بات ہے صاحب؟

جناب اسپیکر (Mr.Speaker): کوئی بھی یہاں وقت خراب کرنے کے لئے نہیں آئے ہیں۔

جناب اکبرالدین اویسی (Janab Akbaruddin Owaisi): صاحب! تعلیم حاصل کرنے کے بعد نوکریاں نہیں ہیں تو کیا ہم اس واسطے کالجس بند کردیں گے؟ وقت خراب ہو رہا ہے، ایسا بولیں گے، یہ کیا بات ہے صاحب؟ کیا یہ حکمرانی کا طریقہ ہے؟ یہ کیا بات ہے بتائیے۔ ہمارے پاس بندروں کے واسطے وقت ہے، مچھلیوں کے واسطے وقت ہے تو کیا طلباء کے لئے وقت نہیں ہے؟ ہمارے واسطے وقت نہیں ہے؟ بچے پڑھنا نہیں؟ تعلیم چھوڑ دیں؟ نوکریاں نہیں مل رہی ہیں بول کر ہم کالجس بند کردیں گے؟ یہ کیا بات ہے صاحب؟ پڑھائی انسان کو قابل بنانے کے واسطے ہے، اچھا بنانے کے واسطے ہے، نیک بنانے کے واسطے ہے، civilized citizen بنانے کے واسطے ہے۔ نوکری کہیں بھی مل سکتی اس کو تو کیا وہ پڑھنا نہیں؟ یہ کیا بات ہے صاحب؟

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, ప్రభుత్వానికి, మీకు కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. ఉదయం నేను మాట్లాడిన సబ్జెక్టును తీసుకురాకూడదని కాదు, అవసరాన్ని బట్టి అంశాన్ని చర్చకు తెచ్చినందున, అవసరం ఉన్నప్పుడు చర్చను వాయిదా వేయడంలో తప్పు లేదని అన్నాము. ఈ విషయమై మిమ్మల్ని అభినందిస్తున్నాము. మీరు స్టేట్‌మెంట్‌లో కాంగ్రెస్‌ను తిట్టకుండ లేరనమాట, ఈ విషయాన్ని నేను మరల మాట్లాడుతాను. విశాల భావంతో నిన్న అబరప్ట్‌గా జరిగిన విషయాన్ని మీరు, సభ అంతా అర్థం చేసుకున్నందున, పట్టుదల, పటిష్టకు పోకుండా ఆ విషయాన్ని మొదటగా పూర్తి చేసి క్వశ్చన్ అవర్‌ని తరువాత పూర్తి చేయలనేది చాలా మంది సభ్యుల అభిప్రాయం. నిన్న అంత సేపు దీక్ష చేసి ఇంత మంది సభ్యుల అభిప్రాయాన్ని ప్రభుత్వానికి గుర్తు చేశాము. మీరు అర్థం చేసుకున్నారు. మరల మాదే పట్టుదల అని కాకుండా, విషయాన్ని సరి చేయడానికి చేసేటువంటి అవకాశంగా తీసుకుంటే హుందగా ఉంటుంది. I once again request the Government and also the Chair. ముందుగా ఈ అంశాన్ని తీసుకోవడానికి ఆలోచించమని ఛైర్‌కు రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ కె. చంద్ర శేఖర్ రావు: అధ్యక్షా,నిన్న అబరప్ట్‌గా సభ ముగిసిందని వారు చెబుతున్నట్లుగా, ఇప్పుడు అబరప్ట్‌గా అడ్జర్న్ చేసి చెప్పాలంటే దానిలో ఫిగర్స్, స్టాటిస్టిక్స్ ఉంటాయి, సభ్యుల సందేహాలను క్లారిఫై చేయాల్సి ఉంటుంది. అధికారులను కూడా పిలవాలి. సమసి పోయిన విషయాన్ని వాస్తవంగా ఒప్పుకోరు. మేము ఫాల్స్ ప్రెస్టేజీకి పోదలచుకోలేదు. విద్యార్థులకు సంబంధించిన సెన్సిటివ్ విషయం, We have agreed for clarifying things అరగంట కానీ, గంట కాని We are ready. Any number of questions we are ready to answer. క్వశ్చన్ అవర్ తరువాత మీరు టైమిస్తామని చెప్పిన విధంగా టైమివ్వండి. The Government is ready.

MR. SPEAKER: Now, Question-Hour. Q.No. 138: Minister for Home.

(Interruptions)

శ్రీ నాయిని నరసింహా రెడ్డి (హోం శాఖ మంత్రి): అధ్యక్షా,........

( గౌరవ సభ్యులు జీవన్ రెడ్డి మరియు ఇతర కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ అవర్ తరువాత ఇమ్మిడియేట్‌గా ఆ అంశాన్ని టేకప్ చేద్దామని క్లారిటీ ఇవ్వడం జరిగింది. విద్యార్థుల విషయంలో గౌరవ సభ్యులందరికి ఉన్న కన్సర్న్‌కి ధన్యవాదములు తెలియజేస్తున్నాము. జీవన్ రెడ్డి గారూ, క్లారిఫికేషన్స్‌కు ఒప్పుకోనప్పుడు మాట్లాడాల్సిన మాట ఇది. క్లారిఫికేషన్స్‌కు టైమ్ ఇవ్వడానికి, ఎన్ని క్వశ్చన్స్‌ని అడిగినప్పటికి ఆన్సర్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది, క్లారిటీ రానప్పుడు మీరు డిమాండ్ చేయడంలో అర్థం ఉంటుంది. హోమ్ మినిస్టర్ గారు మాట్లాడండి.

10.30 ఉ. ( గౌరవ సభ్యులు జీవన్ రెడ్డి మరియు ఇతర కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### పోలీసు శాఖలో ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన ఉద్యోగుల రిలీవింగ్

ప్రశ్న నెం. 124 (138-సి)

సర్వశ్రీ శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ (మహబూబ్‌నగర్)– గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) పోలీస్ శాఖలో కానిస్టేబుల్ నుండి కమాండెంటు వరకు అన్ని కేడర్లలో గల 3000 మంది ఆంధ్రా స్థానిక ఉద్యోగులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, ఈ ఉద్యోగులను తెలంగాణ రాష్ట్రం నుండి రిలీవ్ చేయడమయిందా;

(ఇ) లేనట్లయితే, అందుకు గల కారణాలేమిటి?

హోం శాఖ మంత్రి (శ్రీ నాయిని నర్సింహారెడ్డి ): (అ) అవునండీ. విభజన తరువాత, శాఖలోని మొత్తం 10,315 మంది ఉద్యోగులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించడమయింది.

(ఆ) ఇప్పటివరకూ అన్ని కేడర్లలోని 431 మంది పోలీసు సిబ్బందిని తెలంగాణ రాష్ట్రం నుండి రిలీవు చేయడమయింది.

(ఇ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించిన పోలీసు సిబ్బందిని ఆంధ్రప్రదేశ్ కౌంటర్ పార్టులతో సంప్రదించి దశల వారీగా రిలీవు చేయడమవుతున్నది. ఒక్కసారే అందరినీ రిలీవు చేసినట్లయితే, తీవ్ర సిబ్బంది కొరత ఉత్పన్నం అయి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణాకు హైదరాబాదు ఉమ్మడి రాజధానిగా ఉన్నందున, ఇప్పటికీ హైదరాబాదులో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాజకీయ నాయకులకు, సంస్థలకు భద్రతను కల్పిస్తున్నందున, వీఐపి భద్రత, పీఎస్ భద్రత, శాంతి భద్రతల నిర్వహణలో వ్యతిరేక ప్రభావం ఉంటుంది. తదుపరి, తెలంగాణాకు అధికారులను కేటాయించినప్పుడు ఆంధ్రప్రదేశ్ ఉద్యోగులను రిలీవ్ చేయడమవుతుంది.

(సభ్యులు ఎస్.ఏ సంపత్ కుమార్ గారు మిగిలిన కాంగ్రెస్ సభ్యులు విద్యార్థుల బకాయిలను వెంటనే చెల్లించాలని నినాదాలు చేయసాగారు.)

శ్రీ చంద్ర శేఖర రావు : అధ్యక్షా, నేను మరొక సారి అప్పీల్ చేస్తున్నాను. క్వశ్చన్ అవర్‌లో అన్ని పార్టీలు మాట్లాడిన తరువాత క్లారిఫై చేస్తామన్నాము. క్వశ్చన్ అవర్ తరువాత టేకప్ చేస్తామంటే సున్నం రాజయ్య గారు కూడా సరే అన్నారు. ఉద్దేశ పూర్వకంగా సభను డిస్టబ్ చేస్తామంటే ఆ విషయాన్ని వారి విజ్ఞతకే వదిలేస్తాము. ప్రతిపక్ష నాయకులకు ఇది మంచి పద్ధతి కాదు. ప్రభుత్వం భేషజాలకు పోకుండా క్లారిఫై చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పిన తరువాత ఈ విధంగా చేయడమనేది బయట ప్రజలు కూడా చూస్తున్నారు. సభ జరగనీయకపోవడమే మా కర్తవ్యమంటే పీకి పడేయండి దానికేమీ ఇబ్బంది లేదు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : ఈ రకంగా సభ నడవనివ్వకపోవడం సబబు కాదు. బిజినెస్ జరగనివ్వండి. క్వశ్చన్ అవర్ తరువాత రిప్లై ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి గారే స్వయంగా చెప్పారు.

శ్రీ కె. జానా రెడ్డి : అధ్యక్షా, సభను ఆటంకపరచడం మా ఉద్దేశం కాదు. సమస్య పరిష్కారం కోసం ఆగిపోయిన డిస్కషన్‌ను పూర్తి చేసి తరువాత విషయానికి పోదామనేది మా ఉద్దేశం. అందుకని విశాల హృదయంతో మాట్లాడేందుకు సమయం ఇవ్వమని మరొకసారి రిక్వెస్ట్ చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : సదుద్దేశంతో సమస్య పరిష్కారం కోసం అందరూ రెడీగా ఉన్నారు. ఎట్టి పరిస్థితిలోనైనా సరే క్వశ్చన్ అవర్ పూర్తి చేసుకుందామని బిఏసిలో నిర్ణయించుకున్నాము. మీరందరూ సీనియర్ సభ్యులు సభ నడవడానికి సహకరించండి. క్వశ్చన్ అవర్ తరువాత కచ్చితంగా క్లారిఫికేషన్స్ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. సహకరించాల్సిందిగా మరొకసారి మనవి చేస్తున్నాను.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ : అధ్యక్షా, ఉద్యమం మొదలయ్యిందే పోలీసు డిపార్ట్‌మెంట్‌లో జరిగిన అక్రమాల పైన ఒక జడ్జిమెంట్ వచ్చినప్పుడు మా నాయకుడు సిద్ధిపేట సభలో లక్షల మందితో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఇది అన్యాయమని నా ప్రాణాన్ని పణంగా పెట్టి, రద్దు చేయిస్తానని ఈ అంశాన్ని తారా స్థాయికి తీసుకుపోయి ప్రాణాన్నయినా పణంగా పెట్టి తెలంగాణను తెచ్చుకున్నాము. ఈ సందర్భంలో పోలీసు డిపార్ట్‌మెంట్‌లో జరిగిన అక్రమాలపై పూర్తిగా మనం చర్చించాల్సిన అవసరం ఉంది. 70 శాతం ఉండాల్సిన తెలంగాణ బెటాలియన్‌లో ఆంధ్ర వాళ్లు ఉంటారు. ఆంధ్ర వాళ్ల బెటాలియన్‌లో కేవలం 5 శాతం మాత్రమే తెలంగాణ వాళ్లు ఉంటారు.

కనుక తక్షణమే వాళ్లను రిలీవ్ చేసి పంపించాల్సిన అవసరం ఉంది. సివిల్ పోలీసు డిపార్ట్‌మెంట్‌లో దాదాపు 6సార్లు రిక్రూట్‌మెంట్ జరిగింది. రాజ్యాంగలో 6 జోన్‌లు మాత్రమే ఉన్నాయి. ఫ్రీ జోన్ అనేది లేదు. కేవలం హైదరాబాదులో భూవములు ఆక్రమించుకోడానికి ఎమ్ఆర్ఓ ఆఫీసుల్లో ఆర్‌డీఓలు ఏ విధంగా ఉన్నారో, పోలీసు డిపార్ట్‌మెంట్‌లో కంప్లెయింట్ చేస్తే పోలీసులు మావాళ్లే ఉండాలని హైదరాబాదులో ఆంధ్ర వాళ్లు ఉండడానికే కుట్ర పన్ని ఫ్రీ జోన్ తెచ్చి 434 మందిని రిక్రూట్ చేశారు. ఇందులో కేవలం 174 మంది మాత్రమే తెలంగాణ వాళ్లు ఉన్నారు. 1985 నుండి 1989 బ్యాచ్‌కి సంబంధించిన వాళ్లు దాదాపు 98 మంది డిస్.పి., ఎ.ఎస్.పి, ఎస్.పిలుగా పని చేస్తున్నారు. ఇనీషియల్ స్టేజ్‌లో అపాయింట్‌మెంట్ తప్పుగా చేశారు కనుక వారిని వారి స్థానిక స్థలాలకు పంపించే ప్రతిపాదన ఏమైనా ఉందా? రెండవది మిగిలిన 69 మంది సిఐలు ఇంకా తెలంగాణలోనే పని చేస్తున్న చాలా మంది తమ ప్రాంతాలకు పోతామని అడుగుతున్న వారిని వారి ప్రాంతాలకు పంపే ప్రతిపాదన ఏమైనా ఉందా? దాదాపు 4000 మంది ఆంధ్ర వాళ్లు ఇక్కడ పని చేస్తున్నారు. కొత్తగా కమలనాథన్ కమిటీ 42, 58 రేషియోలో అలాట్‌మెంట్ చేసిన తరువాత కూడా తెలంగాణ వాళ్లు 42శాతం కంటే తక్కువగా ఉన్నారు. దాదాపు 26 మంది డి.ఎస్.పిలను ఇక్కడికి పంపిచడానికి లిస్ట్ తయారు చేసి పంపించారు. దీనిని కచ్చితంగా అడ్డుకోవాలి. అడ్డుకోకపోతే వీళ్లు చాలా యంగ్‌స్టర్స్ కాబట్టి, రానున్న కాలంలో ఐజి, డిఐజీలుగా ప్రమోషన్ పొందే అవకాశం ఉంది. ఆంధ్ర పోలీసులు మాపైన దౌర్జన్యాలు చేసి మా కళ్లముందరే ఎంతో మంది ఉస్మానియా విద్యార్థులను కొట్టి మాపైన ఏసిబి మరియు విజిలెన్స్ కేసులన్నీ తెలంగాణ ఉద్యమకారులపై వేసి మమ్మల్ని జైల్లో పెట్టించిన వారు ఇంకా ఉన్నారు కనుక వారిని అడ్డుకోవాల్సిన . . .

(మైక్ కట్ చేయబడింది.)

శ్రీ నాయిని నర్సింహా రెడ్డి: అధ్యక్షా, మా శ్రీనివాస్ గౌడ్ గారికి ఆవేశం ఎక్కువ. ఆయన ప్రశ్నకు సంబంధం లేకుండా మాట్లాడుతున్నారు. రాష్ట్రపునర్ విభజన తరువాత స్పెషల్ పోలీసు బెటాలియన్‌లలో కానిస్టేబుల్ నుండి కమాండెంట్ స్థాయి వరకు ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన మొత్తం 10,315 మంది కమలనాథన్ కమిటీ ద్వారా ఆంధ్ర ప్రదేశ్‌కు కేటాయించబడ్డారు.

**10.40 ఉ.** అధ్యక్షా, వీరిలో 7432 మంది ప్రస్తుత ఆంధ్ర ప్రదేశ్ బెటాలియన్‌లో పనిచేస్తున్నారు. మిగిలిన 2,878మంది తెలంగాణలో పని చేస్తున్నారు. వీరిలో, పేర్కొన్న విధంగా 431మందిని రిలీవ్ చేయగా, ఇంకా రిలీవ్ చేయవలసిన వారు 2,447 మంది ఉన్నారు. తెలంగాణ పోలీస్ శాఖ 9,041మంది కానిస్టేబుళ్లను, ఎస్సైలను కొత్తగా రిక్రూట్ చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నది. ఈ రిక్రూట్‌మెంట్ ప్రక్రియ పూర్తి కావస్తోంది. ఈ ప్రక్రియ పూర్తైన తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సిబ్బందిని, అధికారులను దశల వారీగా రిలీవ్ చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. తెలంగాణకు కేటాయించిన ప్రస్తుత ఆంధ్ర ప్రదేశ్ స్పెషల్ ఫోర్స్ బెటాలియన్‌లో పని చేస్తున్న వారు 300మంది ఉన్నారు.

శ్రీనివాస గౌడ్ గారు అడిగిన అంశమేమంటే, సమైక్యాంధ్ర ప్రదేశ్‌లో భాగంగా హైదరాబాద్ అందరికీ రాజధాని కనుక ఇక్కడ ఆంధ్రప్రదేశ్‌నాయకులు,మంత్రులు, అధికారులు ఉన్నందున వారికి సెక్యూరిటీ ఇవ్వాలి, కనుక మన వద్ద ఉన్న వారందరినీ ఇక్కడ నుండి పంపితే వారికి సెక్యూరిటీని అందించే విషయంలో, శాంతి భద్రతలను కాపాడే విషయంలో ఇబ్బందులు వస్తాయి. కనుక పోలీస్ శాఖలో ఆంధ్ర ప్రదేశ్‌కి సంబంధించిన అధికారులను ఇక్కడ ఉంచే ప్రశ్నే లేదు. కమలనాథన్ కమిటీ రిపోర్టు ఆధారంగా దశల వారీగా వీరిని రిలీవ్ చేస్తున్నాము. అందరినీ ఒకేసారి రిలీవ్ చేస్తే మా వద్ద షార్టేజ్ వస్తుంది. 9వేల మంది ఎస్సై, కానిస్టేబుల్‌లను అపాయింట్ చేసుకున్న తరువాత వీరందరినీ అక్కడికి పంపుతాము. ఆంధ్ర ప్రాంతం వారు ఇక్కడ ఉండడానికి వీల్లేదు, ఎక్కడి వాళ్లని అక్కడికి పంపుతాము. శ్రీనివాస్ గౌడ్ గారు ఆందోళన పడవలసిన అవసరం లేదు. కమలనాథన్ కమిటీ ఆధారంగా పని చేస్తున్నాము.

శ్రీ జి.కిషన్ రెడ్డి: అధ్యక్షా, ఈ ప్రశ్న, ఇప్పుడు మాట్లాడుతున్న టాపిక్‌కి సంబంధించినది కాదు. కాని ఈ విషయం అవసరం కనుక తెలియజేస్తున్నాను. శాసన సభలో ఇక్కడ ఆంధ్ర ప్రాంతం వారు ఎవరూ ఉండకూడదని అంటున్నారు. క్లాస్ ఫోర్ ఎంప్లాయిస్ ప్రస్తుతం ఆంధ్ర ప్రాంతంలో పని చేస్తున్నారు. ఇక్కడ ఈ విధంగా మాట్లాడితే తెలంగాణ ప్రజల గురించి ప్రభుత్వం కూడా ఆలోచించాలని కోరుతున్నాను. తెలంగాణ ప్రాంత ఉద్యోగుల సంగతి కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలి. మీరు ఆందోళనలు చేసి మమ్మల్ని హైదరాబాద్ నుంచి గెంటేశారు, మీరు ఇక్కడ ఏ విధంగా పని చేస్తున్నారని, ప్రతిరోజు మనవారిని అవమానం చేస్తున్నారు. కె.టి.ఆర్ గారితో సమావేశం జరిగినప్పుడు దసరా పండుగలోపు తెస్తామని తెలిపారు. కొత్త జిల్లాలు ఏర్పాటు చేశారు, కనుక అక్కడక్కడ వీరిని అడ్జస్ట్ చేయమని అడుగుతున్నాను. ఒక ఐదు నిమిషాలు లేట్‌గా ఆఫీస్‌కి వెళితే అబ్సెంట్ వేస్తున్నారని, శనివారం, ఆదివారం కూడా సెలవు ఇవ్వనందున చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్లు కిరాయికి మన ప్రాంతం వారికి ఇవ్వడం లేదు. బయటికి చెప్పలేనన్ని

అవమానాలు పడుతున్నారు కనుక వారందర్నీ ఈ ప్రాంతానికి తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ వి.శ్రీనివాస గౌడ్‌: అధ్యక్షా, సివిల్ పోలీసులు 69మంది ఎస్‌హెచ్‌ఓలుగా పని చేస్తున్నారు. డిజిపి ఆఫీసులో కొంతమంది ఆంధ్ర ప్రాంతం వారు క్లర్క్‌లుగా పని చేస్తున్నారు. కమల్‌నాథన్ కమిటీ వారు అడిగినప్పుడు తప్పుడు నివేదికలు ఇచ్చి 69 ఎస్‌హెచ్‌ఓల్లో పనిచేస్తున్నారు. కొత్తగా 26మందిని అక్రమంగా టెంటెటివ్ లిస్ట్‌ను కమల్‌నాథన్ కమిటీ అలాట్ చేస్తోంది. కనుక వెంటనే కమిటీ వారిని అప్రోచ్ చేసుకుని వీరిని కూడా ఆపాల్సిన అవసరం ఉంది. తెలంగాణ ఉద్యమ సమయంలో మమ్మల్ని కొట్టిన వారు మా కళ్ల ముందు ఉంటే.........

(అంతరాయం)

(మైకు కట్ చేయబడింది.)

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: అధ్యక్షా, క్లాస్‌ఫోర్ ఎంప్లాయిస్ గురించి కిషన్ రెడ్డి గారు మాట్లాడిన మాటలు వందశాతం కరెక్టని తెలియజేస్తున్నాను. మొన్న రవీంద్రభారతిలో ఎన్‌జిఓల సమావేశం జరిగినప్పుడు, వారందరూ కూడా ఇక్కడికి వస్తామని అప్పీల్ చేశారు. కేటిఆర్ గారు, ముఖ్య మంత్రి గారితో మాట్లాడి అతి తొందరలో వారిని ఇక్కడికి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తామని అన్నారు. కమల్‌నాథన్ కమిటీని కేంద్ర ప్రభుత్వం నియమించినందున, ఆ కమిటీ ప్రక్రియ పూర్తైన తరువాత మన ప్రాంత ఎస్సైలు, కానిస్టేబుళ్లు 9వేల మందిని అపాయింట్ చేసుకున్న తరువాత వీరిని పంపే విధంగా చూస్తామని తెలియజేస్తున్నాను. ఎందుకంటే, మన ప్రాంతంలో షార్టేజ్ రాకుండా, వారిని ఇక్కడికి తీసుకువచ్చి, వీరిని అక్కడ రీప్లేస్ చేస్తాము. ఎస్కార్ట్, శాంతి భద్రతలు కాపాడేందుకు ఇబ్బందులున్నందున, మా ప్రభుత్వం కూడా తొందర పడడం లేదు. మన వద్ద పోలీస్ ట్రైనింగ్ తీసుకుంటున్న వారిని రిక్రూట్‌మెంట్ చేసుకున్న తరువాత, తప్పకుండా అన్ని విషయాలపై రివ్యూ చేసి అందరికీ న్యాయం జరిగే విధంగా చూస్తామని తెలియజేస్తున్నాను.

## బి.పి.ఎల్. కుటుంబాలకు 6 కిలోల బియ్యం

ప్రశ్న నెం. 126 (196-సి)

సర్వశ్రీ దుర్గం చిన్నయ్య (బెల్లంపల్లి), బానోతు శంకర్‌నాయక్ (మహబూబాబాద్)- గౌరవనీయులైన ఆర్థిక, ప్రణాళిక, పౌరసరఫరాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలోని దారిద్ర్య రేఖకు దిగువున వున్న కుటుంబాలకు కిలో ఒక్కింటికి రూ.1/- చొప్పున ప్రతీ కుటుంబ సభ్యునికి 6 కిలోల బియ్యాన్ని ప్రభుత్వం సమకూరుస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, సబ్సిడీ బియ్యం పథకాన్ని పొందడానికి కుటుంబ సైజుపై ఏదేని పరిమితి వుందా;

ఇ) సబ్సిడీ బియ్యం పథకం క్రింద వర్తింపు చేసిన కుటుంబాల సంఖ్య ఎంత;

ఈ) సదరు పథకంపై ఖర్చు చేస్తున్న మొత్తం ఎంత?

ఆర్థిక, ప్రణాళిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ( శ్రీ ఈటల రాజేందర్ ): అ) అవునండీ.

ఆ) ప్రతీ వ్యక్తి నెలకు 6 కిలోల చొప్పున పొందుతున్నందున కుటుంబంలోని సభ్యుల సంఖ్యపై ఎటువంటి పరిమితి లేదు.

ఇ) 273,66,328 మంది లబ్ధిదారులను వర్తింపు చేస్తూ పథకం ద్వారా 85,32,880 కుటుంబాలు ప్రయోజనం పొందుతున్నాయి.

ఈ) 2016-17 సంవత్సరానికి బడ్జెటులో రూ.2200 కోట్లను కేటాయించడమయింది.

శ్రీ దుర్గం చిన్నయ్య: అధ్యక్షా, పేదలకు కడుపునిండా తిండి పెట్టాలన్న ధ్యేయంతో మన ముఖ్య మంత్రి గారి మేధోమథనం నుంచి పుట్టిన పథకం ఇది. రాష్ట్రంలోని దారిద్ర్య రేఖకు దిగువున వున్న కుటుంబాలకు కిలో బియ్యం రూ.1/- చొప్పున, ప్రతీ కుటుంబ సభ్యునికి 6 కిలోల బియ్యాన్ని ప్రభుత్వం అందిస్తున్న విషయం వాస్తవమేనా తెలపాలని గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను. అదే విధంగా సబ్సిడీ బియ్యం పథకాన్ని వినియోగించుకోవడానికి కుటుంబ సభ్యుల సంఖ్యను, గత ప్రభుత్వాలు కుటుంబంలో మనిషికి నాలుగు కిలోల చొప్పున 20కిలోల వరకు సీలింగ్ పెట్టారు. మన ప్రభుత్వం సీలింగ్‌ను ఎత్తివేసి ఎంత మంది కుటుంబ సభ్యులు ఉన్నా కూడా అంత మందికి బియ్యాన్ని అందిస్తున్న మాట వాస్తవమేనా, ఈ పథకానికి ఎంత ఖర్చు పెడుతున్నది? ఎన్ని కుటుంబాలకు ఈ పథకాన్ని అందచేస్తున్నామనే విషయాలను తెలపాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**10.50 ఉ.** శ్రీ బానాత్ శంకర్ నాయక్: అధ్యక్షా, ఇప్పటివరకు ఎంత మందికి సన్నబియ్యం ఇచ్చారు? కుటుంబంలో ఉన్న వారందరికి ఇస్తున్నారా? ఆ వివరాలు చెప్పవలసినదిగా కోరుతున్నాను. సబ్సిడీ బియ్యం పథకాన్ని వినియోగించుకోవడానికి కుటుంబసభ్యుల సంఖ్య పరిమితి ఏమైనా ఉందా? గత ప్రభుత్వాలు ఎస్‌సి, ఎస్‌టి హాస్టల్ విద్యార్థులను పట్టించుకోలేదు. వారందరికి ఈ ప్రభుత్వం సన్నబియ్యం ఇస్తున్నందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ సదరు పథకం కోసం ఖర్చు చేస్తున్న డబ్బు ఎంత ? అలాగే రేషన్ కార్డు విషయంలో ప్రజలు చాలా ఇబ్బందిపడుతున్నారు. రేషన్ కార్డులను ఏ పిరియడ్‌లోపు పూర్తి చేస్తారు వంటి వివరాలు చెప్పవలసినదిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఈటెల రాజేందర్: అధ్యక్షా, రాష్ట్రం ఏర్పడిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రిగారు పేదల కోసం సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించింది. గ్రామాలలో ఉన్న పేదవాళ్లకు గతంలో సంవత్సరానికి రూ.60వేల ఆదాయం ఉంటే రేషన్ బియ్యం ఇచ్చే వాళ్లు, ఇప్పుడు మన ముఖ్యమంత్రిగారు రూ.1,50,000లు ఉన్న వారందరికి కూడా ఈ పథకాన్ని వర్తించే విధంగా చేశారు. అర్బన్ ఏరియాలో ఉన్న వాళ్లకు రూ.75వేల ఆదాయం ఉంటే గతంలో బియ్యం ఇచ్చేవారు. ఇప్పుడు రూ.2లక్షలు ఉన్న వారికి కూడా ఈ స్కీమ్ వర్తిస్తుంది. గౌరవ ముఖ్యమంత్రిగారు గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయదారుల గురించి ఆలోచించి గతంలో ఒటిన్నర ఎకరాలు తడిపొలం ఉన్న వారికి ఏ విధంగా బియ్యం ఇచ్చారో ఆ విధంగా ఇప్పుడు మూడున్నర ఎకరాలు ఉన్న వారికి కూడా ఇస్తున్నారు. అలాగే గతంలో రెండున్నర ఎకరాల మెట్టపొలాలు ఉన్న వారికి బియ్యం ఇచ్చే వారు ఇప్పుడు ఏడున్నర ఎకరాలు ఉన్న వారికి కూడా బియ్యం ఇస్తున్నారు. అంటే ఈ రాష్ట్రంలో ఎవరు కోరిన వారికి తెల్లరేషన్ కార్డులు ఇచ్చి ఆరు కిలోల బియ్యం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము. గతంలో 4కిలోల బియ్యం ఇచ్చేవారు. ఒక మనిషికి అవి సరిపోవని, మళ్లీ వాళ్లు బయట కొనుక్కుని తినే పరిస్థితి రావద్దని 4కిలోల నుంచి 6కిలోలకు పెంచడం జరిగింది. గతంలో కుటుంబంలో ఎంత మంది ఉన్నా 20కిలోలు మాత్రమే క్యాప్ ఉండేను. తెలంగాణ ప్రభుత్వం ఆ క్యాప్‌ను తీసివేసింది.

భారతప్రభుత్వం కూడా నేసనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్‌ను తీసుకొని వచ్చింది. దీని ప్రకారం భారతప్రభుత్వం బిలోపావర్టీ కాని కుటుంబాలను రూ.1,96,69,600గా గుర్తించారు. గ్రామీణ ప్రాంతంలో 9.69శాతం, పట్టణ ప్రాంతాలల్లో 41.14శాతం మాత్రమే గుర్తించారు. కేంద్రప్రభుత్వం రూ.1,96,69,600 మందిని గుర్తించిపప్పటికి , తెలంగాణప్రభుత్వం అదనంగా 36లక్షల కుటుంబాలు అంటే 81.97మంది లబ్దిదారులు ఉన్నారు. అంటే ఒక్క మాటలో చెప్పాలంటే కేంద్రప్రభుత్వం సమారు ఒక కోటి తొంభైలక్షల మందికి బియ్యం ఇస్తే, రాష్ట్రప్రభుత్వం రెండుకోట్ల డెభై మూడు లక్షల పైచిలుకు ప్రజలకు ఈ రోజు బియ్యం అందిస్తున్నది. ఒక కిలో బియ్యం రూ.3లకు కేంద్రప్రభుత్వం అందిస్తున్నది. తెలంగాణ ప్రభుత్వం కిలో బియ్యం కేవలం రూ.1 మాత్రమే తీసుకుంటుంది. రాష్ట్రప్రభుత్వం కేంద్రంతో కలిపి 6500కోట్ల నుంచి 7వేల కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం నుంచి ఈ పేద ప్రజల బియ్యం మీద ఖర్చు పెడుతుందని తమరి ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ బానాత్ శంకర్ నాయక్: మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వ జూనియర్, డిగ్రి కాలేజీలకు కూడా వర్తించే విధంగా చేస్తున్నారా లేదా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని వర్తింపచేయాలని చెప్పారు. సంబంధింత డిపార్ట్‌మెంట్ ప్రాసెస్ చేస్తున్నది. తప్పకుండా ఇంటర్మీడియట్ పిల్లలకు మధ్యాహ్న భోజనం పెడతాము.

## శస్త్ర చికిత్సా సామాగ్రి మరియు మందుల కొనుగోలు

ప్రశ్న నెం. 127(1963)

సర్వశ్రీ జి.కిషన్ రెడ్డి, డా.కె.లక్ష్మణ్ (ముషీరాబాద్), ఎన్.వి.ఎస్.ప్రభాకర్ (ఉప్పల్), చింతల రామచంద్రారెడ్డి (ఖైరతాబాద్) – గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ఔషధాలు, శస్త్ర చికిత్స సంబంధిత వస్తువుల కొనుగోలులో అవినీతి జరిగిన విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;

ఆ) వివిధ కంపెనీలు నాసిరకం ఔషధాలను సరఫరా చేస్తున్న విషయం వాస్తవమేనా;

ఇ) అయితే, నాణ్యతా ప్రమాణాలు అనుసరించని కంపెనీలపై తీసుకుంటున్న చర్య ఏమిటి?

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గారు (డా. సి.లక్ష్మారెడ్డి ): అ) లేదండీ, ఔషధాలు మరియు శస్త్రచికిత్స సంబంధ వస్తువుల కొనుగోలులో పూర్తి పారదర్శక ఇ–సేకరణ విధానాన్ని అనుసరించడ మయింది.

అ) లేదండీ, ఉత్పాదకుల నుండి నాణ్యత విశ్లేషణ నివేదికలతో పాటు ఔషధాలను కొనుగోలు చేయడమయింది. జాబితాలో ఉన్న ల్యాబ్‌లలో ఔషధాల బ్యాచ్‌లన్నింటి నాణ్యతను విశ్లేషించడమయింది.

ఇ) 1) ప్రామాణికనాణ్యత లేని ఔషధాలని నివేదించినట్లయితే, వారికి రావలసిన బిల్లుల నుండి చెల్లింపులను మినహాయించడమవుతుంది.

2) తక్కువ నాణ్యత కలిగిన వస్తువులను బ్లాక్‌లిస్ట్‌లో ఉంచడమవుతుంది, తీవ్రతను బట్టి సంస్థలను బ్లాక్ లిస్ట్‌లో చేర్చడమవుతుంది.

3) బ్లాక్ లిస్ట్‌లోచేర్చిన సంస్థల నుండి తదుపరి సేకరణలను చేపట్టరు.

శ్రీ జి.కిషన్ రెడ్డి: అధ్యక్షా, ఏ విధానం అయితే ఉమ్మడి రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ వైద్యశాలల్లో మందుల కొనుగోలు కోసం ఉందో అదే విధానాన్ని ఇక్కడ అవలంభిస్తున్నారు. అనేక రకాల అవినీతి ఇందులో కనిపిస్తున్నది. ప్రతిస్టోర్‌లో రెండు నెలలకు సరిపడ మందులు ఉండాలి. కానీ, ఎక్కడా మందులు లేవు. 30 శాతం మంది యాంటిబయాటిక్స్‌ను కొంటున్నారు. చాలా కంపెనీలకు ప్రభుత్వం ఆరు నెలల నుంచి పేమెంట్ ఇవ్వడం లేదు. మొదటి క్వార్టర్ మాత్రమే రిలీజ్ చేయడం జరిగింది. మందుల కొనుగోలు బడ్జెట్‌ను ఎట్టి సందర్భంలో ఆపవద్దని మీ ద్వారా మనవి చేస్తున్నాను. ఇప్పుడున్న వైద్య కంపెనీలన్నీ బయట రాష్ట్రాల కంపెనీలు. హైదరాబాద్‌లో ఏజెంట్లను పెట్టుకొని వాళ్లు టెండర్లలో పాల్గొంటున్నారు.

ఇటీవల సరోజిని దేవి కంటి ఆసుపత్రిలో నాణ్యతలేని ఐవి ఫ్లూయిడ్స్ సరఫరా చేయడం వలన చాలా మందికి అనేక రకాల ఇబ్బందులు వచ్చాయి. చాలా మందికి కళ్లు పోయాయి. ఇంకా ఆ స్టాక్ ఆ ఆసుపత్రులల్లో అలాగే ఉన్నది. ఆ కంపెనీ మీద ఇంత వరకు చర్యలు తీసుకోలేదు. ఏ కంపెనీ అయితే మందులు సరఫరా చేసిందో ఆ కంపెనీ నుంచే ఇతరులు కొనుగోలు చేస్తున్నారు. అది నాగపూర్‌కు సంబంధించిన కంపెనీ. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కంపెనీల ప్రాడెక్ట్‌లను నాణ్యమైనవని ఎవరు గుర్తిస్తున్నారు? వారు ఈ–టెండర్‌లో పాల్గొంటే ఆ రాష్ట్రాలు ఇచ్చినటువంటి నాణ్యత లేని సర్టిఫికేట్లనే మనం ఆమోదిస్తున్నామా? మనకు ఇతర రాష్ట్రాల నుంచి మందులు వచ్చినప్పుడు వాటిని టెస్ట్ చేయడానికి ప్రభుత్వం ఏమైనా స్వంత టెస్టింగ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తున్నదా? సరోజిని దేవి కంటి ఆసుపత్రిలో నాణ్యతలేని ఐవి ఫ్లూయిడ్స్‌ను సరఫరా చేసిన వారిపైన ఎటువంటి చర్యలు తీసుకున్నారనే విషయాన్ని ప్రభుత్వం చెప్పాలి. మన రాష్ట్రంలో ఇప్పటివరకు ఎన్ని కంపెనీలు నాసిరకం మందులను సరఫరా చేసినట్లు మీరు గుర్తించారు. వాటి మీద తీసుకున్న చర్యలేమిటో చెప్పవలసినదిగా నేను ప్రభుత్వానికి కోరుతున్నాను. ఈ రోజు ప్రభుత్వ ఆసుపత్రులల్లో జ్వరం వస్తే పారాసెటమాల్ టాబ్లెట్స్ ఉండడం లేదు, సుగర్,బిపి, బి.కాంప్లెక్స్ మందులు ఉండడం లేదు. రోజు వారి అవసరాలకు సంబంధించిన మందులు చాలా తక్కువగా ఉన్నాయి. 30 నుంచి 40శాతం మాత్రమే ఉన్నాయి.

**11.00 ఉ.**

ఆ రకంగా రోజువారీ అవసరాల కోసం వాడే మందులు 30, 40 శాతం షార్టేజ్‌లో ఉన్నాయి, చిన్న పిల్లవాడికి జ్వరం వస్తే మందులు అందుబాటులో లేని పరిస్థితి ఉంది. సర్జికల్ ఐటమ్స్, ఆపరేషన్ చేసేటప్పుడు కావాల్సిన గ్రీన్ క్లాత్ అందుబాటులో ఉండడం లేదు. డాక్టర్లు వేసుకునే ఆప్రాన్స్ అందుబాటులో ఉండడం లేదు. స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు వాడతాము. మనం స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలను కొనుగోలు చేస్తున్నాము, కానీ అవి నాణ్యతగా ఉన్నాయా లేవా అని చూసే సిస్టం మన దగ్గర లేదు. దాని గురించి కూడా ఆలోచించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. హెల్త్‌క్లినిక్స్‌లో రూ.7, 8 కోట్ల మందులు ఎక్స్‌పైరీ డేట్ అయిపోయి స్టోర్స్‌లో పడి ఉన్నాయి. నల్గొండ జిల్లాలోనే రూ.10 లక్షల మందులు ఎక్స్‌పైరీ అయినవి ఉన్నాయి. దాని మీద తగు చర్య తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ సండ్ర వెంకట వీరయ్య (సత్తుపల్లి): అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గారిని కోరేది, "అస్సీ" అనే మందుల కంపెనీని 2013వ సంవత్సరంలో పశ్చిమబెంగాల్ ప్రభుత్వం నిషేధించింది. ఈ కంపెనీ సరఫరా చేస్తున్న మందుల్లో బ్యాక్టీరియా వచ్చి మందులు నాసిరకంగా ఉన్నాయని తేలింది. వారు మనకు పంపిన మందుల్లో 2018 వరకు ఎక్స్‌పైరీ డేట్ ఉన్నని పంపినా, 2016 లోనే సీసాలో ఫంగస్ రావడం జరిగింది. పశ్చిమబెంగాల్లో ఆ కెంపెనీని నిషేధించినా మనమెందుకు మన రాష్ట్రంలో అనుమతిస్తున్నాము. ఆ కంపెనీ మీద ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని మీ ద్వారా అడుగుతున్నాను.

మన రాష్ట్రంలో సరోజినీ కంటి హాస్పటల్ చాలా ప్రఖ్యాతి గాంచింది. అక్కడ బ్యాచ్ నెం. 16,381 ఉపయోగించడం వల్ల ఇబ్బందికర పరిస్థితులు తలెత్తాయి. 16,381 బ్యాచ్‌లో వచ్చిన ఈ ఫంగస్‌ను ఎవరు సరఫరా చేశారు, దాని మీద మీరు ఎలాంటి చర్యలు తీసుకున్నారు. గాంధీ హాస్పటల్లో కూడా యంత్రాలకు, పరికరాలకు సంబంధించి కొరత ఉంది, ఎం.ఆర్.ఐ. సిటీ స్కాన్ కూడా పాత

బడింది. వాటి గురించి ప్రభుత్వ దృష్టికి వచ్చిందా అని అడుగుతున్నాను. ఫీవర్ హాస్పటల్లో ఎక్స్‌రేకు సంబంధించి, ఉస్మానియా హాస్పటల్లో డయాలసిస్‌కు సంబంధించి పరికరాలు లేక రోగులు ఇబ్బంది పడుతున్నారు. పిల్లల హాస్పటల్ అయిన నిలోఫర్‌కు సంబంధించి ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలని కోరుతున్నాను. నిమ్స్ హాస్పటల్లో వెంటిలేటర్లకు సంబంధించిన సమస్య ఉంది. ఈ విషయాన్ని గతంలో మంత్రి గారి దృష్టికి కూడా తీసుకు వచ్చాము. చాలా మంది ప్రమాదాలకు గురైన వారు ప్రఖ్యాతి గాంచిన నిమ్స్ హాస్పటల్లో బిల్లులు తక్కువ ఉంటాయి కాబట్టి ఇక్కడకు వస్తున్నారు. నిమ్స్ ఎమర్జెన్సీ వార్డ్‌లో వెంటిలేటర్లు లేకపోవడంతో ప్రైవేట్ హాస్పటల్స్‌కు వెళ్లడంతో లక్షల రూపాయల బిల్లులు వేసి వారిని ఇబ్బంది పెడుతున్నారు. దీని మీద కూడా మంత్రి గారు తగు చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

డా. సి.లక్ష్మా రెడ్డి: సభ్యులు అడిగిన దాంట్లో కొన్ని క్వశ్చన్స్ రిపీట్ కావడం గతంలో కూడా ఇదే హౌస్‌లో అడగడం దానికి పూర్తిగా సమాధానం చెప్పడం జరిగింది. 2014లో టి.ఎస్.ఎమ్.ఎస్.ఐ.డి.సి. ఏర్పడిన నాటి నుంచి పూర్తిగా ట్రాన్స్‌పరెంట్‌గా ఈ ప్రొక్యూర్‌మెంట్ ద్వారా మందుల కొనుగోలు జరుగుతోంది. పారదర్శకతతో కూడిన ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా బిడ్ ఎవాల్యూషన్ చేయడం జరుగుతోంది. టెండర్లో పాల్గొనే కంపెనీలు నిర్దిష్టమైన ప్రాంతాలను ఆన్‌లైన్ పద్ధతిలోనే ఎన్నుకోవాల్సి ఉంటుంది. ఈ విషయం సభ్యులందరికీ తెలియాల్సిన అవసరం ఉంది. గతంలో మందుల కొనుగోలు విషయంలో గాని, సర్జికల్ విషయంలో గాని టెండర్లలో కొన్ని లొసుగులున్న మాట వాస్తవం. వాటిని పూర్తిగా సరిదిద్దడం జరిగింది. మందుల కొనుగోలులో సర్జికల్ కొనుగోలులో ఎక్కడ కూడా నాసిరకం రాకుండా ప్రయత్నాలు జరుగుతున్నాయి. కిషన్ రెడ్డి గారు చెప్పినట్లు వేరే రాష్ట్రంలోని కంపెనీల వారు కూడా ఇక్కడ టెండర్లలో పాల్గొనడం జరుగుతోంది. అలా టెండర్లు వేసిన కంపెనీలను ఇక్కడ నుంచి నిపుణులతో కమిటీ వేసి అక్కడకు వెళ్లి పూర్తిగా చెక్ చేసి మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ ఎలా ఉంది నాణ్యత ఎలా ఉంది అన్నీ పరిశీలిస్తున్నాము. గతంలో ఇలాంటి పరిస్థితి లేదు. మన ప్రభుత్వం వచ్చిన తరువాతనే నాణ్యతను పెంచే దిశగా మంచి మందులను కొనే దిశగా ఎన్నో రకాల స్టెప్స్ తీసుకోవడం జరుగుతోంది. దాంట్లో ఎలాంటి సమస్య ఇప్పటి వరకు రాలేదు. ఆస్సీ ఫార్మా గురించి చెప్పాలంటే ఆ కంపెనీ మీద కోర్టులో కేసు నడుస్తోంది. వాళ్లను బ్యాక్‌లిస్ట్‌లో పెట్టడం జరిగింది. వాళ్లు సప్లై చేసిన మందులను తీసి ప్రక్కన పెట్టడం జరిగింది.

ఉస్మానియా, గాంధీ, నీలోఫర్ హాస్పటల్స్‌లో ఎక్విప్‌మెంట్ గురించి వీరయ్య గారు అడిగారు, ఆ ఎక్విప్‌మెంట్ పాతగా అవడంతో కొత్త వాటిని కొన్ని తీసుకున్నాము, ఇంకా కొత్తవి కొన్ని ప్రాసెస్‌లో ఉన్నాయి. త్వరలోనే పూర్తిగా ఎక్విప్‌మెంట్‌ను ఏర్పాటు చేస్తాము. సెంట్రల్ గవర్నమెంట్ చేసే డ్రగ్ అండ్ కాస్మటిక్ యాక్ట్ ఏదైతే ఉందో అది 1940లో చేసిన యాక్ట్. అదే ఇంకా నడుస్తోంది. ఈ మధ్యనే కేంద్ర ప్రభుత్వం ఈ యాక్ట్‌కు అమెండ్‌మెంట్ ఇవ్వడానికి ప్రయత్నిస్తోంది. బహుశా అది వచ్చే పార్లమెంటు సమావేశంలో పెట్టే అవకాశం ఉంది. డ్రగ్స్ నియంత్రణ కేంద్ర ప్రభుత్వ యాక్ట్ ద్వారా జరుగుతుంది కాబట్టి వారు ఈ మధ్యనే దాని మీద పూర్తిగా చర్చలు జరిపి ఈ డ్రగ్ యాక్ట్‌ను అమెండ్‌మెంట్ చేసి నాణ్యత గల మందులు వచ్చే దిశగా నాణ్యత లేని కంపెనీల మీద యాక్షన్ తీసుకునే దిశగా చర్యలు చేపట్టడం జరిగింది. యాక్ట్ వచ్చిన తరువాత మనం దాన్ని ఫాలో అవుదాము. ఇప్పటికీ మనం ప్రభుత్వ పరంగా రాష్ట్రంలో కొనే మందులు, సర్జికల్ విషయంలో ఎలాంటి రాజీ లేకుండా మంచి మందులను సర్జికల్స్‌నే కొనడం జరుగుతోంది అధ్యక్షా.

శ్రీ జి. కిషన్ రెడ్డి: ఇదే శాసనసభలో ఉస్మానియా, గాంధీ, నీలోఫర్‌ల మీద చాలా సార్లు చర్చ జరిగినా ఇప్పటికీ అక్కడి పరిస్థితులు మెరుగు లేదు. దాన్ని రెగ్యులర్‌గా మానిటరింగ్ చేయడం కోసం మీరు ఆల్ పార్టీ మీటింగ్ లేదా ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ గాని పెట్టి మనమంతా కలిసికట్టుగా ఈ హాస్పటల్స్ పని తీరు మెరుగు పడడానికి ప్రయత్నం చేసినట్లైతే మన ఇమేజ్ కూడా పెరుగుతుంది. ఇటీవల గాంధీ హాస్పటల్లో పేషంట్‌తో పాటు వచ్చిన అటెండర్ లిఫ్ట్‌లో పడి చనిపోయాడు. ఆ సమయంలో నేను హాస్పటల్ సూపరింటెండెంట్‌కు ఫోన్ చేసి పేషంట్ అటెండర్ లిఫ్ట్‌లో పడిపోయాడు తగు జాగ్రత్తలు తీసుకోమన్నా తీసుకోకపోవడంతో ఆ అటెండర్ చనిపోవడం జరిగింది. ప్రభుత్వ పరంగా అత్యంత ప్రతిష్ఠాత్మకమైన హాస్పటళ్ల పని తీరును మెరుగు పర్చడం కోసం మీరు కొన్ని చర్యలు తీసుకోవాలి మేము సలహాలు ఇస్తాము. ఇక్కడ సమయం సరిపోదు కాబట్టి మీరు ఆల్ పార్టీ మీటింగ్ పెట్టండి. డబ్బులు ఖర్చు పెడుతున్నాము. సానిటేషన్ కోసం డబ్బులు ఖర్చు పెడుతున్నా శుభ్రంగా ఉండడం లేదు. ఇవన్నీ చర్చించుకుందామని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా. సి. లక్ష్మారెడ్డి: కిషన్ రెడ్డి గారు చెప్పిన సూచనల ప్రకారం అందరి సలహాలు సూచనలు తీసుకుంటాము. ఉస్మానియా, గాంధీల్లో గతం కంటే పరిస్థితులు మెరుగుపడ్డాయని గమనించాలని కోరుతూ, ఇంకా చేసేది చాలా ఉంది కాబట్టి మీ అందరి సలహాలు సూచనలు తీసుకుంటాము.

## నల్లవాగు ప్రాజెక్టు కాలువల ఆధునీకరణ

ప్రశ్న నెం. 128(178)

సర్వశ్రీ ఎం.భూపాల్‌రెడ్డి (నారాయణ్‌ఖేడ్):– గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) నారాయణ్‌ఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గం సిర్గపూర్ మండలంలోని నల్లవాగు ప్రాజెక్టు కాలువలను ఆధునీకరించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా ;

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి ;

ఇ) సదరు ప్రతిపాదనను ఎప్పటిలోగా అమలు చేయడమవుతుంది ?

సాగు నీటి శాఖ మంత్రి (శ్రీ టి. హరీష్‌రావు): అ) అవునండీ.

ఆ) గోదావరి పరీవాహక, పి అండ్ డి, కమీషనరు నుండి రూ.1900.00 లక్షల మొత్తం కోసం అందిన నల్లవాగు ఆధునికీకరణ ప్రతిపాదన పరిశీలనలో ఉంది.

ఇ) వచ్చే ఆర్థిక సంవత్సరంలో దీన్ని అమలు చేయాలని ప్రభుత్వం ఆశించడమయింది.

శ్రీ ఎం. భూపాల్‌రెడ్డి: ఉమ్మడి రాష్ట్రంలో ప్రాజెక్టు అంటే కాంగ్రెస్ నాయకులకు కల్పతరువు లాగా ఉండేది. వారు పనులు మంజూరు చేసి పని చేయకుండా డబ్బులు కాజేసే విధంగా చెరువులను వాడుకొని నిరుపయోగంగా తయారు చేశారు. మన తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు, గౌరవ మంత్రి గారు మిషన్ కాకతీయలో భాగంగా కొన్ని చెరువులను మంజూరు చేయడం వల్ల నారాయణ్ ఖేడ్‌లో చెరువులన్నీ ఇప్పుడు నిండు కుండల్లా ఉన్నాయి. గ్రౌండ్ వాటర్ కూడా బాగా పెరిగింది. యాసంగి పంట వేసుకోవడానికి కూడా అవకాశం ఉంది.

11.10 ఉ. అధ్యక్షా, నల్లవాగు ప్రాజెక్టు క్రింద 6031 ఎకరాల ఆయకట్టు సాగవుతుంది. దాని ద్వారా 12 గ్రామాలకు నీళ్లు వస్తాయి. శెనగాపూర్, కల్హేరు, పిట్ల మండలాలకు నీళ్లు వస్తాయి. కాలువలు సరిగ్గా లేకపోవడం వల్ల ఒక అయిదారు గ్రామాలకు నీళ్లు రావడం ఇబ్బందికరంగా ఉంది. వాటిని తొందరగా రిపేర్ చేస్తేనే ఆ నీళ్లు టెయిలెండ్‌కి వెళ్లే ఆస్కారం ఉంటుంది. స్ట్రక్చర్స్ పూర్తిగా పాడై పోయాయి. వాటిని రిపేర్ చేసి, డీసిల్ట్ చేస్తేనే టెయిలెండ్‌కి నీళ్లు వెళ్తాయి. పేద, చిన్నకారు రైతులకు నీళ్లు అందించే అవకాశం ఉంటుంది. తొందరలోనే రిపేర్స్ చేయించి, నల్లవాగు ప్రాజెక్టు ఎఫ్‌టీఎల్‌ను కూడా రెయిజ్ చేయించాలి. సింగూరు ప్రాజెక్టు నుండి లిఫ్ట్ ద్వారా నీళ్లు తీసుకొచ్చి ఖరీఫ్, రబీ రెండు పంటలకు నీళ్లు ఇవ్వాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ హనుమంత్ షిండే (జుక్కల్): అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. నల్లవాగు ప్రాజెక్టు ద్వారా జుక్కల్ నియోజకవర్గానికి సంబంధించి మార్డండ, తిమ్మన్న గ్రామాలలో ఆయకట్టుకు నీళ్లు వస్తాయి. మంత్రి గారు కాలువ ఆధునికీకరణ కోసం రూ. 19 కోట్లు మంజూరుచేయబోతున్నామని చెప్పడం జరిగింది. ఈ సీజన్‌లోనే, ఈ ఫైనాన్షియల్ ఇయర్‌లోనే ఆ డబ్బును శాంక్షన్ చేసి, టెండర్ ప్రాసెస్ చేసుకుంటే కాలువలు రిపేర్స్ చేసుకుంటే బాగుంటుందనే అభిప్రాయాన్ని మీ ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను. నల్లవాగు ప్రాజెక్టుకు సంబంధించి ప్రతిసంవత్సరం రెండు,మూడు టీ.ఎం.సీల నీరు సర్‌ప్లస్‌గా ఉంటుంది. నల్లవాగు పక్కన ఉన్నటువంటి బోర్గి, చౌకన్‌పల్లి,చాప్టా, తడ్కల్ గ్రామాలకు సాగునీటి వసతి లేదు. చప్టా దగ్గర రెండు చెరువులున్నాయి. వాటి నీటి సామర్థ్యం పెంచి, నల్లవాగుకు సంబంధించి లిఫ్ట్ పెడితే బోర్గి, చాప్టా మండలాలను సశ్యశ్యామలం చేసే అవకాశం ఉందని, దయచేసి ఈ విషయాన్ని పరిశీలించాలని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు(సాగునీటి శాఖ మంత్రి) : అధ్యక్షా, భూపాల్ రెడ్డి గారి నియోజకవర్గమైన నారాయణ్ ఖేడ్ నియోజకవర్గంలో ఏకైక మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు నల్లవాగు ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టు కట్టినప్పటి నుండి ఇప్పటి దాకా ఏ రకమైన మరమ్మతులకు నోచుకోలేక టెయిలెండ్‌కి నీళ్లు రాని పరిస్థితి ఏర్పడింది. వారు రమ్మంటే నేను అక్కడికి వెళ్లి చూసాను. ఆ ప్రాజెక్టుకు సంబంధించి అప్పుడు అన్నీ మిషినరీ, సీ.ఎం.సీ.డి. వర్క్స్ చేశారు. అవి డ్యామేజ్ అయ్యాయి. అవి డ్యామేజ్ అవ్వడం వల్ల వాటర్ అంతా లీక్ అయ్యి వృధాగా పోతుంది. అదే విధంగా టెయిలెండ్ గ్రామాలకు నీళ్లు రాని విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చింది. పూర్తి స్థాయిలో ఎస్టిమేట్స్ తెప్పించుకున్నాము. మిషినరీ గైడ్‌వాల్స్ ఉన్నాయో, వాటిని సీసీ గైడ్‌వాల్స్‌గా మార్చడం జరుగుతుంది అదే విధంగా సీ.ఎం.సీ.డి. వర్క్స్‌కి మరమ్మతులు చేయడం జరుగుతుంది. అతి త్వరలోనే రూ. 19 కోట్లు మంజూరు చేస్తాము. ఇద్దరు సభ్యులూ త్వరగా పనులు చేపట్టమని కోరారు. వీలైనంత త్వరగా ఈ పనులను చేపట్టి టెయిల్యాండ్ ఆయకట్టుకు కూడా నీళ్లు అందిస్తామని మనవి చేస్తున్నాను. భూపాల్ రెడ్డి గారు ఎఫ్.టీ.ఎల్. రెయిస్ చెయ్యాలని చెప్పారు. దాని గురించి ఇప్పటికిప్పుడు మేము చెప్పలేము. ఎంత సబ్‌మర్జెన్స్ వస్తుంది, ఎన్ని గ్రామాలు ముంపుకు గురవుతున్నాయి, నీటి లభ్యత ఎంత ఉంది అనేవి చూసుకోవాలి. ఫీజిబిలిటీ సర్వే రిపోర్ట్ తెప్పించుకొని పరిశీలిస్తామని మనవిచేస్తున్నాను. హనుమంత్

షిండే గారు చెప్పారు. వారు ప్రతిపాదించిన బోర్గి, చాప్టా, చౌకన్‌పల్లి గ్రామాలకు లిఫ్ట్ ద్వారా నీళ్లు ఇచ్చే విషయమై తప్పకుండా పరిశీలిస్తాము. షిండే గారు జుక్కల్ నియోజకవర్గంలోని రెండు గ్రామాలకు నీళ్లు రావడం లేదని చెప్పారు. తొందరలోనే పనులు చేయిస్తాము. ఆ విధంగా వారి గ్రామాలకు నీళ్లు వస్తాయి. వీలైనంత తొందరగా పనులు చేయించి చిట్టచివర ఆయకట్టుకు నీళ్లు అందిస్తామని మీ ద్వారా మనవిచేస్తున్నాను.

## కమ్యూనికేషన్ పరికరాల స్థాయి పెంపు

ప్రశ్న నెం. 129(169-సి)

శ్రీ జలగం వెంకటరావు (కొత్తగూడెం) :– గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) పోలీసుల అవసరాలను తీర్చేందుకు ప్రస్తుతమున్న కమ్యూనికేషన్ పరికరాల స్థాయిని పెంచే ప్రతిపాదన ఏదైనా ఉందా;

(ఆ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

హోం శాఖ మంత్రి (శ్రీ నాయని నర్సింహారెడ్డి): (అ) అవునండీ.

(ఆ) జిల్లాల పునర్వ్యవస్థీకరణ దృష్ట్యా సాధ్యాసాధ్యతల అధ్యయనాలను పూర్తి చేసి, జిల్లాలన్నింటిలో కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడమయింది. అంతేకాక, మ్యాన్‌పాక్స్, స్టాటిక్ సెట్స్, రిపీటర్స్ మున్నగువంటి అదనపు పరికరాల కోసం సేకరణ ప్రక్రియ కొనసాగుతున్నది. ప్రస్తుతమున్న కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌ను మెరుగుపరచడానికి జిల్లాలలో 12 అదనపు రిపీటర్ టవర్లను ఏర్పాటు చేయడం కొనసాగుతున్నది. హైదరాబాదు నగరంలోని కమ్యూనికేషన్ నెట్‌వర్క్ స్థాయిని పెంచే ప్రక్రియ కూడా కొనసాగుతున్నది.

ప్రభుత్వం పోలీస్ శాఖను ఆధునీకరించడానికి అనేక చర్యలు తీసుకొంటోంది. ప్రస్తుతం ఉన్న కమ్యూనికేషన్ పరికరాలు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా అప్‌గ్రేడ్ చేయవలసిన అవసరం ఉంది. దీనిలో భాగంగానే పోలీస్ శాఖలో కీలకమైన కమ్యూనికేషన్స్ విభాగాన్ని ఆధునీకరించి ప్రస్తుతం ఉన్న కమ్యూనికేషన్ నెట్‌వర్కులను అప్‌గ్రేడ్ చెయ్యడానికి నిశ్చయించాం.

ఈ విషయంలో గత సంవత్సరం మార్చ్ నెలలో హైదరాబాద్ కమీషనర్ ఆఫ్ పోలీస్ ఆధ్వర్యంలో ఒక కమిటీ వేశాం. ఈ కమిటీ గత జూలైలో ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం, మొదట హైదరాబాద్ సిటీలో డిజిటల్ ట్రాకింగ్ టెక్నాలజీతో పూర్తిగా అప్‌గ్రేడ్ చేసి తదుపరి, సైబరాబాద్ కమీషనరేట్ (ప్రస్తుతం సైబరాబాద్, రాచకొండలు)లో మరియు ఇతర జిల్లాలలో చేపట్టాలని నిర్ణయించాం. దీనిలో భాగంగా ప్రభుత్వం ఈ సంవత్సరంలో 45 కోట్లు కేటాయించడం జరిగింది. మరియు 22 కోట్ల 50 లక్షలకు వివిధ పరికరాలు కొనుటకు అడ్మినిస్ట్రేటివ్ మంజూరి కూడా ఇచ్చాం. టెక్నికల్ నిర్దేశాలు ఫైనల్ చేయడం జరిగింది. త్వరలో టెండర్లు పిలుస్తాం. 10 మొబైల్ కమాండ్ కంట్రోల్ కం రేడియో వర్క్‌షాప్‌ల కొనుగోలుకి పర్చేస్ ఆర్డర్ ఇచ్చాం. వీటి ఫాబ్రికేషన్ పని నడుస్తోంది. 3 కోట్ల 36 లక్షల ఖర్చుతో రాష్ట్రంలో 12 చోట్ల నూట యాభై ఫీట్ల ఏరియల్ టవర్లు ఏర్పాటు చేస్తున్నాం. ఖమ్మం హెడ్‌క్వార్టర్స్, పాల్వంచ, దుమ్ముగూడెంలతో సహా మరో 9 చోట్ల ఈ టవర్లు ఏర్పాటవుతున్నాయి. దీనికి సంబంధించి, సప్లై ఆర్డర్ కూడా ఇప్పటికే వేయడం జరిగింది.

శ్రీ జలగం వెంకట్రావు : అధ్యక్షా, ఆధునికీకరణ చేస్తున్నామని, టవర్స్ పెంచుతున్నామని మంత్రి గారు చెప్పడం జరిగింది. కమ్యూనికేషన్ ఇన్‌ఫర్మేషన్ ఉంటేనే మన పోలీస్ శాఖ వారు కరెక్ట్‌గా, ప్రాపర్‌గా, ఎఫెక్టివ్‌గా పనిచేస్తారు. చాలా మంది సీఐలను, ఎస్‌ఐలను, బ్లూకోల్ట్స్ పెట్టామని చెబుతున్నారు. పోలీసులు ప్రాపర్ కమ్యూనికేషన్ కోసం సెల్‌ఫోన్స్ వాడుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కమ్యూనికేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాపర్‌గా లేకపోవడం వల్ల ఇబ్బంది జరుగుతుంది. డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టర్‌కి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పటికీ ఎత్తుపల్లాల వల్ల సెల్‌ఫోన్స్ సరిగ్గా పనిచేయడం లేదు. పోలీసులు సెల్‌ఫోన్స్ మీద ఆధారపడుతున్నారు. నేషనల్ హైవేకి సమీపంలో మా ప్రాంతం ఉంది. యాక్సిడెంట్స్ జరుగుతున్నాయని మొబైల్స్ ద్వారా తెలియజేయాలనుకున్నప్పటికీ సిగ్నల్స్ సరిగ్గా లేకపోవడం వల్ల ఇబ్బందికరంగా ఉంటుంది.

**11.20 ఉ.** దయచేసి ఇలాంటి ప్రాంతంలో అవి పెట్టాల్సిన అవసరమున్నది. పాల్వంచలో వైర్‌లెస్ టవర్ ఉంది. అక్కడి నుంచి పది కిలోమీటర్ల దూరం వెడితే కమ్యూనికేషన్ దొరకడం లేదు. కాబట్టి అటువంటి ప్రాంతాలలో ఏం చేయదల్చుకున్నారు, ఎలా ఎన్‌హాన్స్ చేయదల్చుకున్నారనేది చెప్పాలి. మరీ ముఖ్యంగా మారుతున్న తరుణంలో ముఖ్యమంత్రిగారు పోలీసు యంత్రాంగానికి కొత్త వాహనాలు ఇచ్చారు, కమాండ్ అండ్ కంట్రోల్ కోసమని హైదరాబాదులో ఒక ఆఫీసు నిర్మాణం చేయడంతోబాటు వాటిలో సి.సి కెమెరాల వంటి అత్యాధునిక యంత్రాలను ఏర్పాటు చేయబోతున్నారు.

మొబైల్ కమ్యూనికేషన్‌లో ఫీల్డ్ లెవల్ నుంచే ఫోటోగ్రాఫర్లు ఫోటోలు తీసి ట్రాన్స్‌మిట్ చేయడానికి ఇతర దేశాలలో వాడుతున్న టెక్నాలజీని మనం కూడా ఉపయోగించుకుంటే బాగుంటుంది. పుష్కరాలప్పుడు కూడా మ్యాన్‌ప్యాక్స్ తక్కువైతే ఢిల్లీ నుంచి

తెప్పించారని పోలీసు అధికారులు మాకు చెబుతున్నారు. మా జిల్లాకు సంబంధించిన పోలీసు యంత్రాంగం విషయంలో సుమారు 228 మందికి మ్యాన్‌ప్యాక్‌లు అవసరముంటే కేవలం 25 ఉన్నాయి. కాబట్టి ఏ విధంగా కమ్యూనికేషన్‌ను పెంచదల్చుకున్నారు? కమ్యూనికేషన్ లేనిదే మన పోలీసు యంత్రాంగం పనిచేయలేదు. పనిచేయని పోలీసు యంత్రాంగాన్ని ఉంచుకొని ఉపయోగం లేదు. కాబట్టి యంత్రాంగానికి కావలసిన ఎక్విప్‌మెంట్ అందించగల్గితే వారు మంచిగా పనిచేయగల్గుతారని నేను భావిస్తున్నాను.

రాష్ట్రంలోని పోలీస్ స్టేషన్‌లకు కొత్త భవనాలను నిర్మించడం జరిగింది. వాటికి కూడా కొత్త కంప్యూటర్లు, ఇంకా ఇతరత్రా పరికరాలను ఇవ్వాల్సిన అవసరమున్నది. ఎందుకంటే కొత్తగా ఏర్పడిన పోలీస్ స్టేషన్‌లకు వాహనాలు కూడా లేవు. మా ప్రాంతంలోని పోలీసు స్టేషన్‌లకిచ్చిన వాహనాలను కూడా మా పక్కన కొత్త కమీషనరేట్ ఏర్పాటయిందని మా వాహనాలను తీసుకెళ్లారు. కొత్తగా కమీషనరేట్లను ఏర్పాటు చేయడం మంచిదే గానీ పాత పోలీస్ స్టేషన్‌లకి కేటాయించిన వాహనాలను తీసుకెళ్లడం మంచిది కాదు. తప్పనిసరిగా మా దగ్గరి నుంచి తీసుకెళ్లిన పోలీసు వాహనాలను మరలా తిరిగి మాకు అందజేయాలి. పాల్వంచలో డి.ఎస్పీ పోస్టును కొత్తగా క్రియేట్ చేశారు. కాబట్టి అక్కడ కూడా కొత్తవాహనాలతోబాటు కమ్యూనికేషన్ ఎక్విప్‌మెంటు కూడా అవసరముంటుంది. కాబట్టి దయచేసి కొత్తగా ఏర్పాటు చేస్తున్న పోలీస్ స్టేషన్‌లకి, కొత్తగా క్రియేట్ చేస్తున్న డి.ఎస్పీలకు కావలసిన టెలిఫోన్లు, సిమ్ నెట్‌వర్క్ ఏర్పాటుచేయాలి. ఇంకా పాత నంబర్లనే వాడుతున్నారు. కొంతమంది వారి పర్సనల్ నంబర్లను వాడుతున్నారు.

తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద జిల్లా మాదే అయినప్పటికీ కమ్యూనికేషన్ కరెక్టుగా లేదు. గోదావరీ ప్రాంతంలో వరదలు వచ్చినప్పుడు ఇబ్బందులు ఏర్పడతాయి. కాబట్టి ఎక్విప్‌మెంట్ ఎప్పుడూ అందుబాటులో ఉండాలి. ప్రతీ సంవత్సరం శ్రీరామనవమి సందర్భంగా బందోబస్తును ఎక్కడినుంచో తెచ్చుకుంటున్నాము. కాబట్టి ఇలాంటి ఇబ్బందులు లేకుండా స్థానికంగా ఉంటూ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ బాగా చేసుకోవచ్చు. మా ప్రాంతంలో నేషనల్ హైవేలున్నాయి కాబట్టి కొన్ని రకాల ఇబ్బందులుంటాయి.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: అధ్యక్షా, సభ్యులు వెంకట్రావు గారు అడిగినట్లుగా సిగ్నల్స్ వ్యవస్థపై టీములను పంపి తప్పనిసరిగా అవసరమున్నట్లైతే కొత్త రిపీటర్స్‌ను పెట్టి అన్ని ఏరియాలలో సిగ్నల్స్ ఉండే విధంగా చేస్తాము. అదే విధంగా అనలాగ్ నుంచి డిజిటల్‌కి వెళ్లడం జరుగుతుంది. డిజిటల్ వ్యవస్థ గురించి కొత్త టెక్నాలజీని వినియోగించుకోవడం జరుగుతుంది. తప్పనిసరిగా గౌరవ సభ్యులు అడిగినట్లు అన్ని సౌకర్యాలను కల్పిస్తాము. అంతే కాకుండా కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నుంచి మోడ్రనైజేషన్ ఆఫ్ పోలీస్ ఫోర్సు స్కీము కింద రూ.3 కోట్ల 36 లక్షలతో పన్నెండు చోట్ల 150 ఫీట్ల ఎత్తైన సెల్ సపోర్ట్ టవర్స్‌ని ఏర్పాటు చేస్తున్నాము. మహబూబ్‌నగర్ జిల్లాలోని నెట్టెంపాడు మరియు కోటగట్టుల్లో, మెదక్ జిల్లాలో, ఎకో మెదక్ ఫోర్టు వద్ద, వరంగల్ అర్బన్‌లోని గోవిందరాజులు గుట్టవద్ద, ఖమ్మం హెడ్క్వార్టర్‌లోని పాల్వంచ, దుమ్ముగూడెంలో, నిర్మల్ - బాన్సువాడలో, కరీంనగర్ - గోదావరిఖనిలో ఈ నెట్‌వర్క్‌లను ఏర్పాటుచేయడంతోబాటు అన్ని సౌకర్యాలు కల్పించడానికి కేంద్రప్రభుత్వం కూడా కొంత ఆర్థిక సహాయం చేసింది. కాబట్టి పోలీసు యంత్రాంగాన్ని ఆధునీకరించడానికి అన్ని సౌకర్యాలను కల్పించి విదేశాలలో ఉన్నటువంటి నెట్‌వర్క్‌ను మన రాష్ట్రానికి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాము.

హైదరాబాదులో కమాండ్ అండ్ కంట్రోల్ పనులు శరవేగంగా నడుస్తున్నాయి. ఇది పూర్తయిందంటే మొత్తం 31 జిల్లాలకు నెట్‌వర్క్ పూర్తయిన తరువాత రాష్ట్రంలో ఎక్కడ ఏం జరిగినా సమాచారం అందేటట్లుగా ఆ కమాండ్ అండ్ కంట్రోల్ ద్వారా వచ్చే అవకాశమున్నదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ జలగం వెంకట్రావు: అధ్యక్షా, కమాండ్ అండ్ కంట్రోల్‌ను హైదరాబాదులో ఏర్పాటు చేస్తున్నారు. దానిద్వారా ఇక్కడున్న వివిధ బజార్లలో సి.సి కెమెరాలు పెట్టుకొని వాటిని మోనిటర్ చేసుకోవడానికి ఉపయోగపడుతుంది. మేం కూడా మా ప్రాంతంలో సి.సి కెమెరాలను ఏర్పాటు చేసుకుంటున్నాము. వాటిని హైదరాబాదులోని కమాండ్ అండ్ కంట్రోల్ కలపడానికి ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? ఎందుకంటే కమ్యూనికేషన్‌తోబాటు మానిటరింగ్ ఎఫెక్టివ్‌గా ఉండాలి. దీని గురించి ప్రభుత్వం ఎన్ని నిధులు కేటాయిస్తున్నది? మా ప్రాంతం చత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి దగ్గరగా ఉంటుంది. కాబట్టి మా ప్రాంతంలో హైవేల మేనేజ్‌మెంట్‌తోబాటు అధునాతన పరికరాలు, యంత్రాంగం అవసరం కాబట్టి ప్రభుత్వం ఏ విధంగా నిధులు కేటాయిస్తున్నది, ఏం చేయదల్చుకున్నదో తెలియపర్చాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: అధ్యక్షా, జిల్లాలలో కూడా కమాండ్ అండ్ కంట్రోల్‌ని హైదరాబాదులోని కమాండ్ అండ్ కంట్రోల్‌కి అనుసంధానం చేస్తాము. ఎందుకంటే ఇక్కడ కమాండ్ అండ్ కంట్రోల్

వస్తే అన్ని జిల్లాలకు అనుసంధానం చేయడానికి అవకాశముంటుంది. అంతేకాకుండా జిల్లాలలో కూడా కమాండ్ అండ్ కంట్రోల్‌ను ఏర్పాటు చేస్తారు. జిల్లాలలోని కమాండ్ అండ్ కంట్రోల్‌కు హైదరాబాదులో ఉన్న కమాండ్ అండ్ కంట్రోల్‌కు కమ్యూనికేషన్ సులువవుతుంది. విషయాలన్నీ కూడా కంట్రోల్ చేయడానికి వీలవుతుంది.

ఛత్తీస్‌ఘడ్ బార్డర్‌లో ఉన్న అతివాదుల యొక్క యాక్టివిటీలు కూడా కమాండ్ అండ్ కంట్రోల్ పరిధిలోకి వస్తాయి. కాబట్టి జిల్లాలలోని నెట్‌వర్క్‌లను కూడా ఆధునీకరించడంతోబాటు అక్కడ అన్ని సౌకర్యాలను ఏర్పాటుచేసి కమాండ్ అండ్ కంట్రోల్ ద్వారా పూర్తిగా కంట్రోల్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఒక్క సి.సి కెమెరా వంద మంది కానిస్టేబుళ్లు చేసినంత పనిచేస్తాయి. కాబట్టి జిల్లాలలో కూడా సి.సి కెమెరాలను ఏర్పాటు చేసుకుని వాటిని కమాండ్ అండ్ కంట్రోల్‌కి కనెక్షన్ ఇస్తే వాటిద్వారా అన్ని కంట్రోల్ కావడానికి అవకాశముంటుంది.

MR. SPEAKER: All the remaining Questions are postponed.

All the Papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు

1. A Copy of the Notification issued in G.O.Ms.No. 2 S.E. (Prog.II) Dept., dated 03.02.2016 regarding the Amendment to the Elementary Teacher Training Institutions/District Institutes of Education and Training (Regulation of Admissions into Diploma in Elementary Education Course through Common Entrance Test) Rules, 2013, as required under Section 15(2) of the Telangana Educatinal Institutions (Regulation of Admissions and Prohibition of Capitation Fee) Act, 1983 (Act 5 of 1983).

2. Copies of the Notifications issued in G.O.Ms.Nos. 45 and 46, Law (F) Department dated 01.06.2016 regarding adoption of laws, as required under Section 101 of the Andhra Pradesh Reorganization Act, 2014 (Central Act 6 of 2014).

## సభాకార్యక్రమము

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి

1) శ్రీ కె. జానారెడ్డి గారు మరియు ఇతరులు, ఐఎన్‌సి, శ్రీ జి కిషన్‌రెడ్డి గారు, బి.జె.పి, శ్రీ ఏ. రేవంత్‌రెడ్డి గారు మరియు ఇతరులు, టి.డి.పి విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంటు గురించి ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

2) శ్రీ సున్నం రాజయ్య గారు వివిధ శాఖలలోని ఉద్యోగ కార్మికుల కనీస వేతనం గురించి ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

## లఘుచర్చ(కొనసాగింపు)

## "ఫీజు రీయింబర్స్‌మెంటు పథకం మరియు విద్యార్థులకు ఉపకారవేతనాల" గురించి

MR. SPEAKER: Now, let us take up Clarifications on "Fee Reimbursement Scheme and Scholarship to students".

I request the Members to be specific while seeking clarifications.

**11.30 ఉ.** శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, ఈ సబ్జెక్టు చాలా వివరాలతో, పూర్వాపరాలతో కూడుకున్నది. ముఖ్యమంత్రి గారు పూర్వాపరాలు మొదలుకొని ప్రస్తుతం అనుసరిస్తున్న విషయం వరకు మాట్లాడిన దానిలో ఒక విషయాన్ని గుర్తుచేస్తున్నాను. మీరు వాటన్నింటిని అనుసరిస్తున్నట్లుగా మాట్లాడుతూనే, అది ఏదో మీద పడద్దన్నట్లుగా మీరు మాట్లాడుతున్నట్లుగా మాకు గోచరిస్తున్నది. అనేక విషయాలు చెప్పాల్సిన అవసరం లేకుండా ఒక విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంపై మీరిచ్చిన స్టేట్‌మెంట్‌ను ఈ రోజు నేను ఒకట్రెండు టివి ఛానల్స్‌లో కూడా చూశాను. మీరేదో పేరుకు పెట్టినటువంటి డబ్బు మా మీద పడిందనే నెపంతో ఈ ప్రభుత్వం నుండి కొంత మంది అదేపనిగా మాట్లాడుతున్న విధానం సరైనది కాదు. జూన్ మాసం వరకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం కింద విద్యా సంస్థలకు చెల్లించాల్సిన మొత్తం రూ. 1,880 కోట్లు మీ బాకీలను మేము చెల్లించడం మూలానా ఫర్‌దర్‌గా చెల్లించడంలో మాకు డిలే అవుతున్నదనే విధానంలో చర్చ, ఆలోచన, అక్కడక్కడ అనుకోవడం జరుగుతోంది. రూ. 1,887 కోట్లు అప్పుడెందుకు పేర్కొన్నది? జనవరి– ఫిబ్రవరిలో గవర్నర్ పరిపాలన రావడం, అంతకు ముందు అన్ని యాజిటేషన్స్ ఉండటం, లాస్ట్ క్వార్టర్లలో విడుదల కావాల్సింది కాకపోవడం. గతకొన్ని సంవత్సరాలుగా

ఆ సంవత్సరంలో విడుదల చేయాల్సిన దానిలో కొంత భాగం మాత్రమే విడుదలౌతుందని మీరు చెప్పడం వాస్తవమే. ఆ పరంపరంలోనే మిగిలింది.

రూ.1,857 కోట్ల రూపాయలు బకాయిలుగా ఇచ్చి పోయారనే భావన ఉంటే, అదే సంవత్సరంలో రూ. 5,000 కోట్ల రూపాయల మిగులు బడ్జెట్ పెట్టిన దానిని ఎవరిచ్చిపోయారనే అంశాన్ని చెప్పాల్సిన అవసరం ఉంది. అది మీరు పెట్టినదాంట్లోనే ఉన్నది, ఇది మీరిచ్చిన దాంట్లోనే ఉన్నది. ఈ మిగులు 5,000 కోట్ల రూపాయల్లో ఆ 1,800 కోట్ల రూపాయలు ఇచ్చేస్తే బకాయి తగ్గేది కదా. మీరు బకాయిలు ఇచ్చి పోవడం వల్ల అవి,ఇవి తీర్చడానికి ఇంత సమయం పట్టింది అనే భావనను కానీ, పరంపర కొనసాగించాల్సిన అవసరంలో భాగంగా ఆ బకాయిలు ఇచ్చి సమస్యను పరిష్కరించాల్సి ఉంది. ఆ పరిష్కారంలో భాగంగానే ఇక్కడ అడుగుతున్నాము. ఒకనాడు పరిష్కరించడానికి ప్రయత్నం చేసిన వాళ్లమే. పరివర్తన పరిణామ క్రమంలో కొన్ని మార్పులు, చేర్పులు జరిగినప్పుడు, పాలసీలు మారినప్పుడు, ఇబ్బందులు ఎదురైనప్పుడు, ఇలాంటి సమస్యలు అందరికీ ఉంటాయనే విషయాన్ని భావించాలని గుర్తు చేస్తున్నాను.

ఈ సారాంశం మొత్తానికి ఈ ఒక ప్రశ్నను గుర్తు చేయడం చాలు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 2014-15వ సంవత్సరంలో మీరున్న సమయంలోనే 400 కోట్ల రూపాయలకు పైగా బకాయి ఉన్నది. 2015-16వ సంవత్సరంలో రూ.1355 కోట్లు బకాయిలు ఉన్నారు. 2014-15, 2015-16 రెండు అకడమిక్ సంవత్సరాలు గడిచిన నాటికి రూ.1,500 కోట్ల రూపాయల బకాయి ఉన్నది. గత సమావేశాల్లో కూడా రూ.1,400-1,500 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయని చెప్పడం జరిగింది. రెండు సంవత్సరాలు గడిచిపోయింది. 2014-15 విద్యార్థులది విద్యాసంవత్సరం గడిచిపోయింది. కానీ, ఫీజులు చెల్లించకపోవడం మూలానా సర్టిఫికేట్స్ రాలేదు. ఆ విద్యార్థులు ఎలాంటి ఉద్యోగాలకు వెళ్లే అవకాశం లేదు. మొన్న అక్టోబర్ నెలలో 2015-16 సంవత్సరం విద్యార్థుల విద్యా సంవత్సరం ముగిసినప్పటికి, వారి బకాయిలు చెల్లించకపోవడం మూలానా వారికి కూడా సర్టిఫికేట్స్ ఇవ్వడం లేదు. 2016-17వ సంవత్సరం ఇంకా ప్రాసెస్‌లో ఉన్నది. ఇంతకు ముందర మొత్తంగా ఇవ్వకున్నప్పటికి కొద్దికొద్దిగా ఇస్తున్న విధానం ఉన్నది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకున్నప్పుడు 2014-15, 2015-16 సంవత్సరాలకు సంబంధించిన బకాయిలు సుమారు రూ.1500 కోట్లను వెంటనే చెల్లించాల్సిన అవసరం ఉన్నదా, లేదా? 2014-15, 16 సంవత్సరాలకు సంబంధించిన బకాయిలను చెల్లించి వారికి వెసులుబాటు కలిగించాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. త్వరగా వారికి సర్టిఫికేట్స్ వచ్చేలాగ చూడండి, వారి ఆందోళనను ఎండ్ చేసేలా చూడండి. ఈ సంవత్సరంలో ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను మొత్తం చెల్లించి జీరో బకాయిలను చేస్తామని మీరు గత ఏప్రిల్‌లోనే హామీ ఇవ్వడం జరిగింది. ఆ విధంగా చేస్తే మీరిచ్చిన వాగ్దానాన్ని చెల్లించినట్లౌతుంది మరియు ఈ సమస్య ఇంకా జఠిలం కాకుండా ఉంటుంది. అదే విధంగా మార్చి లోపు 2016-17వ సంవత్సరం ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఇమ్మీడియేట్‌గా ప్రాసెస్ చేసి అందులో కూడా కొంత మేరకు ఇవ్వడానికి ఏర్పాటు చేస్తే ఈ సమస్య పరిష్కారమౌతుంది, ఈ మూడు అంశాల్లో అస్యూరెన్స్ ఇచ్చి క్లారిటి ఇస్తే సరిపోతుందని మనవి చేస్తున్నాను.

డా.కె.లక్ష్మణ్: అధ్యక్షా, నిన్న జరిగిన ప్రస్తావనలో, బిఎడ్ అడ్మిషన్ల ప్రక్రియను మధ్యలో ఆపి వేశారని, డి.ఎడ్. 2016-17 సంవత్సరాన్ని జీరో అకడమిక్ చేయడం వల్ల చదువుకునే వారికి అవకాశాలు పోతున్నయని చెప్పడము జరిగింది. కానీ, చదువుకునే వారందరికి ప్రభుత్వోద్యోగాలు కల్పించాలనే ప్రస్తావనను చేయలేదు. చదువు అనేది ఒక తరగని ఆస్తి కావాలి. ఆ చదువు వల్ల విద్యా, విజ్ఞానం పెంపొందించడమే తప్ప, చదువుకునే ఆ డిగ్రీకి ఉద్యోగం రావాలని మేమెక్కడ లెంక పెట్టలేదు. బిఎడ్, డిఎడ్, ఉన్నత విద్యలు చదివితే విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం ఉంటుందనే విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. అడ్మిషన్స్ ప్రాసెస్ జరుగుతున్న ఆ సమయంలోనే ఆల్‌మోస్ట్ ఒరిజినల్ సర్టిఫికేట్ వెరిఫికేషన్, ఆధార్ కార్డ్ లింక్ చేయడం మొదలైన అన్ని అంశాలు పూర్తయిన తరువాతనే డిగ్రీ, ఎమ్‌సెట్ మొదలైన కోర్సులకు అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేస్తున్నారు. కానీ, మరల స్కాలర్‌షిప్స్ కోసం అప్లై చేసుకునే పద్ధతిని ఎందుకు చేపడుతున్నారనేది నా ప్రశ్న. అప్లికేషన్ల సమయంలోనే ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు మరియు స్కాలర్‌షిప్స్‌కు అర్హులెవరనే విషయాలన్నీ తెలిసిన తరువాత కేవలం కాలయాపన కోసమే ఈ రిజిస్ట్రేషన్ పద్ధతిని అవలంభిస్తున్నారనే భావన విద్యార్థుల్లో ఉన్నది. ఇంకా డిసెంబర్‌లో కూడా రిజిస్ట్రేషన్స్ జరుగుతున్నాయని నిన్న ముఖ్యమంత్రి గారు చెప్పారు. అడ్మిషన్ల ప్రాసెస్‌లోనే సింగిల్ స్ట్రోక్‌లో అన్ని అంశాలను పూర్తి చేసుకునే అవకాశం ఉన్నప్పటికి మరల అప్లికేషన్‌ను ఎందుకు పెట్టమంటున్నారనే విషయంలో స్పష్టత ఇవ్వాలని ముఖ్యమంత్రి గారిని కోరుకుంటున్నాను.

**11.40 ఉ.** ఆ మాదిరిగా కాకుండా at the time of finalization of admissions every thing is possible. స్కాలర్‌షిప్ ఎలిజిబిలిటి, ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ ఎలిజిబిలిటి, ఎస్.సి.,

ఎస్.టి., బి.సి., ఎలిజిబిలిటి మరియు ఇన్‌కమ్ సర్టిఫికెట్, క్యాస్ట్ సర్టిఫికెట్ అన్ని అడ్మిషన్స్ సమయంలో పొందుతున్నప్పుడు మళ్లీ డూప్లికేషన్ అనేది అవసరం లేదని తెలియజేస్తున్నాను. రామాంతపూర్, బేగంపేట హైదరాబాదు పబ్లిక్ స్కూల్లో మెరిట్‌లో వచ్చిన ఎస్.సి స్టూడెంట్లకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వమని చెప్పడం ఎంత వరకు సమంజసం? ఎస్.సి కుటుంబంలోనుండి వచ్చి నాణ్యత గల విద్య ఉండి మెరిట్‌లో హెచ్.పి.ఎస్.లో సీటు పొందినప్పుడు రిజర్వేషన్ కోటాలో వస్తేనే నీకు ఫీజు రీ-ఇంబర్స్‌మెంటు వస్తుంది. జనరల్ కోటాలో వచ్చావు కాబట్టి, నీకు స్కాలర్‌షిప్ లేదు అని చెప్పడం ఎంత వరకు సబబు. దానికి మీరు 10 లేక 15 శాతం రిస్ట్రిక్ట్ చేశారు. నా వద్దకు 15 నుండి 20 అప్లికేషన్లు వచ్చాయి. ఈ విషయమై ముఖ్యమంత్రి గారు సహృదయంతో స్పందించాలి. చాలా సందర్భాల్లో నేను ప్రభుత్వానికి పంపించాను. హెచ్.పి.ఎస్.లో మెరిట్‌లో సీటు వచ్చినప్పుడు స్కాలర్‌షిప్ ఇచ్చే విషయంలో స్పష్టత ఇవ్వాలి. విదేశీ విద్య పేరుతో ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు 20లక్షల రూపాయలు ఇస్తున్నారు. చాలా సంతోషం. ఇందులో రూ.300కోట్లు కేటాయించి కొన్ని ఆంక్షలు పెట్టడం వలన 120 మందికి మాత్రమే అబ్రాడ్‌లో చదువుకునే అవకాశం వస్తుంది. వారికి ఫైనాన్షియల్ అసిస్టెన్స్ ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నారు. కాని ఎస్.సి., ఎస్.టి., విద్యార్థులకు కొన్ని ఆంక్షలు విధించడం వలన మీరు ఇచ్చిన టార్గెట్ కూడా ఫుల్ అయిపోయింది. 300 మంది విద్యార్థులకు బదులుగా 120 మంది విద్యార్థులకే అవకాశం లభిస్తుంది. అణగారిన కుటుంబాల నుండి విదేశీ విద్య అభ్యసించడానికి పోయినప్పుడు చదువుకునే చదువే మనకు ఆస్తి కావాలి. ఉద్యోగం ఉపాధి కోసం కాదని తెలియజేస్తున్నాను. గవర్నమెంట్ జూనియర్ కాలేజీలు, గవర్నమెంట్ డిగ్రీ కాలేజీల్లో ఎందుకు శాచ్యురేషన్ పాయింట్‌కు అడ్మిషన్లు చేరడంలేదు. గవర్నమెంట్ జూనియర్ కాలేజీలు, గవర్నమెంట్ డిగ్రీ కాలేజీల్లో ఫస్ట్ ప్రియారిటీ ఫీ రీ-ఇంబర్స్‌మెంట్‌కు ఇస్తే బాగుంటుంది. ప్రైవేటు కాలేజీల్లో మిస్ యూజ్ అవుతుందని అంటున్నారు గనుక ఫీ రీ-ఇంబర్స్‌మెంట్‌కు వాదనకు అవకాశం ఇవ్వకుండా మొట్టమొదట గవర్నమెంట్ జూనియర్ కాలేజీలు, గవర్నమెంట్ డిగ్రీ కాలేజీల్లో విద్యార్థులకు చదువుకునే అవకాశం ఉంటుంది. కాబట్టి వారి అడ్మిషన్లను పూర్తి చేయాలి. తెలంగాణ ప్రభుత్వం లెస్ క్యాష్ ట్రాన్సాక్షన్ కోసం నిర్ణయం తీసుకున్నామో ప్రతి విద్యార్థి పేరు మీద అకౌంట్‌లోకే ఫీజు రి-ఇంబర్స్‌మెంట్‌ను వేస్తే మేనేజ్‌మెంట్ ప్రమేయం లేకుండా ఉంటుంది. ఏదో ఒక నెపంతో విద్యార్థులకు ఫీ రి-ఇంబర్స్‌మెంట్ రాకుండా ఉండడానికి చర్యలు అరికట్టడానికి ఇటువంటి ట్రాన్స్‌పరెంట్ చర్యలు ప్రభుత్వం అవలంబిస్తే బాగుంటుందని ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు ఈ విషయమై స్పష్టమైన సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. కృష్ణయ్య (ఎల్.బి.నగర్): అధ్యక్షా, ప్రధానంగా ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ పథకం అనేది అలవోకగా చూసే పథకం కాదు. ఒక అభివృద్ధి పథకం. ఈ పథకం ద్వారా కూలి చేసే వారి పిల్లలు, గొర్రెల కాపరుల పిల్లలు, రైతుల పిల్లలు, ఈ విధంగా చదివించే స్థోమత లేని వారి పిల్లలు ఈ పథకం ద్వారా ఇంజనీరింగ్, మెడిసెన్ కోర్సులు చదువుతున్నారు. గతంలో ఈ స్కీములో ఉన్న బకాయిలను ఏప్రిల్ 31లోగా విడుదల చేస్తామని మార్చి 29 నాడు గౌరవ ముఖ్యమంత్రి గారు ఇదే అసెంబ్లీలో ప్రకటించారు. తరువాత అనేక సందర్భాల్లో ముఖ్యమంత్రి గారు అధికారులను పిలిపించి తొందరగా రిలీజ్ చేయమని, విద్యార్థులు గొడవ చేస్తున్నారని చెప్పినట్లు కూడా మనం పత్రికల్లో చూశాము. అయినప్పటికీ గత రెండు మూడు సంవత్సరాలకు సంబంధించిన బకాయిలు రూ.15వందల కోట్లకు పైగా పేరుకుని ఉన్నాయి. దీనికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత తీసుకుని విడుదల చేయాల్సిన అవసరం ఉంది. ఫీజుల బకాయిలు చెల్లించకపోవడం వలన ప్రస్తుతం కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులను కాలేజీ యజమానులు క్లాసులకు రానివ్వడం లేదు. కోర్సులు పూర్తి అయిన వారికి సర్టిఫికేట్లు ఇవ్వడం లేదు. అనేక ఐ.టి. కంపెనీల్లో ఉద్యోగాలు వచ్చిన వారికి మీరు ముందు ఫీజులు చెల్లించి సర్టిఫికేట్లు తీసుకెళ్లమని యాజమాన్యాలు చెబుతున్నారు. ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ వస్తుందని చదువుకున్న విద్యార్థులను ఫీజులు కట్టి సర్టిఫికేట్లు తీసుకెళ్లండంటే విద్యార్థులు కట్టలేని పరిస్థితి ఉంది. ఈ రకంగా ఉండడం వలన ఉద్యోగం కోల్పోయిన వాళ్లు కూడా ఉన్నారు. అబ్రాడ్ పోయే అవకాశం వచ్చినప్పటికీ సర్టిఫికేట్లు లేక వెళ్లలేకపోయారు. ఫీజులు వస్తాయా రావా అనే గందరగోళంలో ప్రజలు కూడా ఇంజనీరింగ్, మెడిసెన్ కోర్సులు కాకుండా సాధారణ కోర్సులు చదివిస్తున్నారు. ముఖ్యమంత్రి గారు ఈ విషయమై శ్రద్ధ తీసుకుని ఈ స్కీము కచ్చితంగా అమలు చేసే విధంగా బడ్జెట్ రిలీజ్ చేస్తున్నామనే విశ్వాసాన్ని ప్రజల్లో నింపాల్సిన అవసరం ఉంది. అప్పుడు వాళ్లు పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, ఫార్మసి, మెడిసెన్ వంటి ప్రాముఖ్యత కలిగిన కోర్సులు చదివించడానికి అవకాశం ఏర్పడుతుంది. దీనిని ఖర్చు కోణంలోనే కాకుండా దీని ప్రభావం సమాజంలో విపరీతంగా ఉంటుంది. ఒక విద్యార్థి ఇంజనీరింగ్ చదివితే ఆ కుటుంబం సెటిల్ అవుతుంది. ఆ విధంగా చేయడం వలన ప్రభుత్వ సహాయం పొందే టోటల్ బెనిఫిట్స్ వదులుకునే అవకాశం ఏర్పడుతుంది. దీని మీద పెట్టిన ఖర్చు టోటల్ బడ్జెట్‌లో 2శాతం కూడా కాదు. విద్య, వైద్యం అత్యంత ప్రాముఖ్యత కలిగినవి కాబట్టి, ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఇవ్వాల్సిన స్కీములు కాబట్టి,

ముఖ్యమంత్రి గారు అధికారులతో చర్చించి చెల్లించాల్సిన బకాయిలను 10 రోజుల్లో రిలీజ్ చేసే విధంగా చూడాలి. ఈ బకాయిలను రెండు దశల్లో విడుదల చేసేట్టు చూసుకోవాలి. మార్చి 31 వరకు ఎన్ని బకాయిలు చెల్లించగలిగితే అన్ని బకాయిలు చెల్లించడము. ఇంకా కొన్ని కోర్సులు మార్చిలో జరిగే ట్రైనింగ్ కోర్సులు, పిజీ కోర్సులు నిరంతరం జరుగుతున్న ప్రక్రియ కాబట్టి, వాటికి రెండవ దశలో చెల్లించడం వలన విద్యార్థులకు లాభం జరుగుతుంది. మీరు ఫీజలు కట్టండి, ప్రభుత్వం ఇస్తుందో లేదో అనే పద్ధతిలో మేనేజ్‌మెంట్ ఉంది. పేద కులాలకు విద్యను అందిస్తున్నాము కాబట్టి, ప్రభుత్వం ఈ విషయమై పాజిటివ్‌గా ఆలోచించాలని కోరుతున్నాను. విద్యార్థులకు స్కాలర్‌షిప్పులను కూడా పెంచాలి. ఉద్యోగులకు 42 శాతమని 44 శాతం ఫిట్‌మెంట్‌ను ఇచ్చారు. అదే విధంగా ధరలు పెరిగాయి కాబట్టి, స్కాలర్ షిప్పులను కూడా పెంచాలని కోరుతున్నాను.

**11.50 ఉ.** శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, ఫీజు రీఇంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌ల అంశాలు ముఖ్యమైనవని తెలియజేస్తున్నాను. పేద ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ విద్యార్థుల ఫీజు రీఇంబర్స్‌మెంట్‌ను తక్షణమే ప్రభుత్వం చెల్లించాలని మనవి చేస్తున్నాను. ప్రభుత్వ కాలేజీల్లో కాని, జూనియర్ కాలేజీల్లో కాని, డిగ్రీ కాలేజీల్లో చదివుతున్నది, బడుగు, బలహీన వర్గాలకు చెందిన పిల్లలని మనవి చేస్తున్నా ను. మిగిలిన కాలేజీల్లో చదువుతున్న పిల్లలకు కూడా ప్రభుత్వం ఫీజ్ రీఇంబర్స్‌మెంట్‌ను కట్టాలని కోరుతున్నాను. ఫీజులు కట్టడం లేదని పిల్లల్ని ఈ రోజు కాలేజీల్లో చదవనివ్వడం లేదు. అదే విధంగా చదువు పూర్తైన పిల్లలకి సర్టిఫికెట్స్ ఇవ్వనందున ఉద్యోగావకాశాలు రావడం లేదు. కనుక వెంటనే ఫీజు రీఇంబర్స్‌మెంట్ చెల్లించాలని కోరుతున్నాను. ఉదాహరణకి ఒక బ్రిడ్జి నిర్మాణాన్ని కాంట్రాక్టరు చేపట్టినప్పుడు, ప్రభుత్వం కాంట్రాక్టరుకు మొత్తం డబ్బును చెల్లించాలి. లేకపోతే కాంట్రాక్టరు ప్రజలను ఆ బ్రిడ్జ్‌పై ప్రయాణం చేయనివ్వరు, కనుక అటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం వారికి డబ్బును చెల్లిస్తుంది. కనుక అదే విధంగా ప్రభుత్వం పేద పిల్లల జీవితాలను ముందుకు తీసుకువెళ్లేందుకు, ప్రభుత్వం ముందుకు వచ్చి అన్ని రకాల ఫీజులను చెల్లించాలని, అదే విధంగా ఈ విద్యా సంవత్సరం కొనసాగించేందుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మా పార్టీ తరఫు నుంచి డిమాండ్ చేస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Mr. Speaker, Sir, I thank you and also the Government for giving me opportunity to seek clarifications on the important subject which was discussed yesterday. Yesterday, while speaking on the issue of fees reimbursement I have cited some figures from official information and sought clarifications from the Government. However, those queries remained unanswered. Once again, I am seeking clarifications from the Government.

Mr. Speaker, Sir, I have pointed out that the figures regarding fees reimbursement, RTF and MTF. Those arrears were inherited by the Telangana Government from the previous Government headed by the Congress Party in the erstwhile Andhra Pradesh State. The arrears in respect of Telangana came to Rs. 1080.97 crores and the Hon'ble Chief Minister Saab said that the arrears would be cleared after formation of the Telangana State. Sir, I would like to know from the Hon'ble Chief Minister Saab what is the total demand for RTF and MTF including the arrears during the years 2014-15, 2015-16 and 2016-17 and the total releases during these years. After release of Rs. 1391.81 crores in the current year the total amount to be released in respect of RTF and MTF including the arrears and the demand for the current year would be Rs. 4504.40 crores. If I am wrong the Hon'ble Chief Minister Saab and the Government can correct my figures. Sir, I would like to request for an assurance from the Government on a specific time-frame or a deadline for clearing the arrears as well as payment of RTF and MTF for students for the current financial year. Sir, again, I would say that if I am wrong I may be corrected. Out of my information and from the information of the Website Rs. 4504.40 crores is the amount due to be paid. Sir, out of this the S.C due is Rs. 171.77 crores. If I am wrong I may be corrected. The due for S.Ts as per my information is Rs. 130.66 crores. In respect of B.Cs the dues are Rs. 910.72 crores. For E.B.Cs the dues are Rs. 167.31 crores and for disabled the dues are Rs. 67 lakhs. Coming to Minorities the dues are Rs. 189.26 crores. Sir, if I am wrong I may be corrected. This is why, I request the Government for an assurance about a specific time-frame for clearing the arrears as well as the payment of

RTF and MTF for the students in respect of the current financial year.

Mr. Speaker, Sir, yesterday, I have pointed out about enhancement of income ceiling. The Government have enhanced the income ceiling in respect of RTF and MTF to Rs. 1.50 lakhs in rural areas and Rs. 2 lakhs in urban areas. Sir, the enhancement could have invited more applications from the students for MTF and RTF. But, the question arises is why the applications have been reduced. Sir, one more important clarification is needed from the Hon'ble Chief Minister Saab. I do not know how this information is there on the Website. I have gathered this information and these are very shocking revelations. I do not know if there is something wrong in this. If there is wrong in this it needs to be corrected. My submission to the Government through you is that when once a student form is accepted and his scholarship application is registered and the amount is released to the respective college four years back again next year he is supposed to renew it. I fail to understand this. The question is why should the students again and again go for renewal. For going to renewal probably the reasons may be the students have passed or failed or attendance is less. In 2013-14 the S.C Welfare Department had found 1,65,643 students were eligible. But, only 1,48,687 students were registered. Here the question arises is why 20,000 student applications have been rejected. This needs to be answered. During 2013-14 in respect of S.T Welfare Department 82,069 students were found eligible and registered were 73,319. For the same year in respect of B.C Welfare 4,72,206 students were found eligible and registered were 4,29,981. For the same year in respect of Disabled Welfare 234 students were found eligible but 209 were registered and in respect of E.B.C 70810 students were found eligible and registered were 67,793. Coming to Minority Welfare for the year 2013-14 the eligible students were 65,461 and the registered were 58,000. The question arises is why 10,000 Minority students have been rejected. Sir, we have to see the total also. The total eligible students were 8,56,422 and out of them the registered were 7,78,916. Almost, one lakh students have been rejected. The question is why they are rejected. Sir, with regard to the year 2015-16 figures through you I would like to bring to the kind attention of the Hon'ble Chief Minister Saab about one thing. This report is there on the Website. In respect of 2015-16 the figures are shocking. In S.Cs 45,895 are eligible students but registered students are zero. In respect of S.Ts the eligible students are 28,401 but the registered student is only one.

**12.00 మ.**

SRI K. CHANDRASEKHAR RAO : Could you repeat what was number registered, what was zero, which year and which course?

SRI AKBARUDDIN OWAISI: I have given the details of 2013-2014 and now I am giving the details of 2015-2016. This information is there on the website. I don't have the course details but, all the courses are there. If you want, I will get that information also.

My question is, when 45,898 students were found eligible, why zero students have been registered in SC community? When 28,401 candidates were eligible in STs., why only one student was registered? When 1,23,340 BC students were eligible, why only 6 students were registered? When 16 disabled welfare students were eligible, why zero students were registered? When 12,528 Economically Backward students were eligible, why zero students were registered?

یہ website پر ہے صاحب۔

Before giving this information, I said we need to check when we are giving a demand in the budget and allocating the amount according to the requirement. The website gives this information.

جناب کے۔چندر شیکھر راؤ (Janab K.Chandrashekar Rao): کون سا website ہے؟

جناب اکبرالدین اویسی (Janab Akbaruddin Owaisi): یہ جو آپ کا ای پاس کا website ہے، اس میں لکھے ہوئے details ہیں۔

These are the latest figures. Eligible Minorities are 12,295 and registered are zero. The total eligible candidates for 2015-2016 are 2,22,475 and registered are only 7. Where are we going wrong? This is not my information. If we have to go to 2016-2017, again the same disparity continues. The total eligible candidates for 2016-2017 are 9,28,898 and the registered candidates are 7,70,953.

جناب کے۔چندر شیکھر راؤ (Janab K.Chandrashekar Rao): آپ کے figures تو match نہیں ہو رہے ہیں! آپ registered سات بتا رہے ہیں، بول رہے ہیں، پھر zero بول رہے ہیں، یہ پورا updated نہیں ہے۔

جناب اکبرالدین اویسی (Janab Akbaruddin Owaisi): نہیں صاحب! ایک ایک سال کا دے رہا ہوں میں۔ آپ برابر نہیں سنے۔ میں نے 2016-17 کی بات کی صاحب۔ اس سے پہلے میں نے جو تفصیل دی وہ 2015-16 کی ہے۔ اب یہ 2016-17 کی بات کر رہا ہوں میں۔

جناب کے۔چندر شیکھر راؤ (Janab K.Chandrashekar Rao): وہ تو ابھی جاری ہے۔

جناب اکبرالدین اویسی (Janab Akbaurddin Owaisi): ہاں صاحب، جاری ہے۔ اس کے باوجود یہ دیا جا رہا ہے۔ میں یہی بتانا چاہ رہا ہوں آپ کو کہ جاری رہنے کے بعد بھی یہ تفصیلات ہیں تو website پر آپ غلط تفصیلات کیسے دے سکتے ہیں؟ اور ہو چکا ہے اس کا۔ اب جو آنے کا وہ 2017-18 کا بول کر شروع ہوگا اس کے بعد تو یہ تفصیلات میں جاننا چاہ رہا ہوں۔ اس کے details حکومت دے۔ اور صاحب میں آپ سے یہ بھی پوچھنا چاہ رہا ہوں۔۔۔

Sir, every college is supposed to get registered with the e-PASS and after registration, confirmation would be received. Scholarship comes to only those colleges who have registered and whose registration is confirmed. The students are allotted to the respective colleges by the competent authority. But, what is happening is, after registration, the colleges are not getting confirmation. After inspection, the affiliation of the colleges is taken away. That college is blacklisted. What would be the fate of the students studying in those colleges? Why should the student suffer because of the college management? Whatever action needs to be taken, take against the management. Put them behind the bars. Sir, I would like to know the norms for registration and confirmation of the colleges under e-PASS? Will the Government start the helpline for the students whose MTF and RTF arrears are to be paid? I recall that the Hon'ble Chief Minister had promised that the pre-matric and post-matric scholarship scheme for the State would be revived for minorities and the scholarship for the students would be raised to Rs.5000 per student. G.O. has been issued in this regard but the Minorities department has not revised the State pre-matric scholarship. Yesterday Hon'ble Chief Minister saab rouse and said that

اکبر صاحب ابھی اوور دے رہے ہیں، SCs and STs کے برابر اقلیتوں کو دیں گے۔ صاحب میری بات کو سنئے۔ یہ لوگ آپ کو گمراہ کر رہے ہیں۔ جو جی او جاری کیا گیا ہے وہ صرف BC-E Muslims کے لئے جاری کیا گیا ہے۔ ہمارا مطالبہ اور آپ کا وعدہ تھا کہ all Muslims will be treated on par with SCs and STs. تو یہ میں آپ سے مطالبہ کر رہا ہوں کہ سارے مسلمانوں کو آپ SCs and STs کے برابر سمجھئے۔ جی او آنے کے بعد بھی آج وہ مسلمانوں کے ساتھ نہیں ہو رہا ہے۔ صاحب، میں آپ کو یہی بتانا چاہتا ہوں کہ۔۔۔

Hon'ble Chief Minister had said yesterday that many colleges have been closed because of lack of infrastructure and lack of faculty members. As per the details available with me, more than 500 junior colleges have been closed. Fine Sir. Do that. I would say please close all the private colleges no problem. Make it cashless. Let the Government colleges come up.

سب scholarships پیسے کا بند ہو جاتا ہے، سرکاری کالجس اچھے ہو جاتے ہیں، cashless ہو جائے گا لیکن۔۔۔

That would be very good. But, Sir, where are we failing? We should not forget as to what are the findings?

About the Overseas Scheme, yesterday I had appreciated and I have thanked the Government. Today once again I appreciate and thank the Government for accepting our demand.

صاحب! Overseas Scholarships پر بچے بیرونی ممالک چلے گئے۔ پڑھ رہے ہیں وہاں پر۔ ۔۔۔ semester کی فیس دینا ہے۔ ایک پچھلے سال کی بقایا ہے 8.97 crores، دینا ہے۔ 2016-17 کی بقایا جات جو آئی ہیں ان کو clear کرنا ہے 94.76 crores i.e. 103.73 crores۔ clear کرنا ہے اس کو کیا کریں گے؟

Through you, I would like to bring to the kind notice of the Hon'ble Chief Minister that recently released National Sample Survey Data of Government of India, shows helpless State of Telangana in terms of education. The report mentioned various flaws of the State education. It pointed the key areas like literacy rate, drop-out school students and other education conditions. The literacy rate in the State is the second lowest in the Country next to Bihar and lower than all India average of 69%. In Telangana, the percentage of dropout school students is 67.2%. Most of the dropout students are from farmers' families and families involved in agriculture. Computer knowing students in the age group of 14 to 29 is lowest in Telangana when compared to other Indian States. The students pursuing professional and technical education (Engineering) is lowest in Telangana compared to other States.

I take strong objection on the words used by such a senior Parliamentarian and the Chief Minister of the newly formed State of Telangana saying that we don't require Engineering graduates. They are opting Constable jobs. We will close the engineering colleges. Sir, Right of education is the right of every individual. The quality needs to be improved. If we say that

آپ کی تعلیم سے آپ کی ڈگری سے نوکریاں نہیں مل رہی ہیں تو آپ پڑھنا چھوڑ دو تو یہ کیسی بات ہے آپ کہتے ہیں۔ غلط بات ہے میں کہوں گا ایسے نہیں بولنا چاہئے۔ میں کہوں گا کہ ایک ذمہ داری اہم کو اپنے ٹھیک ادا کرنا زیب نہیں دیتا۔ بہت سی امیدیں ہیں۔ تلنگانہ حاصل کرنے والے لوگوں نے اپنی جانوں کی بازی لگائی، جانوں کی قربانی دی، آپ کی آواز پر آپ کے پیچھے آئے اس توقع کے ساتھ کہ ہر ایک کو روزگار ملے گا، ہر ایک کو تعلیم کا موقع ملے گا لیکن اگر آج آپ اس طریقہ سے بات کریں گے کہ کالجس کو بند کر دیں گے ۔۔۔۔ دیکھئے صاحب سی ایم صاحب جو بولے وہ مجھے بولنا پڑے گا۔

اسپیکر صاحب! آخری میں میں آپ کے ذریعہ حکومت سے درخواست کروں گا کہ آپ برائے مہربانی ایک تاریخ بولے وہ مجھے بتا دیجئے آپ نے demonetization کو support کیا اور اب demonetization کا سہارا لے کر فیس کی ادائی پر تاخیر مت کیجئے۔ اب demonetization کے بہانے اگر ہم ان بچوں کے ساتھ ناانصافی کریں گے تو بہت خراب ہوگا صاحب۔ میں آپ کے ذریعہ حکومت سے درخواست کرتا ہوں کہ جتنے dues ہیں ان dues کو آپ clear کیجئے۔ اور آخر میں یہ کہوں گا کہ میں حیدرآباد پبلک اسکول میں پڑھا ہوا ہوں صاحب۔ اس اسکول کے بھی کئی dues ہیں۔ SC/ST students جو پڑھ رہے ہیں ان کے dues نہیں دئے گئے۔

Kindly release those dues. I hope the Hon'ble Chief Minister would give a specific reply to all the questions that have been raised by me and he would also issue clear-cut instructions to the Minorities Welfare Department to release and

[illegible] کے بقایاجات جاری کریں۔

**12.10 మ.** శ్రీ కె. చంద్ర శేఖర్ రావు: జానా రెడ్డి గారు, మిత్రులు లక్ష్మణ్ గారు, ఆర్. క్రిష్ణయ్య గారు, సున్నం రాజయ్య గారు, చివరగా అక్బరుద్దీన్ ఒవైసీ గారు క్లారిఫికేషన్స్‌లో అడిగారు. వారు అడిగిన దాన్ని బట్టి నాకు అర్థమైంది ఏమంటే ఫీజు బకాయిలు ఎన్ని ఉన్నాయి, ఒక టైమ్ పెట్టి ఆ టైమ్ లోపల బకాయిలను చెల్లించాలని అడిగారు. మంత్రి గారు నిన్న సభలో ఇచ్చిన స్టేట్‌మెంట్‌లోనే చాలా స్పష్టంగా చెప్పారు. ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి దాదాపు రూ.4,687 కోట్లను ఫీ రీఇంబర్స్‌మెంట్ క్రింద చెల్లించడం జరిగింది. ఇందులో రూ.1,880 కోట్లు సక్సెసీవ్‌గా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుంచి మనకు వచ్చాయి. అంతకు ముందు ప్రెసిడెంట్ రూల్ ఉన్నా, కాంగ్రెస్ పార్టీ ఉన్నా, ఏ గవర్నమెంట్ ఉన్నా గవర్నమెంట్ గవర్నమెంటే. Government is a continuous process. అది అప్పు అయినా ఆస్తి అయినా ఖచ్చితంగా కంటిన్యూ అవుతుంది. అది తప్పని పరిస్థితి కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని మేము అనలేదు. పదవిలో ఎవరుంటే వారికి వర్తిస్తుంది. ఫీ రీఇంబర్స్‌మెంట్ స్కీమ్ గురించి వివరించాల్సి వచ్చినప్పుడు ఎందుకు ఇలా కొనసాగుతోందనే విషయానికి వస్తే గతంలో ఏ ప్రభుత్వమైతే ఈ పథకాన్ని ప్రవేశ పెట్టిందో ఆ ప్రభుత్వం అవలంభించిన విధానాన్నే యదాతథంగా ఈ ప్రభుత్వం అమలు చేస్తోంది. మేము ఏమీ మార్చలేదు.

రాష్ట్రం ఏర్పడిన కొత్తలో ఒక చర్చ జరుగుతుంటే ఇక్కడ కూర్చొన్న మిత్రులే కొందరు మాట్లాడారు. ఇప్పుడు చెప్పాల్సిన అవసరం వచ్చింది. I have to remind all those things. ఆంధ్ర విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉన్నారు కాబట్టి ఆంధ్ర నేటివిటీ ఉన్న వారికి ఇవ్వమని, ఎవరైతే ఆంధ్ర విద్యార్థులు ఇక్కడే ఉండి వారు నేటివ్ అయితే వాళ్లకు ఇస్తామని చెప్పాము. ఎవరైతే అనంతపూర్ నుంచి, శ్రీకాకుళం నుంచి వచ్చారో వాళ్లకు ఇవ్వాలా వద్దా ఇస్తే ఏ విధంగా ఇవ్వాలి, అలాగే మన పిల్లలు కూడా కొంతమంది ఆంధ్రలో ఉన్నారు, వారికి ఇస్తారా ఇవ్వరా అన్న చర్చ కూడా జరిగింది. ఆ సందర్భంలో అనేక విషయాలు వచ్చాయి. ఫాస్ట్ అనే ఒక స్కీమ్‌ను తీసుకురావడానికి కూడా ప్రయత్నం చేశాము. దానికి చాలా మంది మిత్రులు ఎగ్గొట్టడానికి చేస్తున్నారా ఇదా అదా అని అర్థం లేకుండా

మాట్లాడారు. అప్పుడు విద్యా శాఖ మంత్రిగా జగదీష్ రెడ్డి గారు ఉన్నారు. చివరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఒక అవగాహనకు వచ్చిన తరువాత జగదీష్‌రెడ్డిగారు, ఆంధ్ర విద్యా మంత్రులు అందరూ మాట్లాడుకున్న తరువాత చివరకు అనుకున్నదేమిటంటే ఇక్కడ స్థాపించబడినటువంటి విద్యా సంస్థలు ప్రైవేట్ సెక్టార్లను వాటిని ఇమిడియట్‌గా స్విచ్ ఆఫ్ చేసింది. తరువాత ప్రభుత్వం కూడా తెరవలేదు.

చదువుకునే వారు మన విద్యార్థులు కాబట్టి అందులో తప్పుడు సంస్థలుంటే వారి మీద చర్యలు తీసుకుందాము. ఫీ రీఇంబర్స్‌మెంట్ ఉంది కదా అని దోచుకోవాలనుకుంటే ఆ సంస్థల మీద చర్యలు తీసుకుంటాము. కాని యధాతదంగా స్కీమ్‌ను మాత్రం కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దాని రూల్స్ కూడా ఏమీ మార్చలేదు. పాత ప్రభుత్వం పెట్టిన రూల్సే ఉన్నాయి. ఏ సంవత్సరానిది ఆ సంవత్సరానికి కరెంట్ ఇయర్‌ది ఎందుకు చెల్లించరంటే, There is a reason for that. ఒకటి విద్యార్థులు పాస్ కావాలి, రెండవది 75 శాతం అటెండెన్స్ ఎన్ష్యూర్ కావాలి. ఆ 75 శాతం అటెండెన్స్ ఎన్ష్యూర్ అయిందా లేదా అనే అంశం ఏదైతే ఉందో విద్యా సంవత్సరం పూర్తైతేనే అది డిటర్మైన్ అవుతుంది తప్ప అంతలోపున కాదు. That is the reason. అది పూర్తి కాకుండా చేయడానికి లేదు. ఆ రూల్‌ను గత కాంగ్రెస్ ప్రభుత్వమే పెట్టింది. పెద్దలకు కూడా ఆ విషయం తెలుసు. చెల్లింపులు ఎలా ఉంటాయంటే ఇది డైనమిక్ సిట్యుయేషన్ అని చెప్పాము. గత సంవత్సరం బకాయిలు ఏవైతే ఉన్నాయో ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు ప్రభుత్వం చెల్లిస్తుందని మనందరికీ కూడా తెలుసు. ఫస్ట్ హాఫ్‌లో ప్రభుత్వానికి ఇన్‌కం తక్కువగాను సెకండ్ హాఫ్‌లో ఇన్‌కం ఎక్కువగాను ఉంటుంది. ప్రభుత్వానికి రావాల్సిన డ్యూస్ కూడా అలాగే వస్తాయి. కాబట్టి మార్చి 31 వరకు ఆ డ్యూస్‌ను క్లియర్ చేసే ప్రయత్నం ఏ ప్రభుత్వమైనా చేస్తుంది. ఈ విధానంలో కూడా అదే పద్ధతి అవలంభించబడుతుంది. ఇక కొత్తగా ఏమీ జరగదు. అక్బరుద్దీన్ ఒవైసీ కూడా లంబాచోడ వివరాలు అడిగారు. వాటన్నింటిని వ్రాత పూర్వకంగా పంపిస్తాము.

ఈ స్కీమ్‌కు సంబంధించి 2010-2011లో విద్యా సంవత్సరం డిమాండ్ రూ.1,602 కోట్లు. ఎరియర్స్ డిమాండ్ రూ.739 కోట్లు. టోటల్ డిమాండ్ రూ.2,341 కోట్లు. రిలీజ్ చేసింది రూ.1,064 కోట్లు. ఆ టైమ్‌లో ప్రెసిడెంట్ రూల్ లేదు. అయినా అప్పటి ప్రభుత్వం కూడా ఇదే పద్ధతిని అవలంభించింది. ఎందుకు అప్పటి ప్రభుత్వానికి ఏమి అడ్డం వచ్చింది. బి.సి.ల మీద, ఎస్.సి. ల మీద ప్రేమ ఎక్కడకు పోయింది. అంటే అప్పటి ప్రభుత్వాలకు కూడా ప్రేమ లేదని నేను చెప్పడం లేదు. నేను ఆరోపణ చేయడం లేదు. ఈ స్కీమ్ ఇంప్లిమెంట్ చేసే సిస్టమే అలా ఉంది. 2011-2012లో విద్యా సంవత్సరం డిమాండ్ రూ.1,794 కోట్లు. సిట్యుయేషన్ డైనమిక్ అని చెబుతున్నాను. I stand by it. అకాడమిక్ ఇయర్ డిమాండు 2010-2011లో రూ.1,602 కోట్లైతే 2011-2012 విద్యా సంవత్సరానికి రూ.1,794 కోట్లు.

**12.20 మ.** అరియర్ డిమాండ్ రూ. 1111 కోట్లు, టోటల్ డిమాండ్ రూ. 2906 కోట్లు. రిలీజ్ చేసిన అమౌంట్ రూ. 1498 కోట్లు. మూడు వేల కోట్ల రూపాయల డిమాండ్ ఉంటే రూ. 1500 కోట్లు రిలీజ్ అయ్యాయి. ఇది రికార్డ్. నేను చెబుతున్నాను. This is the record. This is available very much on the website. 2012-13 అకడమిక్ ఇయర్ డిమాండ్ రూ. 2206 కోట్లు. అంటే ఇప్పటికి దాదాపు రూ. 600 కోట్లు పెరిగింది. ఇది డైనమిక్ ఫిగర్. దీన్ని బట్టి అర్థం అవుతుంది. ఇదంతా కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగినదే. ఒక అకడమిక్ ఇయర్ డిమాండ్ రూ. 2206 కోట్లు, అరియర్ డిమాండ్ రూ. 1407 కోట్లు. ఆ తదనంతరం టోటల్ డిమాండ్ రూ. 3613 కోట్లు, రిలీజ్ చేసింది రూ. 2063 కోట్లు. 2013-14 కి వచ్చేసరికి రూ. 2426 కోట్లు అకడమిక్ ఇయర్ డిమాండ్ అధ్యక్షా. రూ. 1600 కోట్ల నుండి రూ. 2426 కోట్లకు వెళ్లిందంటే, almost Rs. 800 crores increase అయ్యింది. ఏ ఒక్క సంవత్సరంలో కూడా కన్సిస్టెంట్‌గా లేదు. పరిస్థితి మారుతూ ఉంటుంది. ప్రభుత్వం బడ్జెట్‌లో ఖచ్చితంగా ఇంతే డబ్బు ఫీజ్ రీయింబర్స్‌మెంట్‌కి పెడుతుందని చెప్పడానికి లేదు because this is not a static figure. ఈ విధంగా dynamic situation ఉంది. గతంలో అర్లియర్ డిమాండ్ రూ. 1500 కోట్లు ఉంది. 2010-11 లో అరియర్ డిమాండ్ రూ. 7093 కోట్లు, 2011-12 లో రూ. 1013 కోట్లు, 2012-13 లో రూ. 1400 కోట్లు, 2013-14 లో రూ. 1500 కోట్లు ఉంది అధ్యక్షా. Continuous గా అరియర్ డిమాండ్ ఉంది. రెండూ హ్యాండ్ ఇన్ హ్యాండ్ వెళ్తూ ఉంటాయి. 2013-14 లో టోటల్ డిమాండ్ రూ. 3976 కోట్లు ఉంటే, రిలీజ్ చేసింది రూ. 2095 కోట్లు. మిగిలిన డబ్బు మళ్లీ అరియర్స్‌గా మారాయి. ఆ టైంకి తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది, టీ.ఆర్.ఎస్. పార్టీ అధికారంలోకి వచ్చింది. అప్పటికి అర్లియర్ డిమాండ్ రూ. 1880 కోట్లు ఉంది. ఇది రికార్డ్ అధ్యక్షా. నేను అబద్ధాలు చెప్పడం లేదు. ఇవన్నీ సీ.జీ.జి. వాళ్లు మెయింటెయిన్ చేస్తారు, ఆ లెక్కలన్నీ మెంబర్స్‌కి అందుబాటులో ఉంటాయి. స్మాల్ స్టూడెంట్ కూడా వెబ్‌సైట్‌లో చూసుకునే అవకాశం ఉంది. పిల్లల అడ్మిషన్ అప్పుడు ఇన్‌కమ్ సర్టిఫికేట్స్ పెట్టాలి, పాస్ సర్టిఫికేట్స్ పెట్టాలి. రెన్యువల్స్ అయితే విద్యార్థులు రెన్యువల్ లిస్ట్ పెట్టాలి, రెన్యువల్

చెయ్యడానికి అర్హత ఉందా లేదా చూడాలి. అటెండెన్స్ సరిపోతుందా లేదా చూడాలి. ఆ కాలేజ్‌లో విద్యార్థి ఉన్నాడో లేడో చూసి అతని నెంబర్ కన్‌ఫార్మ్ చెయ్యాలి. బయోమెట్రిక్ అటెండెన్స్ ఉందా లేదా అనేది చూడాలి. ఆ విధానం ముఖ్యమంత్రి పెట్టింది కాదు, ప్రతి ప్రభుత్వం ఆ విధంగానే ఫాలో అవుతుంది. As it isగా ఆ స్కీమ్ కొనసాగుతుంది. గౌరవ సభ్యులు గమనించాలని నేను కోరుతున్నాను. ఈ స్కీమ్ ప్రారంభమైన మొదటి సంవత్సరం నుండి the very scheme is like that. ఇప్పుడు కూడా రిజిస్ట్రేషన్స్ కొనసాగుతున్నాయి. స్కాలర్‌షిప్స్‌కి సంబంధించి ఇంకా 3-4 రిజిస్ట్రేషన్స్ అవుతున్నాయని సీ.జీ.జి. వాళ్లు చెబుతున్నారు. నేను నిన్న ఇంటికి వెళ్లాకా అధికారులను అడిగాను. స్కాలర్‌షిప్స్‌కి సంబంధించి మొత్తం క్లీన్‌గా చెయ్యొచ్చు కదా దానికి పెద్ద డబ్బు అవసరం ఉండదు, ఏదైనా ఒక పద్ధతిలో అందరికీ ఇవ్వొచ్చు కదా అని అన్నాను. ఏ సంవత్సరానిది ఆ సంవత్సరం పూర్తి చెయ్యలేము. కరెంట్ ఇయర్ we cannot do since we do not know the number of students. There is no clarity on that. లాస్ట్ ఇయర్ డిమాండ్‌కి సంబంధించి ఈ షీట్‌ని చూస్తే అర్థం అవుతుంది. గతంలో ఉన్నటువంటి కాంగ్రెస్‌ప్రభుత్వం కావొచ్చు, ఇప్పుడున్నటువంటి టీ.ఆర్.ఎస్. ప్రభుత్వం కావొచ్చు ఏ ప్రభుత్వమైనా ఒకే విధానాన్ని అనుసరిస్తుంది. ఎండ్ ఆఫ్ ది ఫైనాన్షియల్ ఇయర్‌కి వచ్చేసరికి అన్నీ క్లీన్ చేస్తూ వెళ్తున్నారు. ఈ సంవత్సరం మిగిలిన బకాయిలు నెక్స్ట్ ఇయర్‌కి వెళ్తాయి. ఇది పరంపరగా కొనసాగుతుంది. ఒక్క టీ.ఆర్.ఎస్. ప్రభుత్వం ఈ విధంగా చేయడం లేదు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఆ విధంగానే చేస్తుంది. మాకు ఎస్సీ,ఎస్టీ, బీసి, మైనారిటీల మీద ప్రేమ లేదని చెబుతున్నారు. మాకు వారిపై ప్రేమ ఉందో లేదో బయట ప్రజలు గమనిస్తున్నారు. మేము ఫారెన్‌కి వెళ్లే విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ ఎట్లా ఇస్తున్నాము, వేరే స్కాలర్‌షిప్స్ ఎట్లా ఇస్తున్నాము, కేజీ టు పీజీ పథకానికి సంబంధించి ఏ విధంగా చేస్తున్నాము, కొత్త రెసిడెన్షియల్ స్కూల్స్ ఎన్ని పెడుతున్నామనే విషయాలను ప్రపంచం చూస్తుంది, ఎవరూ కళ్లు మూసుకొని లేరు. నా ప్రార్థన ఒక్కటే. ఇది విద్యార్థులకు సంబంధించిన సున్నితమైన సమస్య కాబట్టి వాళ్లకు విశ్వాసం కల్గించే ప్రయత్నం చేద్దామని నిన్న కూడా అప్పీల్ చేశాను. కృష్ణయ్య గారు చెప్పినట్లు ఇది సామాజిక సమస్య అధ్యక్షా. విద్యార్థులకేదో మేము పెట్టుబడి పెట్టడం లేదు. నేను చాలా సార్లు వ్యతిరేకించాను. కొంతమంది మేధావులు, ఎకానమిస్టులు ఎడ్యుకేషన్ మీద పెట్టింది నాన్ రెమ్యూనరేటివ్ అంటే ఖండించిన వారిలో నేను మొదటి వాడిని. ఇది నాన్ రెమ్యూనరేటివ్ కాదు, మీరు హెచ్.ఆర్.డి. అని ఇంగ్లీషులో చిలుక పలుకులు పలుకుతున్నారు అని అన్నాను. అందుకే విదేశాలకు వెళ్తామంటున్న ఎస్సీ, బీసి, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులందరికీ ఇర్వై లక్షల రూపాయల స్కాలర్‌షిప్స్‌ని, చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ఇస్తున్నాము. ఏదో నెపం పెట్టి మీ మీద తోస్తాం అంటే కుదరదు. We are giving. It is for the first time in the history. Is it not a fact? అక్బర్ గారు చెప్పినట్లు సెకెండ్ క్వార్టర్ అయినా ఇంకొక క్వార్టర్ డబ్బులైనా రిలీజ్ కాకపోతే, we shall immediately release. We should ensure that. Having promised to the students, we will never go back. తప్పకుండా రిలీజ్ చేస్తాము.

అధ్యక్షా, ప్రైవేట్ సంస్థలలో డబ్బు మిస్‌యూజ్ అవుతుందని మీరంటున్నారని లక్ష్మణ్ గారు అన్నారు. మేము అనలేదు అధ్యక్షా. నేను నిన్న కూడా emphatical గా చెప్పాను. మళ్లీ చెబుతున్నాను. డబ్బులు మనం ఇస్తున్నప్పుడు ఆ విద్యార్థికి ఉపయోగపడాలి తప్ప ఆ సంస్థ దుర్వినియోగం చెయ్యకూడదనేది ప్రభుత్వ పాలసీ అధ్యక్షా. ఎంక్వైరీ చేస్తే నిజాలు తేలాయి. ఒక్కత్తే ప్రొఫెసర్ అధ్యక్షా, అది కూడా మహిళా ప్రొఫెసర్ 11 కాలేజీలలో పనిచేస్తున్నట్లు చూపెడుతోంది అధ్యక్షా, పోని, హైదరాబాద్‌లోనే అటూ, ఇటూ కార్‌లో వెళ్లి పనిచేస్తుంది అని అనుకోడానికి లేదు. హైదరాబాద్‌లో వారే ఉంటున్నారు, ఆదిలాబాద్‌లో వారే ఉంటున్నారు. ఇది ఎట్లా సాధ్యం అవుతుంది, ఆమె డబుల్ యాక్షన్ చేస్తున్నారా? పాజిబుల్ అవుతుందా? అప్పుడు శైలజా రామయ్యర్ అని మహిళా ఐఏఎస్ అధికారి టెక్నికల్ ఎడ్యుకేషన్ కమీషనర్‌గా ఉండేవారు. వారున్నప్పుడు ఒక కేసుకు సంబంధించి, పోలీసులు పట్టుకుంటే, మొబైల్ ఫోన్లలో ఇన్‌ఫర్మేషన్ దొరికింది. ఇన్స్‌పెక్షన్‌కి AICTE వాళ్లు వస్తారు, లేదా JNTU వాళ్లు వస్తారు. 'మీరు కనుక అక్కడ అటెండైతే, ఇక్కడే పనిచేస్తున్నానని చెబితే మీకు లక్ష రూపాయలు ఇస్తాను' అన్నారు. ఈ విధంగా బేరం జరిగింది అధ్యక్షా. ఇలాంటి వ్యవస్థ నెలకొని ఉంది. ఇది మంచిని కాదని నేను చెబుతున్నాను. దీన్ని మనం ప్రోత్సహిస్తామా? అటువంటి కాలేజీలను నేను మూసివెయ్యమని చెప్పాను. మంచిగా చదువు చెప్పే కళాశాలలను నేను మూయించమనలేదు. గత ప్రభుత్వంలో రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన స్కీమ్‌లో ఒక పద్ధతి పెట్టారు. CBIT మంచి స్టాండర్డ్స్ ఉన్న కాలేజీ. అలాగే ఇంకా పాపులర్ కాలేజీలున్నాయి. రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే చర్చ వచ్చింది. ఆ కాలేజీలలో తక్కువ ఫీజు ఇస్తామంటే వాళ్లు అడ్మిట్ చేసుకోరు, కాబట్టి వాళ్లకు ఎక్కువ ఫీజులు చెల్లించాలని చర్చలో వచ్చింది. హై స్టాండర్డ్ ఉన్న కాలేజీలకు ఒక ఫీజు ఉంది, ఇంకొక కేటగిరీ కాలేజీలకు సంబంధించి ఇంకొక రకంగా ఫీజు ఉంటుంది. ఈ విధంగా అప్పుడే నిర్ణయించారు,

మేము నిర్ణయించింది కాదు. ఆ గవర్నమెంట్ నిర్ణయించిందే. Today we are also following that. We are not denying. ఎవరైనా పేద విద్యార్థులు హై స్టాండర్డ్స్ ఉన్న కాలేజీలలో చదువుకుంటామంటే we are not denying. It is continued. In which way you will blame the Government? మేము ఒకటే మాట చెబుతున్నాము. అక్బరుద్దీన్ ఓవైసీ గారు అడ్మిషన్స్ గురించి పెద్దగా చెప్పారు. Everything is recorded. All the officials are sitting here. I am assuring Mr.Akbaruddin Owaisi saab that every query raised by him will be replied in written form. In a written reply all the details will be sent to you. కృష్ణయ్య గారు, లక్ష్మణ్ గారు ఒక పాయింట్‌ని రెయిజ్ చేశారు. దళిత విద్యార్థులైనైతే హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో అడ్మిషన్ పొందారో వాళ్లు ఎస్సీ కోటాలో కాకుండా జనరల్ కోటాలో అడ్మిషన్ పొందితే ఫీజ్ రీయింబర్స్‌మెంట్ ఇవ్వడం లేదని చెప్పారు . వారు జనరల్ కోటాలో వచ్చినా స్కాలర్‌షిప్స్ ఇస్తాము. తప్పకుండా కన్సిడర్ చేస్తాము. వంద శాతం వారికి స్కాలర్‌షిప్స్ ఇస్తాము. అందులో అనుమానం అక్కరలేదు. ఈరోజే దాన్ని రెవ్యూ చెయ్యమని ఆర్డర్స్ ఇస్తాము. దళిత విద్యార్థులు కాబట్టి, వాళ్ల అవకాశాలు పోగొట్టకుండా, హెచ్.పి.ఎస్.లో చేరిన ఆ విద్యార్థులు జనరల్ కోటాలో అడ్మిషన్ పొందినా తప్పకుండా స్కాలర్‌షిప్స్ కన్సిడర్ చేసే విధంగా ఆర్డర్స్ ఇస్తాము.

**12.30 మ.** మైనారిటీల విషయంలో గానీ మైనారిటీ సంస్థల విషయంలో గానీ ఒక యాక్టు తేవాలని అక్బరుద్దీన్ ఓవైసీ గారు చెప్పారు. Standard Orders have been issued to treat all the Muslim Students on par SC/ST students. If it is not implemented in toto, I undertake the responsibility to ensure that it is implemented 100 per cent. I assure the Hon'ble Members. I myself have promised that almost 90 per cent of Muslim population are poor people. Hence, we will treat all the Muslim students on par with SC/ST students and all the benefits that are extended to the students of SC/ST, those things will be extended to the Muslim Minority students also. Let there be no ambiguity. If it is not implemented, I myself will ensure that it is thoroughly implemented. గౌరవ సభ్యుడు లిట్రసీ గురించి చెప్పారు.

آپ نے بخوبی بتایا۔ یہ کس کی مہربانی ہے آپ جانتے ہیں۔ کہاں سے یہ تلنگانہ کے سر پر آیا، ہمارے سر پر آیا، آپ جانتے ہیں، یہ گزشتہ ساٹھ سال سے آتی ہوئی ایک وراثت ہے ہماری، بہت بڑی جگمگاتی ہوئی وراثت ہے۔ اب اس کے لئے کوشش کریں گے ان شاء اللہ۔

లిట్రసీ రేటు తక్కువ ఉన్నదనే దుస్థితిని తగ్గించడానికి ముందుకు పోదాం. సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీ గారు మాట్లాడుతూ డీమానిటైజేషన్‌కి ఈ ప్రభుత్వం సపోర్ట్ చేసిందని అన్నారు. Yes. I stand by myself. I am still supporting Demonetization. I hope that it will bring very very good results to the Country.

اور اس کے بہانے کسی کو ڈبانا، ایسی بات نہیں ہے۔ اس کا کوئی بہانا نہیں ہے۔ لیکن یہ میں آپ کو صاف بتا رہا ہوں کہ اس کا impact جس طرح پوری ریاستوں پر ہوگا، کچھ اثر ہم پر بھی temporarily ہوگا۔ یہی چیز منسٹر صاحب نے کل ہاؤز کو بتایا کہ اس کا impact جنوری میں معلوم ہوگا۔ اس کو لے کر یہ فیس کیسے دی جائے گی، یہ دیکھا جائے گا۔

గౌరవ సభ్యులకు నేను వివరాలు కూడా చెప్పాను. నేను మళ్లీ వారికి మనవి చేస్తున్నాను. ఫీజు రీయింబర్స్‌మెంటు బకాయిల పరంపర ఒక సంవత్సరానిది ఎప్పుడూ కొనసాగుతూనే ఉంటుంది. 2016-17 మార్చి, 31లోపల 2015-16 బకాయిలు కచ్చితంగా చెల్లిస్తాము. ఏ పద్ధతిలో అయితే గత కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించిందో అదే పద్ధతిలో మేం చెల్లిస్తాము. అందులో ఎవరికీ ఎలాంటి అనుమానం అక్కర్లేదు. వచ్చే 31,మార్చిలోపు 2015-16 బకాయిలు వంద శాతం ఖచ్చితంగా చెల్లిస్తాము. నేను డైనమిక్ ఫిగర్ అని చెప్పాను. ఇది కంటిన్యూయస్ ప్రాసెస్. ఉదాహరణకు మొన్న, అవతలి మొన్న రూ.32 కోట్లు సమోదయింది. ఇది డైనమిక్ ఫిగర్ కాబట్టి రోజూ మారుతూనే ఉంటుంది. ఆర్థిక శాఖ ఎప్పటికప్పుడు క్లియర్ చేయాల్సిన బకాయిలను క్లియర్ చేస్తూనే ఉంటుంది. ఈ విషయం కాంగ్రెస్ సభ్యులకు కూడా బాగా తెలుసు. కాబట్టి మేమేదో దాచిపెట్టినట్లు లేదంటే ఎగ్గొట్టడానికి ప్రయత్నం చేయడం లేదు. ఫీజు రీయింబర్స్‌మెంటు గురించి ఏ ఒక్క విద్యార్థి గానీ, వారి తల్లిదండ్రులు గానీ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. దయచేసి విద్యార్థులు రాజకీయ ట్రాప్‌లోకి వెళ్లాల్సిన అవసరంలేదు. విద్యార్థుల భవిష్యత్తుకు నాది పూచీ అని వారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

ఆర్. కృష్ణయ్య గారు మాట్లాడుతూ కొంతమంది విద్యార్థులకు కాలేజీల యాజమాన్యం సర్టిఫికేట్లు ఇవ్వనందున దొరికిన ఉద్యోగం పోయిందని చెప్పారు. ఇలాంటి సంఘటనలు గౌరవ శాసనసభ్యుల దృష్టిలో స్పెసిఫిక్‌గా ఉంటే ఆ వివరాలను మాకు ఇస్తే ఆ విద్యార్థులకు

నష్టం జరగకుండా నేను స్వయంగా మానిటర్ చేసి తప్పనిసరిగా వారికి వచ్చిన ఉద్యోగాలను రెస్టోర్ చేయిస్తాను. ఏది ఏమైనప్పటికీ మనం పేద విద్యార్థులకు అందించే ఈ సహాయం ఖచ్చితంగా అందాలి. గత కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విధంగా అందించిందో మేం కూడా అదే విధంగా అందిస్తున్నాము. ఏ మాత్రం తక్కువ చేయడం లేదు. ఫీజు రీయింబర్స్‌మెంటు విధానం కొంచెం అనారోగ్యంగానే ఉన్నందున దానిని సంస్కరించాల్సిన అవసరమున్నది. రాబోయే బడ్జెట్ వరకు దీనిని కొంచెం సెట్‌రైట్‌చేసి ఒక మంచి సిస్టంలోకి తేవాలి.

ఇందులో రెండు మూడు పార్టీలుంటాయి. (1) విద్యార్థి (2) కళాశాల (3) మనలాంటి రాజకీయ నాయకులు లేదంటే కన్‌సర్న్ పర్సన్. లక్ష్మణ్ గారు, చిన్నారెడ్డి గారు విద్యాధికులే కాబట్టి వారందరిని త్వరలోనే పిలిచి ఏ విధంగా ఫీజు రీయింబర్స్‌మెంటు పథకాన్ని సరిచేయొచ్చు, విద్యార్థులకు ఎక్సలెంట్‌గా ఉండటానికి భవిష్యత్తులో అవలంభించాల్సిన పద్ధతులేమిటి? ఇప్పుడున్న కరెక్ట్ లెక్కలేంటి అనే వాటి గురించి చర్చించడానికి సి.జి.జి. వారిని కూడా పిలిచి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ పద్ధతేమిటి? అనే విషయాలను చర్చించడానికి అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తాము. అక్బరుద్దీన్ గారు మాట్లాడుతూ ఉన్న కళాశాలలను మూసేస్తామని ఒక ముఖ్యమంత్రిగా ఎలా అంటారని అన్నారు. నేను అన్ని కళాశాలలు మూసేస్తామని చెప్పలేదు. ఉద్యోగాలు ఉండవు కాబట్టి నేను కళాశాలలు మూయమని చెప్పలేదు. ఎవరైతే తప్పుడు మార్గంలో ఉన్నారో అంటే ఫ్యాకల్టీ లేకుండా మరియు సరైన వసతులు లేకుండా కళాశాలలు నడుపుతున్నారో ఖచ్చితంగా అటువంటి కళాశాలలను మూసేయడంతోబాటు వారిపైన తీవ్రమైన చర్యలు తీసుకుంటాం. We will never go back whether they are bad Colleges or bad Management.

ہم ان کو نہیں بخشیں گے۔ ضرور ان کو بند کیا جائے گا، اس لئے کہ ہمارے طلباء کو اچھی تعلیم ملے۔ یہی سرکار کا منشاء ہے۔ اسی لئے کچھ کالجس بند ہوں گے، کوئی بات نہیں ہے، کچھ نئے کھلیں گے جو نئے آرہے ہیں۔ ہم Private Universities کا بل لانے والے ہیں۔ کیوں لا رہے ہیں ہم لوگ؟ اگر ہمارا کچھ غلط ارادہ ہوتا تو ہم ایسا نہیں کرتے۔ تو بالکل جو تعلیم ہمارے طلباء حاصل کرنا چاہیں گے، ان کے لئے پورا انتظام کریں گے، private میں بھی کریں گے، Government میں بھی کریں گے۔ نئے اسکولس بھی کھولیں گے۔ جو برے کالجس ہیں، ہم ان کو نہیں بخشیں گے، کسی بھی قیمت پر ان کو close کریں گے۔ اتنا کہتے ہوئے میں آپ سے رخصت لیتا ہوں صاحب۔

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర): అధ్యక్షా, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంటుకి సంబంధించి ఈ సభలో గౌరవ ముఖ్యమంత్రిగారి నుంచి స్పష్టమైన సమాధానం వస్తుందని మేం ఆశించాం.

(అధికార సభ్యుల నుంచి అంతరాయం)

MR.SPEAKER: Please silence.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: అధ్యక్షా, కానీ దురదృష్టమేమిటంటే సమాధానాలు రాలేదు కానీ అరుపులు, కేకలు వస్తున్నాయి. మేం సమాధానాలు ఆశించాం తప్ప అరుపులు, కేకలు కాదు. ఎందుకంటే నూతనంగా ఏర్పడిన ఈ రాష్ట్రంలో విద్యార్థుల జీవితం చాలా ముఖ్యమైనది. మానవ వనరులు చాలా ముఖ్యమైనవి. మిగులు బడ్జెట్‌తో కొత్త రాష్ట్రం ఏర్పడితే ఈ రాష్ట్రంలో ఉన్న సహజ వనరులతో అద్భుతంగా అభివృద్ధి చేసుకోవచ్చనే ఆశతోనే అనేక మంది విద్యార్థులు ఉద్యమంలో పాల్గొన్నారు.

శ్రీ టి. హరీష్ రావు: అధ్యక్షా, వాస్తవానికి మన రాష్ట్రం కొత్తగా ఏర్పడిన రాష్ట్రం కాబట్టి సభలో ఒక ఉన్నతమైన విలువలు నెలకొల్పాలనే ఉద్దేశంతో నిన్న ముగిసిన అంశాన్ని కూడా ఈరోజు ప్రభుత్వం అంగీకరించి సభాపతిగారు అందరికీ అవకాశమిచ్చారు. ఆల్‌మోస్ట్ నిన్న లఘుచర్చ గురించి ఎంత సమయం చర్చ జరిగిందో ఇవ్వాళ కూడా అంత సమయం చర్చ జరిగింది. ముఖ్యమంత్రి గారు కూడా ప్రతి సభ్యుడు అడిగిన ప్రతి ప్రశ్నకు వివరంగా సమాధానం చెప్పారు. వారు ఫైనల్‌గా ఏమైనా చెప్పదల్చుకుంటే either they can support or they can protest. కానీ వారు ఏం చేస్తారంటే మాట్లాడాల్సిందంతా మాట్లాడి మళ్లీ అవకాశమివ్వలేదనే సంప్రదాయాన్ని ఈ సభలో తీసుకొస్తున్నారు. అది మంచి పద్ధతి కాదు. ఎల్‌పీ గారు చాలాసేపు మాట్లాడారు. ముఖ్యమంత్రి గారిచ్చిన సమాధానంతో సంతృప్తి పడితే సపోర్ట్ చేయమనండి లేదు వారికి బయట వేరే ప్రోగ్రాం ఉందనుకుంటే, లేదంటే వారి పార్టీ పాలసీ ప్రకారం ప్రొటెస్ట్ చేయాలనుకుంటే చేయమనండి, అది ప్రజలకు తెలుసు. కానీ దయచేసి మళ్లీ చర్చకు అనుమతించొద్దు. ఎందుకంటే ఇంకా సింగరేణి గురించి చర్చించాల్సిన అవసరమున్నది. సభ్యులందరూ దానికి ప్రిపేరై ఉన్నారు.

మిస్టర్ స్పీకర్: భట్టిగారూ ముఖ్యమంత్రి గారు అన్ని క్లారిఫికేషన్‌లకు సంబంధించి చాలా క్లియర్‌గా సమాధానం చెప్పారు. ఈ ఫీజు రీయింబర్స్‌మెంటు పాలసీ గురించి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసుకుందామని చెప్పారు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: అధ్యక్షా, మీరు ఆదేశించినట్లుగా గౌరవ శాసనసభా వ్యవహారాల మంత్రి గారు చెప్పినట్లుగా ముఖ్యమంత్రి గారి నుంచి చాలా ఆశించాం. ఆశించిన మేరకు మాకు రావలసిన సమాధానాలు రాలేదు కాబట్టి చాలా స్పష్టంగా ప్రధాన ప్రతిపక్ష పార్టీగా మేం ప్రొటెస్ట్ చెప్పడానికి, ఏ అంశాల మీద మేం ప్రొటెస్ట్ చెబుతున్నామనే అంశాలను మీ దృష్టికి తీసుకొచ్చేందుకే నేను ప్రయత్నం చేస్తున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, ఆల్‌రెడీ అయిపోయిన అంశాన్ని మేం చాలా హుందాగా తమరు ఆదేశించారని ఒప్పుకొని ఇంత పెద్ద చర్చ చేశాం, ఫైనల్‌గా అన్ని పార్టీల సభ్యులు క్లారిఫికేషన్‌లు అడిగారు. You have given sufficient time. I have also tried to clarify it. కొంత మంది సభ్యులు అడిగిన క్లారిఫికేషన్‌లకు రాతపూర్వకమైన సమాధానాలు పంపిస్తామని చెప్పడంతోబాటు సదరు విషయంలో కమిటీ కూడా వేస్తామని చెప్పాము. దీని తరువాత కూడా ప్రొటెస్ట్ చేస్తామంటే అన్ని పార్టీలకు కూడా అవకాశమివ్వండి, మేం అభ్యంతరం చెప్పడం లేదు. Please give them a chance. But on the pretext of protest there cannot be lamba choda speeches. ఇంతకు

12.40 మ. మించి సబ్జెక్టే లేనట్లు, ఇదే విషయమన్నట్లు మాట్లాడటం మంచిది కాదు. ఈ అంశం తరువాత ముఖ్యమైన సింగరేణి అంశం గురించి చర్చ ఉన్నది. ఇంకా, సభ్యులు వర్కింగ్ లంచ్ చేయాల్సి ఉన్నది.

మిస్టర్ స్పీకర్: భట్టి గారూ, మీకు క్లారిటి ఇచ్చినప్పటికి మీరు ప్రొటెస్ట్ చేయాలనుకుంటే ప్రొటెస్ట్ చేయండి. మరల సబ్జెక్టులోకి పోయే అవకాశాన్ని ఇవ్వను. చెప్పిన సమాధానంతో మీరు సంతృప్తి చెందకపోయినట్లైతే మీరు ప్రొటెస్ట్ చేయండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: మేము అడిగిన అంశాలకు ప్రభుత్వం నుంచి రావాల్సిన సమాధానం రాలేదు. ఏ అంశాలకు సమాధానం రాలేదనే విషయాన్ని మీ ద్వారా సభ దృష్టికి తీసుకువచ్చి ప్రొటెస్ట్ చేస్తాము.

మిస్టర్ స్పీకర్: మీరు ఆన్సర్ రాలేదని చెబుతున్నారు. అదే ప్రొటెస్ట్. మరల డీటేల్స్‌లోకి ఎందుకు?

SRI MALLU BHATTI VIKRAMARKA: Sir, I have a lot of respect for the Chair. మేము ఏరకంగా ప్రొటెస్ట్ చెప్పాలనే విషయాన్ని మీరు ఆదేశిస్తే, ప్రొటెస్టును డీవియేట్ కావడం లేదు. మేము చెప్పాలనుకునే విషయాన్ని చెప్పనివ్వండి.

మిస్టర్ స్పీకర్: మీరు ప్రొటెస్ట్ చెప్పడానికి ఛైర్ నుంచి అభ్యంతరం లేదు, ప్రొటెస్ట్ పేరుతో సబ్జెక్ట్ లోకి వెళితేనే అభ్యంతరం.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: అధ్యక్షా, నేను వేరే సబ్జెక్ట్‌కుపోను, ఫీజు రీయింబర్స్‌మెంట్ గురించే మాట్లాడుతాను. నేను డీవియేట్ కాను. ప్రొటెస్ట్ సందర్భంగా ఏ రకంగా, ఎంత సేపు మాట్లాడాతారు, ఏ విషయాలను దృష్టికి తీసుకువస్తారనేది సీనియర్ పార్లమెంటేరియన్ గౌరవ ముఖ్యమంత్రి గారికి తెలుసు. మేము సబ్జెక్టు డీవియేట్ కావడం లేదు, అసభ్య పదజాలాన్ని వాడటం లేదు.

మిస్టర్ స్పీకర్: ప్రొటెస్ట్ చెప్పడానికి సెకండ్స్ సరిపోతాయి, ప్రొటెస్ట్ చెప్పడానికి మీకు వన్ మినట్ కేటాయిస్తున్నాను. మీరు ఒక నిమిషంలో ప్రొటెస్ట్ చెప్పండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: సారీ, సర్. నాకు తెలిసి గత ఉమ్మడి శాసనసభ చరిత్రలో కూడ సెకండ్స్‌లో ప్రొటెస్ట్ చెప్పే విధానం లేదు. సారీ సార్. నన్ను ప్రొటెస్ట్ చెప్పనీయండి.

మిస్టర్ స్పీకర్: భట్టిగారూ, మీరు ముఖ్యమంత్రి గారి సమాధానం పట్ల సంతృప్తి చెందలేదంటున్నారు అదే ప్రొటెస్ట్.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: అధ్యక్షా, నా ప్రొటెస్ట్ కూడా మీరే చెబితే ఎలా సార్.

శ్రీ టి. హరీశ్ రావు: అధ్యక్షా, ప్రొటెస్ట్ ఎలా చెబుతారనే విషయాన్ని మేము గతంలో ఈ శాసనసభలో చూశాము. ప్రతిపక్ష నాయకుడు ప్రొటెస్ట్ చెబుతుంటారు, అది వారి వ్యక్తిగత ప్రొటెస్టా, పార్టీ ప్రొటెస్టా అనే విషయాన్ని పెద్దలు జానారెడ్డి గారు క్లారిఫై చేయాలి. సాధారణంగా ఫ్లోర్‌లీడర్ ప్రొటెస్ట్ చెబుతుంటారు. ఇది వారి వ్యక్తిగతమా, కాంగ్రెస్ పార్టీ తమ లీడర్‌ని ఏమైనా మార్చుకున్నారా, లీడర్ పక్షాన వారేమైన చెబుతున్నారా, అనే విషయాన్ని తెలియజేయాలని కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Speaker Sir, with your kind permission, I would like to request the Leader of Opposition not to make a protest. We have two more years left. We have got a good Reply from the Hon'ble Chief Minister. He has given a detailed Reply. He may kindly withdraw the protest.

మిస్టర్ స్పీకర్: జానారెడ్డి గారు మీ పార్టీ తరపున భట్టి విక్రమార్క గారిని మాట్లాడమంటున్నారా?

శ్రీ కె. జానారెడ్డి: మా పార్టీ తరపున వారిని మాట్లాడ మంటున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: అధ్యక్షా, ప్రొటెస్టు చెప్పడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదములు. ఈ రాష్ట్రంలోని విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయం అతి ముఖ్యమైనది.

రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయమై ఏ సమాధానాన్ని చెబుతుందని గ్రామీణ, పట్టణ ,యావత్ రాష్ట్రంలోని కళాశాలలోని విద్యార్థులు ఎదురుచూస్తున్నారు. 2014-15, 2015-16, 2016-17 సంవత్సరాలకు సంబంధించిన బకాయిలన్నింటిని ఈ ప్రభుత్వం ద్వారా ఇప్పిస్తారనే ఆశతో రాష్ట్రవిద్యార్థులందరూ ఎదురు చూస్తున్నారు. ఈ అంశాన్నే మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాము. కానీ, రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు స్పష్టమైన హామీని ఇవ్వడానికి ఒప్పుకోలేదు. ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్స్‌ని పెద్దఎత్తున శాంక్షన్ చేసి పంపిస్తున్నారని చెప్పడం జరిగింది. మీరు శాంక్షన్ ఇచ్చినప్పటికి అమౌంట్స్ రిలీజ్ కావడం లేదు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్స్ రాకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన నూజివీడు, ఇడుపులపాయ ఐ.ఐ.ఐ.టి.లో చదువుకుంటున్న ఈ రాష్ట్రానికి సంబంధించిన విద్యార్థుల విషయాల్లో కేసుతో సహా ఒక విషయాన్ని చెబుతాను. గోపి అనే విద్యార్థి...

మిస్టర్ స్పీకర్: భట్టిగారు ప్రొటెస్ట్ అని స్పీచ్ ఇస్తే మీరు గంటల పాటు మాట్లాడితే మిగతా సభ్యులు కూడా మాట్లాడాలి కదా.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: నేను శాటిస్‌ఫై కాలేదని చెప్పడానికి ఉదాహరణను కూడా చెప్పాలి కదా. గోపి అనే విద్యార్థి ఐఐఐటిలో విద్యను పూర్తి చేసుకొని ఉన్నత చదువుల కోసం తిరుచ్చి ఎన్ఐటిలో సీటు వచ్చినప్పటికి అతను ఒరిజినల్స్ సర్టిఫికేట్స్ ఇవ్వలేదని......

మిస్టర్ స్పీకర్: మీకు ప్రొటెస్ట్‌కు అవకాశమిస్తే మీరింకా చర్చలోకి పోయి, ప్రొటెస్ట్ విషయంలో మీ ధోరణి చూస్తుంటే మరొక పావు గంట సేపు మాట్లాడేలాగా ఉన్నారు. Please confine to the Subject.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: అధ్యక్షా, నేను ముఖ్యమంత్రి గారిని దూషించడం లేదు. ప్రొటెస్టే చెబుతున్నాను. గోపి అనే విద్యార్థి వచ్చిన సీటు కూడా కోల్పోయాడు. గోపి తండ్రి ఆటోడ్రైవర్‌గా పని చేస్తున్నాడు.తల్లి గృహిణి. 1.20 లక్షల ఫీజు బకాయిలు కట్టలేదని వారికి ఒరిజనల్ సర్టిఫికేట్స్ ఇవ్వకపోవడం వల్ల ఆ విద్యార్థి సీటును కోల్పోవడం జరిగింది. ఈ విషయమై నేను ప్రొటెస్ట్ చేస్తున్నాను. ఓవర్‌సీస్ విద్యార్థులకు శాంక్షన్ చేసిన ఫీజుల అమౌంట్ రిలీజ్ కాక వారు ఇబ్బందులు పడుతున్నందుకు...

మిస్టర్ స్పీకర్: మీకు ప్రొటెస్ట్‌కు అవకాశమిస్తే రెండు మూడు అంశాలు చెప్పి అల్టిమేట్‌గా ప్రొటెస్ట్ చెప్పాలి.

(అంతరాయం)

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి: అధ్యక్షా, ప్రధానంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన షార్ట్‌డిస్కషన్‌లో తెలుగుదేశం పార్టీ పక్షాన కొన్ని కీలక అంశాలను లేవనెత్తినా ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పకపోవడంతో తెలుగుదేశం పార్టీ నిరసన తెలియజేయదలుచుకున్నది. ప్రధానంగా....

( ఈ దశలో మైక్ కట్ చేయడం జరిగింది)

మిస్టర్ స్పీకర్ : రేవంత్ రెడ్డి గారు మీరు నిరసన తెలియజేయాలనుకున్నారు, చెప్పేశారు. భట్టిగారు ఒక నిమిషంలో ప్రొటెస్ట్ చెప్పండి.

SRI MALLU BHATTI VIKRAMARKA: Sir, I have a lot of respect for the Chair. ఇది కరెక్ట్ కాదు సార్, ప్రధాన ప్రతిపక్షంగా పాయింట్స్ చెప్పి ప్రొటెస్ట్ చేయకుండా మాకిచ్చిన సమయాన్ని మీరే తినేస్తున్నారు, నేను వంద శాతం ప్రొటెస్టే చెబుతున్నాను. ప్రొటెస్టెందుకు చేస్తున్నాననే రీజన్స్ కూడా చెప్పాలి కదా సార్.

12.50 మ. అధ్యక్షా, ప్రధాన ప్రతిపక్ష నాయకులుగా మమ్మల్ని పాయింట్స్ చెప్పనివ్వండి. మేము ప్రొటెస్ట్ ఎందుకు చేస్తున్నామో రీజన్స్ కూడా చెప్పాలి కదా. 2015-16 బకాయిలు మొత్తం చెల్లించాలి. 2016-17 సంవత్సరానికి సంబంధించిన 40శాతం బకాయిలు చెల్లించాలి. కాంగ్రెస్ పార్టీ అడిగిన అనేక అంశాలపై ముఖ్యంగా ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్స్ గాని, ఎస్.సి., ఎస్.టి. విద్యార్థులకు కేంద్రం నుండి వస్తున్న నిధులకు సంబంధించిన స్కాలర్‌షిప్స్ కూడా ఇవ్వకుండా డైవర్ట్ చేస్తున్న అంశం గాని, కళాశాలల్లో టీచింగ్ స్టాఫ్ సరిగా లేదని కళాశాలలను మూసివేయడం కోసం మీరు చెప్తున్న సాకులు కూడా కరెక్టుగా లేవు. ఒకవేళ దానిని మీరు నిజంగా నమ్మే పరిస్థితి ఉంటే సిఐడి, విజిలెన్స్, పోలీసుల ద్వారా చేసిన ఎంక్వైరీ రిపోర్టులన్నీ సభ ముందు పెట్టండి, దీనికి సంబంధించిన బిల్లులు క్లియర్ చేయండి. మీరు ఈ విధంగా చేసేంత వరకు విద్యార్థుల గురించి పోరాటం చేస్తూ, ఉంటాము. ఈ విద్యార్థులే పోరాటం చేసి, ఆత్మహత్యలు చేసుకున్నారు. విద్యార్థులు పెట్టిన బిక్ష ద్వారా మీరు గాని, మేము గాని శాసన సభలో కూర్చున్నాము. .....

(మైక్ కట్ చేయబడింది.)

(అధికార పార్టీ వారి నుండి అంతరాయం)

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు సభ నుండి నిష్క్రమించారు)

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి: అధ్యక్షా, ఏ తెలంగాణ కోసం వందల మంది విద్యార్థులు ఆత్మ బలి దానాలు చేసుకున్నారో ఆ విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ విషయంలో రాష్ట్రప్రభుత్వం

నిర్లక్ష్యంగా వ్యవహరించడంలో, రాష్ట్ర ప్రభుత్వం నియమించిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో కళాశాలలు తనిఖీ చేపట్టామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఇప్పటికే ఆ రిపోర్టులన్నింటిని శాసన సభలో ప్రవేశ పెట్టాల్సి ఉంది. కోర్టు తాలూకు వివరాలు శాసన సభలో పెట్టకపోడానికి, తెలంగాణకు సంబంధించిన విద్యార్థులు ఆంధ్ర ప్రదేశ్ కళాశాలల్లో అడ్మిషన్లు వస్తే వారికి ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ చేయకపోడానికి, 4,410కోట్ల రూపాయలు ఈ జనవరి నాటికి ఫీజు బకాయిల పేమెంట్ల పట్ల స్పష్టత లేకపోవడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ ఇవ్వకపోడానికి నిరసనగా తెలుగుదేశం పార్టీ వాక్‌ఔట్ చేస్తుంది.

(తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, నేను రాష్ట్ర అధ్యక్షునిగా ఉన్నప్పుడు, కాంగ్రెస్ పార్టీ తరఫు నుండి రోశయ్య గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఫీజుల రీ-ఇంబర్స్‌మెంట్ విషయంలో తూట్లు పొడిచినప్పుడు ప్రభుత్వ ధనం దుర్వినియోగమవుతుందని కాంగ్రెస్ పార్టీ భావించినప్పుడు నేను స్వయంగా ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేయకూడదని ఆమరణ నిరాహార దీక్ష చేస్తే నన్ను అరెస్ట్ చేసి గాంధీ ఆసుపత్రిలో పెట్టినప్పుడు కూడా దీక్షను కొనసాగిస్తే ప్రభుత్వం దిగి వచ్చి రూ.3200 కోట్లు రిలీజ్ చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు వారు ఏమి చేశారో అర్థం చేసుకోవాలి. నాకు ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ మీద పూర్తి విశ్వాసం ఉంది. లేకపోతే మరల మేము నిరాహార దీక్ష చేసైనా సరే విద్యార్థులకు అండగా ఉంటామని మనవి చేస్తున్నాను. పరీక్షలు వ్రాసిన విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదు. ఈ విధంగా సర్టిఫికేట్లు ఇవ్వకపోవడం వలన వ్రాసిన విద్యార్థులు పై చదువులు చదువుకోడానికి దరఖాస్తులు చేసుకోలేకపోతున్నారు. ఈ విషయంలో చట్టం చేస్తారా లేక జీఓ ఇస్తారా సర్టిఫికెట్లు మాత్రం ఇప్పించాలి. సైదాబాదులోని వైదేహి అనాథ ఆశ్రమంలో ఇంజనీరింగ్ చదువుతున్న 31మంది అమ్మాయిలకు ఇన్‌కమ్ సర్టిఫికేట్ లేదు. ఆ రకంగా అనేక అనాథ ఆశ్రమంలో చదువుతున్న విద్యార్థులకు తల్లిదండ్రులే లేరు. వారికి ఇన్‌కమ్ సర్టిఫికేట్ ఉండదు. కాబట్టి, వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోడానికి కంప్యూటర్ అంగీకరించడం లేదు. నేను ఈ విషయాన్ని మంత్రి గారి దృష్టికి కూడా తీసుకెళ్లాను. ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చినట్టు ఏ విద్యార్థి నష్టపోకుండా ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ పథకాన్ని అమలు చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్స్‌ల విషయంలో చాలా స్పష్టత ఇస్తారని అనుకున్నాను. వెంటనే విడుదల చేయకుండా మార్చి 31వ తారీకు వరకు టైం ఇచ్చారు. కాబట్టి, సి.పి.ఐ.ఎమ్. పార్టీ తరఫున వాకౌట్ చేస్తున్నాను.

(సిపిఐఎమ్ పార్టీ సభ్యుడు సభ నుండి వాకౌట్ చేశారు)

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Speaker Sir, on behalf of MIM Party I would like to thank you and also the Hon'ble Chief Minister for accepting the demand of all the Opposition Parties to give us an opportunity to seek clarification.

At the same time, I would also like to thank the Hon'ble Chief Minister for giving a clear-cut reply to the questions raised by us. He also said that he would be giving a Written Reply. He had given an assurance that before 31st March, all the amounts due would be cleared. I thank the Hon'ble Chief Minister for giving this assurance.

اخیر میں میں آپ کا شکریہ ادا کرنے کے ساتھ ہی ساتھ ایک چھوٹا سا مطالبہ یہ ضرور کروں گا کہ جیسے ہمارے کشن ریڈی صاحب نے ابھی کہا ہے کہ جن طلباء کا کورس ختم ہو چکا ہے، چاہے وہ SC ہوں، ST ہوں، BC ہوں یا Minorities ہوں، وہ جو respective Colleges ہیں، ان کو ایک لیٹر دے دیجئے حکومت کی طرف سے کہ جن کا کورس ختم ہو چکا ہے، ان کے Certificates کو release کر سکتے ہیں۔ Government in due course of time before 31st will reimburse the fees to the College authorities. یہ ایک چیز اگر ہو جاتی ہے تو طلباء کو کافی سہولت ہوگی۔ میں اخیر میں آپ سے ایک اور درخواست کرتا ہوں کہ آپ نے کہا ہے Overseas scholarship کے بارے میں، بچے باہر چلے گئے ہیں، اس میں بھی سارے نہیں، اگر کچھ پیسے دیتے ہیں تو کچھ تو مدد بچوں کی ہو جائے گی، وہ کافی پریشان ہیں کیونکہ ان کا semester ختم ہو رہا ہے۔ اور میں یہ بات بھی ضرور کہوں گا کہ ہر وقت بے شک مجلس اتحاد المسلمین حکومت سے شدت کے ساتھ اپنے مطالبہ کو رکھتی ہے، لیکن حکومت ہمارے مطالبہ کو قبول کرتی ہے، اور ہماری بات کو قبول کرتے ہوئے اقلیتوں کے تمام مسائل کو حل کرنے پر سنجیدگی کے ساتھ نہ صرف غور کرتی ہے بلکہ اعلان بھی کرتی ہے۔ اور آج بھی اسی طریقہ سے ہم نے جو مسائل اٹھائے تھے، ان پر سی ایم صاحب نے بہت موثر جواب دیا جس کے لئے میں سی ایم صاحب کا اپنی طرف سے، اپنی پارٹی کی طرف سے اور مسلمانوں کی طرف سے بھی آپ کا شکریہ ادا کرتا ہوں کہ آپ نے SCs and STs کے برابر مسلمانوں کو treat کرنے کا تیقن دیا، اس پر جی او بھی نکالا اور جتنے بقایاجات ہیں، ان کو clear کرنے کا آپ نے وعدہ کیا ہے۔ بس ہم یہی چاہتے ہیں اور اس کے لئے آپ کا شکریہ ادا کرتے ہیں۔

శ్రీ కె. చంద్ర శేఖర రావు : అధ్యక్షా, ఫీజు రీ–ఇంబర్స్‌మెంటుకు సంబంధించి మిత్రులు కిషన్ రెడ్డి గారు రెండు సూచనలు చేశారు. రెండు సూచనలు చాలా విలువైనవి. హ్యూమన్ యాంగిల్ ఉన్నటువంటి విషయాలు. ఇన్స్టిట్యూట్‌లో విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇచ్చేటట్లు ప్రభుత్వం రెస్పాన్సిబిలిటీ తీసుకుంటుంది. తప్పకుండా వాళ్లకు సర్టిఫికేట్లు ఇప్పిద్దాము. ఈ విషయమై ఆమరణ నిరాహార దీక్ష చేశారు. ఆ విషయం నాకు కూడా తెలుసు. ఆ సమయంలో నేను కూడా సపోర్టివ్‌గా స్టేట్‌మెంట్ ఇచ్చాను. ఈ సమావేశాలు అయిపోయిన తరువాత మిమ్మల్ని కూడా ఇన్వైట్ చేసి మనమందరం కలిసి సర్టిఫికేట్లు ఇచ్చే విధంగా చూద్దాము.

రెండవది చాలా ముఖ్యమైన మానవీయ కోణం. నేను ఒకరోజు నా నియోజక వర్గంలోని స్టేజ్ మీద ఉన్నప్పుడు పిల్లలు వస్తే నాకు కళ్లలో నీళ్లు వచ్చాయి. అది హ్యూమన్ యాంగిల్. అటువంటి బతుకు మనం పుడితే ఎలా ఉంటుందని ఎవరికైనా హృదయం ద్రవిస్తుంది. అనాథ పిల్లలు మేము 10వ తరగతి వరకు చదువుకున్నాము, ఆ తరువాత మేము ఎక్కడికి పోవాలో మాకు అర్థమవడంలేదని అన్నారు. ఆరోజంతా నేను అప్సెట్ అయ్యాను. వచ్చిన తరువాత నా ప్రైవేటు సిబ్బందితో షేర్ చేసుకుని, వారికి ఏమైనా చేయాలనే ఉద్దేశంతో కడియం శ్రీహరి గారికి చెప్పి కొంత ప్రయత్నం కూడా చేశాము. సైదాబాదు అనాథ పిల్లల గురించి మీరు చెప్పారు. 100 శాతం ఈ రాష్ట్రంలో ఉన్న అనాథ పిలల్లకు తల్లి, తండ్రి రాష్ట్ర ప్రభుత్వమే కావాలి. వాళ్లకు ఏ కులం ఇచ్చినా తప్పు లేదు. ఆ విషయాన్ని సమాజమంతా అంగీకరిస్తుంది.

1.00 మ. అధ్యక్షా, వందశాతం ఈ రాష్ట్రంలో గల అనాథ పిల్లలకి రాష్ట్ర ప్రభుత్వమే తల్లి, తండ్రి కావాలి. వారికి ఏ కులం ఇచ్చినా తప్పు లేదు, ఎంత బడ్జెట్ పెట్టినా సమాజమంతా అంగీకరిస్తుందని తెలియజేస్తున్నాను. సభలో మనమందరం కలిసి రాష్ట్రంలో అనాథ పిల్లలను, ఎస్.సిలుగా పరిగణించి గౌరవిద్దామని చెబుతున్నాను. అంటే, ఎస్.సిల రిజర్వేషన్ తగ్గించడం కాదు. ఎస్.సిల రిజర్వేషన్ పోను వారికి ఎక్స్‌ట్రాగా వసతులు కల్పిద్దాము. ఎస్.సిలకు ఎక్స్‌టెండ్ చేసే ప్రతి బెనిఫిట్‌ను, వీరికి కూడా ఎక్స్‌టెండ్ చేస్తే మంచి సంప్రదాయమవుతుందని తెలియజేస్తున్నాను. సైదాబాద్ కాలేజీ వారికి ఈ విషయమై ఆర్డర్స్‌ను ఇవ్వడం జరిగింది. ఆ ఆర్డర్‌ను కిషన్ రెడ్డిగారికి ప్రభుత్వం పంపుతుంది.

ఈ పథకాన్ని ఎవరు మొదలుపెట్టారో అందరికీ తెలిసిన విషయమే. 2009 సం.లో అసెంబ్లీ ఎన్నికలు గెలవడానికి ఆరు నుంచి ఎనిమిది నెలల ముందు ఈ పథకాన్ని ప్రవేశ పెట్టి సంవత్సరం ఈ పథకం ఉండే విధంగా చేసిన ఘన చరిత్ర కాంగ్రెస్ పార్టీ వారిది. కాంగ్రెస్ పార్టీ వారు ఏ పద్ధతుల్లో పథకాన్ని ప్రారంభించి, అమలు చేశారో, అదే విధంగానే మేము పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పాము. అదే విధంగా మీకంటే ఉత్తమంగా అమలు జరుపుతున్నామని, కొన్ని సవరణలు కూడా చేశామని తెలిసినప్పటికీ, నిన్నటి నుంచి రాజకీయం చేసే విధంగా ఒక రకమైన విద్వేష భావాన్ని వెలిబుచ్చి వాళ్లు వాకౌట్ చేయడం శోచనీయం, బాధ్యతారాహిత్య విషయం అధ్యక్షా. శాసన సభ సమావేశాలు పెట్టమని చెప్పి వెళ్లి అసెంబ్లీలోని గాంధీ విగ్రహం వద్ద స్ట్రైక్ చేస్తున్నారు. లోపల నిరసన తెలుపనివ్వకుంటే, బయట ఫుట్‌పాత్‌పై చేస్తున్నారు. వాళ్లు బి.ఏ.సిలో మాట్లాడినప్పుడు బడ్జెట్ సమావేశాల వరకు సభలను పొడిగించమని మీ ముందే తెలిపారు.

నిన్న సభలో ఉదయ్ స్కీమ్ గురించి మాట్లాడితే, దాని గురించి మాట్లాడే అవసరం లేదన్నట్టు మాట్లాడారు. రాష్ట్రాల్లో అనేకమైన ఇన్‌డిసిప్లైన్ ఏర్పడిన పరిస్థితుల్లో రాజస్థాన్ రాష్ట్రంలో కావచ్చు, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం కావచ్చు కారుచీకట్లు వచ్చే పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం మనలను బైలౌట్ చేయాలనే ఉద్దేశంతో, రాష్ట్రాలను ఆదుకోవాలని పెట్టిన మంచి పథకం ఇది. కాంగ్రెస్, టి.డి.పి., పార్టీలు 30 సంవత్సరాలు పరిపాలించి రాష్ట్రాన్ని అంధకారం చేశాయని తెలియజేస్తున్నాను. ఆ దుస్థితి నుంచి రాష్ట్రాలను తప్పించి 12వేల కోట్ల రూపాయల డిస్కంల భారాన్ని ప్రభుత్వం తీసుకుంటుందన్న మంచి విషయాన్ని సభకు తెలియజేద్దామనుకుంటే, ఆ విషయాలను కూడా వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. ప్రజల సంక్షేమాలకు సంబంధించి ప్రభుత్వం ఇవ్వ వలసిన స్టేట్‌మెంట్స్ చాలా ఉన్నాయని తెలుపుతున్నాను. కాంగ్రెస్ పార్టీ నిన్న మత్స్యకారుల గురించి మాట్లాడిన విషయాలు మింగుడు పడడం లేదు, ఎందుకంటే వారు జీవితంలో ఈ విధంగా ఎప్పుడు ఆలోచించలేదు. బడుగు, బలహీన వర్గాలకోసం దళిత, గిరిజనుల కోసం, మైనారిటీల కోసం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ.35వేల కోట్ల స్కీములు పెట్టి, వాటిని ఇంప్లిమెంట్ చేస్తోంది. ఈ విషయం ప్రపంచమంతా తెలుసు. వాళ్లు ప్రవేశ పెట్టిన ఫీజు రీఇంబర్స్‌మెంట్ విధానాలను మేము కొనసాగిస్తున్నాము. కాని వారు ఈ రోజు నిరసన తెలిపారంటే వారి విధానాలపై నిరసన తెలుపుతున్నారంటే వాళ్ల మొహాలను వారే అవమానం చేసుకున్నట్టు తప్ప, మా విధానాలను కాదని మేము భావిస్తున్నాము.

MR.SPEAKER: Now Short Discussion on Singareni Calories Chief Minister garu.

## లఘుచర్చ :
## సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ గురించి.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు:– తెలంగాణకు తలమానికం సింగరేణి. సింగరేణి అభివృద్ధికి మూలం వేలాదిమంది కార్మికుల శ్రమ సింగరేణి కార్మికుల చిరకాల కోరికలను మా ప్రభుత్వం నెరవేర్చింది. వారి కుటుంబాల్లో ఎన్నడూ లేనంత సంతోషం నింపింది. నల్ల బంగారంగా భావించే అపారమైన బొగ్గు నిల్వలు రాష్ట్రంలోని కొమురం భీమ్, ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో గోదావరి నది పరివాహక ప్రాంతంలో అపారంగా విస్తరించి ఉన్నాయి. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిపుష్టికి, విద్యుత్ ఉత్పాదనకు, పారిశ్రామిక ప్రగతికి మూలాధారమైన బొగ్గును ఉత్పత్తి చేస్తూ, వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నది. తెలంగాణ నేలగర్భంలో 10,528 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలున్నాయి. సింగరేణి ఆధ్వర్యంలో ఇప్పటికి 1249 మిలియన్ టన్నుల బొగ్గును వెలికితీశారు. మరో శతాబ్దకాలం వరకు ఉత్పత్తిని కొనసాగించేందుకు వీలైనన్ని బొగ్గు నిక్షేపాలు ఇంకా ఉన్నాయి. కార్మికులు తమ కఠోరశ్రమతో భూగర్భంలోంచి బొగ్గును తవ్వితీస్తున్నారు. జాతి సంపదను పెంచడానికి స్వేదం చిందిస్తూ ప్రమాదపుటంచుల్లో పనిచేస్తున్న సింగరేణి కార్మికుల శ్రమ.. దేశ రక్షణకోసం సరిహద్దుల్లో కాపలా కాస్తున్న సైనికుల కృషికి ఏమాత్రం తీసిపోదనే సత్యాన్ని ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన మహోద్యమంలో కూడా సింగరేణి కార్మికులు చూపించిన చైతన్యం సాటిలేనిది. అందుకే మా ప్రభుత్వం సింగరేణి కార్మికులకు పెద్ద ఎత్తున ప్రయోజనం చేకూర్చే నిర్ణయాలను తీసుకున్నది. ఇంతింతై వటుడింతై అన్నట్లుగా సింగరేణి సంస్థ ఎదగడం వెనుక కార్మికుల అలుపెరగని శ్రమ ఉంది.

1871వ సంవత్సరంలో జియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాకు చెందిన డాక్టర్ విలియమ్ కింగ్ ఇల్లందు ప్రాంతంలో మొట్టమొదటి సారిగా బొగ్గు నిల్వలను గుర్తించాడు. ఈ బొగ్గు నిలువల మీద 1886లో ఇంగ్లండ్‌కు చెందిన డక్కన్ కంపెనీ లిమిటెడ్ హక్కులు పొందింది. 1889లో ఖమ్మం జిల్లాలోని సింగరేణి అనే చోట బొగ్గు తవ్వకాలు ప్రారంభమయ్యాయి. ఇప్పుడు బొగ్గు దొరికే ప్రాంతాన్నంతా సింగరేణిగానే వ్యవహరిస్తున్నాము. 1920 డిసెంబర్ 23న సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ అనే సంస్థ ఏర్పడింది. 1945లో నిజాం ప్రభుత్వం సంస్థలోని ఎక్కువ భాగాన్ని కొనుగోలు చేసి, మేనేజింగ్ ఏజంట్‌గా కంపెనీ కార్యకలాపాలను నిర్వహించింది. 1960 నుంచి భారత ప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వం 49:51 నిష్పత్తిలో భాగస్వామ్యులుగా సింగరేణిని నిర్వహిస్తున్నాయి.

దక్షిణ భారతదేశంలోనే బొగ్గు ఉత్పత్తి చేస్తున్న ఏకైక కంపెనీ సింగరేణి కావడం మన రాష్ట్రానికి గర్వకారణం. సంస్థ ఉత్పత్తి చేస్తున్న బొగ్గుతో మన రాష్ట్రంతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల థర్మల్ విద్యుత్ అవసరాలు తీరుతున్నాయి. ప్రతీ సంవత్సరం 600 లక్షల టన్నుల బొగ్గును సింగరేణి ఉత్పత్తి చేస్తున్నది. ఇందులో 78.71 శాతం బొగ్గు ద్వారా థర్మల్ విద్యుత్ అవుతుంది. రాష్ట్రానికి, దేశానికి విద్యుత్ వెలుగులు అందిస్తున్నది. ఇంకా, స్పాంజ్ ఐరన్, సిమెంట్, ఎరువులు, ఫార్మా తదితర పరిశ్రమలకు అవసరమైన బొగ్గును కూడా సింగరేణి సరఫరా చేస్తున్నది.

ప్రస్తుతం సింగరేణిలో 46 గనులుండగా, అందులో 30 భూగర్భగనులు, 16 ఓపెన్ కాస్టు గనులున్నాయి. ఓపెన్ కాస్టు గనుల్లో షవల్ డంపర్, డ్రాగ్ లైన్, హైవాల్ పద్ధతుల్లో బొగ్గును వెలికితీస్తున్నారు. భూగర్భ గనుల్లో లాంగ్ వాల్, కంటిన్యూయస్ మైనర్, బ్లాస్టింగ్ గాలరీ, ఎస్డీఎల్, ఎల్.హెచ్.డి. పద్ధతులు అవలంభిస్తున్నారు. భూగర్భ గనుల్లో బొగ్గు అత్యధికంగా ఉత్పత్తి చేయడానికి అనువైన భారీ అడ్రియాలా లాంగ్ వాల్ ప్రాజెక్టు సింగరేణి కలిగి ఉంది.

సింగరేణిలో మొత్తం 56,866 మంది కార్మికులు పనిచేస్తున్నారు. భూగర్భ గనుల్లో 34,764 మంది కార్మికులు పనిచేస్తుండగా, ఓపెన్ కాస్టు గనుల్లో 10,427 మంది కార్మికులు పనిచేస్తున్నారు. 2015-16లో మొత్తం ఉత్పత్తి 600 లక్షల టన్నులు కాగా దీనిలో ఓపెన్‌కాస్టు గనుల నుంచి 497 లక్షల టన్నులు, భూగర్భ గనుల నుంచి 106 లక్షల టన్నుల ఉత్పత్తి జరిగింది. అంటే 61 శాతం మంది పనిచేస్తున్న భూగర్భ గనుల్లో 17 శాతం బొగ్గు ఉత్పత్తి జరుగుతుంటే, 18 శాతం కార్మికులు పనిచేస్తున్న ఓపెన్ కాస్టుల ద్వారా 82 శాతం బొగ్గు ఉత్పత్తి అవుతున్నది.

భూగర్భ గనుల్లో టన్ను బొగ్గుకోసం అయ్యే ఉత్పత్తి వ్యయం 4,118 రూపాయలు. కాగా అమ్మకం ధర 2360 రూపాయలు. అంటే ఒక్కో టన్నుకు 1758 రూపాయల నష్టాన్ని సంస్థ భరించాల్సి వస్తున్నది. ఓపెన్ కాస్టు గనుల్లో టన్ను బొగ్గు ఉత్పత్తి వ్యయం 1204 రూపాయలు. అమ్మకం ధర 2,008 రూపాయలు, ప్రతీ టన్నుపైన 804 రూపాయలు లాభం వస్తున్నది. 2015-16 సంవత్సరంలో భూగర్భ గనుల వల్ల 1869కోట్ల రూపాయల నష్టం రాగా, ఓపెన్ కాస్టు గనుల ద్వారా 3998 కోట్ల రూపాయలు చొప్పున మొత్తం 303 కోట్ల రూపాయలు చెల్లించాం. ఈ విధంగా ఒక్క నెల రోజులలోపే దసరా, దీపావళి పండుగల సమయంలో ఒక్కో కార్మికుడు సగటున లక్ష నుంచి లక్షా 25 వేల వరకు పొందారు. ఈ నిర్ణయం కార్మికుల ఇండ్లలో పండుగ ఆనందం కన్నా మించిన ఆనందం పంచింది.

సింగరేణి కార్మికులకు ఎంతో కాలంగా ఉన్న డిపెండెంట్ ఉద్యోగాల హక్కును 1998లో అప్పటి ప్రభుత్వం రద్దుచేసింది. హక్కును పునరుద్ధరించమని కార్మికులు గత 18 ఏండ్లుగా మొరపెట్టుకుంటూనే ఉన్నారు. కానీ వారి వేదన అరణ్యరోదనగానే మిగిలిపోయింది. ఏళ్ల తరబడి కార్మికులు చేసిన సేవలకు గుర్తింపుగా వారు కోరిన వారికి ఉద్యోగాలు ఇవ్వడం న్యాయమని మేము భావించాము. మేము అధికారంలోకి వస్తే డిపెండెంట్ ఉద్యోగాల హక్కును పునరుద్ధరిస్తామని ఎన్నికల సందర్భంలో హామీ ఇచ్చాం. ఇచ్చిన మాటకు కట్టుబడి డిపెండెంట్ ఉద్యోగాల హక్కును పునరుద్ధరించాం. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాల నియామక ప్రక్రియ మళ్లీ ప్రారంభమయింది. జనవరి 1 నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. దీంతో కార్మికుల కుటుంబాలలోంచి మరోతరం ఉత్పత్తిలో భాగం పంచుకోవడానికి సిద్ధమవుతున్నది. కార్మికుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తున్నది. అనారోగ్య కారణాల వల్ల అన్‌ఫిట్ అయిన కార్మికుల వారసులకు ఉద్యోగం ఇచ్చే విషయంలో గత ప్రభుత్వాలు పరిమితి విధించాయి. ఏడాదికి 200 నుంచి 250 వరకు అన్ ఫిట్ డిపెండెంట్ ఉద్యోగాలు ఇస్తూ వచ్చారు. మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ ఫిట్ అయిన వారి వారసులు 3,200 మందికి ఉద్యోగాలు ఇచ్చాం. వారసులకు ఉద్యోగం వద్దనుకున్నప్పుడు కార్మికుడికి వచ్చే పరిహారాన్ని ఐదు లక్షల రూపాయల నుంచి 12 లక్షల 50 వేల రూపాయలకు పెంచాము. గని ప్రమాదంలో కార్మికుల మరణిస్తే, గత ప్రభుత్వాలు కేవలం 7 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చేవి. మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎక్స్ గ్రేషియాను భారీగా పెంచాం. సంస్థ కాంట్రిబ్యూషన్ కింద 10 లక్షల రూపాయలు, కార్మికుల కాంట్రిబ్యూషన్ కింద మరో పది లక్షలు, ఎక్స్‌గ్రేషియా ఐదు లక్షలు... మొత్తం 25 లక్షల రూపాయలు కార్మికుడి కుటుంబానికి ఎక్స్ గ్రేషియా అందచేస్తున్నాం. కార్మికుడు ఉద్యోగంలో ఉండగా సహజ మరణం చెందితే, ఇచ్చే పరిహారం గతంలో కేవలం లక్షా 50 వేల రూపాయలు. ఇప్పుడు 15 లక్షల రూపాయలు అందచేస్తున్నాం. ఈ విధంగా మెరుగైన పరిహారం ఇచ్చే పద్ధతి దేశంలో మరే ఇతర బొగ్గు కంపెనీలో లేదు.

కార్మికులకు పని పరిస్థితులను (వర్కింగు కండిషన్స్) మెరుగుపర్చేందుకు ప్రభుత్వం పలు చర్యలు తీసుకున్నది. కార్మికులు గతంలో బరువైన క్యాప్ ల్యాంపులు ధరించి గనిలోకి దిగేవారు. కార్మికులకు ఈ కష్టం తప్పించేందుకు వీటిస్థానంలో లక్షలాది రూపాయలు వెచ్చించి కేవలం 400 గ్రాముల బరువుండే క్యాప్ ల్యాంపులు అందచేశాము. భూగర్భ గనిలోకి 2 నుంచి 5 కిలోమీటర్ల దూరం నడవాల్సిన అవసరం ఉండేది. ఇప్పుడా అవసరం లేకుండా ప్రతీ గనిలో మ్యాన్ రైడింగ్ సిస్టమ్ ఏర్పాటు చేశాము. కోలిండియాలో కూడా ఇలాంటి మ్యాన్ రైడింగ్ సిస్టమ్ ఇంకా ప్రతి గనిలోనూ కార్మికులకు అందుబాటులోకి తేలేదు. కార్మికులు నివసించే కాలనీలలో సమస్యలను పరిష్కరించడం కోసం "మీకోసం – మీ చెంతకు" అనే వినూత్న కార్యక్రమాన్ని సింగరేణి అమలు చేస్తున్నది. కొత్త రోడ్లు, డ్రైనేజీలు, పార్కులు, స్విమ్మింగ్ పూల్లు, వ్యాయామ శాలలు ఏర్పాటు చేసింది.

తెలంగాణా గర్వించే సింగరేణి సంస్థను మరింత విస్తృత పరిచేందుకు, పటిష్ఠపరిచేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తున్నది. వచ్చే ఐదేళ్ల కాలంలో 20 ఓపెన్ కాస్టు గనులు, 11 భూగర్భ గనులు కొత్తగా ప్రారంభించబోతున్నదని తెలియచేస్తున్నాను. ప్రస్తుతం 600 లక్షల టన్నులున్న బొగ్గు ఉత్పత్తిని 2020-21 నాటికి 900 లక్షల టన్నులకు పెంచాలని సింగరేణి లక్ష్యంగా పెట్టుకున్నది. దీని ద్వారా తెలంగాణలో నిర్మించే థర్మల్ విద్యుత్‌కేంద్రాలకు చాలినంత బొగ్గును అందించడంతోపాటు, వేలాది పరిశ్రమలకు బొగ్గు సరఫరా చేయడం సాధ్యమవుతుంది. కొత్తగా 11,621 మందికి ఉద్యోగాలు వస్తాయి.

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర పరిధిలోనే బొగ్గును వెలికితీస్తున్న సింగరేణి ఇతర రాష్ట్రాలకు, దేశాలకు విస్తరించేందుకు కార్యాచరణకు దిగింది. ఇప్పటికే కేంద్రం కేటాయించిన ఒరిస్సాలోని నైనీ బొగ్గు బ్లాకులో పని ప్రారంభించింది. విదేశాల్లో కూడా కార్యకలాపాలు విస్తరించడం కోసం సింగరేణి ప్రయత్నాలు చేసింది. ఆస్ట్రేలియా, అమెరికా, దక్షిణాఫ్రికా, చైనా, ఇండోనేషియా, జర్మనీ, ఫ్రాన్స్, ఇంగ్లాండ్, కెనడా దేశాల్లో బొగ్గు వ్యాపారానికి ఉన్న అవకాశాలను సింగరేణి అధికారులు వెళ్లి పరిశీలించారు. సింగరేణితో కలిసి పనిచేసేందుకు ప్రపంచవ్యాప్తంగా 13 కంపెనీలు ఆసక్తి చూపాయి. అయితే ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో బొగ్గు ధరలు పడిపోయాయి. కనుక సానుకూల పరిస్థితి ఏర్పడే వరకు వేచియుండాలని నిర్ణయించాము.

బొగ్గు ఉత్పత్తితోపాటు విద్యుత్ ఉత్పత్తి రంగంలోనూ సింగరేణి అడుగుపెట్టింది. జైపూర్ వద్ద 1200 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంటును నిర్మించింది. గత ఆగస్టు 7వ తేదీన గౌరవ ప్రధానమంత్రి నరేంద్రమోడీగారు ఈ ప్లాంటును జాతికి అంకితం చేశారు. త్వరలోనే సింగరేణి సంస్థ మరో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంటు నెలకొల్పేందుకు సన్నాహాలు చేస్తున్నది. బొగ్గును, విద్యుత్తును రెండూ సింగరేణే ఉత్పత్తి చేయడంవల్ల కరెంటు ఉత్పత్తి వ్యయం తగ్గుతున్నది. అందువల్ల తెలంగాణ డిస్కమ్‌లకు ఇతరుల కన్నా తక్కువ ధరకు

సింగరేణి విద్యుత్‌ను అందిస్తున్నది. ఆ విధంగా సింగరేణితో తెలంగాణ డిస్కమ్‌లకు కూడా ప్రయోజనం కలుగుతున్నది.

యాజమాన్యం, కార్మికులు అనే విభజనకు అతీతంగా, సింగరేణి అంతా ఒకే కుటుంబంగా భావించి ఉత్పత్తిలో పాలుపంచుకోవాలని ప్రభుత్వం పిలుపునిచ్చింది. మా పిలుపును ఉన్నతాధికారులు, ఉద్యోగులు, కార్మికులు ప్రతి స్పందించారు. చేయి చేయి కలిపి సింగరేణిని ప్రగతిపథంలో నిలిపేందుకు పరిశ్రమిస్తున్నారు. అందరూ ఒకటే అనే భావన కలిగేందుకు వీలుగా కార్మికులు, అధికారులు ఒకే యూనిఫాం ధరిస్తున్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత తెలంగాణ ప్రత్యేక ఇంక్రిమెంటు, సకల జనుల సమ్మె కాలానికి వేతనం, లాభాల్లో పెద్ద వాటా, బోనస్, ఎక్స్‌గ్రేషియా పెంపు, డిపెండెంట్ ఉద్యోగాల హక్కు పునరుద్ధరణ లాంటి చర్యలు సింగరేణి కార్మికుల్లో ప్రభుత్వంపట్ల ఎనలేని విశ్వాసం పెంచాయి. ఈ సందర్భంగా రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా రూపుదిద్దేందుకు నల్లబంగారాన్ని వెలికితీస్తూ గొప్ప సంపదను సృష్టిస్తున్న కార్మికలోకానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను.

MR. SPEAKER: Now, lunch break for half-an-hour.

(The House then adjourned at 1.19 P.M for lunch.)

2.00 ప. (భోజన విరామానంతరం సభ తిరిగి 2 గంటల 6 నిమిషాలకు ప్రారంభం అయింది.)

(గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

MADAM DEPUTY SPEAKER: Jeevan Reddy Garu.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: "సింగరేణి సంస్థ ప్రగతి పథంలో సింగరేణి కార్మికుల సంక్షేమం" కోసం గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ రోజు లఘు చర్చ ప్రవేశ పెట్టడం అందులో మాట్లాడ్డానికి నాకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఉత్తర తెలంగాణ ప్రాంతంలో నిరుపేద వర్గాలకు ఉపాధి కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి సంస్థ. ఆనాడు స్వాతంత్ర్యానికి పూర్వం నుండి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని అటు దేశ సంపదను పెంపొందించడంతో పాటు ఇటు కార్మిక రంగానికి ఉపాధి కల్పించడంలో కూడా ఒక ప్రధాన పాత్రను సింగరేణి కాలరీస్ సంస్థ పోషిస్తోంది. రాష్ట్రంలో కోట్ల విజయ భాస్కర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా, పి.వి. నరసింహా రావు గారు భారత ప్రధానిగా ఉన్న 1990–94 మధ్య కాలంలో సింగరేణి కాలరీస్ సంస్థ ఆర్థికంగా ఎదుర్కొంటున్న ఇబ్బందుల దృష్ట్యా ఈ సంస్థను నిలబెట్టుకోవాలనే తాపత్రయంతో రూ.400 కోట్ల రూపాయలను పెట్టుబడిగా సమకూర్చడం జరిగింది. Board for Industrial and Financial Re-constructions, బి.ఐ.ఎఫ్.ఆర్.కు రెఫర్ కాబడ్డ ఈ సింగరేణి సంస్థ క్రమేపీ స్వయం సమృద్ధిని సాధించడంతో పాటుగా ఇప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు పేర్కొన్నట్లుగా 15 శాతం వృద్ధి రేటును సాధించుకోవడం జరిగింది. ఒకవైపు ప్రభుత్వ రంగ సంస్థలు మిస్ మేనేజ్‌మెంట్‌తో నష్టాల బాటలోకి పోతున్నాయని భావిస్తున్న తరుణంలో సింగరేణి సంస్థ మాత్రం లాభాల బాటలో పయనిస్తోందంటే దానికి కారణమైన కార్మిక లోకాన్ని అభినందించక తప్పదు. ఓపెన్ కాస్ట్‌తో ఎక్కువగా లాభాలు వస్తున్నాయి. భూగర్భ బొగ్గుతో మనం లాభాలు పొందలేకపోతున్నామని లెక్కలు ఎన్ని చెప్పినప్పటికీ వాస్తవంగా సింగరేణి సంస్థ నిలదొక్కుకుందంటే దానికి కార్మిక లోకం అందిస్తున్న సేవలే ప్రధాన కారణమని చెప్పక తప్పదు.

2.10 ప. కార్మిక లోకం సింగరేణి సంస్థను నిలబెట్టడంతోపాటూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో వారు పోషించిన పాత్ర గణనీయమైనదిగా పేర్కొంటున్నాము. సకల జనుల సమ్మెలో, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో సింగరేణి కార్మిక సోదరులు ముందుండి రాష్ట్ర ఏర్పాటుకు కృషిచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే, వాళ్ల కష్టాలు తీరతాయి, వాళ్లు మెరుగైన ఫలితాలు పొందుతారనే భావనతో ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుకోవడం జరిగింది. వాస్తవంగా 1998 వరకూ సింగరేణి సంస్థలో వారసత్వ ఉద్యోగాలు ఇచ్చే విధానం ఉండేది. తరువాత ఆ విధానాన్ని రద్దు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే, వారసత్వ ఉద్యోగాలనిచ్చే విధానాన్ని పునరుద్ధరిస్తామని ముఖ్యమంత్రి గారు ఒక విశ్వాసాన్ని కార్మిక లోకానికి అందించారు. దాని పర్యవసానమే కార్మిక లోకం టీఆర్ఎస్ పార్టీకి ఆనాడు అండగా నిలిచిందని చెప్పకతప్పదు. జూన్, 2,2014న తెలంగాణ రాష్ట్రం ఏర్పడడంతో కార్మిక లోకంలో ఆశలు చిగురించాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. మా వారసత్వ ఉద్యోగాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకుంటుందనే భావన, ఆశ వారిలో కలిగాయి. వాస్తవంగా వారు అరవై సంవత్సరాలకు రిటైర్ అవుతారు. వారసత్వ ఉద్యోగాలకు సంబంధించి గతంలో ఒక జీఓ ఇష్యూ చేశారు. పదవీవిరమణ ఇంకా రెండు సంవత్సరాలుంది అన్నవారు ఆప్షన్ పెట్టుకోవచ్చు. మెడికల్ ఇన్‌వాలిడేషన్, వారసత్వ ఉద్యోగాల కింద వారు ఆ అవకాశాన్ని పొందుదామనుకున్నారు. రాష్ట్రప్రభుత్వం ఈ వారసత్వ ఉద్యోగాలకు సంబంధించి అప్పుడు నిర్ణయం తీసుకోలేదు. అక్టోబర్, 6,2016న

నిర్ణయం తీసుకోవడం జరిగింది. 4 నవంబర్, 2016న సింగరేణి బోర్డ్ అప్రూవ్ చేసింది. 20 నవంబర్, 2016న దీనికి సంబంధించిన సర్క్యులర్‌ను జారీ చేయడం జరిగింది. ఈ సర్క్యులర్ వచ్చేంతవరకూ కూడా ఆ ప్రాంతానికి చెందిన బొగ్గుగని కార్మిక సంఘ నాయకులు అందరూ వారసత్వ ఉద్యోగాలు వారి పిల్లలకు ఇచ్చుకోవచ్చనే ఆశతో ఉన్నారు. ఈ సర్క్యులర్ ఏదైతే ఉందో, అది 11.10.2016 నుండి అమలులోకి వస్తుందని పేర్కొనడం జరిగింది. ఆ సర్క్యులర్ ఇవ్వడం వల్ల కొంతమందికి వారసత్వ ఉద్యోగాలు వారి పిల్లలకు ఇప్పించేందుకు అవకాశం లేకుండా పోయింది. వారు ఈ అవకాశం పొందలేక ఆందోళనకు గురవుతున్నారు. 2004లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రం అధికారంలోకి రాగానే, రాష్ట్రంలో ఉచిత విద్యుత్ ఫైల్‌పై సంతకం చేయడం జరుగుతుందని ఆనాడు డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు పేర్కొని మొదటి సంతకం చేయడం జరిగింది. అదే విధంగా టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే, సింగరేణి కాలరీస్ కార్మికుల సంక్షేమార్ధం గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ వారసత్వ ఉద్యోగాలకు సంబంధించిన అంశం పై మొదటి సంతకం చేస్తారని భావించారు. కేవలం ఒక సంవత్సరం రిలాక్సేషన్ ఇచ్చారు. ఇంకా 2700 మంది పైచిలుకు ఉద్యోగులు ఉంటారు. వారికి రిలీఫ్ ఇవ్వవలసిన అవసరం ఉంది. ఆ సర్క్యులర్ 11.10.2016 నుండి అమలవుతుంది అంటే సరిపోతుంది. ఆటోమ్యాటిక్‌గా చాలా మందికి ప్రయోజనం చేకూరుతుంది. వారసత్వ ఉద్యోగాలు వారి పిల్లలకు ఇప్పించే అవకాశం కలుగుతోంది. అప్పుడు కార్మిక లోకం హర్షం వ్యక్తం చేయగలదని మనవి చేస్తున్నాను. 1998లో వారసత్వ ఉద్యోగాల నియామకాలు నిలిపివేయడం జరిగింది. ఆ ఉత్తర్వు అమలులోకి రాకముందు కొంతమంది వాలంటరీ రిటైర్మెంట్‌కి ఆప్ట్ చేసుకోవడం జరిగింది. మెడికల్ ఇన్‌వాలిడేషన్‌పై ఉద్యోగాలిప్పించుకుందామనుకున్న ఉద్యోగుల పిల్లలు మెడికల్‌గా ఫిట్ అయ్యారు. అందులో కొంతమందికి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. 1998 లో జారీ చేసిన ఉత్తర్వులను అమలు చేయాలనే భావన రావడంతో, 1998లో జారీచేయబడిన ఉత్తర్వుల కంటే ముందు వారసత్వ ఉద్యోగాలు ఇప్పించుకుందామని వాలంటరీ రిటైర్మెంట్‌కి అప్లై చేసుకున్న కుటుంబాలలోని పిల్లలకు ఈ ఉద్యోగాలు లభించక రోడ్ల మీద పడ్డారు. చివరికి కొంత కాలం వెయిట్ చేసే సరికి, అధికారుల ఒత్తిడికి లొంగి రెండు లక్షల రూపాయలు తీసుకున్నారు. కొంత మంది ఆ డబ్బును కూడా తీసుకోలేదు. సింగరేణి కార్మిక లోకంపై చూపెడుతున్న అభిమానం దృష్ట్యా 1998 ప్రాంతంలో ఎవరైతే వారసత్వ ఉద్యోగ నియామకానికి సంబంధించి పదవీవిరమణ పొందారో, వారి పిల్లలకు ఉద్యోగాలు లభించే విధంగా చూడాలి. డబ్బు తీసుకున్న వారు ఒత్తిడికి లొంగి ఆ డబ్బు తీసుకున్నారు. వారు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోలేదు. కాబట్టి అందరికీ అవకాశం కల్పించాలి. గతంలో గౌరవ ముఖ్యమంత్రి గారు మార్చి 15న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగే చర్చ సందర్భంలో ఈ అంశాలను సానుకూలంగా పరిశీలించి అందరికీ వారసత్వ ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని సభా ముఖంగా పేర్కొన్నారు.

**2.20 మ.** అట్లాగే దానికితోడు మూడవ అంశం ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ చాలా ముఖ్యమైనది. రాజ్యాంగంలో నిర్దేశించిన విధంగా ఎస్టీలకు ఆరు శాతం ఉద్యోగాలు కేటాయించాలి. సింగరేణి కాలరీస్‌లో ఎస్టీలకు కేటాయించిన ఖాళీలు భర్తీ కాకపోవడంతో సుమారు 650 బ్యాక్‌లాగ్ పోస్టులున్నాయి. సింగరేణి సంస్థ 2013 నుంచి ఖాళీలు భర్తీ చేయలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరవాత కూడా 27.5.2016న విడుదల చేసిన జీవో నం.193 ద్వారా in the said ad-hoc rules, the expression before 30th June' 2016 shall be substituted అంటే 30.6.2016లోపు గిరిజన బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయడం జరుగుతుందని చెప్పారు. ఇది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వే. ఆ ఉత్తర్వును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసి ఇప్పటికి ఆరు మాసాలు పూర్తయ్యాయి. ఇది దళితులు, గిరిజనులకు సంబంధించిన అంశం. 650 మంది గిరిజనులు ఇంతవరకు ఉద్యోగాలు పొందకపోవడంతో వారు ఆందోళనకు గురవుతున్నారు. సర్వీసులో ఉన్న ఉద్యోగులు అనారోగ్యానికి గురైమరణిస్తే వారి కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం కల్పించే అవకాశం ఉండేది. మెడికల్ ఇన్‌వాలిడేషన్ పొంది వారి పిల్లలకు ఉద్యోగాలు కల్పించాల్సిన వాటిని కూడా పెండింగ్ ఉంచారు. కానీ ముఖ్యమంత్రిగారు 3200 మందికి నియామకాలు అందించామని చెబుతున్నారు. నాకు తెలిసి ఇప్పటివరకు సుమారు 1200 పైచిలుకు తన సర్వీసు కాలంలో మరణానికి గురైనపుడు వారి కుటుంబీకులలో ఒకరికి కారుణ్య నియామకం కింద నియమించే అవకాశం ఉంది. మరియు సింగరేణి సంస్థలో పనిచేసే కార్మికులు అస్తమాకు గురవుతుంటారు, బొగ్గు గనిలోపనికి వెళ్లి విధులు నిర్వహిస్తున్నందున వారికి శ్వాసకోశ వ్యాధులు ఎక్కువగా వస్తుంటాయి. మెడికల్ ఇన్‌వాలిడేషన్ కింద అనుమతి పొంది కూడా సుమారు 1200 మంది తమ తమ కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్నారు. ముఖ్యమంత్రిగారు తమ నోట్‌లో 3800 మందికి ఉద్యోగాలు కల్పించామని చెబుతున్నారు. కానీ ఆ 1200 మందికి కూడా నియమకాలు అందించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉన్నది. ఉద్యోగిపై ఆధారపడిన ఉద్యోగుల కుటుంబీకులలో ఒకరికి ఉద్యోగం కల్పించాలి. వారెంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు నోట్‌లో అవకాశం కల్పించడం జరుగుతుందని

మాత్రం పేర్కొన్నారు. వారికి ఎప్పటిలోగా నియామకాలు కల్పించబోతున్నారు? అందులో పాటించాల్సిన నియమ నిబంధన లేమిటి? సంస్థలో ఉన్న మొత్తం 56వేల మందిలో పది శాతం అంటే ఐదారు వేల మంది ఆ విధానంలో దరఖాస్తు చేసుకుంటారు. వారికి ఎప్పటిలోగా ఉద్యోగావకాశాలు కల్పించబోతున్నారు? మేం ఆరు మాసాల కాలంలో ఉద్యోగుల వారసులు అర్హులైనట్లయితే వారందరికీ ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పండి. అపుడు మాత్రమే కార్మికులకు తృప్తి కలుగుతుంది, ప్రభుత్వంపై, సంస్థపై విశ్వాసం కలుగుతుంది. అలా కాకుండా మీరు ఎవరు ముందుగా రిటైర్ కాబోతున్నారో వారి వారసులకు ముందుగా ఉద్యోగాలు కల్పిస్తాం, తరవాత అవకాశాలు వచ్చినపుడు వరసగా ఉద్యోగాలు కల్పిస్తామంటే అందరికీ ఉద్యోగావకాశాలు కల్పించాలంటే దశాబ్దాలు పడుతుంది. స్వచ్ఛంద పదవీ విరమణ కోరుతున్న కార్మికుల స్థానంలో వారి కుటుంబం నుంచి కొత్త కార్మికుడు వస్తారు. ఖాళీలు లేవని చెప్పడానికి కూడా వీలులేదు. పదవీవిరమణ చేస్తే ఆటోమేటిక్‌గా ఖాళీ ఏర్పడుతుంది కాబట్టి ఆ ఖాళీలో భర్తీ చేయవచ్చు. స్వచ్ఛంద పదవీ విరమణ కోరుతున్న ఉద్యోగుల కుటుంబ సభులలో ఒకరికి ఆరు మాసాలలో ఉద్యోగం కల్పించాలి. సింగరేణి కాలరీస్ సంస్థలో ట్రేడ్ యూనియన్ ఎన్నికలు జరుగబోతున్నాయి. ఆ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందనే అపోహలు కలుగుతున్నాయి. మేం వాటిని సపోర్ట్ చేయడంలేదు. కానీ ఎలాంటి అపోహలకు తావివ్వకుండా వచ్చిన అపోహలు తొలగే విధంగా అర్హులైన వారందరి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించే విధంగా చర్యలు తీసుకొని ఆ ప్రక్రియను ఆరు మాసాలలో పూర్తి చేస్తే బాగుంటుంది.

ఇందులో దివ్యాంగులకు అవకాశం లేదని అంటున్నారు. దివ్యాంగులు బొగ్గుబావిలో దిగి పనిచేయలేరు. దివ్యాంగులకు ఆ పని కష్టమే. రాజ్యాంగమే మూడుశాతం ఉద్యోగాలు దివ్యాంగులకు కల్పిస్తున్నది. కారుణ్య నియామకాలలో దివ్యాంగులను అనర్హులుగా భావించడానికి వీలులేదు. అలా భావించినచో రాజ్యాంగంతోబాటు, ఏ చట్టమూ కూడా అందుకు అంగీకరించదు. వారికి గనులలో కాకపోతే గని వెలుపల ఉద్యోగాలు కల్పించండి. దివ్యాంగులనే నెపంతో కారుణ్య నియామకాలు తిరస్కరించడం భావ్యం కాదు, సమంజసం కాదు. వారికి ఉద్యోగాలు కల్పించాల్సిన బాధ్యత సింగరేణి యాజమాన్యానిదే. సింగరేణి కార్మికుల నివాసిత ప్రాంతాలలో, నిర్వాసిత ప్రాంతాలలో వారికి కావలసిన సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద సింగరేణి సంస్థదే. సిఎస్ఆర్ కింద నిధులను ఎక్కడెక్కడ, ఎంత నిధులు ఖర్చు చేస్తున్నారో ఆ విషయంలో అసలు స్పష్టత లేదు. సింగరేణి కార్మికులు నివాసిత ప్రాంతాలు, నిర్వాసితుల ప్రాంతాలలో సిఎస్ఆర్ నిధులు ఖర్చు చేసే విధంగా నిర్ణీత కాలపరిమితి విధించుకొని చేస్తే బాగుంటుంది. వారసత్వ ఉద్యోగాలు కల్పించకపోగా కొత్తగా గోల్డెన్ షేక్‌హ్యాండ్ అనే కొత్త విధానాన్ని సంస్థ అమలులోకి తీసుకొచ్చింది. వాలంటరీ రిటైర్మెంట్ కోరుతున్న ఉద్యోగులకు రెండు, మూడు లక్షలు చెల్లిస్తున్నారు. అందువలన ఉద్యోగుల కుటుంబీకులలో ఒకరికి ఉద్యోగం కల్పించాలనే నిబంధన కూడా అందులో లేదు. విధిలేని పరిస్థితులలో ఉద్యోగులు గోల్డెన్ షేక్‌హ్యాండ్‌కు సమ్మతించడం జరిగింది. అది కూడా బలవంతంగా అంగీకరించేలా చేశారు కాబట్టి అలాంటి వారికి కూడా ఏమైనా అవకాశం ఉంటుందా అని ఆలోచించాలి. సింగరేణి సంస్థలో లోగడ జరిగిన సర్వేయర్స్ సెలక్షన్‌లో భాగంగా నిర్వహించిన పరీక్ష పేపర్ లీకయ్యిందని మొత్తం పత్రికలన్నీ ఘోషించాయి. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సంస్థ ఇటువంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వడమనేది కరెక్ట్ కాదు. ఆ విషయంలో విజిలెన్స్ ఎంక్వయిరీ వేశామన్నారు. ఆ ఎంక్వయిరీ రిపోర్టు ఏమైందో కూడా తెలియదు. అవకతవకలు అరికట్టాలని కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు సింగరేణి కార్మికులకు 23 శాతం బోనస్ ప్రకటించడం చాలా సంతోషం.

**2.30 మ.** కార్మిక సంక్షేమ కోసం పాటుపడుతున్నామని చెబుతున్న విషయంలో, ఓపెన్ క్యాస్ట్ మైనింగ్ వల్లనే సంస్థ నడువగల్గుతుందని, అండర్ గ్రౌండ్ మైనింగ్ వల్ల లాభాలు పొందలేకపోతున్నామని ప్రకటనలో ముఖ్యమంత్రి గారు చెప్పడం వాస్తవమే కావచ్చు. కానీ, ఆనాడు ఓపెన్‌క్యాస్ట్ మైనింగ్ వల్ల వ్యవసాయ యోగ్యమైన భూమంతటిని కోల్పోతున్నామని, నేలంతా బొందల గడ్డగా మారబోతోందనే ఒక అభిప్రాయాన్ని మనం ప్రజలందరికి కల్పించాము, కానీ ఈ రోజు వాస్తవానికి రివర్స్‌గా పోయే పనిచేస్తున్నాము,ఓపెన్ క్యాస్ట్ మైనింగ్స్ వల్ల సింగరేణికి లాభాలు రావడం సంతోషకరం. కానీ ఆ నెపంతో ఈ అండర్ గ్రౌండ్ మైనింగ్........

(మైక్ కట్ చేయడం జరిగింది)

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, నేను నా స్టేట్‌మెంట్‌లో ఏమి చెప్పడానికి ప్రయత్నించానంటే, జీవన్‌రెడ్డి గారు కరక్టే చెబుతున్నారు. గతంలో అందరం కూడా అనుకున్నటువంటిది. గతంలో అక్కడ పనిచేసే యూనియన్‌లు ప్రచారం చేసినటువంటిది. అధ్యక్షా, తమరు కూడా అక్కడకు వెళ్లారు. ఆ విషయం మీకు కూడా తెలుసు. ఓపెన్ క్యాస్ట్ మైన్ అనేది ఒక భూతం లాగా, పనికి రాని పనిలాగా చిత్రీకరణ జరిగింది. కానీ the fact of the matter is, ఈ రోజు మనమే కాదు ప్రపంచం వ్యాప్తంగా ఉన్న బొగ్గు సంస్థలు, మన దేశంలోనే ఉన్న కోల్ ఇండియా వాళ్లు కావచ్చు, without Open Cast Mining బొగ్గు సంస్థలు నిలబడే పరిస్థితి లేదు. క్రాస్ సబ్సిడైజేషన్ చేశాము.

కొత్తగా ప్రారంభించబోయే గనుల్లో ఓపెన్ క్యాస్ట్ గనుల సంఖ్యను, అండర్ గ్రౌండ్ మైన్‌ల సంఖ్యను కూడాస్పష్టంగా చెప్పాను.

అండర్ గ్రౌండ్‌మైనింగ్‌లో పని చేస్తున్న కార్మికుల ప్రయోజనాల దృష్ట్యా క్రాస్ సబ్సిడి చేసైనా అండర్ గ్రౌండ్ మైనింగ్‌ను కొనసాగిస్తామని చెప్పాను. ఇంతకు ముందు ఒక అపోహ ఉన్నది. నా స్టేట్‌మెంట్ ఆ విషయాన్ని కూడా క్లారిటిగా చెప్పాను. బొందల గడ్డగా మారుతుందనే మాట వాస్తవం, ఆ విషయంలో సింగరేణిది కూడా కొంత పొరపాటు ఉన్నది. ఈ విషయమై సింగరేణి ఎమ్‌డి, సంబంధిత అధికారులతో మాట్లాడి వారిని రిక్వెస్ట్ చేయడం జరిగింది. ఈ పర్యావరణ సమతుల్యాన్ని కాపాడే విషయంలో వాళ్లకు కొంత మ్యాండేట్ ఉన్నది. ఓపన్ క్యాస్ట్ మైన్స్‌ను చేసినప్పుడు ఏ పద్ధతిలో చేయాలనే విషయంలో, ఎక్కడెక్కడ చెట్లు పెట్టాలనే విషయాలు ఉన్నాయి. ఈ విషయంలో సింగరేణి కూడా ఒక్కోసారి డీవియేట్ అవుతోంది. ఆ విధంగా డీవియేట్ కాకుండా ఆ ప్రాంతాన్ని కాపాడుకోవాలి. మరో 100 సంవత్సరాలకు సరిపడ బొగ్గు నిల్వలు మనకు ఉన్నాయి.

ఇంకా ఫర్‌దర్‌గా ములుగు ప్రాంతంలో చాలా బొగ్గు నిల్వలున్నాయని చెబుతున్నారు. సింగరేణి తెలంగాణకు ఒక వనరు అనే విషయం ప్రజలకు తెలువాలనే ఈసత్యాన్ని చెప్పాను. ఓపెన్ క్యాస్ట్‌లో వచ్చే లాభాలను అండర్ గ్రౌండ్ మైనింగ్‌లో వచ్చే నష్టాలను పూడ్చుతూ, క్రాస్ సబ్సిడైజ్డ్ చేస్తూ, సింగరేణి తన మనుగడను కొనసాగిస్తోంది. ఓపెన్‌క్యాస్ట్ వల్ల వచ్చే ఎకోలాజికల్ ఇబ్బందులు, స్థానిక ఇబ్బందులు, గ్రౌండ్ వాటర్ కోల్పోయే విషయంలో సింగరేణికి మ్యాండేట్ ఉన్నది. సింగరేణి చాలా వరకు ఈ మ్యాండేట్‌ని పాటిస్తోన్నప్పటికి కొన్ని లోపాలు జరుగుతున్నాయి. ఆ లోపాలను కూడాసరిదిద్ధి సంపూర్ణంగా పాటించేలా చర్యలు తీసుకునేలా చేస్తాము.

శ్రీ టి. జీవన్ రెడ్డి: ఓపెన్ క్యాస్ట్ మైనింగ్ వల్ల ఎక్కడ చూసిన గుట్టగుట్టలు ఏర్పడుతున్నాయి, ప్రజలు భయాందోళనలకు గురౌతున్నారు, సి.ఎస్.ఆర్ లో భాగంగా చెట్లను పెట్టి, కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవాలని అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాను. తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే ఓపెన్ క్యాస్ట్ మైన్‌లను ఆలోచించాలని కోరుతున్నాను. వ్యవసాయ యోగ్యమైన భూములను తీసుకోవడం వల్లరైతాంగం కొంత ఇబ్బందులకు గురౌతోంది.

సాధ్యమైనంత వరకు నిర్ధిష్టంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. సింగరేణి యాజమాన్యం నుంచి కోల్‌సరఫరా చేస్తున్న కర్ణాటకపవర్ కార్పొరేషన్, మహా జెన్‌కో, ఎపి జెన్‌కో, తెలంగాణ జెన్‌కోల దగ్గర కోట్లాది రూపాయలు బకాయిలు పేర్కొంటున్నాయి. వాటన్నింటిని రాబట్టడానికి చర్యలు చేపట్టాల్సి ఉంది. బొగ్గు సరఫరా చేసి కావాల్సిన నిధులను పొందలేకపోవడం వల్ల అన్ ప్రొడక్టివ్ కిందకు చేరుకునే అవకాశం ఉంటుంది. బకాయిల రికవరికై చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. డిపెండెంట్ ఉద్యోగాల విషయంలో తీసుకున్న నిర్ణయం సహేతుకం, దీనిపై కార్మిక లోకం హర్షం వ్యక్తం చేస్తోంది. మీరు ఒక సంవత్సరం రిలాక్సేషన్ ఇచ్చారు. కానీ date of implementation 11.12.2016 అని పేర్కొనడం ఏదైతే జరిగిందో, ఈ విధానం వల్ల as an 11.10.2016 నాడు రిటైర్మెంట్ పొందే వారు భెనిఫిట్‌ను పొందలేకపోతున్నారు.

(సదరు విషయాన్ని మరొకసారి స్పష్టంగా తెలియజేయాలని ముఖ్యమంత్రి గారు జీవనరెడ్డి గారిని కోరడం జరిగింది.)

మనం కల్పించబోయే వారసత్వ ఉద్యోగానికి 11.10.2016 కటాఫ్ డేట్ నిర్ణయిస్తూ, రెండు సంవత్సరాల వయోపరిమితి ఉండి, ప్రభుత్వ జీఓ వల్ల రిటైర్‌మెంట్ పొందే సింగరేణి కార్మికులు ఎవరైతే ఉన్నారో వారికి ఒక సంవత్సరం రిలాక్సేషన్ ఇచ్చారు. దీని వల్ల 1 సంవత్సరం రిటైర్‌మెంట్ టైమ్ మిగిలి ఉన్న వారందరికి అవకాశం వస్తోంది. కానీ,11.10.2016 లోపు రిటైర్‌మెంట్ కాబోయే వారు అవకాశాలుపొందలేకపోతున్నారు. ప్రభుత్వం వారసత్వ ఉద్యోగాల నియామకాలకు సంబంధించి నిర్ణయం తీసుకోవడంలో జాప్యం కావడం వల్ల సమస్య ఉత్పన్నమౌతోంది. ఈ నిర్ణయాన్ని రెండు సంవత్సరాల ముందు తీసుకొని ఉంటే, రిలాక్సేషన్ లేకుండా అందరికి అవకాశం వచ్చేది.

SRI K.CHANDRA SHEKAR RAO: Jeevan Reddy garu for better understanding of things - మీరు చెప్పిన విషయాల ఆధారంగా నేను అధికారులను కనుక్కొన్నాను.డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ కల్పించాలంటే 2 సంవత్సరాల సర్వీస్ ఉండాలనే నిబంధన ఉన్నది. 1 సంవత్సరం సర్వీసు ఉన్నప్పటికి కూడా కొంత మందికి అవకాశం ఇచ్చారనుకుంటాను. ఈ విషయంలో ఆ ఇబ్బంది తప్ప మరే ఇబ్బంది లేదు. మీరు కూడా సేమ్ పాయింట్‌ను చెప్పారు కదా, అందరికి ఇస్తే బాగుంటుందని మీరంటున్నారు, అంతే కదా.

శ్రీ టి. జీవన్ రెడ్డి: అధ్యక్షా, కటాఫ్ డేట్ విషయంలో మీరు Circular was issued 11.10.2016, ఈ విషయంలో మీరు రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టివ్ ఇంప్లిమెంటేషన్‌ను తీసుకువస్తున్నారు, if you take it back to 11.10.2014 ఏవిధమైన రిలాక్సేషన్ లేకుండా ఆటోమెటికల్‌గా అందరికి అవకాశం వస్తుంది. కటాఫ్ డేట్ గురించే సమస్య. ముఖ్యమంత్రి గారు పాజిటివ్‌గా రెస్పాండ్ అవుతున్నారు, కార్మికలోకానికి లాభం జరుగుతుందని

చెబుతున్నాను. I am not politicalizing or any thing. I am positively suggesting. గిరిజనులకు ఆరు శాతం రిజర్వేషన్స్ కల్పించే భాగంలో 650 బ్యాక్‌లాగ్ పోస్టులు మిగిలిపోయాయి. ఈ 650 పోస్టులను నింపడానికి 27.05.2016 నాడు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేస్తూ 30వ తేది జూన్ లోపు అప్లై చేయాలని చెప్పారు. జూన్ మాసం గడిచి ఆరు నెలలైతున్నప్పటికి ఆకార్యక్రమం అమలు చేపట్టడం జరగలేదు, వీరికి వెనువెంటనే అవకాశం లభింపజేసేలాగా చర్యలు చేపడితే భాగుంటుని మనవి. ముఖ్యమంత్రి గారు ఈ 98 ఉత్తర్వులు నిలుపుదల చేసే ముందు ఎవరైతే మెడికల్ ఇన్‌వ్యాలిడేషన్ రిటైర్‌మెంట్ పొందారో,

2.40 మ. 98 జీఓను నిలుపుదల చేసే ముందు ఎవరైతే మెడికల్ ఇన్‌వాలిడేషన్‌తో రిటైర్‌మెంట్ పొంది, వారి స్థానంలో వారి వారసులు ఉద్యోగావకాశాలు పొందడానికి మెడికల్ ఫిట్‌నెస్ కూడా పూర్తై, ట్రెయినింగ్ పొందినప్పటికీ ఆనాటి నుండి ఈ నాటి వరకు ఉద్యోగాలు పొందకుండా ఉన్నారు. దయ చేసి వారి గురించి కూడా ఆలోచిస్తే . . .

శ్రీ కె. చంద్ర శేఖర రావు : వీఆర్ఎస్ ఇచ్చిన వారికి అమౌంట్ చెల్లించిన విషయం మీకు తెలుసు. మంచికో చెడ్డకో కొంత మంది అమౌంట్ తీసుకున్నారు. స్కీము ఇంప్లిమెంట్ కూడా అయింది. ఆ సిరీస్‌లో కొంత మంది డబ్బులు తీసుకోలేదు. డబ్బులు తీసుకోని వారిని కన్సిడర్ చేద్దాము. మీ డిమాండ్ 100శాతం కరెక్ట్.

శ్రీ టి.జీవన్ రెడ్డి : కార్మిక సంక్షేమ దృష్ట్యా వారసత్వ ఉద్యోగాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం మంచిదే. ఈ నిర్ణయం అమలుకు సంబంధించి టైంబౌండ్ ప్రోగ్రామ్ పెట్టి, రిటైర్ అయిన వారి వారసులకు ఉద్యోగాల్లో అవకాశం కల్పించి కార్మికులకు విశ్వాసం కలిగించమని, ఆ విధంగా ఆదేశాలు జారీ చేయమని ముఖ్యమంత్రి గారిని కోరుతూ, అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, సింగరేణి గురించి ఒక కవి రాసింది ఏమంటే బొగ్గు రంగు నలుపు, భగ్గుమన్న ఎరుపు, భస్మమైన తెలుపు భావమెరుగ ప్రకటమౌనె సత్వ రజసతమస శ్రీ త్రిమూర్తులిందే సింగరేణి. ఓ సింగరేణి, బొగ్గు రంగు నలుపు, అది భగ్గుమంటె ఎరుపు, బూడిదైతె తెలుపు, తెలుపు ఎరుపు నలుపు రంగులు సత్వ రజస గుణాలు, గుణాలకు అధిష్టాన దేవతలు బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు. ఆ విధంగా త్రిమూర్తులు సింగరేణిలోనే ఉన్నారని పోల్చాడు. ఆ రకంగా సింగరేణికి అధిక ప్రాధాన్యత ఉన్నది. మన దక్షిణ భారత దేశంలో, మన తెలంగాణలో సింగరేణి ఉండడం మన అదృష్టం. సింగరేణిని అన్ని విధాలుగా రక్షించుకోవాల్సిన అవసరం ఉంది. సుమారు 5 జిల్లాల్లో సంగరేణి ఉంది. బొగ్గు అనగానే జ్ఞాపకం వచ్చేది బొగ్గు కుంభకోణాలు. ఆ విధంగా జరగకుండా సింగరేణిని అన్ని విధాలుగా ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం ఉంది. ఇటీవల దేశంలో బొగ్గు ఉత్పత్తి చాలా బాగా జరిగింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు గతంలో అలాట్‌మెంట్‌లన్నీ రద్దు చేసి ఓపెన్ ఆక్షన్స్‌లో బొగ్గుకు సంబంధించిన స్లాట్స్ కంపెనీలకు ఇవ్వడం, గతంలో మూల పడిన బొగ్గును చాలా పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయడం, దేశ వ్యాప్తంగా అత్యధికంగా విద్యుత్తు బొగ్గు ఆధారంగా రావడంతో మన రాష్ట్రంతోబాటు అనేక రాష్ట్రాలలో విద్యుత్తు సంక్షోభం నుండి బయట పడ్డామంటే దానికి బొగ్గు కార్మికులు ప్రధానమైన కీలక పాత్ర పోషిస్తున్నారు. పారిశ్రామిక వృద్ధి జరగాలన్నా, వ్యవసాయం జరగాలన్నా విద్యార్థులు చదువుకోవాలన్నా, బొగ్గు కార్మికుల శ్రమను గుర్తించాల్సిన అవసరం ఉంది. వారిని గౌరవించాల్సిన అవసరముందని కోరుకుంటున్నాను. గత 10 సంవత్సరాలుగా బొగ్గు ఉత్పత్తి ఎంత, వృద్ధి నమోదు కావాలో అంత నమోదు కాలేదన్న విషయాన్ని తెలియజేస్తున్నాను. ముఖ్యంగా 1980 సంవత్సరం నుండి ఓపెన్ కాస్ట్ మీద ఆధారపడడం, అండర్ వరల్డ్‌కు సంబంధించి గనుల విషయంలో కొంత పక్కన పెట్టడం, దీని ద్వారా చాలా పెద్ద ఎత్తున ఉత్పత్తులు పెరిగినప్పటికీ ఈరోజు ఆ ప్రాంతంలో తిరిగితే చాలా బాధ అనిపిస్తోంది. మానవ సమాజం మన స్వార్థం కోసం, పెద్ద ఎత్తున బొగ్గు తీసుకోవడం కోసం ఓపెన్ కాస్టింగ్ మైనింగ్ చేయడంతో భూములన్నీ గుట్టలు గుట్టలుగా తయారు చేసుకుని బొందల గడ్డలాగా అవి తయారైతే భవిష్యత్తులో ఆ ప్రాంతం ఏమైపోతుంది అనే విషయాన్ని మరో కోణం నుంచి ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఆ విషయంలో జవాబు కూడా మనమే ఇవ్వాల్సిన అవసరం ఉంది. ప్రశ్న మనమే వేయాలి, జవాబు కూడా మానవ సమాజానికి ఈ ప్రభుత్వాలే ఇవ్వాల్సిన బాధ్యత మన పైన ఉన్నదని మనవి చేస్తున్నాను. వారసత్వ ఉద్యోగాల విషయంలో కావచ్చు, నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించే విషయంలో కావచ్చు, మనం ఇటీవల తీసుకున్న కొన్ని నిర్ణయాలు సానుకూలమైన నిర్ణయాలని మనవి చేస్తున్నాను. పర్మినెంట్ ఉద్యోగుల సంఖ్య సింగరేణిలో నానాటికీ తగ్గిపోతోంది. రానున్న రోజుల్లో కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఖ్య పెరిగింది. పర్మినెంట్ ఉద్యోగుల సంఖ్య తగ్గింది. సింగరేణికి సంబంధించి కొనుగోళ్ల విషయంలో గాని, కాంట్రాక్టుల విషయంలో గాని అత్యంత పారదర్శకంగా ఉండాల్సిన అవసరం ఉంది. గత 20 సంవత్సరాలుగా సింగరేణిలో అధికార దుర్వినియోగం జరుగుతోంది. దానిని పూర్తిగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది. సింగరేణిలో కార్మికుడు తన రక్తాన్ని చెమటగా మార్చి సంపాదించిన నయా పైసా కూడా దుర్వినియోగం జరగకుండా లాభం జరిగితే కార్మికులకు జరగాలనే విధంగా మనమందరం బాధ్యతతో సింగరేణిని నిర్వహించాలి. నిత్యం ప్రమాదాలతో దేశ అవసరాల కోసం సింగరేణి

కార్మికులు తమ బ్రతుకుతెరువు కొనసాగిస్తున్నారు. ముఖ్యమంత్రి గారి నివేదిక ప్రకారం గతంలో 1,16,000 ఉద్యోగాలు ఉండేవి. అవి ఈనాడు 50వేల ఉద్యోగాలకు పడిపోయాయి. అంటే ఎంత సంఖ్య తగ్గిపోయిందో ఒకసారి ఆలోచించండి. ప్రతి ఏడాది వేలాది కార్మికులు రిటైర్ అవుతున్నారు. వీరి స్థానంలో కుటుంబ సభ్యులను డిపెండెంట్ ఎంప్లాయ్‌మెంట్ క్రింద ఉద్యోగాలు కల్పించే పరిస్థితి ఉండేది. గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో దానిని తొలగించింది. మరల దానిని టిఆర్ఎస్ ప్రభుత్వం పునరుద్ధరించడాన్ని ఆపడానికి ఎవరికీ అధికారం లేదు. సింగరేణికి సంబంధించిన 12వ ప్రణాళికలో 2012-13, 2016-17లో సుమారు 15 నుండి 16 వేల మంది రిటైర్ అవుతున్నారు. 13వ ప్రణాళికలో 2017-18 నుండి 2021-22 వరకు 22వేల మంది ఉద్యోగులు రిటైర్ అవుతారు. సింగరేణిలో ఎంత మంది రిటైర్ అవుతారో అన్ని ఉద్యోగాలు కల్పించాల్సిన అవసరం ఉంది. డిపెండెంట్ ఉద్యోగాలు తీసుకుంటున్నామా లేక మరొకటా అనే విషయం ప్రక్కన పెడితే తప్పకుండా రిటైర్‌మెంట్‌కు సమాంతరంగా ఉద్యోగావకాశాలు పెంచాల్సిన అవసరం ఉంది. ఈ సంవత్సరం 15వేల మంది రిటైర్ అయితే కనీసం 20వేల మందిని రిక్రూట్ చేయాల్సిన అవసరం ఉంది.

2.50 ని. అధ్యక్షా, ఆ దిశలో మనం కొత్త రక్తాన్ని తీసుకురావల్సిన అవసరం ఉంది. అక్కడ నివసిస్తున్న పేద వారికి, కార్మికులకు, రక రకాల ఉద్యోగాలు చేస్తున్న వారికి, రైతుల భూములను తీసుకున్న వారికి, రిటైరైన వారికి, ఫిట్‌మెంట్ సరిగా లేని వారందరికీ ఉద్యోగాలు ఇవ్వాల్సిన బాధ్యత మనపై ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. 2013 నుంచి 2023 వరకు రిటైరయ్యే ఉద్యోగుల సంఖ్య సుమారు 37వేల,71 మంది ఉన్నారు. ఇదే స్థాయిలో రిక్రూట్‌మెంట్స్ కూడా జరగాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పరివాహక ప్రాంతాన్ని దృష్టిలో ఉంచుకుని కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని కోరుతున్నాను. సింగరేణి సంస్థకు వస్తున్న ఆదాయాన్ని కార్మికులకు, అదే విధంగా ప్రజలకు అందే విధంగా చూడాలని కోరుతున్నాను. దక్షిణ భారతదేశంలో రామగుండం, కొత్తగూడెం సింగరేణి ప్రాంతాల్లో వేడి ఎక్కువగా ఉంటుంది. ప్రజలు, పశువులు, వ్యవసాయం చేసే వారు గ్రౌండ్ వాటర్ దెబ్బతింటున్నందున అనేక ఇబ్బందులు పడుతున్నారు. కనుక సింగరేణి సంస్థపై వస్తున్న ఆదాయాన్ని ఆ ప్రాంత ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ కోసం వాడాలని, అదే విధంగా రానున్న రోజుల్లో సింగరేణి ప్రాంతంలో హరితహారం వంటి కార్యక్రమాన్ని చేపట్టి, చెట్లు పెంచడంలో అత్యంత ప్రాధాన్యతనిచ్చి, ఆ ప్రాంతాన్ని పరిరక్షించవలసిన అవసరం ఉందని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కనుక ఈ సామాజిక బాధ్యతను చేపట్టవలసిన విధంగా చూడవలసిన బాధ్యత మనపై ఉందని తెలియజేస్తున్నాను.

సింగరేణి సంస్థ ప్రస్తుతం వ్యాపార సంస్థగా మారుతున్నది, ఈ విధంగా మారినట్లైతే ఉద్యోగుల సంక్షేమం మరియు సామాజిక బాధ్యతలు, పరిసరాలు కూడా దెబ్బతినే అవకాశాలు ఉన్నాయి. కనుక సోషల్ రెస్పాన్సిబిలిటీలను సంస్థకు ఇచ్చి, అన్ని విషయాలపై దృష్టి కేంద్రీకరింప చేసేటటువంటి బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఎన్నికల సమయంలో అన్ని రాజకీయ పార్టీలు ఓపెన్ కాస్ట్ లెవెల్‌ను తగ్గిస్తామని చెప్పాయి. కనుక కొంత స్పష్టమైన కూడా అండర్‌గ్రౌండ్‌కి సంబంధించిన మైన్స్‌ని ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. ముఖ్య మంత్రి గారు ఐదింటిని తీసుకుంటామని తెలిపారు. కనుక వాటిని తీసుకునే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. "నిత్యం తల్లి గర్భంలోపనికిపెళ్లి బయటకు వచ్చినట్లు" కత్తి మీద సాము చేసినట్లు, దిన దిన గండంగా సింగరేణి కార్మికుడు అనేక కష్టనష్టాలకు గురౌతున్నాడు. కనుక వీరిని మనం కడుపులో పెట్టుకుని, ఆశీర్వదించి కష్టనష్టాలను చూడవలసిన బాధ్యత మనపై ఉన్నదనే విషయాన్ని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ప్రమాదాలకు గురై విధుల్లో మరణించిన వారు కాని, మెడికల్ అన్‌ఫిట్ అయినటువంటి వారు, అనేక మంది ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న వారందరినీ ఆదుకోవాల్సిన అవసరం ఉంది. వారసత్వ ఉద్యోగాల భర్తీని ఎప్పటిలోగా పూర్తి చేస్తారనే విషయాలు మరియు డిపెండెంట్ ఎంప్లాయిస్‌కి ఎన్ని రోజుల్లో ఉద్యోగాలు కల్పిస్తారో ప్రభుత్వం తెలుపవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. హాజరు సరిగా లేనందున మరియు కొన్ని కారణాల వల్ల డిస్మిస్ అయిన వారికి మరల అవకాశం ఇవ్వాలనే డిమాండ్‌ను మీ ద్వారా సింగరేణి సంస్థకు చేస్తున్నాను. సంస్థలో పని చేస్తున్నప్పుడు వారికి క్వార్టర్సును కేటాయిస్తారు, కాని రిటైర్‌మెంట్ అవగానే వారిని క్వార్టర్స్ నుంచి గెంటివేస్తాము. సింగరేణిలో పని చేసే ఉద్యోగులు చాలా మంది అనారోగ్యం బారిన పడుతుంటారు. కనుక వీరికి హౌసింగ్ సౌకర్యం కల్పించవలసిన అవసరం ఉంది. అదే విధంగా ముఖ్య మంత్రి గారు తెలిపినట్లు వీరికి ఇళ్ల స్థలాలు కూడా ఇవ్వవలసిన అవసరం ఉంది. అదే విధంగా రోగాల బారిన పడిన వారిని కూడా కాపాడుకోవలసిన బాధ్యత మనపై ఉందని మనవి చేస్తున్నాను. సిఎమ్‌గారికి కొన్ని విషయాలను ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను. సింగరేణిలో కొన్ని పొరపాట్లు, కుంభకోణాలు జరుగుతున్నాయి, కనుక ఇటువంటి వాటి నుంచి సంస్థను కాపాడుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

గతంలో సకల జనుల సమ్మె జరుగుతున్నప్పుడు సత్తుపల్లి ఓపెన్ కాస్ట్‌లో హై క్వాలిటీ బొగ్గు అనగా గ్రేడ్-డి క్వాలిటీని, లో క్వాలిటీ అనగా గ్రేడ్-ఇ క్వాలిటీ క్రింద అమ్మినందున రూ.190కోట్లు నష్టం జరిగిందని తెలియజేస్తున్నాను. ఈ విషయంపై ప్రభుత్వం దర్యాప్తు జరిపి, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. బెల్లంపల్లి ప్రాంతంలో 1,125 టిప్పర్లలోడ్ బొగ్గు దొంగతనం జరిగింది. ట్రాన్స్‌పోర్ట్ అకౌంట్‌లో లెక్క లేకుండా నాలుగువేల టన్నుల బొగ్గు అక్రమ రవాణా జరిగినందున, సింగరేణి సంస్థకు కోట్లాది రూపాయలు నష్టం జరిగినందున, ఈ విషయంపై ప్రభుత్వం దర్యాప్తు చేపట్టవలసిందిగా కోరుతున్నాను. ప్రతి ఏటా బొగ్గు కావచ్చు, బెల్టు కావచ్చు, ఇనుము కావచ్చు, రాగి అక్రమ రవాణాకు గురౌతున్నది. కనుక అక్రమ రవాణా జరగకుండా సింగరేణిని కాపాడుకోవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. మేడిపల్లి ఓపెన్‌కాస్టింగ్ మైన్‌లో దొంగ బిల్స్ పెట్టి బొగ్గును దారి తప్పించినందున నాలుగు వందల కోట్ల రూపాయల పొరపాటు జరిగింది. కనుక ఈ విషయంపై కూడా దర్యాప్తు జరిపించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. బెల్లంపల్లి బొగ్గు మైనింగ్ ప్లాంట్‌లో రెండు వందల కోట్ల రూపాయల బొగ్గు దోపిడి జరిగినందున ఈ విషయాన్ని కూడా పరిశీలించాలని కోరుతున్నాను. జయపూర్ థర్మల్ పవర్ స్టేషన్‌లో ఇసుక అక్రమ రవాణా జరిగినందున ఈ విషయంపై దర్యాప్తు జరుపవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. సింగరేణి సంస్థలో మెడికల్ అన్‌ఫిట్‌కి సంబంధించిన విషయంలో డబ్బులు తీసుకుని చాలా మంది ఇందులో భాగస్వాములైనారు. కనుక ఈ విషయంపై దర్యాప్తు జరుపవలసిన అవసరం ఉంది. సింగరేణి సంస్థలో ప్రతి సంవత్సరం 8 నుంచి 10వేల రూపాయల వస్తువులను కొనుగోలు చేసే విషయంలో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోంది, కనుక వస్తువులను పారదర్శకంగా కొనుగోలు చేసే విధంగా చూడాలని మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. గతంలో సింగరేణి సంస్థలో బ్యాంకులో 6వేల కోట్ల రూపాయలు డిపాజిట్‌లో ఉండేవి. కాని ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. లిక్విడిటీ అయిపోయింది. కనుక రానున్న రోజుల్లో సంస్థఆర్థిక సంక్షోభంలో పడకుండా మనం కాపాడుకునే విధంగా చూడాలని మీ ద్వారా మనవి చేస్తున్నాను. సింగరేణి సంస్థకు అనేక సంస్థలు బకాయిలు చెల్లించవలసి ఉన్నాయి. జెన్‌కో రూ.284కోట్లు, ఏ.పి.జన్‌కో రూ.2వేల కోట్లు, కెపిసిఎల్ రూ.700కోట్లు, వీటన్నిటినీ సంస్థకు రాబట్టి, సంస్థను ఆదుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. సింగరేణి సంస్థలో ఉత్పత్తి వ్యయం తగ్గించడంకోసం అనేక చర్యలు తీసుకోవాలి. ఖర్చు తగ్గి ఉత్పత్తి పెరిగే విధంగా చూడాలి. విదేశాల నుంచి వస్తున్న బొగ్గు తక్కువ ధరకు వస్తున్నది. కనుక రానున్న రోజుల్లో ఓపెన్ మార్కెట్‌లో కాంపిటేషన్ తట్టుకునే విధంగా, తక్కువ వ్యయంలో బొగ్గును ఉత్పత్తి చేసేందుకు టెక్నాలజీని వాడుకునే విధంగా చూడాలని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. Expenditure Management Economy Measures and Rationalization of Expenditure Department, Government of India సెప్టెంబర్ 18, 2013నాడు సింగరేణికి ఒక సర్క్యులర్‌ని పంపింది.

**3.00 మ.**

ఆ సర్క్యులర్‌కి సంబంధించి అనేక రకాల సూచనలు చేసింది. ఎక్స్‌పెండీచర్‌ను తగ్గించుకోవలసిన అవసరం ఉన్నది. రానున్న రోజుల్లో మనం ప్రపంచ మార్కెట్‌లో పోటీని తట్టుకోవాలంటే.....

మేడమ్ డిప్యూటీ స్పీకర్: కిషన్‌రెడ్డిగారు మీకు పది నిముషాలు సమయం ఇచ్చాము. త్వరగా పూర్తి చేయండి.

శ్రీ జి.కిషన్ రెడ్డి: మేడమ్, మేము మాట్లాడేటప్పుడు ఎట్టిపరిస్థితుల్లో మమ్మల్ని ఆపవద్దని స్పీకర్‌గారిని అడిగాము. వారు ఒప్పుకున్నారు.

నేను కోరేదేమనగా ఎక్స్‌పెండీచర్ తగ్గించుకునే అవసరం ఉన్నదని చెబుతున్నాను. సింగరేణి ఓపన్ కాస్ట్ మైనింగ్ ఏరియాలో త్రాగు నీరు దొరకడం లేదు. చెరువులు ఎండిపోతున్నాయి. బ్లాస్టింగ్ కారణంగా అనేకమైన గ్రామాలల్లో గోడలకు పగుళ్లు వస్తున్నాయి. సౌండ్ పొల్యూషన్, ఏయిర్ పొల్యూషన్, అండర్‌గ్రౌండ్ పొల్యూషన్ ఈ రకంగా ఆ ప్రాంతాలల్లో వాతావరణ పొల్యూషన్ ఉన్నది. దీని పట్ల మనం సామాజిక బాధ్యత తీసుకొని, ప్రభుత్వం సింగరేణి కలిసి ఆ ప్రాంతాలను ఆదుకోవలసినదిగా కోరుతున్నాను. సింగరేణిలో సిఎస్ఆర్ పేరు మీద ఇష్టారాజ్యంగా డబ్బులు ఖర్చుపెడుతున్నారు. అది గత కొన్ని రోజులుగా కొనసాగుతున్నది. సిఎస్ఆర్‌కు సంబంధించినటువంటి డబ్బు సింగరేణేతర ప్రాంతాలకు పోకూడదు. ఓపెన్ కాస్టింగ్ గ్రామాలల్లో ఖర్చుపెట్టాలి. రాజకీయంగా మాకు పలుకుబడి ఉందని, సింగరేణికి సంబంధించినటువంటి సిఎస్ఆర్ డబ్బును బయటకు తీసుకొని వస్తే అంత కంటే నేరము, పాపము మరొకటి ఉండదు. ఈ విషయాన్ని కూడా ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి. సింగరేణిలో ప్రభుత్వం మెడికల్ కాలేజీలను పెడుతామన్నది. మెడికల్ కాలేజీని పెట్టవలసినటువంటి అవసరం ఉన్నది.

కాంట్రాక్ట్ లేబర్ గురించి ప్రత్యేకమైన ఆలోచన చేయాలి. జీతాలు, వసతులు, ఇంకా అనేక విషయాలల్లో కాంట్రాక్ట్ లేబర్‌కు అన్యాయం జరుగుతున్నది. వీళ్లకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలి. సింగరేణి కార్మికులు ఆదివారం పని చేస్తే డబుల్

పేమెంట్‌ను ఇస్తున్నారు. కాంట్రాక్టు వర్కర్లకు ఇవ్వడం లేదు. సిక్ లీవ్‌లు, క్యాజువల్ లీవ్‌లు, ఎరన్డ్ లీవ్‌లు కాంట్రాక్ట్ వర్కర్లకు ఇవ్వడం లేదు. వాటిని కూడా ఇవ్వవలసిన అవసరం ఉన్నది. వాళ్లకు పబ్లిక్ హాలీడేస్‌కు, గవర్నమెంట్ హాలీడేస్‌కు పేమెంట్ ఉండదు. అలాగే హౌస్ రెంట్, బోనస్, గ్రాట్యుటీ ఇవన్నీ కాంట్రాక్ట్ వర్కర్లకు ఇవ్వడం లేదు. ఈ విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఆలోచించాలి. వాళ్ల ఉద్యోగాలు పర్మినెంట్ చేయకున్నా కూడా వాళ్ల కష్టానికి కావలసినటువంటి ఫలితం అందవలసి ఉన్నది. వాళ్ల కష్టాన్ని దోపిడీ చేయవద్దు.

అదే విధంగా హెల్త్ రీజన్స్‌తో వాలంటరీ రిటైర్‌మెంట్ స్కీమ్ ఏదైతే ఉన్నదో ఆ విషయంలో కూడా ప్రభుత్వం ఆలోచన చేయవలసి ఉన్నది. మహిళలకు ప్రసూతి సెలవులు ఇవ్వడం లేదు. అక్కడ ప్రసూతి సెలవులను ఇవ్వవలసిన అవసరం ఉన్నది. ఉన్నతాధికారులకు ప్రసూతి సెలవులు ఉన్నాయి. క్లాస్4 ఉద్యోగులకు ప్రసూతి సెలవులు సింగరేణిలో లేవు. కోల్ ఇండియాలో ఏ విధమైన రియంబర్స్‌మెంట్ ఇస్తున్నారో ఆ విధంగా వాళ్లకు కూడా రియంబర్స్‌మెంట్ ఇవ్వవలసినటువంటి అవసరం ఉన్నది. సింగరేణి అధికారులకు జీతాలు కోల్ ఇండియా లిమిటెడ్ ఆధారంగా ఇస్తున్నారు. ఫర్ఫార్మెన్స్ రిలేటెడ్ పేను కోల్ ఇండియాలో ఇస్తున్నారు. అదే పద్ధతిలో సింగరేణిలో న్యాయబద్ధంగా ఇవ్వవలసినటువంటి అవసరం ఉన్నది.

స్పీకర్‌గారి నియోజకవర్గం భూపాల్‌పల్లిలో మండలంలో జింగేడు గ్రామంలో అక్కడ సింగరేణి వాళ్లు భూములు తీసుకున్నారు. వాళ్లకు ఇంత వరకు న్యాయం జరగలేదు. ఉద్యోగాలు ఇవ్వలేదు. భూపాల్ పల్లి జింగేడు గ్రామానికి సంబంధించిటువంటి రైతులకు న్యాయం జరిగే విధంగా స్పీకర్ గారి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. "గోల్డెన్ షేక్ హ్యాండ్" వారసులకు సంబంధించి గతంలో టిడిపి ప్రభుత్వం ఉన్నప్పుడు ఆ కార్మికులను ఉద్యోగాల నుంచి తొలగించారు. వారసత్వ ఉద్యోగాలల్లో వాళ్ల కుటుంబం సభ్యులకు సహకారం అందిచవలసినదిగా కోరుతున్నాను. 1997-2001 సంవత్సరంలో తీసుకున్న కార్మికుల విషయంలో కొంత ఆలోచన చేయాలి. హైదరాబాద్ ఘట్‌కేసర్‌లో దివ్యానగర్ వెంచర్ అని ఉన్నది. అక్కడ ప్రైవేటు రియల్‌ఎస్టేట్ కంపెనీలో మీరు ప్లాట్లు కొనుక్కోండి. మీ శాలరీలో రికవర్ చేసి ఆ కంపెనీకి మేము కడుతాము. మీరు ప్లాట్లు తీసుకోండని సింగరేణి వాళ్లు కార్మికులకు చెప్పారు. ఆ రకంగా 1800మంది కార్మికులు హైదరాబాద్ ఘట్‌కేసర్‌లో ప్లాటు తీసుకోవడం జరిగింది. ఆ ప్లాట్లు ఇంత వరకు డెవలప్ కావడం లేదు. ఆ ల్యాండ్ ఎవరు డెవలప్ చేస్తున్నారో, సింగరేణి డబ్బులు ఎవరికి కట్టిందో తెలియదు. వీళ్ల శాలరీలో డబ్బులు కట్ చేశారు. ప్లాట్లు అలాట్‌మెంట్ అయ్యాయి. అక్కడ ఉన్నటువంటి కార్మికులకు న్యాయం జరగలేదు. ఆ విషయంలో మీరు ఆలోచన చేసి సింగరేణి కార్మికులకు న్యాయం జరిగే విధంగా చూడాలి. ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం చేసుకొని అక్కడ మౌళిక వసతులు లేవు, వారికి మౌళిక వసతులను కూడా కల్పించాలి.

అదే విధంగా విశ్రాంత బొగ్గుగని పెన్షన్ల విషయంలో న్యాయం జరగవలసినటువంటి అవసరం ఉన్నది. అక్కడ కార్మికులకు న్యాయం జరగవలసినదిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా సింగరేణికి సంబంధించినటువంటి వే బ్రిడ్జిలు ఉన్నాయి. అనేక వే బ్రిడ్జిల దగ్గర అనేకమంది కార్మికులు పని చేస్తున్నారు. ఆ కార్మికులకు ఇఎస్ఐ, పిఎఫ్, ఏది లేదు. కాంట్రాక్టర్ క్రింద పని చేయమంటారు, పని చేస్తున్నదేమో మన వే బ్రిడ్జిల దగ్గర, కాబట్టి వీళ్లకు కూడా న్యాయం చేయవలసినదిగా కోరుతున్నాను. అదే విధంగా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌ను పెట్టాలి. ఎందుకంటే సింగరేణి ఆసుపత్రుల్లో ఒక స్పెషాలిటీ డాక్టర్ లేడు. అనేక హాస్పిటల్స్ ఉన్నాయి. డాక్టర్లు లేక సింగరేణి కార్మికులు అనేకరకాలుగా ఇబ్బందిపడుతున్నారు. ముఖ్యమంత్రిగారు మేనిఫ్యాస్టోలో అక్కడ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మెడికల్‌కాలేజీని పెడుతామని హామి ఇచ్చారు. ఆ ప్రకారం సింగరేణి ప్రాంతంలో మెడిల్ కాలేజీ , సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ని పెట్టవలసినదిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ప్రభుత్వ రంగ సంస్థ అయినటువంటి సింగరేణిలో ఫ్యాకల్టీ, అడ్వయిజర్స్, అదే విధంగా కన్సల్‌టెన్సీ పెడుతూ, లక్షలాది రూపాయల వేతనం చెల్లిస్తున్నారు. ఈ రకంగా మూడు కోట్ల రుపాయాలు దుర్వినియోగం అయిందని కాగ్ చెప్పింది. దీని మీద సమగ్రమైనటువంటి దర్యాప్తు జరపాలి. సింగరేణి ఆస్తులకు రక్షణ ఉండవలసినటువంటి అవసరం ఉన్నది. బొగ్గు, బెల్టు, ఇనుప, రాగి, అక్రమ రవాణ జరగకుండా చూడవలసినటువంటి అవసరం ఉన్నది. ఎందుకంటే అది చాలా పెద్ద ఏరియా. అనేక పరిశ్రమలు అక్కడ ఉన్నాయి. సింగరేణిలో "కుంభకోణం నిద్ర అనేటువంటి మేనేజ్‌మెంట్" ఉన్నది. ఆ నిద్ర నుంచి సింగరేణిని పూర్తిగా రక్షించుకోవలసినదిగా నేను ఈ సందర్భంగా కోరుతున్నాను. కాంట్రాక్టు ఉద్యోగస్తులకు న్యాయం జరగవలసిన అవసరం ఉన్నది. ఎట్టి పరిస్థితుల్లో కాంట్రాక్టు ఉద్యోగస్తులకు అన్యాయం జరగకుండా ముఖ్యమంత్రిగారు ఆ కార్మికులను అన్ని రకాలుగా ఆదుకోవాలని కోరుతూ, నేను సెలవు తీసుకుంటున్నాను.

3.10 ని. శ్రీ ఎన్. ఒదేలు(చెన్నూరు): మా సింగరేణి కార్మికుల తరపున సింగరేణి కార్మికుల సంక్షేమం మీద మాట్లాడే అవకాశం కల్పించిన మీకు ముఖ్యమంత్రి కె.సి.ఆర్. గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ రోజు సింగరేణిలో ఒక పండుగ వాతావరణం నెలకొంది. కె.సి.ఆర్. గారు సింగరేణి కార్మికులకు ఒక తండ్రి లాగా ఒక అన్న లాగా కుటుంబ సభ్యుడిగా మారి సింగరేణిలో ఒక పండుగ వాతావరణాన్ని నెలకొనేలా చేశారు. మొన్నటి వరకు మొహాలు వెల వెల బోయిన సింగరేణి కార్మికుల జీవితాల్లో వెలుగులు కనిపిస్తున్నాయి. ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో సీమాంధ్ర ముఖ్యమంత్రి చంద్రబాబు గారు 18 సంవత్సరాల క్రితం పోగొట్టిన వారసత్వ ఉద్యోగాలను తిరిగి తీసుకు వచ్చి సింగరేణి కార్మికుల కళ్లల్లో వెలుగులు నింపిన గొప్ప వ్యక్తి మన కె.సి.ఆర్. గారు. మా తెలంగాణ బొగ్గుగని కార్మికుల సంఘం గౌరవ అధ్యక్షురాలు కవిత గారు సింగరేణి కార్మికుల పరిస్థితుల గురించి పదే పదే కె.సి.ఆర్. గారికి వివరించి, వారు అనుభవిస్తున్న ఘోషను చెప్పి కె.సి.ఆర్. గారిని ఒప్పించడంలో కవితక్క గారి కృషి అభినందనీయమని ఈ సభలో తెలియజేస్తున్నాను.

సింగరేణి గురించి ఎంత చెప్పినా తక్కువే. సింగరేణి కార్మికుడిని "చీకటి సూర్యుడని" అభివర్ణిస్తారు. సూర్యుడు ఏ విధంగా చీకటిని తొలగిస్తాడో ఆ విధంగా వారు కూడా భయంకరమైన, మారణాంతకమైన, కష్టతరమైన పరిస్థితుల్లో చీకటి గుయ్యారం లాంటి బొగ్గు గనుల్లోకి వెళ్లి ఉత్పత్తి సాధించి బయటకు తీసుకు వస్తే ఆ బొగ్గు ద్వారా దక్షిణ భారత దేశానికి వెలుగు వస్తోంది. 1910లో నైజాం ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో పవర్ పరిశ్రమలు, విద్యుత్ ప్రాజెక్టులు పెడితే హైదరాబాద్‌కు కూడా బొగ్గు పంపిన ఘనత సింగరేణి కార్మికులది. అసెంబ్లీ సాక్షిగా కార్మికుల లోకం తరపున గొప్ప నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కె.సి.ఆర్. గారి ఆలోచనల్లో వారి మాటల్లో ఈ చీకటి సూర్యుడు, సింగరేణి కార్మికుడు, దేశ రక్షణ కోసం బార్డర్‌లో ఉండే సైనికుడు ఒక్కడే అని గొప్పగా చెప్పడం జరిగింది. సింగరేణి కార్మికుడు దేశ భక్తి కల్గిన ఒక గొప్ప కార్మికుడు. ఈ సింగరేణి కార్మికులు ఈ దేశానికి ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రానికి ఒక ఇరుసు లాగ పని చేస్తున్నారు. ఆరు జిల్లాల్లో విస్తరించిన ఈ సింగరేణి కార్మిక లోకం యొక్క ప్రభావం పల్లెల్లో కూడా సాగుతోంది. 1950-60 మధ్య కాలంలో పల్లెల నుంచి వచ్చినటువంటి ఉపాధి లేని వారిని, పాలేరులుగా, కూలీలుగా ఉన్న వారిని, గొడ్లు ఎడ్లు కాసే వారిని సింగరేణి తల్లి అక్కున చేర్చుకొని ఉద్యోగాలు ఇస్తే ఆ ఉద్యోగాలు చేసుకుంటూ నాలుగు రాళ్లు వెనుక వేసుకొని పల్లెల్లో వ్యవసాయానికి పెట్టుబడి పెడుతూ వ్యవసాయానికి కూడా ప్రత్యక్షంగా, పరోక్షంగా తోడ్పడుతున్నారు.

సింగరేణి కార్మికులు చాలా పట్టుదల గల మనుషులు. ఒకవైపు వారు కుటుంబాన్ని పోషించుకుంటూ, దేశానికి వెలుగునిస్తున్నారు. సింగరేణి ఆనాడు బి.ఐ.ఎఫ్.ఆర్.లోకి వెళ్లినప్పుడు, సింగరేణి కాయిలా పరిశ్రమగా రెండు సార్లు ఏర్పడినప్పుడు రాత్రింబవళ్లు కష్టపడి, శ్రమనంతా బొగ్గు బావిలోకి ధారపోసి రక్తాన్ని చెమటగా మార్చి ఉత్పత్తి తీసి బి.ఐ.ఎఫ్.ఆర్. నుంచి సింగరేణిని బయటకు తీసుకు వచ్చిన ఘనత సింగరేణి కార్మికులది. సింగరేణి కనుక మూడోసారి బి.ఐ.ఎఫ్.ఆర్.లోకి వెళితే అది కచ్చితంగా కాయిలా పరిశ్రమలా మారి లక్షా పదహారు వేల మంది కార్మికులు వీధిన పడే ప్రమాదం నుంచి బయటకు తీసుకు వచ్చిన ఘనత కూడా ఆ కార్మికులదే అధ్యక్షా. గత 20 సంవత్సరాలుగా బి.ఐ.ఎఫ్.ఆర్.లోకి వెళ్లినప్పటి నుండి ఈ రోజు వరకు కూడా లక్ష్యాన్ని అధిగమిస్తూ, లాభాలను తీసుకు వస్తున్న ఘనత మన సింగరేణి కార్మికులది. వారు తమ శ్రమను రెక్కల్ని నమ్ముకొని బ్రతుకుతారు తప్ప ఒకరిని మోసం చేసే మనస్తత్వం వారికి లేదు. చాలా తెగువ కలవారు. పది మందికి ఉపయోగపడే విధంగా వారి వద్ద త్యాగ నిరతి మాత్రమే ఉంటుంది. అనేక సార్లు సమ్మెలు చేసి వారి సమస్యను వారే పరిష్కరించుకున్నారు. అన్యాయానికి, దొరతనానికి, వివక్షతకు వ్యతిరేకంగా ఏనాడూ ఎవరికీ భయపడకుండా ఉద్యమాలు చేసిన ఘనత మన సింగరేణి కార్మికులది. నాటి సాయుధ పోరాటం నుంచి మొదలుకొని మన స్వరాష్ట్రం కోసం చేసిన "తొలి దశ, మలి దశ" ఉద్యమాల్లో వారు కీలక పాత్ర పోషించారు. కె.సి.ఆర్. గారు ఆమరణ దీక్ష చేపట్టిన కాలంలో సీమాంధ్ర పాలకుల అరెస్టులకు బెదర లేదు. చాలా సార్లు సమ్మెలు, రైలు రోకోలు చేశారు. రాస్తా రోకోలు చేశారు. ఇప్పటికీ మా కార్మికుల మీద పదుల సంఖ్యలో కేసులున్నా వారు ఏ రోజు కూడా భయపడ లేదు.

కె.సి.ఆర్. గారిని అరెస్ట్ చేసినప్పుడు మొదటగా ఉద్యోగులెవరైనా మెరుపు సమ్మె చేశారంటే అది మా సింగరేణి కార్మికులే అని తెలియజేస్తున్నాను. "శ్రీ కృష్ణ" కమిటీ తెలంగాణలో పర్యటించినప్పుడు గోదావరి ఖని మీద నిలదీసిన గొప్ప ధైర్యవంతులు సింగరేణి కార్మికులు. సకల జనుల సమ్మెలో 35 రోజులు సమ్మె చేశారు. సింగరేణి కార్మికులు సమ్మె చేస్తే దక్షిణ భారత దేశానికే ఇబ్బంది కలిగిన పరిస్థితి ఉండేది. అలాంటిది వారు చేసిన సకల జనుల సమ్మె ఢిల్లీ పీఠాన్ని గడ గడ లాడించి ఆ సెగ తగిలించిన ఘనత కార్మికులది. సింగరేణి మీద సీమాంధ్ర వివక్ష చెప్పవలసి కానిది. తెలంగాణకే కొంగు బంగారమైన సింగరేణిని సీమాంధ్ర పాలకులు చెర పట్టారు. సింగరేణిలో జి.ఓ. లు 610, 500 అమలు కాకుండా రాష్ట్రపతి

ఉత్తర్వులు అమలు కాకుండా అంతకు ముందున్న ముల్కీ నిబంధనలను తీసుకు వచ్చారు. సీమాంధ్ర నుంచి వచ్చిన వాళ్లు అలకటి పనులు చేస్తూ ఫ్యాన్ ఆపరేటర్లుగా, క్లర్క్‌లుగా, వైట్ కాలర్ జాబ్‌లు చేస్తున్నారు. తెలంగాణ కార్మికులు ప్రమాదకరమైన అతి కష్టమైన పనులు చేస్తున్నారు. ఆ వివక్షను పోగొట్టడానికి మన రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. సీమాంధ్ర పాలనలో యాంత్రీకరణ పెరిగింది. లక్షా పదహారు వేల మంది ఉన్న కార్మికులు ఈ రోజు ప్రైవేటీకరణ చేయడంతో 56,800 మందికి వచ్చారంటే సీమాంధ్రుల యొక్క విధ్వంసం అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అయినప్పటికీ గోల్డెన్ షేక్ హ్యాండ్‌తో వెళ్లగొట్టారు. ఘెరావ్‌లతో డిస్మిస్ చేశారు. కార్మికులను తొలగించడమే ధ్యేయంగా సీమాంధ్ర పాలకులు చేస్తే మన తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పటి నుంచి ఏ ఒక్కరిని కూడా డిస్మిస్ చేయలేదు. సీమాంధ్ర పాలకుల కాలంలో నష్టపోయిన కార్మికులు స్వరాజ్యం తెచ్చుకుంటే తప్ప, తెలంగాణ తెచ్చుకుంటే గాని సింగరేణి బ్రతకదని ఆ కార్మికులు తెలంగాణ ఉద్యమంలో పాల్గొనడం జరిగింది. కె.సి.ఆర్. గారు చేసిన దీక్షలో అందరూ ఉద్యమంలో ఐక్యంగా పాల్గొనడం వల్లనే మనకు తెలంగాణ రాష్ట్రం వచ్చింది. తెలంగాణలో తొలి ప్రభుత్వం కె.సి.ఆర్. గారిది. కె.సి.ఆర్. గారి నాయకత్వానికి ప్రజలు బ్రహ్మరథం కట్టి పట్టం కట్టారు. కె.సి.ఆర్. గారి దీక్ష దక్షతలకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడి వారి ప్రభుత్వం రావడం ఒక గొప్ప విషయం. తెలంగాణ సింగరేణి ప్రాంతంలో కోల్‌బెల్టు ఉన్న ప్రతి చోట కె.సి.ఆర్. గారి తరపున మమ్మల్ని, (ఎం.ఎల్.ఏ.)లను నిలబెడితే అందరం గెలుస్తామని చెప్పడానికి గర్వంగా ఉంది.

**3.20 ప.** కేసీఆర్ గారు ఉద్యమం నుండి వచ్చిన వ్యక్తి. మన నాయకుడి పాలనలో సింగరేణి సంస్థ అతి వేగంగా ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చెందింది. కేసీఆర్ గారి రెండు సంవత్సరాల కాలంలో అభివృద్ధి కనబడుతోంది. 16 శాతం లాభాల బాటలో ఉన్న సంస్థను 28 శాతానికి తెచ్చిన ఘనత కేసీఆర్ గారిదని చెబుతున్నాను. 23 శాతం వాటా అంటే ఒకొక్క కార్మికుడికి లక్షా పదమూడు వేల రూపాయలు వస్తాయి. సింగరేణి సంస్థ లాభాల బాటలో నడుస్తోంది. 1983 నుండి 2015 వరకూ ఉన్నటువంటి ఆ కార్మికులకు సంబంధించి దాదాపు రూ.250 కోట్ల వృత్తి పన్ను బకాయిలను రద్దు చేసిన ఘనత కేసీఆర్ గారిది. కార్మికులకు సంబంధించిన వృత్తి పన్ను బకాయిలను వాటిని పూర్తిగా రద్దు చేయాలని మన అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్‌కి పంపించాము. మన ప్రభుత్వానికి చిన్న విన్నపం చేస్తున్నాను, యజమాన్యానికి ఒక సూచన చేస్తున్నాను. తెలంగాణలో గత ఇరవై సంతవ్సరాలుగా ఉద్యోగాలు లేవు. తెలంగాణలో ఉద్యోగాలకు సంబంధించి నోటిఫికేషన్స్ లేవు. వారసత్వ ఉద్యోగాల కోసం కేసీఆర్ గారు స్వయంగా నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. ముప్పై సంవత్సరాలు దాటితే ఉద్యోగాలు వచ్చే పరిస్థితి లేదు. గ్రూప్.2, గ్రూప్.1 పరీక్షలకు సంబంధించి వయోపరిమితిని నలభై సంవత్సరాలకు పెంచారు. సింగరేణి సంస్థకు సంబంధించి గత రెండున్నర సంవత్సరాలుగా 3100 మంది ఉద్యోగులను భర్తీ చేసిన ఘనత మా నాయకుడు కేసీఆర్ గారికి దక్కుతుంది. ఇరవై సంవత్సరాల నుండి సింగరేణి సంస్థలో రిక్రూట్‌మెంట్ జరగలేదు. ఎవరినీ నియమించుకోలేదు. మెడికల్ గ్రౌండ్స్‌పైన కూడా నియమించుకోలేదు, వారసత్వ ఉద్యోగాలను కూడా భర్తీ చేయలేదు. కేసీఆర్ గారు ప్రత్యేకంగా 25 వేల మంది ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్ ఇచ్చారు. క్లెరికల్, ఫిటర్స్, జెటీ కేటగిరీకి సంబంధించి ఉద్యోగులను రిక్రూట్ చేస్తున్నారు. అంతేకాకుండా 56 వేల మంది సింగరేణి ఉద్యోగులకు సంబంధించి డ్రెస్ కోడ్‌ని ఏర్పాటు చేశారు. సింగరేణి అంటే ఒక లక్ష్యం, ఒక గమ్యం, ఒక కుటుంటం అధ్యక్షా. అందరికీ ఒకే డ్రెస్ కోడ్ ఉండాలని ఆ విధంగా ఇచ్చారు. సీమాంధ్ర ప్రభుత్వంలో ఎప్పుడూ ఆ విధంగా ఇవ్వలేదు. కేసీఆర్ గారి నాయకత్వంలో వారికి సంవత్సరానికి రెండు జతల బట్టలు ఇస్తున్నారు. హరితహారం కార్యక్రమానికి సంబంధించి సింగరేణి యాజమాన్యం తరపున రెండు కోట్ల మొక్కలు నాటి హరితహారం కార్యక్రమాన్ని సక్సెస్ చేశారు. సింగరేణికి బొగ్గు ద్వారా 18 వేల మెగావాట్ల పవర్ ఉత్పత్తి నిమిత్తం 2009లో పవర్‌ప్లాంట్‌కి సంబంధించి పునాది వేస్తే 2014 వరకూ అది అభివృద్ధికి నోచుకోలేదు. కేసీఆర్ గారు రెండు సంవత్సరాల కాలంలోనే సింగరేణి బొగ్గు ద్వారా 1200 మెగావాట్ల పవర్ ఉత్పత్తి వచ్చే విధంగా కృషిచేసి దక్షిణ భారతదేశానికి వెలుగునిచ్చే విధంగా చేశారు. ఇది మన ముఖ్యమంత్రి గారి ఘనత అని మనవిచేస్తున్నాను. గతంలో యాక్సిడెంట్‌లో కాని నేచురల్ డెత్ ద్వారా కార్మికుడు చనిపోతే, కార్మికుల కాంట్రిబ్యూషన్ లక్ష రూపాయలు, యాజమాన్యం కాంట్రిబ్యూషన్ లక్ష రూపాయల చొప్పున మొత్తం రెండు లక్షల రూపాయలు కార్మిక కుటుంబానికి ఇచ్చేవారు. కేసీఆర్ గారు ముఖ్యమంత్రి అయిన తరువాత దానిని ఇరవై లక్షల రూపాయలకు పెంచడం జరిగింది. కార్మికుల తరపున పది లక్షల రూపాయలు, యాజమాన్యం కాంట్రిబ్యూషన్ పది లక్షల రూపాయలు, ఎక్స్‌గ్రేషియా అయిదు లక్షల రూపాయలు మొత్తం కలిపి ఇరవై అయిదు లక్షల రూపాయలు బాధిత కుటుంబానికి ఇవ్వడం జరుగుతోంది. ఇది కేసీఆర్ గారికి కార్మికులపైన ఉన్న ప్రేమ, జాలికి నిదర్శనం అని మనవిచేస్తున్నాను. సీమాంధ్ర పాలకులు ఉన్నప్పుడు ఏ రోజు కూడా కార్మికులను పట్టించుకోలేదు. గతంలో సీమాంధ్ర పాలకుల కాలంలో కార్మికుడు ఉద్యోగం నుండి పదవీ విరమణ చేస్తే కేవలం రూ. 900 మాత్రమే ఇచ్చేవారు. ఇప్పుడు రూ. 3500 ఇచ్చి షష్టి పూర్తి లాగ కార్యక్రమాన్ని నిర్వహించి గొప్పగా ఇంటికి

పంపిస్తున్నారు. ఈ విషయం యాజమాన్యానికి తెలుసు. మన ప్రభుత్వం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను నిర్మించి సింగరేణి కార్మికులకు వైద్య సౌకర్యాలు కల్పించాలని మనవిచేస్తున్నాను. గత ప్రభుత్వాల పాలనలో సింగరేణి సంస్థ ఉన్న బెల్లంపల్లి తదితర ప్రాంతాలలో చాలా మంది కార్మికులు ఇళ్లు కట్టుకున్నారు. వాళ్లు కట్టుకున్న ఇళ్లకు మన ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఏ. రేవంత్ రెడ్డి : అధ్యక్షా, తెలంగాణ అంటేనే సింగరేణి, సింగరేణి అంటేనే తెలంగాణ అని కార్మికులు తమ ఉక్కు కండరాలను కరిగించి, నల్ల బంగారాన్ని వెలికి తీసి ఈ దేశానికి వెలుగులు నింపుతున్న సంస్థ సింగరేణి సంస్థ అధ్యక్షా. 120 సంవత్సరాలు అనుభవం ఉన్న సంస్థ సింగరేణి సంస్థ . కేంద్రప్రభుత్వం 49 శాతం, రాష్ట్రప్రభుత్వం 51 శాతంతో నడుస్తున సంస్థ సింగరేణి. ఈ సంస్థలో 56,866 మంది కార్మికులు పనిచేస్తున్నారు. దాదాపుగా వంద సంవత్సరాలకు అవసరం ఉన్న నల్ల బంగారాన్ని ఉత్పత్తి చేయగలిన నిలువలు ఉన్న సామర్థ్యం గల సంస్థ సింగరేణి. ఈ సంస్థ లాభాల బాటాలో నడుస్తుందని ప్రభుత్వం చెబుతుంది. ఈ చర్చకు సంబంధించి రాష్ట్రప్రభుత్వం నుండి స్పష్టత రావాలి.

(గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

రాష్ట్ర ప్రజలకు స్పష్టత ఇవ్వవలసిన బాధ్యత మన మీద ఉంది. ఓపెన్ కాస్ట్ మైన్స్ వల్ల లాభం జరుగుతుందని ముఖ్యమంత్రి గారు ఈ నోట్‌ద్వారా చెప్పారు. కేవలం లాభాలు, నష్టాల కోసం సింగరేణి సంస్థను నడపాలని ప్రభుత్వం అనుకుంటే నూటికి నూరు శాతం దాన్ని నేను వ్యతిరేకిస్తున్నాను. కార్మికుల హక్కులను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. పర్యావరణ సమతుల్యాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. భూగర్భ గనులలోని బొగ్గును తీస్తూ పర్యావరణాన్ని కూడా కాపాడడానికి అవకాశం ఉంది. అదే విధంగా పొల్యూషన్ నుండి కూడా ప్రజలను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది.

**3.30 ప.** ప్రభుత్వం ప్రవేశపెట్టిన లెక్కల ప్రకారం ఆరు సంవత్సరాలలో భూగర్భ గనులలో రూ.8118కోట్ల నష్టం చూపించారు. ఓపెన్ కాస్ట్‌లో రూ.12469 కోట్లు లాభం చూపించారు. ప్రభుత్వం భూగర్భ గనులను మూసేసే ఓపెన్ కాస్ట్ మైనింగ్‌ను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకు వస్తుందని ప్రభుత్వం చేసిన ఈ ప్రకటనద్వారా మాకు అర్థమవుతున్నది. గతంలో టీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రసాధనకోసం ఉద్యమాలు చేస్తున్నపుడు...............

శ్రీ జి. జగదీశ్వర్ రెడ్డి (విద్యుత్‌శాఖ మంత్రి): అధ్యక్షా, గౌరవసభ్యులు రేవంత్‌రెడ్డిగారికి మీద్వారా చెప్పేదేమంటే, ఈ అంశంపై చర్చ ప్రారంభమైనపుడే గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు. పెద్దలు జీవన్‌రెడ్డిగారు కూడా ఈ సమస్యను లేవనెత్తినపుడు చాలా వివరంగా స్పష్టం చేశారు. ఓపెన్ కాస్ట్ ద్వారా వెలికితీస్తున్న బొగ్గుకు, భూగర్భగనుల ద్వారా వెలికితీస్తున్న బొగ్గుకు అవుతున్న ఖర్చు, వస్తున్న ఆదాయం గురించి చాలా స్పష్టంగా చెప్పారు. మా ప్రభుత్వం భవిష్యత్తులో కూడా ప్రారంభించబోయే గనులలో కూడా ఓపెన్ కాస్ట్‌తోబాటు భూగర్భగనులు కూడా ఉన్నాయని చాలా స్పష్టంగా చెప్పారు. ప్రభుత్వం చాలా స్పష్టంగా తన విధానాన్ని చెప్పిన తరవాత కూడా మీరు ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ప్రభుత్వానికి భూగర్భగనులను మూసివేసే ఆలోచన ఉంది, ఓపెన్ కాస్ట్‌ను మాత్రమే తెచ్చే ఆలోచన ఉందని చెబుతున్నారో అది సరైనది కాదు. ప్రభుత్వం తన ఉద్దేశాన్ని చాలా స్పష్టంగా చెప్పిందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఏ. రేవంత్ రెడ్డిః అధ్యక్షా, వారేమి చెప్పారో కానీ దాని గురించి వారి టేబుల్‌మీద ఉందో, లేదో తెలియదు గానీ నా టేబుల్‌పై ఉంది. మీ బైబిల్ ఒకసారి చూడండి. పేజీ నం.22లో ఓపెన్ కాస్ట్ గనులలో తగిన నియంత్రణ అమలుచేస్తుందని ప్రభుత్వం చెప్పింది. కానీ ప్రస్తుతం ఓపెన్ కాస్ట్ గనులను మేం ప్రోత్సహిస్తున్నాం, వాటితోనే మాకు లాభం ఉందని చాలా స్పష్టంగా ముఖ్యమంత్రిగారు చెప్పారు.

(అంతరాయం)

మీరు నోట్ చేసుకోండి. I am not yielding. వారిని నోట్ చేసుకోమండి. సమాధానం చెప్పేటప్పుడు చెప్పమనండి. ప్రతి మాటకు వారు అంతరాయం కలిగిస్తుంటే నేనెలా చెప్పగలను. నేనేమీ డెరోగేటరీ కామెంట్స్ చేయడంలేదు, అన్‌పార్లమెంటరీ పదాలు ఉపయోగించడంలేదు. మంత్రిగారిని నోట్ చేసుకోమనండి. తరవాత సమాధానం చెప్పమనండి. (మైక్ కట్ చేయబడింది).

శ్రీ జి. జగదీశ్వర్ రెడ్డిః అధ్యక్షా, చెప్పిన అసత్యాన్నే మళ్లీ మళ్లీ చెప్పడం సరైనది కాదు. ప్రభుత్వ ఉద్దేశాన్ని చాలా స్పష్టంగా చెప్పినా కూడా ఇలా మాట్లాడడం బాగా లేదు. మరలా ఒకసారి చదువుకోండి. కొత్తగా ప్రారంభించబోయే గనులలో ఓపెన్‌కాస్ట్‌తోబాటు భూగర్భ గనులు కూడా ఉన్నాయి. ఇంత స్పష్టంగా చెప్పినా కూడా రాజకీయంగా వారు మాట్లాడదలచుకుంటే మేం కూడా చాలా మాట్లాడవచ్చు కానీ మేం అలా చేయడంలేదు.

శ్రీ ఏ. రేవంత్ రెడ్డిః అధ్యక్షా, నేనొకటే మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. అధ్యక్షా, మీరు కూడా బొగ్గు గనులున్న ప్రాంతానికి చెందినవారే. మీ నియోజకవర్గంలో గనుల గురించి మీ ప్రాంత ప్రజల ఆందోళన గురించి మీకు బాగా తెలుసు. ఒకనాడు చిన్న తాండాగా ఉన్న భూపాలపల్లె గ్రామమైంది, ఆ తరవాత నందమూరి తారక

రామారావుగారు తీసుకున్న సంస్కరణల వలన మండలమైనది, ఈనాడు మీ నాయకత్వంలో జిల్లా అయినది. ఈరోజు జిల్లా అయిన భూపాలపల్లె కూడా ఓపెన్‌కాస్ట్ మైనింగ్ వల్ల పూర్తిగా మునుగుతుంది. తమరి నియోజకవర్గంలోని వేసాలపల్లె, కాసింపల్లె, జండె, గడ్డివానిపల్లె, సెగ్గంపల్లె, భాస్కరగడ్డ, సుభాష్ కాలనీ, భూపాలపల్లె అన్నీ కూడా ఓపెన్‌కాస్ట్ మైనింగ్‌వల్ల మునిగిపోతున్నాయి. బంగారు తెలంగాణ ప్రాంతం బొందలగెడ్డ తెలంగాణ అవుతుందని మీ దృష్టికి తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నాను. నేను జండె, గడ్డివానిపల్లె ప్రాంతంలో ఈ మధ్య కాలంలో 25 కి.మీ. పాదయాత్ర చేశాను. ఆ ప్రాంతంలోని రైతుల భూములు ప్రధానంగా కొండగొర్ల పోచయ్య, నాగాపురం రాజయ్య, సెగ్గం రాజయ్య, సెగ్గం సిద్ధులకు చెందిన భూములు తీసుకున్నా వారికి సింగరేణి సంస్థలో ఉద్యోగాలు ఇవ్వలేదు, నష్టపరిహారం కూడా ఇవ్వలేదు. అందువలన వారు అక్కడ బాధలుపడుతున్నారు. భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వమని మేం కోరుతున్నాం. మీరు ఓపెన్ కాస్ట్‌ను ప్రోత్సహిస్తున్నందున మెషినరీ, ఎక్విప్‌మెంట్‌తో తవ్వకాలు చేస్తున్నందున కార్మికులకు ఉద్యోగాలు పోతాయి కాబట్టి కార్మికులకు మేలు కలిగే విధంగా భూగర్భ గనులను ప్రోత్సహించాలి. దానిని లాభ నష్టాలతో పోల్చి చూడాల్సిన అవసరం లేదు. గనుల ద్వారా జీవనాధారం కొనసాగిస్తున్న కార్మికులకు ప్రయోజనం కలిగేలా భూగర్భ గనులను ప్రోత్సహించాలి. ఆ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్నది కాబట్టి ఆ బాధ్యతను ప్రభుత్వానికి గుర్తుచేస్తున్నాను. గతంలో జాతీయస్థాయిలో తీసుకున్న నిర్ణయంవలన వారసత్వ ఉద్యోగాలు తొలగించారు. ప్రస్తుతం వారసత్వ ఉద్యోగాలు కల్పిస్తామని ప్రభుత్వం చెబుతున్నది. మీరు చెప్పినట్లుగా కటాఫ్ తేదీ జనవరి కాకుండా తెలంగాణ ఆవిర్భావ దినమైన జూన్ 2, 2014ను తీసుకోవలసిందిగా, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు పాటించాలని, ఎస్సీ, ఎస్టీలకు అయిదు సంవత్సరాల వయోపరిమితి పెంచాల్సిందిగా రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ ప్రాంతంలో మైనింగ్ కళాశాల ప్రారంభిస్తామని ప్రభుత్వం చెప్పింది. కాబట్టి దానిని కూడా ప్రారంభించవలసిందిగా కోరుతున్నాను. సింగరేణి సంస్థలో 56వేల మంది కార్మికులు ఉన్నారంటే దాదాపుగా ఐదారు లక్షల ప్రజానీకం నివసిస్తున్నారు కాబట్టి అక్కడ ఒక మెడికల్ కళాశాలను ఏర్పాటుచేయాలి. సింగరేణి సంస్థకు అన్ని రకాల వసతులు, సౌకర్యాలున్నాయి కాబట్టి మెడికల్ కాలేజి పెడితే ప్రయోజనకరంగా ఉంటుంది.

సింగరేణి సంస్థలో జాయింట్ వెంచర్లను ప్రోత్సహిస్తున్నారు. ఇందూ ప్రాజెక్ట్స్ లిమిటెడ్, జీఎంఆర్ ఎనర్జీ లిమిటెడ్, జెఎస్‌డబ్ల్యు స్టీల్ లిమిటెడ్, జీవికె పవర్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ లాంటి నాలుగైదు ప్రైవేట్ సంస్థలతో సింగరేణి సంస్థ ఒప్పందం చేసుకుంది. జాయింట్ వెంచర్లు పిలిచేటప్పుడు గ్లోబల్ బిడ్డింగ్ పిలవాలి. గ్లోబల్ బిడ్డింగ్ పిలవకుండా వారితో ఒప్పందం చేసుకోవడంవల్ల వారికి ఇతరత్రా ప్రయోజనాలు కల్పించడంవలన సింగరేణి సంస్థకు నష్టం కలిగింది. అత్యంత కీలకమైన, ప్రధానమైన సమస్యను, సంస్థకు నష్టం కలిగించే చర్యలు మీ దృష్టికి తీసుకొస్తున్నాను. హైకెపాసిటీ లాంగ్‌వాల్ టెక్నాలజీ అని తీసుకొస్తున్నారు. సింగరేణి సంస్థకు అనుభవం లేదని టెక్నాలజీలో అనుభవమున్న హైకెపాసిటీ లాంగ్‌వాల్ టెక్నాలజీ సంస్థతో టెక్నాలజీ ప్రొవైడర్ కమ్ ఆపరేటర్ అంటూ జాయింట్ వెంచర్ చేస్తున్నారు. అందుకోసం ఇందూ పవర్ ప్రాజెక్ట్స్‌తో ఒప్పందం చేసుకున్నారు. 2011లోనే ఒప్పందం చేసుకొని రూ.50కోట్లు మొబిలైజేషన్ అడ్వాన్స్ కింద ఇచ్చారు. కానీ ఆ సంస్థ ఈరోజువరకు పనులను ప్రారంభించలేదు. ఆ సంస్థ తరఫున అపుడు ఒప్పందం చేసుకున్న వ్యక్తి ఆ సంస్థకు సీఈవోగా పనిచేస్తున్న కె.రామకృష్ణారావు. ఆ ఒప్పందంలో సింగరేణి సంస్థకు సీఎండీగా ఉన్న నర్సింగరావు గారు సంస్థ తరఫున సంతకం చేశారు. రూ.50కోట్లు మొబిలైజేషన్ అడ్వాన్స్ ఇచ్చినా కూడా ఇప్పటివరకు ఆ సంస్థతో పనులు చేపించలేదు. కానీ అపుడు ఆ సంస్థ తరఫున సంతకంచేసిన కె.రామకృష్ణారావు ప్రస్తుతం ఆర్థిక శాఖ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. నర్సింగరావు ప్రస్తుతం ముఖ్యమంత్రి కార్యాలయంలో ముఖ్య కార్యదర్శిగా పనిచేస్తున్నారు. రూ.50కోట్లు ప్రైవేట్ సంస్థకు మొబిలైజేషన్ అడ్వాన్స్ రూపంలో చెల్లించి ఈనాటికీ రాబట్టకపోగా ఆనాడు ప్రైవేట్ కంపెనీకి సీఈవోగా పనిచేస్తున్న రామకృష్ణారావుగారు ప్రస్తుతం ఆర్థిక శాఖ కార్యదర్శిగా పనిచేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ ఏ. రేవంత్ రెడ్డి: అధ్యక్షా, ఆ ఒప్పందంలో సింగరేణి సంస్థ తరఫున నర్సింగరావుగారు, ప్రైవేట్ సంస్థ తరఫున కె.రామకృష్ణారావుగారు సంతకాలు చేశారు కాబట్టి ఈరోజు ఆ ఇద్దరూ రాష్ట్ర ప్రభుత్వంలో ముఖ్యమైన పదవుల్లో ఉన్నారు కాబట్టి కాన్‌ఫ్లిక్ట్ ఆఫ్ ఇంటరెస్ట్ ఉంది. కాబట్టే గతంలో ఆ సంస్థకు చెల్లించిన రూ.50కోట్లు తిరిగి రాబట్టడంలేదు. జాయింట్ వెంచర్ల పేరుతో జాయింట్ వెంచర్లు చేసిన అన్ని సంస్థలు తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాటం చేసిన కార్మికులెవరైతే ఉన్నారో .........

(మైక్ కట్)

మిస్టర్ స్పీకర్: మీరు వేరే ఇష్యూ మాట్లాడుతున్నారు. ప్రస్తుత సబ్జెక్ట్ వేరు, మీరు మాట్లాడుతున్నది వేరు. మీరు మూడు గంటలైనా మాట్లాడతారు కానీ చివరగా ఒక్క నిమిషం మాట్లాడండి.

శ్రీ ఏ. రేవంత్ రెడ్డిః అధ్యక్షా, నేనొక్కటే అడుగుతున్నాను. ముఖ్యమంత్రి కార్యాలయంలోని, ఆర్థికశాఖలోని ఉన్నతాధికారులు ఆరోజు సంతకాలు పెట్టారు. కాబట్టి ముఖ్యమంత్రిగారు ఈ విషయంపై ప్రత్యేకమైన దృష్టి పెట్టాలి. ఆనాడు అన్ని ఒప్పందాలలో ఆంధ్రావాళ్లతో సింగరేణి సంస్థ ఒప్పందాలు చేసుకున్నది. ఆంధ్రా కంపెనీలకు కోట్ల రూపాయలు అప్పనంగా కట్టబెడుతున్నారు కాబట్టి సింగరేణిసంస్థలోని విజిలెన్స్ విభాగం ఏమి రిపోర్టు ఇచ్చిందో సభలో పెట్టాలి. లేకపోతే ముఖ్యమంత్రిగారు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఈ కుంభకోణాలకు కారకులైనవారిని గుర్తించి వారిపై తగిన చర్యలు తీసుకోవాలి.

(మైక్ కట్)

మిస్టర్ స్పీకర్ః వెంకటరావు గారూ.

శ్రీ జలగం వెంకట్రావుః అధ్యక్షా, కృతజ్ఞతలు. సింగరేణి కాలరీస్ కంపెనీ 1871వ సంవత్సరంలో ప్రారంభించారు. ఇప్పటికి 127 సంవత్సరాలుగా నా నియోజకవర్గ కేంద్రమైన కొత్తగూడెం నుంచి ఆ సంస్థ కార్యకలాపాలు నడుస్తున్నాయి. ముఖ్యమంత్రిగారి నోట్‌లో ఇచ్చిన విధంగా, నాకున్న సమాచారం మేరకు 2014-15 నుంచి 2015-16 ఉత్పత్తి చూస్తే భూగర్భ గనులలో 5 శాతం ఉత్పత్తి పెరిగింది. అదే విధంగా ఓపెన్ కాస్ట్‌లో 17.5 శాతం ఉత్పత్తి పెరిగింది. 2008-09 సంవత్సరంలో భూగర్భ గనులలో సుమారు 120 లక్షల మె.ట. బొగ్గు వెలికితీస్తే 2015-16లో ఉత్పత్తి కేవలం 106.38 లక్షల మె.ట.లకు పడిపోయింది. సంస్థలో అనేక ఇబ్బందులున్నందున వాటిని దూరం చేసుకోవడానికి కంపెనీ యాజమాన్యానికి నా విన్నపం ఏమిటంటే ముఖ్యమంత్రిగారు వారి నోట్‌లో వివిధ టెక్నాలజీల గురించి చెప్పారు. సింగరేణి సంస్థ యాజమాన్యంతో మాట్లాడినపుడు లాంగ్‌వాల్ టెక్నాలజీని సంస్థలోకి తెచ్చినపుడే చైనాలో కూడా అదే టెక్నాలజీని కొనడం జరిగింది. దానిమీద వారు ప్రత్యేక దృష్టి పెట్టి రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ చేసి వారు కొన్ని వేల యూనిట్లు తయారుచేసుకొని వినియోగిస్తున్నందున ప్రొడక్టివిటీ పెరిగింది. ప్రొడక్షన్ కెపాసిటీస్ పెరిగాయి, ఉపయోగించుకోవలసిన అవసరం ఉంది.

3.40 మ. ఒక టన్నుకు రూ.1,550 నుండి 1,650 రూపాయల ఖర్చౌతోందని తెలిసింది. పెట్టుబడి ఎక్కువైనప్పటికి ఇలాంటి టెక్నాలజీ వాడటం వల్ల ఖర్చులు పోగా టన్నుకు రూ.750లు లాభం వస్తోంది. ఈ విధానంలో కార్మికుల సేఫ్టీతోబాటు ప్రొడక్షన్‌ని పెంచుకునే అవకాశం ఉంటుంది. పోయిన సంవత్సరంలో 60 మిలియన్ టన్నులను ఉత్పత్తిని చేయడం జరిగింది. వచ్చే కొన్ని సంవత్సరాల్లో మరికొన్ని బొగ్గు గనులు ఓపెన్ అవుతాయని, తద్వారా 90 మి.టన్నుల ఉత్పత్తికి చేరుకుంటామని ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంట్‌లో చెప్పారు.

కొత్త టెక్నాలజీని వాడి ఇప్పటికే గణనీయంగా ఉత్పత్తిని సాధించడం జరుగుతోంది. 2008-09 వ సంవత్సరంలో 43 మిలియన్ టన్నులుగా ఉన్న ఉత్పత్తిని ప్రస్తుతం 60 మిలియన్ టన్నులకు తీసుకు పోగలిగాము. అధునాతన టెక్నాలజీని వాడి వచ్చే సంవత్సరంలో ప్రారంభించబోయే ఓపెన్ క్యాస్ట్, అండర్ గ్రౌండ్ మైనింగ్ ద్వారా 100 మిలియన్ టన్నులకు పైగా ఉత్పత్తిని సాధించాల్సిన అవసరం ఉన్నది. భారతదేశంలో థర్మల్ టెక్నాలజీస్‌లో ఉత్పదన పెంచడానికి కొత్త టెక్నాలజీలు వచ్చినప్పటికి ఆ టెక్నాలజీల వల్ల power production factor సరిగా లేదు. కావున, సింగరేణి కాలరీస్ ఆపరేట్ చేస్తున్న జిల్లాల్లో తప్పనిసరిగా థర్మల్ ప్రొడక్షన్ పెంచుకునే అవసరం ఉన్నది. మిగతా అంశాల్లోకి వెళ్లకుండా కొన్ని కీలక అంశాలు గురించి మాట్లాడుతాను.

జియోథర్మల్ టెక్నాలజీ గురించి ఏమి చేయాలనుకుంటున్నారనే విషయాల్లో సింగరేణి సంస్థను 2004వ సంవత్సరం నుంచి ఫాలోఅప్ చేయడం జరిగింది. సిఎమ్‌డి నర్సింగ్‌రావు గారితో రైల్వే లైన్ కోసం మాట్లాడి ఒప్పించడం జరిగింది. ఆ విషయమై ఈ మధ్యనే శ్రీధర్ గారితో కూడా మాట్లాడితే, ఆ విషయమై డబ్బులు చెల్లించామని దానిని ఎగ్జిక్యూట్ చేయాల్సి ఉందని అన్నారు. ఇది సత్వరంగా జరిగితే సత్తుపల్లిలోని జెవిఆర్ ఒసి-1 ఎక్స్‌టెన్షన్, జెవిఆర్ ఒసి-1, జెపిఆర్ ఒసి-2, మొదలైన వాటి ప్రొడక్షన్‌కెపాసిటిలు మనకు అందుబాటులోకి వస్తాయి. ట్రాన్స్‌పోర్ట్ విషయంలో రైల్వే లైన్ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ విషయంలో మనము ఏమి చర్యలు చేస్తున్నాము? కోల్‌లో క్యాలరీ వ్యాల్యూ పెంచడానికి, యాష్‌వ్యాలీస్ ఉన్న చోట కోల్ వాషరీస్‌ను ఏవిధంగా ఏర్పాటు చేస్తున్నామనే విషయాన్ని ఆలోచించాల్సి ఉంది.

సింగరేణి హాస్పిటల్‌ను సూపర్ స్పెషాలిటి హాస్పిటల్‌గా చేయాలని గౌరవ సభ్యులు చెప్పిన విషయంతో నేను ఏకీభవిస్తున్నాను. ఈ మధ్య రెఫరల్స్ ఎక్కువగా జరుగుతున్నాయని చాలా మంది చెబుతున్నారు. దయ చేసి ఆ విధంగా రెఫరెల్స్ చేయకుండా స్థానికంగానే స్పెషల్ డాక్టర్స్‌ని ఉపయోగించుకొంటూ మన దగ్గరనే మెజారిటి మెడికల్ అవసరాలను క్లియర్ చేయాల్సిన అవసరం ఉన్నదని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కంటిన్యూడ్ సేఫ్టీ ఇన్ఫోమేషన్, కంటిన్యూడ్ ఎడ్యుకేషన్‌లో వివిధ స్థాయిల్లో ఉన్న అధికారులకు, కార్మికులకు అవకాశం ఇవ్వాలి. కొత్తగూడెంలోని మైనింగ్ కాలేజీని విశ్వవిద్యాలయంగా చేయాలని టిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలో కూడా రాసుకున్న విషయాన్ని అమలు పరచడానికి సింగరేణి సంస్థ ముందుకు

రావాలి. సింగరేణి లోని సెక్యూరిటి ఫోర్స్‌లో మహిళలు పని చేస్తున్నారు. ఇన్‌స్పెక్టర్ స్థాయిల్లో కూడా మహిళలను తీసుకోవాలని చాలా కాలంగా వారు కోరుతున్న విషయాన్ని పరిశీలించాలని మనవి చేస్తున్నాను. నాగపూర్‌లోని కోల్ ఇండియాలో సేఫ్టీ, టెస్టింగ్ విషయంలో సపరేట్ గ్రూప్‌ను ఏర్పాటు చేసి రిసెర్చ్ చేస్తున్న విధంగా మనం కూడా తగు చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాను. కొత్త గూడెంలో మైనింగ్ మ్యూజియం ఏర్పాటు చేయాలని సింగరేణి యాజమాన్యంతో మాట్లాడుతున్నాము.

భారతదేశంలోనే 127 సంవత్సరాల చరిత్ర కలిగిన సంస్థ సింగరేణి. భారతదేశంలో ఎక్కడా లేనటువంటి విధంగా కొత్త గూడెంలో సింగరేణి ఆధ్వర్యంలో మైనింగ్ టూరిజంను ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నాను. కొత్తగూడెంలోని సెంట్రల్ వర్క్ షాప్ అతిపెద్దది, అత్యంత కేపబిలిటీ, ఎక్విప్‌మెంట్ ఉన్నది. ఈ వర్క్‌షాప్‌లను ఉపయోగించుకుంటూ, కొత్త గూడెంలో యాన్సిలరీ యూనిట్‌లను పెట్టడానికి ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉన్నది. సింగరేణిలో పారామెడికల్ స్టాఫ్ క్రిటికల్ రోల్ ప్లే చేస్తున్నారు. ఎమర్జెన్సీ సర్వీసులందిస్తున్న వీరి కాంట్రాక్టు అగ్రిమెంట్‌ను రివ్యూ చేయాల్సిన అవసరం ఉన్నది మరియు వీరికి తగిన స్థాయిలో జీతాలను పెంచుతారని ఆశిస్తున్నాను. కొత్తగూడెం ప్రాంతం నుంచి సింగరేణి మొదలౌతుంది. సింగరేణి ప్రాంతంలో చాలా పాత బడిన కాలేజీలు ఉన్నాయి. సింగరేణి ప్రాఫిట్స్ నుంచి డబ్బులు కేటాయించి రుద్రంపురం ఏరియా, రామ వరం ఏరియాల్లోని పాత కాలేజీల్లో, ఇళ్లల్లో ప్రతి సంవత్సరం కొన్ని చొప్పున కొత్తగా నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉన్నది. డ్రైనేజీ, హౌసింగ్, సేఫ్టీ సరిగా లేదు. ముఖ్యమంత్రి గారు రిప్లైలో ఈ అంశాలపై సమాధానం ఇస్తారని ఆశిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ జలగం వెంకట్రావు : లాంగ్‌వాల్ టెక్నాలజీ గురించి పరిశోధన చేస్తూ, చైనా ముందుకు పోయిన విధంగా మనం కూడా ఏమి చేయవచ్చనే విషయాన్ని పరిశీలించాల్సి ఉంది. లాంగ్ వాల్ టెక్నాలజీ ఒకసారి ఉపయోగించిన తరువాత మరొక చోట దానిని ఉపయోగించడానికి 50 నుంచి 90 రోజుల సమయం పడుతుంది. రెండు లాంగ్‌వాల్ సెట్స్‌ను కొనుగోలు చేసినట్లైతే 10 రోజుల్లోనే ఉత్పత్తిని ప్రారంభించవచ్చు. లాంగ్‌వాల్ విషయంలో ఏ చర్యలు తీసుకుంటున్నారనే విషయాన్ని తెలియజేయాలని మనవి. సేఫ్ అండ్ సెక్యూర్ విధానంలో ఉత్పత్తి చేసినట్లైతే ప్రొడక్షన్ పెరుగుతుందని మనవి చేస్తున్నాను. కంపెనీలకు తప్పకుండా లాభాలు రావాల్సిన అవసరం ఉన్నది.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, సింగరేణి కార్మికులకు సంబంధించిన లఘు చర్చపై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదములు. సింగరేణి మన రాష్ట్రంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ. తెలంగాణ ప్రాంతానికి ప్రకృతి ఇచ్చిన వరం. ఈ రోజు పని చేస్తున్న కార్మికులకు ప్రభుత్వం వారసత్వ ఉద్యోగాలిస్తామనడం చాలా మంచి పరిణామం, ఉత్పత్తిలో, లాభాల్లో వాటా ఇవ్వడం కూడా మంచి పరిణామం. రెక్కలు, ముక్కలు చేసుకొని సింగరేణిలో పనిచేస్తున్న 20,000 మంది కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాల్సిన అవసరం ఉంది. వీరికి లాభాల్లో వాటాను ఇచ్చే అంశాన్ని కూడా చూడాల్సి ఉందని కోరుతున్నాను. ఇల్లందు, మణుగూరు, డైర్లీ, కైరిగూడ ఒపెన్ క్యాస్ట్‌లలో భూములు కోల్పోయిన 532 గిరిజనులు ప్రభుత్వానికి, అధికారులకు అనేక సార్లు దరఖాస్తులు పెట్టుకోవడం జరిగింది. ఒపెన్ క్యాస్ట్‌లో భూములు కోల్పోయిన ఆ 532 మందిని తక్షణమే తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

3.50 ম. సింగరేణిలో లేబర్‌గా పని చేస్తున్న వాళ్లను కూడా ఉద్యోగాల్లో తీసుకోవాల్సిన అవసరం ఉంది. బొగ్గు ఉత్పత్తిలో లాభాలు వస్తున్నాయి. సింగరేణికి ఇల్లందు పారిశ్రామిక కేంద్రం. తెలంగాణ ప్రాంతంలో స్వాతంత్ర్యానికి ముందే నుంచి ఉత్పత్తి కేంద్రంగా ఉన్న గోదావరిఖని వంటి ప్రాంతంలో మూసేయాలనే ఆలోచన సింగరేణి యాజమాన్యాలకు ఉన్నట్టు తెలుస్తుంది. అది ఎట్టి పరిస్థితుల్లో మూసేయవద్దు. ఎస్.సి.లు, ఎస్.టి.లు, బి.సి.లు వేలాది కార్మికులు ఆ సంస్థపై ఆధారపడి జీవిస్తున్నారు. ఇల్లందు నియోజక వర్గంలోని దారపాడులో మొత్తం గిరిజనులు వేసిన పంటను అన్యాయంగా అక్రమంగా ధ్వంసం చేస్తున్నారు. వాళ్లకు పూర్తి నష్టపరిహారం, పూర్తి సహకారం ఇవాల్సి ఉంది. 1982 సంవత్సరంలో గోల్డెన్ షేక్ హ్యాండ్ ద్వారా 20వేల మంది కార్మికులు ఉద్యోగాలు కోల్పోయారు. వారికి ఉద్యోగావకాశాలు కల్పించాల్సిన అవసరం ఉంది. కరీంనగర్‌లో సింగారం అనే దళిత గ్రామం ఒకటి ఉంది. ఆ గ్రామంలోని దళితులు భూములు కోల్పోయారు. వారికి కూడా ఉద్యోగ అవకాశం కల్పించి ప్రభుత్వం సహాయం చేయాల్సిన అవసరం ఉంది. హైదరాబాదు నగరంలో ఘట్‌కేసర్ ప్రాంతంలో దినాన్ వెంచర్లు వేసే ప్రైవేటు వ్యక్తులకు 18 వందల మంది రూ.10కోట్ల రూపాయలు ఇచ్చి మోసపోయారు. వారికి ఏ రూపంలో ఏ విధంగా న్యాయం చేయాలన్నది ఆలోచించాలని కోరుతున్నాను. సింగరేణిలో ట్రైబల్ రిజర్వేషన్లు అమలు జరపాలి. ఎస్.టిలకు బ్యాక్‌లాగ్ పోస్టులు లేవు. వారికి 10 శాతం రిజర్వేషన్లు అమలు జరిపి గిరిజనులకు మొదటి ప్రియారిటి ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. దివాకర్ రావు (మంచిర్యాల): అధ్యక్షా, తెలంగాణ ప్రాంతంలో మనం ఉండడమే మన అదృష్టంగా భావించాలి. దానికి

కారణం బొగ్గు నిల్వలు మన ప్రాంతంలో ఉండడం. బొగ్గు ఉత్పత్తి ద్వారా యావత్ దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి వెలుగునిస్తున్న సింగరేణి గురించి మాట్లాడుకుంటున్నాము. సింగరేణి సంస్థకు దాదాపు 127 సంవత్సరాల చరిత్ర ఉంది. కేసీఆర్ గారి పిలుపుతో ఆనాడు సింగరేణి కార్మికులు తెలంగాణ ప్రాంతంలో ప్రధాన పాత్ర వహించి సకల జనుల సమ్మె చేసినందుకు గాను డిల్లీ పీఠం నుండి కూడా వారికి పిలుపు వచ్చింది. మీరు సమ్మె చేస్తే మూడు రోజుల జీతం కట్ చేస్తాము లేకపోతే ఒక్క రోజు పని చేస్తామంటే మూడు రోజుల జీతాలిస్తామని, సమ్మె చేస్తున్న సందర్భంలో సమైఖ్య పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పింది. మీకు రక్షణను ఇస్తామని పోలీసు వ్యవస్థను వాడుకుని ఒక కార్మికుడు పనికి వస్తే అతడి ఇంటి ముందు జీపు పెట్టి, పనిలోకి రమ్మంటే ఆనాడు సింగరేణి కార్మికులు ఎవరూ పని చేయకుండా మా తెలంగాణ మాకు రావాలి, మా బతుకులు బాగుపడాలి అనే ఉద్దేశంతో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కార్మికులను, తెలంగాణకు ఊపిరి పోసిన కార్మికులకు ఏ విధంగా ఆడ్డుకోవాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి గారు మొదట తెలంగాణ ఇంక్రిమెంట్ ఇచ్చారు. మా తెలంగాణ మాకు వచ్చింది ఇంక మేము కష్టపడాలి, లాభాలు తేవాలనే దృఢ సంకల్పంతో ముందుకు పోతే గతంలో ఎన్నడూ ఇవ్వని విధంగా ఒకేసారి 21 నుండి 23 . . . .

(ఆనాడు ఎక్కడ ఉన్నావని సభ్యులు సంపత్ కుమార్ అన్నారు.)

ఆనాడు ఎక్కడ ఉన్నా ఈనాడు ఎక్కడ ఉన్నా, తెలంగాణ ఉద్యమంలో 14 సంవత్సరాల కాలంలో నేను రోజు 5 శిబిరాలకు పోయి మద్దతు పలికాను తప్ప మరొక ఆలోచన లేదు. నేను ఎక్కడ ఉన్నా సీనియర్ కార్యకర్తగా ఆనాడు 40 సంవత్సరాలు కాంగ్రెస్‌లో ఉన్నా, ఈనాడు టిఆర్ఎస్‌లో ఉన్నా నేనెప్పుడూ వివాదాలకు పోలేదు. నన్ను ఎవరూ ఒక మాట అనే అవకాశం రాలేదు. ఆనాటి పాలకులు ఉన్నప్పుడు సింగరేణి సంస్థలోని కార్మికులు మెడికల్ అన్‌ఫిట్ అయిన వారు, చనిపోయిన వారి కుటుంబాలు 3వేల మంది ఉన్నారు. వారి పిల్లలను ఉద్యోగాల్లో నియమించాలన్నప్పుడు ఆ పిల్లల వయస్సు 30 నుండి 35 సంవత్సరాలు ఉన్నాయి. నెలకు 25 మంది చొప్పున సంవత్సరానికి 300 మంది చొప్పున అంటే 3100 మంది ఉద్యోగాలు రావాలంటే దాదాపు 10 సంవత్సరాలు పడుతుంది. ఈ విధంగా 30 సంవత్సరాల వయస్సు గల వారికి 40 సంవత్సరాలకు ఉద్యోగం వస్తే మరొక 10 సంవత్సరాలకు రిటైర్ అవుతారు. అంటే తెలంగాణ ప్రాంతం మీద వివక్షతో తెలంగాణలోని సింగరేణి ఏమైనా ఫరవాలేదు అనే ఉద్దేశంతో ఆంధ్ర ప్రాంతానికే ప్రాధాన్యతను ఇచ్చారు ఆ నాటి పాలకులు. సింగరేణి సంస్థ అధ్యక్షురాలు గౌరవ ఎంపి కవితమ్మగారు మరియు సింగరేణికి సంబంధించిన శాసన సభ్యులమందరం దాదాపు 31 మంది ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకుపోతే అప్పటికప్పుడే ముఖ్యమంత్రి గారు ఈ దుస్థితి ఏమిటని, ఈ విధంగా ఉద్యోగాలు ఇస్తే పది సంవత్సరాలు పడుతుంది, వచ్చే సంవత్సరం మరో 300 మంది ఉద్యోగాలకు తయారుగా ఉంటే మరొక 10 సంవత్సరాలు పడుతుందని అధికారులను పిలిపించి ఒకే సంవత్సరంలో వారందరికీ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి చంద్ర శేఖర్ రావు గారిదని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

**4.00 సా.** గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గారు ఉన్నప్పుడు, మేము శాసనసభ్యులుగా ఉన్నప్పుడు, 2003వ సంవత్సరంలో గోదావరిఖని ప్రాంతంలో మైన్‌లో పని చేస్తున్న వారు 17మంది చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా క్రింద పది లక్షల రూపాయలు ఇవ్వమని అడిగాము, కాని వారు ఇచ్చిన పాపాన పోలేదు. ఆ పాలకులకి ఈ తెలంగాణ రాష్ట్రంపై కాని, సింగరేణి సంస్థపై కాని ప్రేమ లేనందున ఐదు లక్షల రూపాయలకే పరిమితమయ్యారని తెలియజేస్తున్నాను. ఈనాడు తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత అన్ని విషయాలపై ముఖ్య మంత్రి గారు దృష్టి సారించి ఆలోచించాలని తెలియజేస్తున్నాను. వారసత్వ ఉద్యోగాలను తీసివేసినప్పుడు ఏ పార్టీ కూడా ఈ విషయమై ఆలోచించలేదు. జాతీయ సంఘాలు, అనుబంధ పార్టీలు తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ గారు ముఖ్య మంత్రయ్యారు, వారసత్వ ఉద్యోగాలు ఇవ్వలేదని అన్నారు. కాని ఈనాడు డిపెండెంట్ ఉద్యోగాలు ఇవ్వాలని ముఖ్య మంత్రి గారు ప్రకటించినందుకు సంస్థలోని వారందరూ సంబురాలు చేసుకున్నారు. వారసత్వ ఉద్యోగాలను ప్రకటించినందుకు నైతిక బాధ్యతతో ప్రభుత్వాన్ని ఎవరైనా అభినందించారా, అభినందించలేదు. కేవలం ప్రతిపక్షాలు ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారు, తప్ప ఎవరూ ఈ విధంగా చేయలేదు.

బొగ్గు ఉత్పత్తులను గమనిస్తే, బొగ్గు ఉత్పత్తి 2011-12సంవత్సరంలో 52.21 మెట్రిక్ టన్నులైతే, వృద్ధి రేటు రెండు. 2012-13లో 53.14 మెట్రిక్ టన్నులైతే, వృద్ధి రేటు రెండు. 2013-14లో 50.47 మెట్రిక్ టన్నులైతే, వృద్ధి రేటు -5. 2014-15లో మెట్రిక్ టన్నులైతే 52.53 వృద్ధి రేటు నాలుగు. 2015-16లో 60.38 మెట్రిక్ టన్నులైతే, వృద్ధి రేటు15 అయ్యిందంటే కార్మికుల ఆలోచన ఏ విధంగా ఉన్నదో ఆలోచించాలని, అదే విధంగా బొగ్గు ఎక్కువగా ఉత్పత్తి చేస్తే పిల్లల భవిష్యత్తు బాగుపడుతుందన్న ఆలోచనతో కార్మికులు కష్టపడ్డారని తెలియజేస్తున్నాను. కనుక సింగరేణి కార్మికులను అన్ని విధాల ఆదుకోవాలని, ముఖ్య మంత్రిగారు చేస్తున్నటువంటి ప్రయత్నాలకి ప్రతిపక్షాలు కనీసం మర్యాదకైనా అభినందించని విషయాన్ని గుర్తు

చేయాల్సిన బాధ్యత మాపై ఉంది. సింగరేణి కార్మికులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని గుహలోకి, బావిలోకి వెళ్లే ముందు పోచమ్మ, మైసమ్మ తల్లి దేవతలను సుఖంగా లోపలికి వెళ్లి, బయటికి రావాలని మొక్కుకునే సందర్భం ఉంటుంది. కనుక వీరి క్షేమం కోసం మొదటి శాసన సభలో, ఐ.టి.ని వీరికి మినహాయింపు చేయాలని తీర్మానం చేసి భారత ప్రభుత్వానికి పంపడం జరిగింది. కానీ ఈ విషయంపై భారత ప్రభుత్వం నుంచి ఎటువంటి సమాధానం రాలేదు. కనుక ఈ విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ కనపరచాలని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తూ, ఈ అవకాశం కల్పించినందుకు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

جناب جعفر حسین (Janab Jaffar Hussain): محترم اسپیکر صاحب! آج کا جو short discussion ہے وہ سنگرینی کالریز کے اوپر ہے جس کے اندر Path of Progress-Employees Welfare کا ذکر ہے۔ یہ بڑی خوشی کی بات ہے، میں نے دیکھا ہے کہ اس سنگرینی کالریز کے اوپر ہر پارٹی کا آدمی بہت زیادہ دلچسپی رکھتا ہے کیونکہ یہ black gold ہے۔ Black gold جب تلنگانہ کے اندر موجود رہتا ہے تو ہر آدمی کی خواہش ہوتی ہے کہ ایک طرف تلنگانہ کو بنگارو تلنگانہ بول رہے ہیں مگر بنگارو کا معنی سونا ہوسکتا ہے اور کوئلہ کا بھی ہوسکتا ہے۔ یہ بڑی خوشی کی بات ہے۔ میں ابھی دیکھ رہا تھا تو یہ coal mines ہیں یہ تقریباً 130 سال پہلے وہاں پر mines detect ہونے کے بعد سے کام شروع ہوا ہے جس کے اندر Nizam of Hyderabad بھی 49% کا shares رکھتے تھے۔ تو اس کا مطلب یہ ہے کہ یہ ایک بہت بڑا asset ہے۔ یہاں پر سنگرینی کے اندر ایک township بنی ہوئی ہے جس میں تقریباً 130 سال پہلے جو لوگ آکر وہاں پر بس گئے۔ بسنے کے بعد ان کی زندگی وہیں پر رہ گئی تو میں آپ کے ذریعہ کہنا چاہتا ہوں کہ جینا یہاں مرنا یہاں، اس کے بعد جانا کہاں؟ یہ حالت وہاں کے لوگوں کی ہے۔ جس میں آپ کا بھی علاقہ آتا ہے اسپیکر صاحب۔ تو میں آپ کے ذریعہ یہ سوال کرنا چاہتا ہوں کہ جب کوئی انسان اپنے پورے خاندان کے ساتھ great grandfather کے زمانے سے وہاں موجود رہتا ہے، اور تلنگانہ کی ہر چیز میں حصہ لیتا ہے تو ایسی حالت میں ہم ان کو کیا سہولت دے رہے ہیں، اس بارے میں سب سے پہلے سوچنا چاہئے۔ میرے حساب سے اگر دیکھیں تو وہ ان کے لئے پورا ایک island بن چکا ہے۔ وہ اس کے آگے نہیں جا سکتے۔ تو وہاں کے ملازمین کے بچوں کے لئے بہترین تعلیم ہونی چاہئے۔ اتنی اچھی تعلیم ہونی چاہئے کہ اگر وہ آگے کھولیں تو وہ ملک کے باہر نکلیں۔ ان کو نوکری کی عادت ہوگی ہے تو ان کے لئے بہترین تعلیم اور اچھے تعلیمی ادارے ہونے چاہئیں۔ وہاں پر دواخانے اچھے ہونے چاہئیں۔ دواخانوں کے علاوہ اگر وہاں کا کوئی بچہ medicine پڑھنا چاہتا ہے تو ایک Medical College بھی کھولنا چاہئے۔ اسی لئے کھولنا چاہئے کہ اگر وہ باہر جانے کے عادی نہیں ہیں، وہ لوگ جب اسی جگہ رہنے کے عادی ہیں تو ان کے لئے تمام سہولتیں فراہم کرنا ہماری ذمہ داری ہے۔ بے شک ہماری اسی لئے ذمہ داری ہے کہ ان کی زندگی وہیں پر محدود ہو کر رہ گئی ہے۔ سی ایم صاحب نے جو Statement دیا تھا، ابھی جو ہو رہا تھا کہ تلنگانہ کے قیام کے بعد 2015-16 میں 1,066 crores کا profit بتائے ہیں۔ پہلے تو بہت کم آتا تھا۔ اس میں دیوالی بونس بھی دیا گیا ہے۔ ایک لاکھ سے بڑھا کر سوا لاکھ روپے دیا گیا ہے۔ خوشی کی بات ہے۔ تو کیا یہ category wise دیا گیا ہے یا سب کو uniform دیا گیا ہے؟ یہ واضح کیا جانا چاہئے صاحب۔ کیونکہ بونس کے بارے میں میں سمجھتا ہوں کہ کوئی انسان ایسا کام کرتا ہے اس میں category نہیں ہونا چاہئے کیونکہ underground جب dig کرکے وہ جب کوئلہ کی کھدائی کرتا ہے تو اپنی زندگی داؤ پر لگاتا ہے۔ صبح جب گھر سے نکلتا ہے تو اپنے بیوی بچوں سے مل کر نکلتا ہے اور کہتا ہے کہ اگر میں شام کو گھر آجاؤں تو تم میرے لئے خوشی منانا اس لئے کہ میں mine کے اندر جا رہا ہوں میری زندگی کا بھروسہ نہیں ہے۔ تو میں یہ پوچھنا چاہتا ہوں کہ اگر ایسے ملازمین کسی حادثہ میں مر جاتے ہیں تو ایسی صورت میں حکومت ان کے خاندان کو کیا سہولت فراہم کر رہی ہے؟ یہ بھی ضرور بتانا چاہئے، کیونکہ آج ان کو جو compensation دیا جاتا ہے، اس کے بعد ان کے کسی فرد خاندان کو کوئی ملازمت نہیں ملتی کہ اگر کسی باپ کے چار بیٹے ہیں، آپ ایک کو ملازمت دے دیں گے تو باقی تین بچے بے روزگار ہو جائیں گے۔ وہ اس کے آگے نہیں جا سکتے۔ ان کے بارے میں بھی سوچنا چاہئے۔ اور جب Telangana agitation چل رہا تھا تو وہاں کے کافی لوگوں نے اس میں حصہ لیا۔ ان لوگوں نے بھی اپنی زندگی سے کھیلا۔ ان لوگوں نے بھی اپنی نوکری سے کھیلا۔ ان کے بارے میں بھی سوچنا چاہئے۔ ایک اور اہم بات یہ ہے کہ چونکہ سنگرینی کے اندر یہ بتایا گیا ہے کہ 16,000 crore کا turnover ہوا ہے جس میں 5,300 crores dues ہیں۔ اس کے اندر تلنگانہ جینکو کا جو share ہے، وہ 2,572 crores ہے، اور اے پی جینکو کا جو share ہے، وہ 1775 crores ہے۔ اگر اتنا زیادہ due رہے گا تو وہ کیسے survive ہوں گے؟ آپ وہ بھی چیز سوچئے صاحب۔ تو میرا آپ کے ذریعہ حکومت سے یہ مطالبہ ہے کہ آپ جس طریقہ سے دوسروں کو دیکھ رہے ہیں، ان لوگوں کو ان سے بہتر دیکھئے کیونکہ یہ لوگ اپنی زندگی پر کھیل کر کام کر رہے ہیں، اور ان کے بچوں کو اچھے سے اچھے facilities دیجئے، تعلیم دیجئے، وہاں پر Super Speciality Hospitals کھولئے اور ایک میڈیکل کالج ضرور کھولئے۔ یہ ہر بچہ کی خواہش ہوتی ہے۔ اس کو بھی قائم کرنا چاہئے۔ آپ نے مجھے یہ موقع دیا، اس کے لئے میں آپ کا شکریہ ادا کرتا ہوں۔

**4.10 సా.** శ్రీ డి.చిన్నయ్య: సింగరేణికి సంబంధించి లఘు చర్చలో పాల్గొనే అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. బొగ్గు గనిలో పనిచేసే కార్మికుడు దేశ సరిహద్దుల్లో కాపలా కాసే వీర జవానుతో సమానమని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు కేసీఆర్‌గారు ఉద్యమ కాలంలో చెప్పేవారు. ఇది అక్షర సత్యం. కటిక చీకటి ఆవరించిన భూగర్భంలో అడుగడుగునా అపాయాలు వెంటాడుతూనే ఉంటాయి. ఎప్పుడు ఏ ముప్పు ముంచుకొస్తుందో, ఎప్పుడు కూలిపోతుందో, ఎప్పుడు ప్రాణాలు పోతాయో ఎవరికి తెలియదు. అయినా భయపడకుండా తన ప్రాణాలను పణంగా పెట్టి జాతి ప్రగతి కోసం మడుపతిప్పకుండా చీకట్లను చీల్చి బొగ్గు పొరలను తొలచి మసిబారిన విషగాలులను పీలుస్తూ జీవచ్ఛవంలా మారుతున్న కార్మికుల కర్తవ్యం విస్మరించలేనిది. ఈ విధంగా జగతికి వెలుగులు ఇవ్వడమే ప్రధానమని భావించి నల్లబంగారం సిరులుపండిస్తున్న బొగ్గుగని కార్మికుడు ముమ్మాటికి దేశభక్తుడే. బొగ్గుగని కార్మికులకు ఏమి ఇచ్చినా వారి రుణం తీర్చుకోలేము. అలాంటి దేశభక్తులైన వేలాది మంది తెలంగాణ బిడ్డలు పనిచేస్తున్న సింగరేణి కాలరీస్ తెలంగాణ తల్లి కొంగుబంగారం. అలాంటి సింగరేణి స్వరాష్ట్రంలో మరింత శోభ తెచ్చి తెలంగాణ మణిహారంగా మార్చడానికి కార్మికవర్గం చేస్తున్న శ్రమకు మన ప్రభుత్వం కొండంత అండగా నిలబడడం అభినందనీయము.

గౌరవ ముఖ్యమంత్రిశ్రీ కేసీఆర్ గారు ప్రత్యేక దృష్టిపెట్టి సింగరేణి కాలరీస్‌ను బొగ్గు ఉత్పత్తిలో అగ్రగామిగా నిలిపేందుకు నిరంతరం ఆలోచించి దాని బాగు కోసం ఎన్నో చర్యలు తీసుకుంటున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయాలు సమర్థవంతంగా అమలు జరుగుతున్న ఫలితంగా 2015-2016 ఆర్థిక సంవత్సరంలో రికార్డు

స్థాయిలో బొగ్గు ఉత్పత్తులు జరిగి గరిష్ట లాభాలు గడించింది. ఇందులో భాగంగానే బంగారు తెలంగాణకు వెలుగుబాటలు పరుస్తున్న సింగరేణి కార్మికుల సంస్థలో ఇంతకు ముందు మనం మాట్లాడుకున్నట్లు 23శాతం వాటా ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రిగారు నిర్ణయించారు. దసర రోజున ఒక్కొక్క కార్మికుడుకి సుమరుగా రూ.43వేలు ఇచ్చి వారి కుటుంబాలలో ఆనందాన్ని నింపారు. అలాగే దీపావళి బోనస్ క్రింద రూ.54వేలు, చొప్పున మొత్తం సుమారు రూ.97లక్షల వరకు ఆ కార్మికులకు ఇవ్వడం జరిగింది. ఈ విధంగా కార్మికుల కళ్లల్లో మనం సంతోషాన్ని చూశాము. అంతేకాదు వేలాది మంది సింగరేణి కార్మికుల కుటుంబాలల్లో వెలుగులు నిండాయి. దేశం కోసం సరిహద్దుల్లో పోరాడే సైనికులు, పాతాళాన్ని చీల్చుకుంటూ జాతి నిర్మాణం కోసం సంపదను సృష్టిస్తున్న గడికార్మికుడు ఇద్దరు సమానమేనని గౌరవ ముఖ్యమంత్రిగారి నమ్మకము. అందుకే తమ ప్రాణాలను పణంగా పెట్టి ఏళ్లతరబడి బొగ్గు ఉత్పత్తుల కోసం కష్టపడే కార్మికుల సేవలకు గుర్తింపుగా తెలంగాణ ప్రభుత్వం వారికి డిపెండెంట్ ఉద్యోగాల సదుపాయాన్ని కల్పించింది.

2002 సంవత్సరంలో అప్పుడు అధికారంలో ఉన్నటు వంటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఈ డిపెండెంట్ ఉద్యోగాలను పూర్తిగా రద్దు చేయాలని అగ్రిమెంట్లు చేసుకున్నారు. మన ముఖ్యమంత్రిగారు మనకు తెలంగాణ రాష్ట్రం వస్తే మళ్లీ డిపెండెంట్ ఉద్యోగాలు ఇస్తామని ఆ రోజు ఏదైతే మాట ఇచ్చారో ఆ మాటకు నిలబడి ఈ రోజు డిపెండెంట్ ఉద్యోగాలను ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర కార్మిక కుటుంబాలందరూ కూడా ముఖ్యమంత్రిగారికి రుణపడి ఉన్నారు. అందుకు ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను.

1985 సంవత్సరంలో అప్పుడున్న ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్‌గారు రన్నింగ్ పేరు మీద కొంత రిక్రూట్‌మెంట్ చేశారు. అప్పటి నుంచి ఇప్పటివరకు కూడా రిక్రూట్‌మెంట్లు లేవు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మైనింగ్, ఫిట్టర్స్, ఎలక్ట్రీషియన్స్, మైనింగ్ డిప్లమా వాళ్లను సుమారు 6వేల మందిని రిక్రూట్ చేసుకోవడం ఎంతో గర్వనీయమని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. గనిలో చనిపోయిన వారికి అప్పుడు ఏ విధంగా ఎక్స్‌గ్రేషియాను ఇచ్చారో, అంతకు నాలుగంతలుగా రూ.25లక్షలు కార్మికుడు చనిపోయిన రోజే ఇస్తున్నారు. బెల్లం పల్లి నియోజకవర్గంలో శాంతి అనే మైన్‌లో మూడు నాలుగు నెలలు క్రింద ముగ్గురు కార్మికులు చనిపోవడం జరిగింది. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సింగరేణిలో ఉన్నటువంటి డైరెక్టర్ స్థాయి అధికారులు మూడు రోజులు ఆ బావిలో ఉండి ఆ శవాలను వెలికి తీయడం జరిగింది. ఆ కుటుంబాలకు రూ.25లక్షల చెక్‌తోపాటు వారి పిల్లలకు ఉద్యోగాల లెటర్‌లను కూడా వాళ్ల శవాల దగ్గరే ఇవ్వడం జరిగింది. గత ప్రభుత్వంలో ఎన్నడూ ఇలాంటి సంఘటనలు జరగలేదు.

ప్రజాప్రతినిధులుగా మేము, మా ప్రియతమ నాయకులు పెద్దపల్లి పార్లమెంట్ ఎంపి సుమన్‌గారు, విప్‌గారు, ఆ ప్రాంతంలో ఉన్నటువంటి ఎంఎల్‌ఏలందరము కలిసి మా స్వంత డబ్బులతో నాలుగు లక్షల యాభైవేల రూపాయలు ఒక్కొక్క కుటుంబానికి లక్షాయాభైవేలు కూడా మా వంతు సహకారంగా వాళ్లకు ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రిగారికి నేను కోరేదేమనగా, బెల్లంపల్లి పట్టణంలో గతంలో 9బొగ్గు బావులు ఉండేవి. ఇప్పుడు శాంతి గని అని ఒకటే బావి ఉన్నది. ఆ ప్రాంతంలో ఉన్నటువంటి మొత్తం భూమి ప్రభుత్వానిదే అని అధికారులు అక్కడున్నటువంటి ఇళ్లను కూలగొడుతున్నారు. నేను పట్టాలు కావాలని ప్రభుత్వాన్ని అడుగుతుంటే అక్కడ ఇళ్లను కూలగొడుతున్నారు. వెంటనే ఇక్కడున్న సిఎండిగారు అక్కడున్నటువంటి అధికారులకు ఆదేశాలు ఇచ్చి ఆ ఇళ్లను కూలగొట్టకుండా ఆపాలని కోరుతున్నాను. అక్కడ టౌన్‌లో ఉన్న భూమిని ప్రభుత్వానికి అప్పగించినట్లయితే ప్రభుత్వం ఇళ్లు కట్టుకున్న వాళ్లకి పట్టాలు ఇస్తుంది. కాబట్టి ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు సత్వరమే చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

**4.20 సా.** శ్రీ కొప్పుల ఈశ్వర్ (ధర్మపురి): సింగరేణికి సంబంధించిన చర్చలో పాల్గొనడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. సింగరేణికి సంబంధించిన చరిత్రను మీరిచ్చిన సమయంలో పూర్తి చేస్తానని తెలియజేస్తున్నాను. 19వ దశకంలో భద్రాచలంలో ఉన్న శ్రీరాముణ్ణి దర్శించుకోవడానికి కొంత మంది భక్తులు వెళుతూ మార్గ మధ్యలో వారు వంట చేసుకోవడానికి కొన్ని రాళ్లను సేకరించి ఆ రాళ్లను ఒకదానితో ఒకటి రుద్దుతుంటే ఆ రాపిడి వల్ల మంట వచ్చిన విషయాన్ని గమనించి ఆశ్చర్యపోయి బ్రిటిష్ అధికారులకు తెలియజేయగా వారు వెంటనే ఇక్కడేదో ఉందని జియోలాజికల్ సర్వే జరిపిస్తే ఈ గోదావరి బెల్ట్‌లో అనేకమైన బొగ్గు నిక్షేపాలున్నాయని తేలిన తర్వాత ఈ బొగ్గును వెలికి తీసే ప్రయత్నం మొదలైంది. 1871వ సంవత్సరంలో ఈ సర్వే జరిగితే 1886లో మొదటిసారిగా హైదరాబాద్ "దక్కన్" కంపెనీ ఏర్పాటై 1889లో ఈస్ట్ మొదటిసారిగా ఖమ్మం జిల్లా సింగరేణి గ్రామంలో ఈ కార్యక్రమాలు ప్రారంభమై 1920లో ది సింగరేణి కాలరీస్ కంపెనీ అనే పేరుతో ఏర్పడి తెలంగాణ రాష్ట్రానికే తలమానికమైంది. అటువంటి సింగరేణి ఈ రోజు తెలంగాణ ప్రాంతంలో అనేక కుటుంబాలను తల్లిలా అక్కున చేర్చుకుంది.

గ్రామీణ ప్రాంతాల్లో అనేక మంది పేద కుటుంబాల నుంచి వచ్చిన ఎస్.సి, ఎస్.టి, బి.సి.లు, పెద్ద కులాల్లో ఉన్న పేదవాళ్లకు కూడా ఒక ఆదరణను ఇచ్చిన కంపెనీ ఈ సింగరేణి కాలరీస్ కంపెనీ. ఆ కంపెనీలో నేను కూడా ఒక 26 సంవత్సరాలు పని చేసి, అక్కడ నుంచి శాసన సభ్యుడిగా ఎన్నికయ్యాను. అందులో జరిగిన చాలా విషయాలతో నాకు సంబంధం ఉంది. అందులో జీవించిన వాడిగా కొన్ని విషయాలను సభ దృష్టికి తీసుకు రావాలనుకుంటున్నాను.

1889వ సంవత్సరంలో సింగరేణి కార్యక్రమాలు ప్రారంభమైతే 1989లో శత వసంతోత్సవాలు జరుపుకున్న సందర్భంలో ఆ రోజు ఒక విధాన పరమైన ప్రకటన చేయడం జరిగింది. అప్పటికే లక్షా పదిహేడు వేల మంది కార్మికులు పని చేస్తున్న కంపెనీలో ఇంకొక్క 50 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే అవకాశం ఉందని, దీనికి చాలా భవిష్యత్తు ఉందని ఆ రోజు ప్రకటించారు. సింగరేణి కాలరీస్ కంపెనీ ద్వారా జరుగుతున్న ఉత్పత్తి ద్వారా దేశంలోనే పది శాతం ఉత్పత్తిని మనం సాధిస్తున్నాము. 3,953 భారీ, మధ్య, చిన్న తరహా పరిశ్రమలకు ప్రధాన ఆదరణ ఇంధనంగా ఈ కంపెనీ పోషిస్తున్న ప్రధాన భూమికను ప్రాధాన్యతను గమనించాలి. దేశానికే వెలుగునిస్తున్న సింగరేణి కంపెనీలో ఎన్నో సంవత్సరాల నుంచి పని చేస్తున్న కార్మికులు వారి వేతనాల కోసం కష్టపడిన మదన పడిన, సందర్భాలను చూసి, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయాలు చూస్తే గతంలో అక్కడ పని చేసిన కార్మికుడిగా చాలా సంతోషంగా ఉంది. ఆనాడు ఒక కార్మికుడు ప్రమాద వశాత్తు మైన్‌లో చనిపోతే ఆ కార్మిక కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని కార్మికులంతా అదే మైన్ మీద నిలబడి "మేము విధులకు హాజరు కాము మాకు న్యాయం చేయండని" ప్రాధేయ పడ్డా పట్టించుకునే పరిస్థితుల్లో ఎవరూ లేరు. సహజ మరణం పొందిన కార్మికుడికి ఏ రకమైన ఎక్స్‌గ్రేషియా ఇవ్వరాదని ఆ కుటుంబ సభ్యులు తెల్లబోయే విధంగా కార్మికులు, ఎంత ఒత్తిడి చేసినా యూనియన్లు చేతులు దులుపుకున్న ప్రభుత్వాన్ని యాజమాన్యాన్ని చూశాము.

2003లో 17 మంది కార్మికులు 7 ఎల్.ఇ.పి. మైన్‌లో నీళ్లల్లో మునిగి చనిపోతే ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు గారు అక్కడకు రావడం జరిగింది. ఆ రోజు మేము టి.ఆర్.ఎస్. ఉద్యమ కారులుగా కొనసాగుతున్నాము. మేము ఆయన కారుకు అడ్డం పడి ఒక్కొక్కరికి రూ.6 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రాధేయ పడ్డా పట్టించుకోకుండా పోలీసులతో లాఠీ ఛార్జ్ చేయించారు. ఆ రోజు ఎవరో ఒక రాయి వేస్తే దాన్ని ఆధారం చేసుకొని వందల మంది మీద కేసులు పెట్టి జైళ్లలో ఉంచారు. అప్పుడు నేను స్వయంగా వరంగల్ జైల్లో 5 రోజులున్న వాణ్ణి కాబట్టి ఈ విషయాన్ని చెబుతున్నాను. ఈ సంఘటన జరిగిన వెంటనే ఆనాటి ఉద్యమ నాయకుడు ఈ రోజు మన గౌరవ ముఖ్యమంత్రి కె.సి.ఆర్. గారికి ఫోన్లో జరిగిన విషయం చెప్పి సార్ మీరు ఒక్కసారి ఇక్కడకు వచ్చి పోతే ఈ కార్మికులకు న్యాయం జరుగుతుంది, మీరు తప్పకుండా రావాలని ఒక ఫోన్ చేయగానే వారు వెంటనే స్పందించి ఆ మైన్‌ను విజిట్ చేసిన తరువాత ప్రభుత్వం తప్పనిసరిగా రూ.6 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా సభకు గుర్తు చేస్తున్నాను. ఈ రోజు గనిలో ప్రమాదం జరిగి చనిపోతే ఆ కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది. అదే విధంగా సహజ మరణం పొందిన వారిని ఆరోజు పట్టించుకున్న వారు లేరు. కానీ ఈరోజు సహజ మరణం చెందిన వారికి రూ.15 లక్షల ఎక్‌గ్రేషియా ఇవ్వడం కూడా చాలా సంతోషంగా ఉంది.

డిపెండెంట్ కార్మికులకు సంబంధించి ఆ రోజున్న ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు గారి హయాంలో డిపెండెంట్ ఎంప్లాయ్‌మెంట్‌ను తీసి వేయడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన కార్మికులకు ఈ డిపెండెంట్ ఎంప్లాయ్‌మెంట్ ఒక ఊరట. నేను దిగిపోతే నా కొడుక్కి ఉద్యోగం వస్తుందని లేదా అనారోగ్యంతో విధులు నిర్వహించలేకపోయినా ఆ ఉద్యోగాన్ని నా వారికి ఇస్తే ఒక ఆదరువుగా ఉంటుందన్న ఒక ఆశతో ఉన్న కార్మికులు డిపెండెంట్ ఎంప్లాయిమెంటును తీసెయ్యవద్దని ఎంత వ్యతిరేకించినా బలవంతంగా తొలగించడం జరిగింది. దాదాపు 20 సంవత్సరాల నుంచి కంపెనీలో ఎలాంటి నియామకాలు లేవు. ఒకప్పుడు లక్షా పదిహేడు వేల మంది కార్మికులు పని చేస్తున్న కంపెనీ ఈరోజు 56వేల 866 మంది కార్మికులకు వచ్చిందంటే రిక్రూట్‌మెంట్స్ లేకపోవడం, సమైక్య పాలనలో సింగరేణి కంపెనీని పూర్తిగా నిర్లక్ష్యం చేయడమే కాకుండా దీని అభివృద్ధి కోసం ఎలాంటి ప్రయత్నం జరగలేదు. ఆ రోజు ఈ బొగ్గు ఆధారితంగా అనేక పరిశ్రమలు రావాల్సి ఉంది. ఈ ఆధారిత పరిశ్రమలు గనుక వచ్చినట్లైతే చాలా మందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వచ్చేవి. గతంలో ఆదిలాబాద్, కరీం నగర్, ఖమ్మం, వరంగల్ ఈ నాలుగు జిల్లాల్లో సింగరేణి కాలరీస్ ఉన్నా మైనింగ్‌కు సంబంధించి పెద్ద చదువులు చదువుకోవడానికి ఎలాంటి అవకాశాలు లేకపోయాయి. కొత్తగూడెంలో ఉన్న కళాశాలలో కొద్దిమందికి మాత్రమే అవకాశం ఉండేది.

కార్మికులంతా తెలంగాణ ప్రాంతానికి చెందిన వారైతే అధికారులంతా మొత్తానికి మొత్తం ఆంధ్ర ప్రాంతం నుంచి దిగుమతి అయినవారే ఉన్నారు. ఇన్ని వేల మందికి ఆదరువును ఇచ్చిన సింగరేణి కంపెనీ మీద నిర్లక్ష్యం జరిగింది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత తప్పకుండా ఈ కంపెనీని బాగు చేయాలి, దీని ద్వారా అనేకమైన

ఉద్యోగ అవకాశాలు రావాలి, దీన్ని అన్ని విధాలా ముందుకు తీసుకు వెళ్లాలనే ఉద్దేశంతో మన గౌరవ ముఖ్యమంత్రి గారు చేసిన ప్రయత్నం మూలంగా 2015-16 కు సంబంధించి గణనీయమైన ఉత్పత్తిని సాధించి కార్మికులకు తప్పనిసరిగా మంచి వాటా ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ రోజు 23 శాతం వాటా ఇచ్చిన ఘనత మన గౌరవ ముఖ్యమంత్రి గారికే దక్కింది.

4.30 సా. కార్మికులకు చెందిన వేలాది కుటుంబాలు నిజంగా సంతోషాన్ని వ్యక్తం చేశారు. లాభాలు, బోనస్‌లు అని ఒక్కొక్క కుటుంబానికి లక్షా ఇరవైవేల రూపాయలను ఇచ్చి ప్రభుత్వం ఆర్థికంగా వారికి బాసటగా నిలిచింది. ఈ విషయం గురించి ఒకసారి మననం చేసుకోవాలి. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ప్రపంచంలోనే గుర్తింపు కలిగిన కంపెనీగా ఎదగాలని, ఈ కంపెనీని ఇతర దేశాలలో విస్తరింపచేసి కార్యక్రమాలు కొనసాగించే విధంగా కంపెనీని భవిష్యత్తులో ముందుకు తీసుకెళ్లాలనే ఉద్దేశ్యంతో గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచన మేరకు ఇప్పటికే అధికారులు అనేక రకాలుగా సర్వేలు చేశారు. ఈ కంపెనీ, మున్ముందు కాలంలో మంచి కంపెనీగా, క్రమశిక్షణ కలిగిన కంపెనీగా విలసిల్లుతుందని మనవిచేస్తున్నాను. ఉద్యోగుల విషయం వచ్చేసరికి, వారసత్వ ఉద్యోగాలను కొనసాగించడం అనేది చారిత్రాత్మక నిర్ణయం. గౌరవ ముఖ్యమంత్రి గారు ఉద్యమ సమయంలో కార్మికులకు ఇచ్చిన మాట మేరకు వారసత్వ ఉద్యోగాలను కొనసాగిస్తున్నందుకు కార్మికుల కుటుంబాల తరపున వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత వివిధ కేటగిరీలకు సంబంధించి 5500 మంది కార్మికులకు, అధికారులను నియమించడం జరిగింది. ఇప్పుడు దాదాపు నలభై వేల మందికి ఉద్యోగావకాశాలు వచ్చే అవకాశం ఉంది. కార్మిక కుటుంబాలకు సంబంధించి గౌరవ ముఖ్యమంత్రి గారు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని మనవి చేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సోమారపు సత్యనారాయణ (రామగుండం) : అధ్యక్షా, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు. దాదాపుగా 30 అండర్‌గ్రౌండ్, 16 ఓపెన్‌కాస్ట్ మైన్స్‌కి సంబంధించి దాదాపు 56,866 మంది కార్మికులు పనిచేస్తున్నారు. భారతదేశంలోనే బొగ్గు ఉత్పత్తిలో పది శాతం బొగ్గు మన రాష్ట్రంలో ఉత్పత్తి కావడం విశేషం. బావి లోపల దిగే కార్మికునికి కార్బన్ మోనాక్సైడ్ లాంటి విషవాయువుల వల్ల కలిగే ప్రమాదం అంతా ఇంతా కాదు. అదే విధంగా వారికి ఆక్సీజన్ సౌకర్యం అందక ప్రమాదాలు జరుగుతున్నాయి. రూఫ్ ఫాలింగ్‌తో రకరకాల ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ విధంగా ప్రమాదాల పరిస్థితులలో పనిచేస్తూ దేశ భవిష్యత్తు కోసం బొగ్గు బంగారాన్ని వెలికి తీస్తున్న కార్మికులను మనం అభినందించాలి. గత ప్రభుత్వంలో సింగరేణి కార్మికులు చాలీచాలని జీతాలతో పనిచేశారు. వాళ్లు తెలంగాణ కోసం చేసిన పోరాటం మరచిపోకూడదు. తెలంగాణ పోరాటంలో దాదాపు నలభై రోజులు సమ్మె చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఒక్క బొగ్గు పెళ్ల కూడా ఉత్పత్తి చేయకుండా అకుంఠిత దీక్షతో సమ్మె చేశారు. ప్రధానమంత్రి గారు స్వయంగా ఇంటర్ఫియర్ అయి బొగ్గు ఉత్పత్తి కోసం కార్మికులను రిక్వెస్ట్ చేయడం విశేషం. స్ట్రైక్ చేసిన కార్మికులకు అండగా కేసీఆర్ గారు నిలిచి ఈ కార్మికులను ఆదుకొని వారి కోసం అన్ని పనులు చేశారు. బార్డర్ వద్ద పోరాడుతున్న సైనికులు, మన సింగరేణి కార్మికులు ఒకటేనని భావించి, సైనికులకు ఏ విధంగా ఇన్‌కమ్ ట్యాక్స్ ఎగ్జెంప్షన్ ఉందో ఆ విధంగా వారికి కూడా ఇన్‌కమ్ ట్యాక్స్ ఎగ్జెంప్షన్ ఇవ్వాలని మన మొదటి సభలోనే ఒక తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం జరిగింది. ఈ విషయమై ఎప్పటికప్పుడు మన ఎంపీలు నితిన్‌గడ్కరి గారిని, కేంద్ర మంత్రులను కలుస్తూనే ఉన్నారు. గతంలో ప్రభుత్వాలు, వీళ్లకు ప్రొఫెషనల్ ట్యాక్స్ వేశారు. ఏ ప్రభుత్వాలు వచ్చినా ప్రొఫెషనల్ ట్యాక్స్ ఎగ్జెంప్షన్ చేస్తామని మాటలు చెప్పారు కాని చెయ్యలేదు. పెద్దలు కేసీఆర్ గారి నాయకత్వంలో ఈ ప్రొఫెషనల్ ట్యాక్స్‌ను ఎగ్జెంప్ట్ చేసి కార్మికులకు సహాయం చేశారు. తెలంగాణ పోరాటం ద్వారా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తరువాత పెద్దలు ముఖ్యమంత్రి గారు, వీళ్లకు తెలంగాణ ఇంక్రిమెంట్‌ని ఇచ్చి సంతృప్తి పరచిన విషయం మనకు తెలుసు. రిటైర్డ్ అయ్యేంతవరకూ తెలంగాణ ఇంక్రిమెంట్ లభ్యం అయ్యే విధంగా చేశారు. స్ట్రైక్ కాలానికి కూడా, కొంత ఇబ్బంది ఉన్నప్పటికీ జీతభత్యాలను చెల్లించడం జరిగింది. ఎప్పటికప్పుడు సింగరేణి కార్మికుల హక్కులను, అవసరాలను తీరుస్తూ ప్రభుత్వం పనిచేస్తుంది. సింగరేణి కాలరీస్ బొగ్గు ఉత్పత్తిలో దేశంలోనే అగ్రగామిగా నిలవాలనే ఉద్దేశ్యంతో కార్మికులు పనిచేయడం జరుగుతోంది. 2015-16లో అరవై మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి వల్ల సంస్థకు లాభాలు వచ్చాయి. ఆ లాభం వల్ల ప్రతి ఒక్కరికీ రూ. 43000 అదే విధంగా బోనస్ రూపంలో రూ. 54000 వచ్చాయి. లక్షరూపాయలకు పైగా ఒకొక్క కార్మికునికి లభించడం అందరికీ సంతోషాన్నిచ్చింది. 18 సంవత్సరాల క్రితం చంద్రబాబు నాయుడు గారు నిలుపుదల చేసిన వారసత్వ ఉద్యోగాలను తిరిగి పునరుద్ధరించడం అనేది కేసీఆర్ గారి గొప్పతనం అధ్యక్షా. 48 నుండి 59 సంవత్సరాల మధ్య ఉన్న ప్రతి ఒక్కరూ వారసత్వ ఉద్యోగాలు తీసుకునే హక్కు ఉంది. ఎన్నో రకాలుగా ముఖ్యమంత్రి గారు సింగరేణి కార్మికులను ఆదుకుంటున్నారు. సింగరేణి సంస్థ మన రాష్ట్రంలో తలమానికంగా ఉండాలని రూ. 7714 కోట్లతో 14 ఓపెన్ కాస్ట్ మైన్స్‌ను, 8 అండర్‌గ్రౌండ్ మైన్స్ ద్వారా బొగ్గు

వెలికి తియ్యాలని నిర్ణయించారు. ఆ మేరకు పనులు చురుగ్గా జరుగుతున్నాయి అధ్యక్షా.

4.40 సా. ఫార్వర్డ్ ఇంటిగ్రేషన్ లోపల ఇంకా లాభాలు కావాలని పవర్ జనరేషన్‌ని జయపూర్‌లో 600 మెగావాట్ల ప్లాంట్లు కమీషనింగ్ అయింది. ఇంకొక 600 మెగావాట్ల ప్లాంటు మొదలవుతుంది. సింగరేణి యాజమాన్యానికి సంబంధించి ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లేదేమిటంటే సివిల్ డిపార్ట్‌మెంట్లో సర్వే డిపార్ట్‌మెంట్లో పనిచేస్తున్న కొందరు ఉద్యోగులకు ప్రమోషన్‌లు రాలేదని చాలా ఆందోళనలో ఉన్నారు. కాబట్టి సదరు అంశంపై దృష్టి సారించాలని కోరుతున్నాను. అదే విధంగా అక్కడ చాలామంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారు. జె.వి.వి.సి ఒప్పందం ప్రకారం వాళ్లవేతనాలను పెంచాల్సిన అవసరమున్నందున దానిమీద కూడా దృష్టి సారించాలని కోరుతున్నాను. NTPC మొత్తం 7,600 మెగావాట్ల ప్రొడక్షన్‌ను ఉత్పత్తి చేస్తున్నది. అందువల్ల గోదావరిఖనిలో సింగరేణికాలరీస్, NTPC కలిపి ఒకమెడికల్ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. దానిని ముఖ్యమంత్రిగారు తప్పనిసరిగా కన్సిడర్ చేయాలని రిక్వెస్ట్ చేస్తున్నాను. అదే విధంగా లింగాపూర్‌లో స్లైప్ కూలిపోవడం వలన ఎస్సీ కాలనీలు చాలా దెబ్బతిన్నాయి. కాబట్టి వారికి నష్టపరిహారం వెంటనే చెల్లించాలని కోరుతున్నాను.

శ్రీ కె. కనకయ్య (ఇల్లందు): అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలోని సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కార్మికులు మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి మార్గదర్శకత్వంలో ప్రతియేటా సింగరేణి సంస్థ లాభాల బాటలో పయనిస్తున్నందున దేశంలోని అన్ని బొగ్గు పరిశ్రమలకు ఆదర్శంగా వెలుగొందుతున్నది. 2014-15సంవత్సరంలో రూ.9,044 కోట్లు, 2015-16 సంవత్సరంలో రూ.10,666 కోట్లు లాభాలు గడించి ఆరు జిల్లాల పరిధిలో ప్రత్యక్షంగా 57వేల మంది కార్మికులకు, పరోక్షంగా మరో 50వేల మందికి ఉపాధి కల్పిస్తుంది. దేశానికి ఆదర్శంగా పనిచేస్తున్న సింగరేణి విషయంలో మన గౌరవ ముఖ్యమంత్రిగారు చేసిన కృషి మరువరానిదని చెప్పవచ్చు. కార్మికులకు లాభాలలో 23 శాతం వాటా ఇచ్చిన ఖ్యాతి తెలంగాణ ప్రభుత్వానికి దక్కింది. సింగరేణి సంస్థను లాభాలకే పరిమితం చేయకుండా కార్మిక సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో ఆ సంస్థ అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నది. తెలంగాణ రాష్ట్రం సాధించిన ఫలాలను కోల్‌బెల్టు ప్రజలకు అందించిన ఘనత మన ప్రభుత్వానికి దక్కింది. గతంలో వలస పాలకులు వారితో కుమ్మక్కైనా జాతీయ కార్మిక సంఘాలు రద్దుచేసిన వీఆర్ఎస్, వారసత్వ ఉద్యోగాలను తిరిగి పునరుద్ధరించి కార్మిక కుటుంబాలను మన ముఖ్యమంత్రిగారు ఆదుకున్నారు. సింగరేణి కార్మికులకు సంబంధించిన ఎవరి ఇంటికి వెళ్లినా వారు చాలా సంతోషంగా గౌరవ ముఖ్యమంత్రిగారి దయతో వారి పిల్లలకు సింగరేణిలో ఉద్యోగం వస్తున్నదని చెబుతున్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రప్రథమంగా సింగరేణి సంస్థలో ఉద్యోగ నియామకాలను ప్రారంభించి దాదాపు 5వేల మంది విద్యార్థులకు ఇంజనీర్లు, మైనింగ్ తదితర ఉద్యోగాలు కల్పించారు. ఇంకా మరో 30వేల మందికి ఉద్యోగావకాశాలు లభించబోతున్నాయి. గత పాలకుల నిర్లక్ష్యం వలన కోల్‌బెల్టు ప్రాంతంలో అభివృద్ధి కుంటుపడటంతో సింగరేణి నిర్వాసితులకు నష్టపరిహారం కల్పించకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేశారు. బ్యాక్‌లాగ్ పోస్టులను కూడా భర్తీ చేయలేదు. కానీ టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తదనంతరం నిర్వాసితుల సమస్యలు పరిష్కారమవుతున్నాయి. మా ఇల్లందులో యావత్ సింగరేణిలో జరుగని రీతిలో మా నిర్వాసితులకు అన్ని సౌకర్యాలతో ఒక ప్రత్యేక కాలనీని ఏర్పాటుచేశారు.

సింగరేణికి జన్మనిచ్చిన మా ఇల్లందులో నేడు సింగరేణి ఉనికి, మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. దాదాపు 450 మంది కార్మికులు పనిచేస్తున్న సంస్థలో ఇంకా బొగ్గు నిక్షేపాలున్నప్పటికీ దానిని మూసివేయడం జరిగింది.

శ్రీమతి కోవా లక్ష్మి (ఆసిఫాబాద్): అధ్యక్షా, కొమరంభీం జిల్లా ఒక ఆదివాసీ జిల్లాగా సింగరేణి బొగ్గు గనులున్న ప్రాంతం. ఆసిఫాబాద్ నియోజకవర్గంలో మూడు ఓపెన్‌కాస్టు మైనింగులున్నాయి. అలాగే ఒక అండర్‌గ్రౌండ్ మైన్ ఉన్నది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత సింగరేణి సంస్థలో వారసత్వ ఉద్యోగాలను తిరిగి పునరిద్ధరించడం చాలా సంతోషం. సింగరేణి కార్మికుల కుటుంబాల తరపున మరియు మా తరపున గౌరవ ముఖ్యమంత్రి గారికి, గౌరవ ఎంపీ కవిత గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. మా ప్రాంతంలో సింగరేణి ఓపెన్‌కాస్టు మైనింగ్‌లు మూడున్నాయి. గతంలో అంటే 2002-03 సంవత్సరంలో ఓపెన్‌కాస్టు మైనింగ్‌ను ప్రారంభించడం జరిగింది. అక్కడ ఇంకా సుమారు 600 ఎకరాల భూమి మిగిలింది. అక్కడున్న వారంతా ఆదివాసీలు, గిరిజనులు కాబట్టి వారికి పూర్తి న్యాయం చేయాల్సిన అవసరమున్నది. తొందరలోనే ఈ భూసేకరణచేసి అక్కడున్న గిరిజనులకు న్యాయం చేస్తారని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఒకపక్కనేమో వట్టివంక ప్రాజెక్టు ఉన్నది. ఇంకొక పక్కన సింగరేణి సంస్థ ఉన్నది. ఈ రెండింటి మధ్యలో ఉల్లిపిట్ట గ్రామంతో బాటు ఇంకా కొన్ని గ్రామాలున్నాయి. కాబట్టి వీరికి వీలైనంత తొందరగా పునరావాసం కల్పించేందుకు ఇతర ప్రాంతాలకి షిఫ్ట్ చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ సండ్ర వెంకట వీరయ్య: అధ్యక్షా, ప్రధానంగా సింగరేణిలో ఒక్కరోజు సమ్మె చేస్తే ఎనిమిదిరోజుల పాటు కార్మికుల వేతనాలు కట్‌చేయాలని ఉన్న ఒక నిరంకుశ బ్రిటిష్ చట్టాలను 1984లో ఎన్టీరామారావు గారు ఆ చట్టాన్ని రద్దు చేయడమే కాకుండా పరుగుపందెం ద్వారా 10వేల మందికి ఉద్యోగాలు కల్పించే విధంగా వృత్తిపన్ను రద్దుచేసే విధంగా వారు ఆరోజు సంస్కరణలు మొదలు పెట్టారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా ఇప్పుడున్న బడ్జెట్ కాలమాన పరిస్థితులను బట్టి కార్మికులకు ఇంకా మెరుగైన కార్యక్రమాలను చేపడుతున్న క్రమంలో ప్రధానంగా సింగరేణి కార్మికులతోబాటుగా భూములు కోల్పోతున్న నిర్వాసితుల పట్ల కూడా దృష్టి పెట్టాలని ఆరోజు జాతీయ కార్మిక సంఘాల ఒత్తిడి మేరకు నిర్ణయం జరిగింది. అది ఏకపక్షంగా జాతీయ కార్మిక సంఘాలు కూడా దానిని తీసుకోవడం జరిగింది. ఈరోజు ఈ ప్రభుత్వం వారికి ఉద్యోగాలు ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రధానంగామా సత్తుపల్లి ప్రాంతంలో కొమ్మేపల్లి అనే ఒక గ్రామం ఉన్నది. 2006 నుంచి అక్కడ భూసేకరణ చేసినా ఈరోజు వరకు కూడా అక్కడున్న నిర్వాసితులకు తగు పరిహారం ఇవ్వలేదు. ఆ గ్రామం మొత్తం పోయే పరిస్థితి ఉంది. ఇప్పటికీ వాళ్లకి ఇండ్లస్థలాలు చూపించకుండా ఇబ్బందిపెడుతున్నారు. వారికి కొత్త ఇండ్లు కట్టించడం లేదు, రోడ్లు మరియు ఇతర వసతులు కల్పించడం లేదు. అక్కడున్న పూరిపాక నుంచి పాములు జారి ఇప్పటివరకు 5 మంది చనిపోయారు. అందువలన ముఖ్యమంత్రి గారిని కోరేదేమిటంటే నూతన భూసేకరణ చట్టం ప్రకారం సత్తుపల్లి మండలంలోని కొమ్మేపల్లి నిర్వాసితులకు పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలి. అసైన్డ్ భూములకు సంబంధించి వారికి పరిహారమివ్వకుండా 2006 నుంచి అక్కడున్న నిర్వాసితులను ఇబ్బంది పెడుతున్నారు. మన దేశానికి వెలుగులు నింపుతూ భూములు కోల్పోతున్న రైతుల జీవితాలలో కూడా వెలుగులు నింపేందుకు చర్యలు తీసుకోవాలి. సర్వే సక్రమంగా లేనందున అక్కడున్న రైతులు ఇబ్బంది పడుతున్నారు. అందువల్ల 2,600 ఎకరాలకు పైగా భూమిని కొత్తగా సేకరించడం కోసం సత్తుపల్లి పక్కన ఉన్న చరుకుపల్లి, జగన్నాథపురం, లింగపాలెం, రేజెర్ల ప్రాంతాలలో కొంతమేరకు భూములు పోయే పరిస్థితి ఉన్నది. అందువల్ల అక్కడ జాయింట్ సర్వే జరిపి ఎవరైతే ఆ భూమిమీద ఉన్నారో వాళ్లకు పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ, సింగరేణి సంస్థ బ్లాస్టింగుల వల్ల సత్తుపల్లి సరౌండింగ్స్‌లో ఉంటున్న నిరుపేదలు ఇండ్లు బీటలు వారి వారు ఇబ్బంది పడుతున్నారు. అందువల్ల బ్లాస్టింగు జరుగుతున్న సత్తుపల్లికి ఇప్పుడేదైతే JDROC ఉన్నదో ఆ ఓపెన్‌కాస్ట్ మైన్‌ను అనుకొని ఉండటం వలన అక్కడున్న ఇండ్లు చాలావరకు బీటలు వారాయి. దానికి కూడా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

**4.50 సా.** మా సత్తుపల్లి నియోజకవర్గానికి ఆనుకొని ఉన్న గ్రామాల్లో పర్యావరణం దెబ్బతిని ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉన్నది. అక్కడి ప్రజలను కాలుష్యం బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని, కొత్తగా విస్తరిస్తున్న సింగరేణి ఒసి-2లో ప్రజాప్రతినిధుల సూచనల మేరకు "షేబీ" నిధులను అక్కడ పెట్టాలని కోరుకుంటున్నాము. సింగరేణి కార్మికులకు సంబంధించి కొత్తగూడంలో సింగరేణి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌ను నెలకొల్పాలని కోరుతున్నాను.

(బెల్)

సింగరేణి పేరుతో ఒక గ్రామం ఉన్నది. ఆ సింగరేణి సంస్థ పేరుతో ఉన్న గ్రామాభివృద్ధికి సింగరేణి సంస్థ నిధులిచ్చే పరిస్థితి లేదు. సింగరేణి సంస్థ ఏర్పడటానికి కారణమైన ఆ గ్రామాన్ని దత్తత తీసుకోవాలని ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

( అంతరాయం)

సత్తుపల్లి ఏరియాలో భూములు కోల్పోయిన వారు లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకోవడం జరిగినప్పటికి రైతులకు నిధులివ్వడంలో ఆలస్యమౌతున్నది. కావున, ఈ సంవత్సరం సంక్రాంతి లోపైన వారికి పరిహారం ఇచ్చేలాగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పాయం వెంకటేశ్వర్లు (పినపాక): అధ్యక్షా, ప్రగతి పథంలో నడుస్తున్న సింగరేణి కార్మికుల సంక్షేమం విషయమై మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదములు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ రాష్ట్రానికి ఉన్న అతిపెద్ద పరిశ్రమ సింగరేణి సంస్థ, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు పోవడానికి సింగరేణి సంస్థ మన రాష్ట్రంలో ఉండటం మన అదృష్టం, ముఖ్యమంత్రి గారు సింగరేణి కార్మికుల బాధలు, కష్టాలను పూర్తిగా తెలిసిన వ్యక్తి, తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి రాష్ట్రాన్ని తీసుకువచ్చిన వ్యక్తి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండటమనేది తెలంగాణ ప్రజలు, సింగరేణి కార్మికులు చేసుకున్న అదృష్టంగా చెప్పవచ్చు. ఈ వారసత్వ ఉద్యోగాలనేది ప్రధానమైనది. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకునే విధంగా, కార్మికుల ఆత్మగౌరవం పెంచే విధంగా ఈ రోజు వారసత్వ ఉద్యోగాలను ఇచ్చిన ఘనత, మంచి మనసున్న ముఖ్యమంత్రి మన కెసిఆర్ అని మనవి చేస్తున్నాను.

సింగరేణి కార్మికుల కడుపులు కొట్టిన జాతీయ సంఘాలు, ఆనాటి ప్రభుత్వాలు, పార్టీలు ఈ వారసత్వ ఉద్యోగాలను 1998లో రద్దు చేయడం జరిగింది. గత 18 సంవత్సరాలుగా వారసత్వ ఉద్యోగాలు కోల్పోయిన సింగరేణి కార్మికులు అనేక బాధలు, ఆవేదనలు పడుతూ, నేను ఉద్యోగం నుంచి దిగిపోతే నా వారసుడికి ఉద్యోగం వచ్చే పరిస్థితి లేదని, ప్రతిరోజు ఆత్మక్షోభించే విధంగా బాధపడుతూ, సింగరేణిలో ఉద్యోగం చేస్తున్న కార్మికుల పట్ల గౌరవ ముఖ్యమంత్రి కేసిఆర్ గారు ఇచ్చిన మాట ప్రకారం సింగరేణి కార్మికుల కుటుంబాల్లో వెలుగులు నింపే విధంగా ఈ వారసత్వ ఉద్యోగాలపై ప్రకటన చేసిన దైవం లాంటి వ్యక్తి మన కేసిఆర్ గారు. సింగరేణి కార్మికుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా చెరగని ముద్ర వేసుకున్న గొప్ప వ్యక్తి మన కెసిఆర్ గారు. ఈ వారసత్వ ఉద్యోగాల ప్రకటన విషయంలో, **టిబిజికెఎస్‌కె** అధ్యక్షురాలుగా ఉన్న నిజామాబాద్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి కవిత గారు, కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలతో రెండు, మూడు సార్లు సంప్రదించి, గౌరవ ముఖ్యమంత్రి గారికి పూర్తి స్థాయి విషయాలను తెలియపరిచి వారసత్వ ఉద్యోగాలిచ్చే విషయంలో చూపిన చొరవ, పట్టుదల చూస్తే వారికి కార్మికుల పట్ల ఉన్న అభిమానం అర్థమౌతోంది.

సింగరేణి కార్మికులను దేశ సరిహద్దుల్లో పనిచేస్తున్న సైనికులతో పోల్చడమనేది సింగరేణి కార్మికుల పట్ల ముఖ్యమంత్రి గారికి ఉన్న అభిమానాన్ని తెలియజేస్తుంది. సింగరేణి కార్మికులకు సకలజనుల సమ్మె కాలం నాటి వేతనాలను ఇచ్చే విషయంలో, బోనస్, ఎక్స్‌గ్రేసియా పెంచే విషయంలో, లాభాల్లో వాట ఇవ్వడమనేది సింగరేణి చరిత్రలో ఎన్నడూ చూడలేదు. భారతదేశంలో కోల్ ఇండియాలో కూడా ఏ రాష్ట్రంలో, ఏ ప్రభుత్వం కూడా ఇవ్వని విధంగా సింగరేణికి వచ్చిన లాభాల్లో పెద్ద ఎత్తున కార్మికులకు వాట ఇచ్చినటువంటి గొప్ప వ్యక్తి మన ముఖ్యమంత్రి గారు. మన ముఖ్యమంత్రి గారు ఉన్నతాధికారులతో, సింగరేణి కార్మికులతో సమిష్టిగా పనిచేయిస్తూ అనుకున్న ఉత్పత్తి, టార్గెట్ వచ్చే విధంగా చర్యలు చేపడుతున్నారు. సింగరేణిలో కల్పిస్తున్న సౌకర్యాల, వారసత్వ ఉద్యోగాల ప్రకటనల దృష్ట్యా తెలంగాణలో ఉన్న 56,886 కార్మిక కుటుంబాల వారు పండుగను తలదన్నే విధంగా ఈరోజు ఆనందోత్సవాలు జరుపుకుంటున్నారు. సింగరేణిలో గతంలో రోజుల తరబడి సమ్మెలు ఉండేవి. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత సమ్మెలు కనబడటం లేదు. కార్మిక సోదరులు సమిష్టిగా పనిచేస్తు అధిక ఉత్పత్తులను చేస్తూ సంస్థ అగ్రస్థానాన ఉండే విధంగా పని చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ పాయం వెంకటేశ్వర్లు: అధ్యక్షా, సింగరేణి కార్మిక కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిగా, ఈ రోజు ఎమ్మెల్యేగా అసెంబ్లీలో మాట్లాడుతున్నందుకు గర్వపడుతున్నాను. బంగారు తెలంగాణ నిర్మాణంలో కార్మిక వర్గానికే కాకుండా తెలంగాణలోని వర్గాలకు, కులమతాలకతీతంగా ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలని మన ముఖ్యమంత్రి గారు అద్భుతమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. సింగరేణిలో ప్రతి సంవత్సరం లాభాల్లో నడిచే ఏకైక డివిజన్ మా మణుగూరు. గత సంవత్సరం మణుగూరు డివిజన్‌కు రూ.వెయ్యి కోట్లు లాభం రావడం జరిగింది.

(బెల్)

మణుగూరుకు సంబంధించిన ఒసి-2,4 విషయాల్లో తగు చర్యలు తీసుకొని పనులను ప్రారంభించాలని ముఖ్యమంత్రి గారిని కోరుకుంటున్నాను. ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

5.00 సా. శ్రీ కె. చంద్ర శేఖర రావు : అధ్యక్షా, సింగరేణి తెలంగాణ కొంగు బంగారం. ఎక్కడా ఏమీ లేని కాలంలో తెలంగాణ బిడ్డలకు అన్నం పెట్టిన గొప్ప ఉద్యోగ వనరు. ఇంతకు ముందు నేను ఛాంబర్‌లో ఉన్నప్పుడు మిత్రులు కిషోర్ గారు మాట్లాడుతుంటే విన్నాను. ఒక సమయంలో 1,16,000 పైచిలుకు కార్మికులు పని చేసిన సంస్థ. ప్రపంచంలో ఇటువంటి సంస్థలు చాలా తక్కువ ఉంటాయి. ఇది చాలా పెద్ద సంస్థ. చాలా గ్లోరీ ఉన్నటువంటి సంస్థ. కాబట్టే గౌరవ సభ్యులు జీవన్ రెడ్డి గారితో మొదలుకుని మిత్రులు కిషన్ రెడ్డిగారు, ఓదేలు గారు, రేవంత్ రెడ్డి గారు, దివాకర్ గారు, సున్నం రాజయ్య గారు, జాఫర్ హుస్సేన్ గారు, జలగం వెంకట్‌రావు గారు, చిన్నయ్య గారు, కొప్పుల ఈశ్వర్ గారు, సోమారపు సత్యనారాయణ గారు, కనకయ్య గారు, శ్రీమతి కోవ లక్ష్మి గారు, శ్రీ వెంకట వీరయ్య గారు, శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారు 15 మంది శాసన సభ్యులు ఈ చర్చలో పాల్గొన్నారు. ఇంత మంది చర్చలో పాల్గొన్నారంటేనే ఆ సంస్థ యడల శాసన సభ్యులకు ఉన్నటువంటి ప్రేమ, గౌరవం, ఆ సంస్థ మీద ఉన్నటువంటి అభిమానం అని మనవి చేస్తున్నాను. ఇప్పుడు నేను చెప్పే విమర్శ అనిపిస్తుంది. కాని అది కఠోరమైన సత్యం. ఇది జరిగిన చరిత్ర. సమైక్య రాష్ట్రంలో తెలంగాణను అనేక విధాలుగా ధ్వంసం చేసిన ప్రాసెస్‌లో ధ్వంసం అయిన సంస్థ సింగరేణి. ఈ పార్టీ అ పార్టీ అని చెప్పను. సింగరేణి కార్మికులకు నోరు కూడా తిరగని మిషన్లు తెచ్చిపెట్టిన నాయకులు ఉన్నారు. ఫస్ట్ ఓపెన్ కాస్టింగ్ మైనింగ్ చేసినప్పుడు పృథ్వీ బంజర్ అనే మిషన్లను విదేశాల నుండి తెప్పించారు. ఆ విధంగా ఆ సంస్థ వైభవం కోల్పోయింది. అదే హైదరాబాదు స్టేట్, తెలంగాణ రాష్ట్రం ఉండి ఉంటే మనకు ఈ దుస్థితి వచ్చేది కాదు. ఉత్తర ఈశాన్యం అయిన

ఆనాటి పాత ఆదిలాబాదు ప్రస్తుత ఆసిఫాబాదు, కాగజ్‌నగర్‌లో ఉండే సర్‌సిల్క్ గతి ఏమైంది? అక్కడ పేపర్ మిల్ మునిగిపోతోంది ఏ విధంగా అయినా కాపాడాలని నర్సింహన్న ఇప్పటికీ నాతో కొట్లాడుతూ ఉంటాడు. నాయిని నర్సింహా రెడ్డి గారు మొదటి నుండి కార్మిక నాయకుడు, కార్మికపక్షపాతి కాబట్టి, పేపర్ మిల్ ఎట్లైనా కాపాడాలని రెండు, మూడు రోజులకొకసారి వచ్చి నా వద్ద గొడవ చేసి 500 మంది కార్మికులు ఉన్నారని వారి కరెంట్ బిల్ మాఫీ చేయించారు. పేపర్ మిల్లును బ్రతికించాలని చాలా అవస్థలు పడ్డారు. చాలా పెద్ద ఫ్యాక్టరీలు పోయాయి. అదే క్రమంలో ఖమ్మంలో రామగుండం ఎఫ్‌సిఐ అద్భుతమైన ఎరువుల కర్మాగారం పోయింది. తెలంగాణ ఉద్యమకారులుగా చాలా ప్రయత్నాలు చేశారు. నేను కేంద్రంలో కార్మిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు బెంగాల్‌లో సిపిఎమ్ పార్టీ వాళ్లు ఒత్తిడి చేస్తే వారికి చేశారు. కాని మా ఐడిపిఎల్ చేయండని అంటే మన్మోహన్ సింగ్ గారు చేయలేదు. సిపిఎమ్ ఒత్తిడికి చేశారు కాని, మన ఒత్తిడికి పని జరగలేదు. ఈ మధ్య నరేంద్రమోదీగారి ప్రభుత్వం వచ్చిన తరువాత నేను ప్రత్యేకంగా డిల్లీ పోయిన సందర్భంలో ఎఫ్‌సిఐ రివైవల్ కావాలని వారిని అడిగినప్పుడు నేను తప్పకుండా చేస్తానని ప్రామిస్ చేసి, రివైవల్ చేయడమే కాకుండా రివైవల్ తాలూకా ఫౌండేషన్ స్టోన్ కూడా వేసి వెళ్లారు. ఈ విధంగా రామగుండంలో ఒకప్పుడు ఉన్న వైభవం ధ్వంసమై చాలా ఇబ్బందుల్లో ఉన్న పరిస్థితి ఏర్పడింది. ఆ క్రమంలోనే సింగరేణి కూడా దెబ్బ తిన్నది. మూడు జంబో కార్పోరేషన్లు ఉన్నాయని చాలా గర్వంగా చెప్పుకునేది. లక్ష మంది ఉద్యోగులతో సింగరేణి, రెండవది ఆర్‌టిసి, మూడవది ఎలక్ట్రిసిటి బోర్డ్. డైరెక్టుగా ప్రభుత్వంలో పని చేసే ఉద్యోగులు కాకుండా ఈ మూడు సంస్థల్లో దాదాపు 2,25,000 మంది పొట్ట పోసుకుని బ్రతికే వారు. సమైక్య రాష్ట్రంలో సమైక్య పాలకులు అవలంబించిన విధానాల వలన ఆర్‌టిసి ఉంటుందా పోతుందా? రేపు మూసేస్తారా, ఎల్లుండి మూసేస్తారా, ఎప్పుడు ప్రైవేటీకరణ అవుతుందో అన్న పరిస్థితుల్లో నెత్తి మీద కత్తి వేలాడుతుంది. ఈ విషయాన్ని అర్థం చేసుకుని ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రూ.700 కోట్లు అప్పు తీర్చడానికి ఆర్‌టిసికి ఇచ్చి ఆర్‌టిసి మునిగిపోకుండా ఉండే విధంగా చేశాము. అర్బన్ ట్రాన్స్‌పోర్టేషన్‌లో పట్టణ ప్రాంతాల నుండి ఎక్కువ నష్టం వస్తుంది కాబట్టి, జిహెచ్ఎమ్‌సి కూడా సంవత్సరానికి రూ.200కోట్లు పంచుకోవాలని ఇదే సభలో చట్టం పాస్ చేసి ఆర్‌టిసిని రక్షించే ప్రయత్నం జరుగుతోంది. అదే విధంగా సింగరేణిని కూడా కాపాడుకోవాలి. కొంత మంది వక్రంగా మాట్లాడడం కొంత బాధ కలుగుతుంది. అండర్ గ్రౌండ్ మైనింగ్ వల్ల లాభం లేదని అనుకోవద్దు అని ఒకాయన అన్నారు. దాని వలన లాభం లేదు. ఉన్నది ఉన్నట్టు మాట్లాడడానికి ఎందుకు సిగ్గు పడాలి? అండర్ గ్రౌండ్ మైనింగ్‌లో తప్పకుండా లూజింగ్ ప్రపోజిషన్ లాస్ వస్తుంది. అండర్ గ్రౌండ్ మైనింగ్‌లో పని చేసే కార్మికులను, వారి పిల్లలను కాపాడుకోవాలంటే భవిష్యత్తులో ఉద్యోగ వనరుగా సింగరేణి ఉండాలంటే, సంస్థను బ్రతికించుకోవాలంటే ఓపెన్ కాస్టింగ్ మైనింగ్ కూడా సైమల్‌టేనియస్‌గా జరగాలి. ఓపెన్ కాస్టింగ్‌లో వచ్చే లాభాన్ని క్రాస్ సబ్సిడైజ్ చేసి అండర్ గ్రౌండ్ మైనింగ్ మరియు ఓపెన్ కాస్ట్ మైనింగ్ రెండు కలుపుకుని కొనసాగించాలి.

వాస్తవం చెప్పాలంటే సింగరేణి విషయంలో ఒక సమయంలో నాకే అవగాహన లేదు. అక్కడ ఉంటే తప్ప ఎంత చెప్పినా అర్థం కావు. మన రాష్ట్రం కొత్తగా ఏర్పడింది కాబట్టి, మహబూబ్ నగర్, నల్గొండ, పాత మెదక్, సిరిసిల్ల, మెట్‌పల్లి, వేములవాడ, ఆదిలాబాదులో శ్రీరామ్‌పూరు, మంచిర్యాల, మందమర్రి, నిర్మల్, జనగాంలో కూడా సింగరేణి గురించి తెలియదు. కారణం ఏమంటే అక్కడ సింగరేణి సంస్థ లేదు. రాష్ట్రం మొత్తం మీద సింగరేణి ఎటువంటి సంస్థ అనేది గౌరవ సభ్యులందరికీ తెలియాలని కంఠశోష చేసుకుని అంత సేపు చదివాను. గౌరవ శాసన సభ్యులు దయచేసి దానిని దగ్గర పెట్టుకుంటే సింగరేణికి సంబంధించిన సమగ్ర అవగాహన అందులో ఉంది. ఓపెన్ కాస్ట్ మైనింగ్ ఏమిటి, వచ్చే లాభం ఎంత, నష్టమెంత అనే విషయాలను తెలియజేశాము. శాసన సభ్యుల యొక్క బెనిఫిట్ కోసం మన రాష్ట్రం కలిగి ఉన్న ఒక గొప్ప సంస్థ గురించి సవివరంగా తెలియాలని నేను సింగరేణి ఎమ్‌డికి, అధికారులకు చెప్పి ఆ వివరాలన్నీ తెప్పించి గౌరవ సభ్యులకు ఇవ్వడం జరిగింది. అందరికీ తెలియాలనే ఉద్దేశంతో ఇచ్చాను. ఆ సంస్థను కాపాడుకోడానికి సంస్థలో పని చేస్తున్న కార్మికుల యెడల ప్రభుత్వానికి ఉన్న గౌరవం. ఉద్యమం 1999 సంవత్సరంలోనే ప్రారంభమైంది కాని 2001 సంవత్సరంలో లాంఛ్ అయింది. ఒకే ఏడాది సమయంలో ఒక యాక్సిడెంట్‌లో 9 మంది, మరో యాక్సిడెంట్‌లో 17 మంది సింగరేణిలో చనిపోయారు. అప్పుడు ఉన్న ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరించింది. ఒక యాక్సిడెంట్ జరిగినప్పుడు ఈశ్వర్ గారు మరియు కొంత మంది మిత్రులు కంపెన్సేషన్ అడగడానికి అక్కడికి పోతే 16 మంది 45 రోజులు జైల్లో ఉన్నారు. ఇమ్మీడియట్‌గా మరల ఒక యాక్సిడెంట్ జరిగినప్పటికీ లక్షరూపాయల నష్టపరిహారం కూడా చెల్లించలేదు. మాట్లాడే వారు ఈరోజు మాట్లాడుతున్నారు. అన్ని కలిపి లక్షరూపాయలు ఇస్తే చాలా ఎక్కువ అయ్యేది. నేను అక్కడికి వెళ్లినప్పుడు నా భర్త చనిపోయి మూడున్నర సంవత్సరాలైంది, నేను ఉండే క్వార్టరు ఖాళీ చేయమంటున్నారు, కనీసం నా కొడుకుకు ఉద్యోగం కూడా ఇవ్వడంలేదని ఒక ఆడ మనిషి నా కాళ్లమీద పడి

ఏడ్చింది. అప్పుడు నేను అక్కడ ఉండే అధికారులను పిలిపించి మాట్లాడి క్వార్టరు ఖాళీ చేయించకుండా ఇదే ఈశ్వర్ గారు వాళ్లందరూ కలిసి ఆమె కొడుకుకి ఉద్యోగం ఇప్పించారు. అక్కడ ఉండే కార్మికులందరూ తెలంగాణ ప్రాంతం వారు, 90 శాతం అధికారులందరూ ఆంధ్ర ప్రాంతం వారు ఉండేవారు. పాలసీ మేకింగ్ చేయడం, డైరెక్టర్లు అందరూ వాళ్లు ఉండేవారు. ఆ విధంగా ఉండే సింగరేణిలో ఉద్యోగులు ఎవరూ చనిపోకూడదు. వారికి దిన దిన గండం నూరేళ్ల ఆయుష్షు లాగా ఉంటుంది వాళ్ల బ్రతుకు.

**5.10 సా.** అధ్యక్షా, ఎటువంటి ప్రమాదం జరగవద్దని కార్మికులు అండర్‌గ్రౌండ్ మైన్ వద్ద లోపలికి, బయటికి వెళ్లే మార్గాల్లో పోచమ్మ, సమక్క‌సారక్క దేవతల విగ్రహాలను మొక్కుకొని వెళతారు. అంత భయంకరమైన సర్వీసని తెలియజేస్తున్నాను. గతంలో చాలా డిమాండ్లు పెట్టాము, కాని ఎవరూ వీటిపై పట్టించుకోలేదు. గతంలో కార్మికుడు ప్రమాదవశాత్తు చనిపోతే ఒక లక్ష రూపాయలు కూడా ఇవ్వనటువంటి పరిస్థితిని మార్చివేసి, 34లక్షల రూపాయలు ఇవ్వమని ప్రభుత్వం ఆదేశించింది. వీటితోపాటు పది నుండి పదిహేను రోజుల్లో డిపెండెంట్ ఉద్యోగాన్ని ఇవ్వాలని, ఒకవేళ ఉద్యోగాన్ని తీసుకోడానికి సిద్ధంగా లేకపోతే మరో పన్నెండున్నర లక్షల రూపాయలు అదనంగా ఇస్తారని తెలియజేస్తున్నాను.

గతంలో సహజ మరణాల విషయాలను కూడా పట్టించుకోలేదు. కాని మా ప్రభుత్వం రూ.26లక్షలు ఇస్తూ, డిపెండెంట్‌కి ఉద్యోగం ఇస్తారు. ఒకవేళ ఉద్యోగాన్ని తీసుకోడానికి ఇష్టపడకపోతే వారికి రూ.12.5లక్షలు, అంటే మొత్తం రూ.38లక్షలు అందించే విధంగా ప్రభుత్వం కార్యక్రమాన్ని చేస్తున్నదని తెలియజేస్తున్నాను. కార్మికులను ఆదుకోవడానికి లక్ష రూపాయలు కూడా ఇవ్వని స్థితి నుండి ఇంత మొత్తం అందించేందుకు ప్రభుత్వం కార్యక్రమాలను చేస్తున్నది.

జీవన్ రెడ్డి తెలిపిన విషయాలు పాజిటివ్‌గా ఉన్నాయి, బ్యాలెన్స్ మెడికల్ అన్‌ఫిట్ కేసులు 900 ఉన్నాయన్న మాట వాస్తవం, వాటిని మార్చి 31లోపు రిక్రూట్ చేయిస్తామని సభలో హామీ ఇస్తున్నాను. ఎస్.టిలకు సంబంధించి బ్యాక్‌లాగ్ పోస్టులు పెండింగ్ ఉన్నాయి. కాని కొంతమంది అవగాహనారాహిత్యం వల్ల ఈ విషయమై కోర్టుకు వెళ్లారు. కోర్టు నుంచి ఆర్డర్లు అందిన వెంటనే సూచనలను అనుసరించి, వాటిని పూర్తి చేస్తారు. గతంలో వి.ఆర్.ఎస్ క్రింద ఉద్యోగస్థులు కొంతమంది రిటైర్ అయ్యారు. కాని 108 కుటుంబాలు మాత్రం డబ్బులు తీసుకోలేదు. కనుక వీరిని మాత్రము డిపెండెంట్ కోటా క్రింద ఉద్యోగం కల్పించడానికి అవకాశం ఉందని తెలియజేస్తున్నాను. సింగరేణి తెలంగాణ కొంగుబంగారమని తెలియజేస్తూ. ఒకనాడు 1.16వేలమంది ఉద్యోగులు పని చేశారని, మన రాష్ట్రానికి ఒక ఉద్యోగ వనరుగా ఉండాలని కోరుకుంటున్నాను. పాత అండర్‌గ్రౌండ్ మైన్‌లను మూసేస్తామనే మాట దుర్మార్గం, ఆ మాట కరెక్ట్ కాదు, ఉన్న వాటిని కొనసాగించడమే కాకుండా లాంగ్‌వాల్ అండ్రియాల్ టెక్నాలజీతో కొత్త 11 అండర్ గ్రౌండ్ మైన్‌లను ప్రారంభించబోతున్నావమని తెలియజేస్తున్నాను. ఇంకా సాధ్యాసాధ్యాలను సి.ఎమ్.డిని పరిశీలించవమని చెప్పాను. భూపాలపల్లి, ములుగు మధ్య ప్రాంతంలో అండర్‌గ్రౌండ్ మైన్ డిపాజిట్స్ డిటెక్ట్ అయినందున, కొత్త వాటిని ప్రారంభించి, ఉద్యోగాలను పెంచే కార్యక్రమం చేపడతాము. ఉదయం నేను ఇచ్చిన నోట్‌లో 11,600 మందికి కొత్తగా ఉద్యోగాలు కల్పించబోతున్నామని స్పష్టంగా చెప్పాను.

గౌరవసభ్యులు కిషన్ రెడ్డి గారు మిగిలిన సభ్యులు ఎవరూ కొత్త విషయాలను ప్రస్తావించలేదు. కాని ఓదేలు గారు మాట్లాడుతూ, డిపెండెంట్ ఉద్యోగాల వారికి వయో పరిమితి 35 సంవత్సరాలు పెట్టారని, 20 సంవత్సరాలుగా ఈ నిబంధన లేనందున సడలించమని కోరారు. జాతీయ పూల్ అవలంభించే విధానం ఉంది, అయినప్పటికీ as a special case ఈ డిపెండెంట్ ఉద్యోగాల కోసం వన్‌టైమ్ క్రింద 40 సంవత్సరాలకు అనుమతిని మరియు ఎగ్జెమ్షన్ కూడా ఇస్తామని తెలియజేస్తున్నాను.

గౌరవసభ్యులు వెంకటరావు గారు మైనింగ్ టూరిజమ్ గురించి ప్రస్తావించారు. ఇల్లందులో శ్రీరాముడు వంట వండినప్పటి రాళ్లు ఉన్న వద్ద విజిటర్స్ సందర్శనార్థం పాత అండర్ గ్రౌండ్ మైన్‌ను ఒకదానిని పెట్టి, ఏ ప్రాంతం అనువుగా ఉంటుందో పరిశీలించి, తెలంగాణ ఉజ్వలమైన చరిత్ర గురించి భవిష్యత్ తరాలకు తెలిసే విధంగా యాత్రికులకు ఇబ్బందిలేని టూరిజమ్‌ని అభివృద్ధి చేస్తామని తెలియజేస్తున్నాను. సింగరేణి ప్రాంతంలో ఒక మెడికల్ కాలేజీ, ఒక ఆసుపత్రి రావాలని సభ్యులు కోరారు. ఈ విషయంపై చాలా రోజుల నుంచి డిమాండ్ ఉంది. తప్పకుండా 500పడకల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ని, మెడికల్ కాలేజీని తప్పకుండా తేవడానికి ప్రయత్నం చేస్తానని, హామీ ఇస్తున్నాను. ఈ విషయాన్ని కోరిన సభ్యులు కిషన్ రెడ్డిగారికి, డిమాండ్ చేసిన ఇతర గౌరవసభ్యులకు వచ్చే బడ్జెట్ సమావేశాల్లో సంతోషంగా ఈ విషయాన్ని ప్రకటించే ప్రయత్నం చేస్తానని మనవి చేస్తున్నాను. గతంలో సంస్థలో కొన్ని కుంభకోణాలు జరిగాయన్న మాట వాస్తవం. వీటిపై ఎంక్వైరీలు కూడా జరిగాయి. మిత్రుడు రేవంత్ రెడ్డి గారు ఇందు ప్రాజెక్టు కుంభకోణం గురించి ప్రస్తావించిన మాట వాస్తవం. వారి యొక్క డిపాజిట్‌ను కాన్ఫిక్ట్ చేసి రూ.31 కోట్లుసంస్థ రికవరీ చేసుకుందని, అదే విధంగా బెల్లంపల్లికి సంబంధించిన కేసులో 4కోట్ల,36లక్షల రూపాయలు రికవరీ చేసి,

దానికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకున్నారు. ఇంకా ఏమైనా కేసులు పెండింగ్‌లో ఉంటే క్లీనప్ చేయమని చెప్పాను. ఎవరు తప్పు చేసినా వారిపై చర్య తీసుకోమని చెప్పడం జరిగింది. తప్పకుండా అక్రమాలు జరగకుండా, సీరియస్‌గా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. గౌరవసభ్యులు చాలా కన్సర్న్ వ్యక్తం చేశారు. మన రాష్ట్రంలో సింగరేణి అద్భుతమైన సంస్థ, కనుక దానిని అన్ని విధాలా బాగు చేస్తాము. 100సంవత్సరాల పైచిలుకు ఉన్న సంస్థ. కనుక ఆ ప్రదేశంలో గడ్డం గీసే వారు, కూరగాయలు అమ్ముకునేవారు, పాలు అమ్మే తదితర వివిధ రకరకాల వృత్తులు చేసుకుంటూ ప్రజలు అక్కడ స్థిరపడి బ్రతుకుతున్నారు. సభ్యులు సండ్ర వెంకటవీరయ్య గారు భూపాలపల్లిలో భూములు సేకరించి, సత్వరమే డబ్బులు ఇవ్వడం లేదన్నారు. కొన్ని వివాదాలున్నందున ఇవ్వడం లేదు. వాటన్నిటినీ సెటిల్ చేసి వీలైనంత తొందరగా ఏ ప్రాంతంలోనైనా aquire చేసిన landsకి immediateగా compensation ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటాము. ఆ జిల్లాల కలెక్టర్లతో మంత్రి గారు మాట్లాడి ప్రత్యేక చర్యలు తీసుకునే విధంగా చూస్తున్నారు. అవసరమైతే నేను కూడా ఇంటర్‌ఫియరై ఆ compensation ఇప్పిస్తామని తెలియజేస్తున్నాను. కొన్ని ప్రదేశాల్లో ఇళ్లు వేసుకున్న వారికి ఇళ్ల పట్టాలు ఇచ్చారు. ఇంకా కొన్ని ప్రాంతాల్లో ఇవ్వలేదు. కొంత పాక్షిక ప్రయత్నం జరిగింది. కొత్తగూడెం, బెల్లంపల్లి, ఇల్లందులో కొంత ఇచ్చే ప్రయత్నం చేశారు. కనుక సింగరేణి ప్రాంతంలో ప్రజలు ఎక్కడ ఇళ్ల స్థలాలు కావాలని కోరుతున్నారో, ఎమ్.డిగారితో మాట్లాడి స్థలాలను ఇప్పించి వారిని ఆదుకునే ప్రయత్నం చేస్తానని చెబుతున్నాను. ఎందుకంటే, కార్మికులు అక్కడ బ్రతికేందుకు సపోర్టివ్‌గా బ్రతుకుతున్న అనేక మంది కూడా అక్కడ బ్రతకవలసిన అవసరం ఉన్నందున, వారికి కూడా ఇళ్లస్థలాలు ఇప్పించే ప్రయత్నం చేస్తానని తెలియజేస్తున్నాను. ఈ సంస్థను బలోపేతము చేసి ముందుకు తీసుకువెళ్లడానికి సభ్యుల యొక్క సహకారం ఉండాలని కోరుకుంటూ, ధన్యవాదములు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి.జీవన్ రెడ్డి: అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు అన్ని విషయాలపై సానుకూలంగా గిరిజనులకు సంబంధించిన బ్యాక్‌లాగ్ పోస్టుల గురించి, వారసత్వ ఉద్యోగాల్లో భాగంగా మెడికల్ అన్‌ఫిట్ ఉన్న వారికి త్వరలోనే ఉద్యోగావకాశాలు కల్పిస్తామని పేర్కొన్నందుకు ధన్యవాదములు తెలుపుతున్నాను. వారసత్వ ఉద్యోగాలకు సంబంధించి 11-10-2016 కటాఫ్ డేట్‌ను పేర్కొంటూ, ఒక సంవత్సరం రిలాక్సేషన్ ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం మిగిలిన ఒక సంవత్సరం మాత్రము అవకాశం కల్పించలేకపోతున్నది. ఎందుకంటే, 11-10-2016లో రిటైర్‌మెంట్ అయ్యే మధ్య కాలంలో ఉన్న వారికి కూడా అవకాశం కల్పిస్తే అందరూ కూడా తృప్తి చెందుతారు.

5.20 సా. శ్రీ కె.చంద్రశేఖర రావు: అధ్యక్షా, వారిని ఉదయమే ఆ మాట అడిగాను. జీవన్‌రెడ్డిగారు మిమ్మల్ని అడిగిన తర్వాత నేను ఎండిగారితో, అధికారులతో మాట్లాడాను. న్యాయపరమైన చిక్కులు వస్తాయని వాళ్లు అంటున్నారు. మీరు కూడా న్యాయవాదే. నాకు ఈ విషయంపై పాజిటివ్ దృక్పథం ఉన్నది. మీరు న్యాయవాది కాబట్టి ఆ విషయం ఏమిటో మీకు తెలియచేయమని సింగరేణి ఎండిగారికి నేను చెబుతాను. మీతో వారు చర్చిస్తారు. మీరు గైడెన్స్ ఇవ్వండి. పాజిబిలిటి ఉంటే If there is no legal problem we will take positive decision. ఒకవేళ ఇబ్బంది ఉంటే మీరే అర్థం చేసుకోవాలని నేను తెలియజేస్తున్నాను.

శ్రీ టి.జీవన్ రెడ్డి: సార్, మీరు అవసరమైతే అడ్వకేట్ జనరల్ అభిప్రాయం కూడా తీసుకోవచ్చును. ఎందుకంటే decision was taken on 4th November and circular was issued on 20th November. మీరు యదావిధిగా రెట్రాస్పెక్టివ్‌గా ఇంప్లిమెంట్ చేస్తున్నారు. రెట్రాస్పెక్టివ్‌గాజి.వోను ఇంప్లిమెంట్ చేయవచ్చా అని వారికి అనుమానం ఉండవచ్చు. మీరు ఆల్‌రెడీ రెట్రాస్పెక్టివ్‌గా ఇంప్లిమెంట్ చేస్తున్నారు కాబట్టి ప్రాబ్లమ్ ఏమి లేదు. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు సానుకూలంగా పరిశీలిస్తామని చెప్పినందుకు వారికి నేను ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. అదేవిధంగా ఉద్యోగాలకు సంబంధించి ఒక టైమ్ బౌండ్ షెడ్యూల్ ఉంటే బాగుంటుంది. ఎందుకంటే రిటైర్‌మెంట్‌లో భాగంగా ఒకేసారి దాదాపు 6వేల మంది వారసత్వ ఉద్యోగాలను కోరుకునే అవకాశం ఉన్నది. వీరందరికి ఒక ఆరు నెలల లోపు సమయం ఇస్తే బాగుంటుంది. మీరు ఇచ్చినటువంటి అవకాశాన్ని ఆసరాగా చేసుకొని కార్మికులు ఎవరైతే రిటైర్‌మెంట్ పొందబోతున్నారో వారి పిల్లలకు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నారు. కార్మికుడు రిటైర్ అయితే అక్కడ ఖాళీ ఏర్పడుతుంది. ఆ ఖాళీలోనే ఈ నియామకం వస్తుంది. ఎవరైతే రిటైర్‌మెంట్‌ను కోరుకుంటున్నారో వాళ్లవారులందరికి కూడా ఉద్యోగాల విషయంలో టైమ్‌బౌండ్ షెడ్యూల్ ప్రకారం అంటే ఒక ఆరు మాసాలలోపు కల్పిస్తాము అని మీరు ప్రకటించినట్లయితే వాళ్లలో ఒక విశ్వాసాన్ని కలిగించినవాళ్లము అవుతాము. మీరే అన్నారు గతంలో సంవత్సరానికి సుమారు 200 మందికి, 300 మందికి ఉద్యోగాలు కల్పించారని చెప్పారు. అలా కాకుండా టైమ్ బౌండ్‌ని ఒక ఆరు మాసాలు పెడితే బాగుంటుందని నేను భావిస్తున్నాను.

శ్రీ కె.చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, జీవన్ రెడ్డిగారు చెప్పింది కూడా హైలీ పాజిటివ్. ఎందుకంటే ఉద్యోగం ఖాళీ అవుతుంది కాబట్టి వారి వారసులకు ఉద్యోగాలు ఇస్తామని అంటున్నాము. ఖాళీగా ఉన్న ఉద్యోగాన్ని అలాగే పెట్టడం కరెక్ట్ కాదు. మంచి చెడ్డ చూసుకొని, అఫీషియల్ ప్రాసెస్‌కు ఎక్కువ సమయం పట్టదు. డిపెండెంట్ ఉద్యోగం కోసం అప్లై చేసుకున్న తర్వాత within six months that has to be fulfilled. ఆ ప్రకారం తప్పకుండా ఇస్తాము. ఆరు నెలల్లో ఆ ఖాళీ భర్తీ కావాలి. అతను ఎవరినైతే సూచిస్తాడో ఆ వ్యక్తిని ఆ స్థానంలో భర్తీ చేయాలి.

శ్రీ జి.కిషన్ రెడ్డి: అధ్యక్షా, కాంట్రాక్ట్ వర్కర్ల విషయంలో హైపవర్ కమిటీలో చాలా రెకమెండేషన్స్ చేయడం జరిగింది. 01.04.2006న కోల్ ఇండియా వారు రెకమెండేషన్లు ఆమోదిస్తూ మనకు పంపించారు. కానీ అది అన్‌స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్,హై స్కిల్డ్‌వారికి ఏ రకంగా బెనిఫిట్స్ ఇవ్వాలో అందులో తెలియజేయడం జరిగింది. అదే విధంగా ఆదివారం సెలవు దినం ప్రకటించాలని, హౌస్ రెంట్‌అలవెన్స్‌లు ఇవ్వాలని ఆ రెకమెండేషన్స్‌లో చెప్పడం జరిగింది. అవి ఏవి కూడా మన దగ్గర ఆచరణలో లేవు. వీటి విషయంలో ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పవలసినదిగా కోరుతున్నాను. జేబిసిసిఐ క్యాడర్ స్కీమ్ ఏదైతే ఉన్నదో వాళ్లు కూడా మైన్స్‌లో, టిఎమ్‌డిలో,శాంప్లింగ్ పర్సనల్‌లో, సర్వేలో, పర్సనల్‌లో, పారామెడికల్‌లో డ్రిల్ ఆపరేటర్, క్లరికల్ వీళ్లకు సంబంధించి కూడా రెకమెండేషన్లు ఇవ్వడం జరిగింది. అవి కూడా పెండింగ్‌లో ఉన్నాయి. వాటి విషయం కూడా ఆలోచన చేయవలసినదిగా నేను కోరుతున్నాను. అదే విధంగా 12వ ప్లాన్‌లో 15వేల మంది రిటైర్ కాబోతున్నారు. 13వ ప్లాన్‌లో 22వేల మంది రిటైర్ కాబోతున్నారు. సమాంతరంగా ఈ రిటైర్‌మెంట్ వాళ్లతోబాటు అదనంగా పోస్టులు ఈ న్యూమైన్స్‌కు అవసరం ఉంటుంది కాబట్టి, రిటైర్‌మెంట్ సంబంధించి కాకుండా అదనంగా రిక్రూట్‌మెంట్ చేసుకోవలసిన అవసరం ఉన్నది. ఆ విషయంలో ఏమైనా ప్లాన్స్ ఉన్నాయో చెప్పవలసినదిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె.చంద్రశేఖర రావు: అధ్యక్షా, కిషన్‌రెడ్డిగారు చెప్పినట్లు సింగరేణిలో కాంట్రాక్టు ఉద్యోగులు లేరు. సింగరేణి వర్క్స్‌లో పని చేసే కాంట్రాక్ట్ ఏజన్సీస్ వాళ్లు వేరే ప్రదేశాలల్లో ఉంటారు. గతంలో నెల్లూరు ప్రాంతంలో ఉండేవారు. వాళ్లు ఈ పని మాత్రమే కాకుండా రకరకాల పనులు చేస్తుంటారు. వాళ్లు ఈ ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని సింగరేణిలో నియమిస్తారు. అంతే కానీ సింగరేణి వాళ్లకు ఈ విషయంలో సంబంధం లేదు. అదే విధంగా మిగతా ఇతర సిబ్బందికి సంబంధించి జేబిసిసిఐ రూల్స్ గురించి కిషన్‌రెడ్డిగారు చెప్పారు. ఆ రూల్స్ ప్రకారమే సింగరేణి నార్మ్స్ ఫాలో చేస్తున్నది.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి: అధ్యక్షా, ఉద్యోగాల విషయంలో ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టతను ఇచ్చారు. ప్రధానంగా ఇక్కడ చిన్నచిన్న పనులు చేస్తూ డిస్‌మిస్ అయిన వాళ్లు వేల సంఖ్యలో ఉన్నారు. కాబట్టి డిస్‌మిస్ అయిన ఉద్యోగస్తులను మళ్లీ తీసుకుంటామని గతంలో ఎన్నో రాజకీయపార్టీల వారు వాళ్లకు హామీ ఇవ్వడం జరిగింది. డిస్‌మిస్ అయిన కార్మికులకు సంబంధించిన అంశం మీద ప్రభుత్వం ఏ విధానం తీసుకుంటుంది. వీలైతే వాళ్లను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని అడుగుతున్నాము. దాని మీద ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని నేను కోరుతున్నాను. అదేవిధంగా ఓపెన్ కాస్ట్ మైనింగ్ గురించి ముఖ్యమంత్రిగారు కొంత స్పష్టతతో మాట్లాడడం జరిగింది. అదిలాబాద్ జిల్లా, మందమర్రి మండలం, ఎర్రగుంటపల్లె గ్రామంలో 230రోజుల నుంచి ఓపెన్ కాస్ట్ మైనింగ్‌కు వ్యతిరేకంగా ఆ గ్రామంలో దీక్షలు చేస్తున్నారు. వాళ్లు నిరంతరంగా దీక్షలు చేస్తున్నారు కాబట్టి వాళ్లకు ప్రభుత్వం ఏం చేయదలచుకుందో చెప్పవలసినదిగా కోరుతున్నాను. ఆ గ్రామస్తులను సంస్థ తరఫున ఎవరైన వెళ్లి మాట్లాడి ఆ సమస్యకు పరిష్కారం చూపించవలసిన అవసరం ఉన్నది.

అదే విధంగా ఈ రోజు సంస్థ బ్రతకాలంటే సంస్థ పాత బకాయిలు వసూలు జరగాలి. నాకున్న సమాచారము మేరకు సంస్థకు 16వేల కోట్ల టర్న్‌నోవర్ ఉంటే రూ.5300కోట్లు సింగరేణికి బకాయిలు ఉన్నాయి. ఈ రూ.5300కోట్లలో తెలంగాణ జెన్‌కోకు సంబంధించి రూ.2572కోట్లు బకాయిలు ఉన్నాయి. ఏపి జెన్‌కోకు సంబంధించి రూ.1775కోట్లు బకాయిలు ఉన్నాయి. ముఖ్యమంత్రిగారు సత్వరమే తెలంగాణ జెన్‌కోకు సంబంధించిన బకాయిలను విడుదల చేయవలసినదిగా కోరుతున్నాను. అదే విధంగా ఏపి జెన్‌కోతో మాట్లాడి ఖచ్చితంగా ఆ సొమ్మును రాబడితే సంస్థ బ్రతుకుతుంది, కార్మికులు బ్రతుకుతారు కాబట్టి ప్రభుత్వం ఈ సొమ్ములు రాబట్టే విషయంలో దృష్టి పెట్టవలసినదిగా కోరుతున్నాను. కొత్తగూడెం ప్రాంతంలో మైనింగ్ కళాశాలను పెడతామని గతంలో చెప్పడం జరిగింది. ఈ కళాశాల గురించి ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకున్నదో చెప్పవలసినదిగా కోరుతున్నాను. సింగరేణి ఉద్యోగులందరూ కలసి 1989వ సంవత్సరంలో హైదరాబాద్‌లో 2500ప్లాట్లు కొనుక్కున్నారు. వాళ్లు రూ.10కోట్లు కట్టిన తర్వాత నల్లమల్లారెడ్డి అని ఎవరైతే డెవలపర్ ఉన్నాడో ఆ కార్మికులకు ఆ ప్లాట్లు ఇవ్వకుండా ఇబ్బందిపెడుతున్నారని ఇటీవలే ఇందిరా పార్క్ వద్ద ధర్నా జరిగింది. అన్ని రాజకీయపార్టీలు అక్కడకు వెళ్లాయి. సత్వరమే ప్రభుత్వం ఈ విషయంలో వారికి న్యాయం చేయవలసినదిగా ముఖ్యమంత్రిగారిని నేను కోరుతున్నాను.

శ్రీ కె.చంద్రశేఖర రావు: అధ్యక్షా, సభ్యులు రేవంత్ రెడ్డిగారు ఎర్రగుంటపల్లె అనే గ్రామం గురించి చెప్పారు. వాస్తవానికి వాళ్లు రివర్స్‌లో ధర్నా చేస్తున్నారు. ఆ గ్రామం తీసుకునే అక్కర సింగరేణికి లేదు. Singareni do not want to acquire that village. తీసుకోవాలని వాళ్లు ధర్నా చేస్తున్నారు. పొల్యూషన్ వస్తుంది వంటి రీజన్స్ కావచ్చు. మమ్మల్ని అక్వైర్ చేయండి తీసుకోండని ధర్నా చేస్తున్నారు. ఇది నిజం.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి: సార్,నేను ఆ గ్రామాన్ని పర్యటించాను. ఒక్కసారి మీరు ఈ సమాచారాన్ని వెరిఫై చేసుకోండి.

శ్రీ కె.చంద్రశేఖర రావు: తప్పకుండా చేస్తాము. నా దృష్టికి ఇటువంటి విషయం వచ్చింది. పెద్దపల్లి నియోజకవర్గంలో ఎన్‌టిపిసి ప్రక్కన ఒక గ్రామం ఉంటుంది. ముందు ఆ గ్రామం సింగరేణి పరిధిలోకి రాదని ఆ గ్రామాన్ని అక్వైర్ చేయలేదు. ఉద్యమంలో భాగంగా నేను ఆ గ్రామానికి పోయాను.

5.30 సా. ఉద్యమంలో భాగంగా నేను అక్కడకు పెళ్లాను. తెల్లారి చూసే వరకు బూడిద పేర్కొని పోతుంది. యాష్ ఫ్రీ అని వాళ్లన్నారు గాని యాష్ ఫ్రీ లేదు. ప్రాక్టికల్‌గా ప్రొడక్షన్‌లోకి వచ్చాక చూస్తే బూడిద పేర్కొని పోతోంది. ఎర్రగుంట పాలెం గ్రామం కథ ఏమిటో చూడాలని అక్కడ ఎం.ఎల్.ఎ. గారికి చెప్పాము ఆ జిల్లా మంత్రి గారు కూడా వ్రాసుకున్నారు. అది ఏమి చేయలో ఆలోచించి ఆ గ్రామ ప్రజలకు లాభం చేకూరే విధంగా చేద్దాము. సింగరేణికి రావాల్సిన బకాయిల గురించి చెప్పారు అది కూడా కరెక్టే. అది ఆంధ్ర రాష్ట్రం మనతో పెడుతున్న పంచాయితీ. ఆ పవర్ ఇస్తామని, ఇవ్వమని రకరకాలుగా పెరుపే వాళ్లు బకాయి పెడుతున్నారు, అది తెగక పోవడం వల్ల మనం కూడా బకాయిలు పెడుతున్నాము. మొన్న రాజ్‌భవన్‌లో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి గారు నాతో మాట్లాడారు. ఈ పంచాయితీని ఒకకొలిక్కి తీసుకు వచ్చి పరిష్కారం చేసుకుందామని నేనంటే వారు మంచిదన్నారు, వారొక ముగ్గురు మంత్రులతో మనమొక ముగ్గురు మంత్రులతో కమిటీ ఇచ్చాము. ఈ షార్ట్ పీరియడ్‌లో మీట్ అవుతారని నేను అనుకుంటున్నాను. Once they meet, so many issues will be resolved. I think this also will be resolved so that the Singareni gets dues.

మిత్రులు డిస్మిస్ అయిన ఎంప్లాయిస్ గురించి చెప్పారు. డిస్మిస్డ్ ఎంప్లాయిస్ మీద నాక్కూడా వారికున్న అభిప్రాయమే ఉంది. ఎంప్లాయిస్ డిస్మిస్ కావడానికి చాలా కారణాలుంటాయి, ఇన్‌డిసిప్లిన్ కూడా కారణం కావొచ్చు. మనం కూడా అరాచకాలను ప్రోత్సహించడం వల్ల సంస్థ నడవదు. ఒకసారి కొద్దిమందిని అన్యాయంగా తీసేశారని మన ఒదేలు గారు కూడా చెప్పారు. అలా అన్యాయంగా తొలగించబడ్డ వారిని తీసుకోవాలని నేను చెబితే వారు పరిశీలించి సానుభూతితో తిరిగి విధుల్లోకి తీసుకోవడం జరిగింది. దీన్ని నేను టోటల్‌గా రిజక్ట్ చేయడం లేదు. డిస్మిస్డ్ ఎంప్లాయిస్‌లో ఎవరన్నా అక్రమంగా, అన్యాయంగా, అధికారుల తప్పుల వల్ల అధికారుల అహంకారపూరిత వైఖరి వల్ల తొలగించబడి ఉంటే వారికి న్యాయం చేద్దాము కానీ టోటల్‌గా మాత్రం నేను అస్యూరెన్స్ ఇవ్వలేను. ప్రతి సంస్థలో ఉద్యోగులు డిసిప్లిన్ మెయిన్‌టెన్ చేయాలి. ఇండస్ట్రియల్ రిలేషన్స్‌తో పాటు డిసిప్లిన్ ఉంటేనే సంస్థలు ముందుకు పెళతాయి కాబట్టి అంతకు మించి నేను వాగ్దానం చేయలేను. ఎవరికైనా అన్యాయం జరిగితే మాత్రం ఎం.డి. గారికి అప్లై చేయమనండి, అన్యాయంగా తొలగించబడితే తప్పకుండా వారికి న్యాయం చేస్తాము అధ్యక్షా.

MR. SPEAKER: The House is adjourned to meet again at 10.00 A.M. tomorrow.

(The House then adjourned at 05.36 P.M. to meet again at 10.00 A.M. on Friday, the 6th January, 2017.)

**“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad.”**